Vol. III
No. 4

28th February, 1979.
(Wednesday)
9 Phalgun, 1900 S.E.

# THE ANDHRA PRADESH Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS

| | Pages |
|---|---|
| Oral Answers to Questions | 381 |
| Short Notice Questions and Answers | 407 |
| Matters under Rule 329 A: | |
| (1) Decision of the State Medical Employees Union to launch agitation | 413 |
| (2) Bad Conditions of the Warangal Grain Market | 414 |
| Calling Attention to Matters of Urgent Public Importance: | |
| re: Selection of Candidates to Balwadi Training School Eluru | 417 |
| Papers Laid on the Table | 427 |
| Papers placed on the Table: | |
| (1) Statement Regarding Location of [illegible] of Kakatiya University with that of [illegible] of Ma[illegible] | 428 |
| (2) Targets achieved in control [illegible] Control Programme | 428 |
| Motion under Rule [illegible] | |
| re: Le[illegible] S[illegible] Reddy, M.L.A. | 431 |
| Annual Financial Statement (Budget) for 1979-80: | |
| Demands for Grants | 432 |
| Public Works | |
| Road Development | |
| Minor port Development | |
| Transport Department | |
| Announcement: | |
| re: Constitution of the House Committee to enquire into the Allegations made by [illegible] M.L.A. Regarding [illegible] Mac[illegible] | 438 |
| Annual Financial Statement (Budget) for 1979-80: | |
| Demands for Grants (Continued) | 439 |

[illegible]

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

**Speaker:** Sri D. Kondiah Chowdary

**Deputy Speaker:** Sri K. Prabhakar Reddy

**Panel of Chairmen:**
1. Sri A. Eswara Reddy
2. Smt. M. N. Vijayalakshmi Devi
3. Sri S. Alwar Dass
4. Sri K. B. Siddayya
5. Sri S. Sambiah
6. Sri K. Govinda Rao

**Secretary:** Sri E. Sadasiva Reddy

**Joint Secretary:** Sri D. L. Narasimham

**Assistant Secretaries:**
1. Sri M. Ramanadha Sastry
2. Sri S. Purnananda Sastry
3. Sri R. N. Sharma
4. Sri Md. Ghouse Khan
5. Sri T. L. Balaram
6. Sri M. Viswanatham
7. Sri P. Bashaiah
8. Sri A. V. G. Krishna Murthy
9. Sri V. S. R. Sarma

**Chief Reporter:** Sri Habeeb Abdur Rahman

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

# OFFICIAL REPORT

---

Fifteenth Day of the Third Session of the Andhra Pradesh Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday the 28th February, 1979.

The House met at Half-past Eight of the Clock.

( Mr. Deputy Speaker in the Chair )

## ORAL ANSWERS TO QUESTIONS

### Extension of Commutation of Pension Scheme to Panchayati Raj Employees

169—

*2772 Q.—Sri K. Anki Reddy (Koilakuntla) —Will the Minister for Panchayati Raj be pleased to state :

(a) whether it is a fact that G O. Ms. No. 14 Finance dated 28-2-78 relating to dispensing with the production of Medical Certificate for commutation of pension claimed with in a year has not been extended to Panchayati Raj employees; and

(b) if so, when it is going to be extended ?

పంచాయతీరాజ్ శాఖమంత్రి (శ్రీ యం. బాగారెడ్డి):— (ఎ) కాదండి.

(బి) పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులు, గ్రామ పంచాయితీలలో పనిచేస్తున్న బోధనేతర, ప్రభుత్వేతర ఉద్యోగులకు పింఛను మార్పిడి మంజూరు చేసే అధికారం ఆయా కలెక్టర్లకు ఇవ్వబడింది 28-2-78 తేదీగల ఆర్థిక ప్రణాళిక శాఖవారి ఎం. ఎస్. నెం. 67 జీ ఓ. లను, 20-4-78 తేది గల ఆర్థిక, ప్రణాళిక శాఖావారి ఎం ఎస్. నెం. 114 జి. ఒ. లోను, కల్పించిన ప్రయోజనాలు కూడా పై ఉద్యోగులకు ఇవ్వబడ్డాయి. ఇందుకు సంబంధించిన ఉత్తరువులు 18.12 78 తేదీగల పంచాయతీరాజ్ శాఖ ఎం.ఎస్. నెం. 1250 జి.ఒ. లో జారీ చేయబడ్డాయి.

శ్రీ కె. అంకిరెడ్డి —అధ్యక్షా, మన ప్రభుత్వము మొదటి నుంచి కూడా ఈ పంచాయతీరాజ్ ఉద్యోగస్తుల పట్ల సవతితల్లి ప్రేమ చూపెడుతోంది. ఏ జి.వో పాస్ చేసినప్పటికి గవర్నమెంటు ఉద్యోగస్తులకు వర్తించేవి పంచాయతీ

---

*An asterisk before the name indicates confirmation by the Member.

రాజ్ ఉద్యోగస్తులకు వర్తింప చేయడం లేదు. కాబట్టి ఇప్పటి నుంచి అయినా ప్రభుత్వము వారు ఏ జి. వో పాస్ ప్రభుత్వోద్యోగులకు వర్తింప చేస్తారో అదే జి వో ఏక కాలములో పంచాయతీరాజ్ ఉద్యోగస్తులకు కూడా వర్తింపేటట్లు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి .— తొందరగానే జారీచేసేటందుకు ప్రయత్నం చేస్తాము

Councillors in between Sarpanch and Samithi President

170—

*2637 Q.—Sri Kasu Venkata Krishna Reddy (Narsaraopet) :— Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) whether there is any proposal with the Government to create 'Councillors' in between a Sarpanch and Samithi President, and

(b) the way in which it will be helpful in the Panchayat Administration ?

శ్రీ యం బాగారెడ్డి —(ఎ) 1978, ఆంధ్రప్రదేశ పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తుల (సవరణ) చట్టం (1978 లో 36 వ ఆంధ్రప్రదేశ చట్టం) ద్వారా ప్రభుత్వం రాష్ట్రంలో పంచాయతీ సమితుల వ్యవస్థ స్వరూపాన్ని మార్పుచేసింది దీని మూలంగా పంచాయతీ సమితులలో సర్పంచులు సభ్యులుగా వుండరు. ఒక్కొక్క బ్లాకును వార్డులుగా విభజిస్తారు. పంచాయతీ సమితులలో సర్పంచులకు బదులు, ఒక్కొక్క వార్డుకు ఎన్నుకొనబడిన సభ్యులు ప్రాతినిధ్యం వహించడానికి వీలు కల్పించబడింది, అంతేకాక ఈ సవరణ చట్టం ద్వారా గ్రామ పంచాయతీలు, పంచాయతీ సమితుల మధ్య వుండే సంబంధాలు మార్చబడ్డాయి

(బి) ఈ సవరణవల్ల గ్రామ పంచాయతీలకు పంచాయతీ సమితులకు తమ తమ కార్యకలాపాల రంగాల్లో మరింత స్వాతంత్ర్యం ఏర్పడి, అవి మరింత సమర్థవంతంగా పనిచేయగలవని ప్రభుత్వం ఆశిస్తున్నది.

శ్రీ కె వెంకట కృష్ణారెడ్డి — అధ్యక్షా, ఇప్పుడు ఈ కౌన్సిలర్సును మనము తీసుకుంటూ ఉన్నాము అసలు వీరికి గల అర్హతలు, వీరి పాత్ర ఏ విధంగా పంచాయతీరాజ్ ఎడ్మినిస్ట్రేషన్‌లో ఉంటుంది ? ఇప్పుడు పార్టీ టిక్కెట్టు ప్రతిపాదన ఉందని పత్రికలలో చూస్తున్నాము దీని వలన కౌన్సిలర్సు వ్యతిరేక పార్టీల వారు అయినప్పుడు రేపు స్టాండింగు కమిటీలలో చిక్కులు రావడానికి వీలు ఉంటుంది. దీని గురించి ప్రభుత్వం వారి దగ్గర ప్రతిపాదన ఏమయినా ఉందా ?

శ్రీ యం. బాగారెడ్డి·— ఈ విషయం పంచాయతీలు బిల్లు పెట్టిన సందర్భంగా సుదీర్ఘంగా చర్చించాము. ఈ కౌన్సిలర్సు అందరూ కూడా పంచాయతీసమితి సభ్యులుగా పనిచేస్తారు. ఇది మన రాష్ట్రములో ఇప్పుడు

ఇంట్రొడ్యూస్ చేస్తున్నా ఇంతకు పూర్వం గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, వేరే రాష్ట్రాలలో ఉంది కాబట్టి స్టాండింగ్ కమిటీస్ కాని జనరల్ బాడీలో కాని ఒకవేళ వ్యతిరేకమైన పార్టీలు వచ్చినా వారి ఉద్దేశం ఆ ప్రాంతాన్ని డెవలప్ చేయాలనే ఉంటుంది. దాంట్లో అపోజిషన్ వారు వచ్చినా, ఇంకా ఏ పార్టీ వారు వచ్చినా గ్రూప్ యొక్క లాభానికి ఇంకో విధంగా కాకుండా ఆ ప్రాంతము యొక్క డెవలప్‌మెంట్ ఏక్టివిటీస్‌కి అందరూ సహకరిస్తారని ప్రభుత్వ ఉద్దేశముగా ఉంది.

శ్రీ యన్. పి. వెంకటేశ్వరచౌదరి (చిత్తూరు) :—ఒక పంచాయితీ సమితిలో వార్డుకు కౌన్సిలర్‌ను పెడతాము అంటే ఆ వార్డులను ఏ ప్రాతిపదిక మీద విభజిస్తారో తెలుపగలరా ?

శ్రీ యం. బాగారెడ్డి :—75 వేల జనాభా వరకు ఉన్నప్పుడు పంచాయతీ సమితులలో 20 వార్డులు కౌన్సిలర్స్ కాన్‌స్టిట్యూయన్సీస్ చేయబడతాయి 75 వేల నుంచి 1,50,000 ఉన్నప్పుడు 25 కౌన్సిలర్స్ కాన్‌స్టిట్యూయన్సీస్ చేయబడతాయి. 1,50,000 మించిన పంచాయతీ సమితులలో 30 వరకు కౌన్సిలర్స్ కానిస్టిట్యూయన్సీస్ ఉంటాయి.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్) :— మితి అధ్యక్షునికేమో పార్టీ టిక్కెట్టు ఇచ్చేటందుకు అంగీకరించారు. మరి కౌన్సిలర్స్ స్థాయిలో పార్టీ టిక్కెట్టు ఇచ్చేందుకు ఆలోచన ఉందా ?

శ్రీ యం. బాగారెడ్డి :— ఆలోచన ఉంది.

## Leprosy Patients

171—

*2725 Q.—Sri N. Venkata Subbaiah (Koduru) :— Will the Minister for Health and Medical be pleased to state :

(a) the number of persons suffering from Leprosy in the State as on 31–3–78;

(b) the medical facilities available in the State to treat the Leprosy patients ;

(c) the number of Leprosy patients living on pavements in the twin cities, Visakhapatnam and Vijayawada, and

(d) whether there is any proposal with the Government to remove the Leprosy patients from pavements and other public places?

శ్రీ ఎ. మదన్ మోహన్ (వైద్య ఆరోగ్యశాఖ మంత్రి) :—(ఎ) మన రాష్ట్రంలో కుష్ఠువున్నట్లు కనుగొని, చికిత్సకై నమోదు చేయబడిన కేసులు 2,27,080 ఉన్నాయి.

(బి) కుష్టుతో బాధపడుతున్న వారికి చికిత్సచేసే నిమిత్తం 5 ప్రత్యేక కుష్టు ఆసుపత్రులు, 57 కుష్టు నియంత్రణ యూనిట్లు, 492 సర్వే విద్య-చికిత్సా కేంద్రాలు ప్రధాన కార్యస్థానాల ఆసుపత్రులకు అనుబంధించబడిన 35 పట్టణ కుష్టు కేంద్రాలు 27 తాత్కాలిక ఆసుపత్రి వార్డులు, ఇవిగాక, 28 స్వచ్ఛంద సంస్థలు కూడా ఉన్నాయి.

| | | |
|---|---|---|
| (సి) జంటనగరాలు | | దాదాపు 400 మంది |
| విజయవాడ | . | ,, 18 మంది |
| విశాఖపట్నం | . | ఎవరూ లేరు. |

(డి) లేదండీ.

8 40 a. m. శ్రీ ఎమ్. ఓంకార్ (నర్సంపేట్) — సి.కి సమాధానం చెపుతూ విజయవాడ గురించి చెప్పిన సంఖ్య చాల తక్కువ యింకా మూడువంతులు ఎక్కువ వున్నది. విశాఖపట్టణంలో లేరు అని చెప్పారు, పట్టణాలకు పోయినప్పుడు బజారులలో నడవడం కష్టంగా వున్నది రాష్ట్రంలో దాదాపు మూడు లక్షలు వున్నది. ఈ వ్యాధి నిరంతరం విస్తరిస్తున్న దృష్ట్యా ప్రతి నియోజకవర్గంలో, నా నియోజక వర్గం నుంచి ఏఏ గ్రామాలలో ఎట్లా వ్యాపిస్తున్నది చెపుతాము, ఈ వైద్య సదుపాయాలు పెంచడంకోసం ఏ చర్యలు తీసుకుంటారు? తీసుకుంటే ఎలా అమలు జరుపుతారు? ఇప్పుడున్నటువంటి సెంటర్స్‌లో కూడ చికిత్స ఏర్పాట్లు సరిగా లేవు. ఉన్న సెంటర్స్‌ను స్ట్రెంగ్తెన్ చేయడం కోసం ఏమి చర్య తీసుకుంటారు ?

శ్రీ ఎ. మదన్‌మోహన్. — మన రాష్ట్రంలో సుమారు 125 లెప్రసి institutions పని చేస్తున్నాయి. వాటి కాటగరీస్ మనం చేశాను. 5 కుష్టు ఆస్పత్రులు, 57 కుష్టు నియంత్రణ యూనిట్లు, 35 పట్టణ కుష్టు కేంద్రాలు, 28 వలంటరీ ఆర్గనైజేషన్స్ వున్నాయి. లెప్రసి కంట్రోల్ యూనిట్ క్రింద 20 సబ్ సెంటర్స్ వున్నాయి. ఈ సబ్ సెంటర్స్‌లో పేరా మెడికల్ వర్కర్స్ పని చేస్తున్నారు.ఒక్కొక్కరు 60 క్లినిక్స్ వారు నడుపుతున్నారు ఇంత ఎక్స్‌టెన్సివ్‌గా పని చేస్తున్నాగాని గౌరవసభ్యులు చెప్పిన మాట నిజమే. Our State has been declared as highly endemic. అందుకొరకు 100 పర్సెంట్ సబ్సిడి గవర్నమెంట్ ఆఫ్ యిండియా యివ్వడమే కాకుండా రాష్ట్రప్రభుత్వం కూడ పెద్ద ఎత్తున చేపడుతున్నది. 77-78 వరకు మనకు యివ్వడం జరిగింది. ఇక ముందుకూడ వీలు అయితే పెంచాలని కేంద్రప్రభుత్వం వారితో కోరుతున్నాము. వారు కూడ చాల సింపతిటిక్‌గా ప్రత్యేకంగా ఆంధ్ర రాష్ట్రంలో లెప్రసి హైలీ ఎండమిక్ అని దృష్టిలో పెట్టుకొని యిస్తున్నారు. institutions సరిగా పని చేయడం లేదనే వరకు నేను ప్రత్యేకంగా కనుక్కొని సక్రమంగా పని చేసేటట్లు ఉత్తరువులు జారీ చేసి కేంద్రప్రభుత్వంతో వీలైనంత వరకు సహాయం తెచ్చుకొని చేసే అవసరం ఎంతైనా ఉన్నదనే దానితో అంగీకరిస్తున్నాను.

శ్రీ ఎన్ ఎస్.ఎన్. రెడ్డి (విశాఖపట్నం-2):— మంత్రిగారు తెలిసిచెప్పారో తెలియక చెప్పారో, సభను ప్రక్కత్రోవను పెట్టడానికి చెప్పారో గాని విశాఖపట్టణంలో 1000మంది కుష్టురోగులు ఉంటే లేరు అని చెప్పారు.విశాఖపట్టణం మధ్యలో

ధర్మనగరం అనే చోట 200 యిళ్ళు ఉన్నాయి కుష్ఠు రోగుల కాలని అది. రోడ్డు మీద 200 మంది భజనలు చేసుకుంటూ తిరుగుతున్నారు ధర్మనగరంలో ఆ కాలనీని అక్కడ నుంచి తరలించడానికి జిల్లా కలెక్టరు proposal పెట్టారు. ఎ.వి.ఎన్. కాలేజి దగ్గర ఒక కుష్టురోగుల ఎసైలమ్ నడుస్తున్నది. పట్టణానికి నడి బొడ్డున ఉన్న ధర్మనగరం కుష్టురోగుల కాలనిలోని 1000 మందిని అక్కడ నుంచి తరలించడానికి మంత్రిగారు ప్రయత్నం చేస్తారా ?

Sri A. Madan Mohan —Sir, I gave the information as per the details available with me, కుష్టురోగులు లేరు అని చెప్పలేదు. విశాఖపట్టణంలో వీధులలో తిరుగుతున్నారా అనే విషయంలో విశాఖపట్టణం, విజయవాడ, హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలో నాకు ఉండ బడే సమాచారం మనవి చేసుకోక తప్పదు ఇది వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించినది కాదు. మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ వారితో సేకరించిన figures యివి. వారిని అక్కడ ఉంచవద్దు అనే విషయం హెల్త్ శాఖకు సంబంధం లేదు 1977 లో ఒక యాక్టు పాస్ చేశారు. ఫౌండ్ బెగింగ్ ఆఫ్ లెప్పర్స్—లెప్పర్స్‌ను పోలీసు ఆఫీసర్స్‌గాని, కాంపిటెంట్ అథారిటీస్ గాని అరెస్టు చేసి చర్య తీసుకోడానికి యాక్టు చేయబడింది. Act implementation కు వైద్య శాఖతో సంబంధం లేదు వారు యిచ్చిన సమాచారమును పొందుపరచి చెప్పాను.

శ్రీ పి. వెంకట్రావు (నూజివీడు) — ఇదివరకు ఒకసారి కౌన్సిల్‌లోకూడ ఈ చర్చ వచ్చినది ఇక్కడున్నటువంటి ఈ లెప్రసి ఎక్కువగా బైట నుంచి వచ్చినది. ఇక్కడున్నటువంటి కుష్టురోగులలో సగానికి సగం మంది యితర రాష్ట్రాల నుంచి వచ్చి యిక్కడ సెటిల్ అయినారు. ఇతర రాష్ట్రాలలో బాగా యింప్లిమెంట్ చేసి బెగ్గింగ్ బాగా గిట్టకపోతే యిక్కడకు వచ్చి బెగ్గింగ్ చేసుకొని బ్రతుకుతున్న పరిస్థితి. ఆ రకంగా మనం కూడ స్ట్రింజెంట్ మెథడ్స్‌లో బెగ్గింగ్ లేకుండా చేసి కాంప్స్‌లోనే ఉంచే పరిస్థితి ఉండేటట్లయితే ఆ స్టేట్స్ వారు ఆ స్టేట్స్‌కు పోతే మనకు కొంతవరకు రిలీఫ్ రావడానికి స్కోప్ వున్నది. అక్కడ నుంచి వచ్చే అవకాశం కూడ లేకుండా ఉంటుంది. అది మంత్రిగారి దృష్టికి వచ్చినదా? అవసరం అయితే స్ట్రింజెంట్ మెజర్స్ తీసుకుంటారా?

Sri A. Madan Mohan.— I will pass on this to the concerned department for necessary action.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి)·— విశాఖపట్టణం గురించి మంత్రిగారు చెప్పినది వాస్తవంగా కనబడడం లేదు, అందరికి తెలుసు. వారు పేవ్‌మెంట్స్ మీద తిరుగుతున్నారు. దయచేసి చెకప్ చేసి వారు పొరపాటు యిన్‌ఫర్మేషన్ ఎందుకు యిచ్చారో కనుక్కుంటారా?

Sri A. Madan Mohan:—Certainly

## Leprosy Eradication Programme

172—

*2293 (U) Q.—Sarvasri A. Venkateswarlu (Vinukonda) and V. Sobhanadreeswara Rao (Vuyyur) —Will the Minister for Health and Medical be pleased to state :

(a) whether it is a fact that nearly 250 Science graduates were selected and given training in the Leprosy eradication programme ;

(b) if so, the period of training ,

(c) whether the trained candidates have been absorbed ; and

(d) if not, the reasons for not absorbing the trained candidates?

ఎ. శ్రీ మదన్ మోహన్ :—(ఎ) వాస్తవమేనండీ.

(బి) శిక్షణకాలం ఆరు మాసాలు.

(సి) శిక్షణ పొందిన అభ్యర్థుల్ని ప్రస్తుతమున్న నాన్-మెడికల్ అసిస్టెంట్ల ఖాళీలలో చేర్చుకోవడానికి శాఖ అవసరమైన తక్షణ చర్య తీసుకుంటున్నది.

(డి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎమ్. ఓంకార్ :—250 మంది సైన్స్ పట్టభద్రులను ఎంపిక చేసి శిక్షణ యిచ్చిన మాట నిజమేనని చెప్పారు. వారిని తీసుకుంటున్నామని అన్నారు. తీసుకోకుండా ఉన్నవారు ఎందరు ? కుష్టు నిర్మూలన కార్యక్రమమునకు సంబంధించి అభ్యర్థులను ఎంపికచేసి ఉద్యోగాలు కల్పించే విషయంలో సెంట్రల్ గవర్నమెంట్‌ను ఎంత కావాలని అడిగారు ? మనవైపు నుంచి ఎంత ఖర్చు పెడుతున్నాము ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :— వీరిని చేర్చుకోవాలనే విషయంలో necessary instructions యివ్వబడినాయి. మొన్నటివరకు కేంద్రప్రభుత్వంనుంచి డబ్బులు రాలేదు. మొన్ననే డబ్బులు వచ్చాయి కనుక వీరందరిని ఎడ్జస్ట్ చేయడం జరుగుతోంది. 78-79, 60 లక్షల రూపాయలు యిచ్చారు. కేంద్రప్రభుత్వం యిచ్చినది మేము ఖర్చు పెట్టినది కలిపి మొత్తం 150 లక్షల రూపాయలు దీని మీద ఖర్చు అవుతున్నాయి.

శ్రీ ఎమ్. ఆదెయ్య (పాయకరావుపేట) :—నాన్ మెడికల్ అసిస్టెంట్స్ అప్పాయింట్‌మెంట్ విషయంలో వారందరిని ఎప్పాయింట్ చేశాము అన్నారు. చాలా సంతోషం. ఏఏ జోన్స్‌లో వారిని ఎప్పాయింట్ చేశారు ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—ఎంతమంది ఈనాడు నిరుద్యోగులుగా ఉన్నారో వారిని మొత్తం కూడా అబ్‌జార్బ్స్ చేయడం కొరకు చర్య జరుగుచున్నది.

శ్రీ ఎమ్. ఆదెయ్య :—అప్పాయింట్‌మెంట్స్ యిచ్చినవారిని native places‌లో కాకుండా అదర్ జోన్స్‌కు అప్పాయింట్ చేసినట్లు తెలిసినది. అలా ఎమైనా చేశారా ?

Sri A Madan Mohan :—I have no such information. At the same time let me submit through you, Sir ఉద్యోగం లేకపోతే ఉద్యోగం లేదు అంటారు. ఉద్యోగం యిస్తే అదర్ జోన్స్‌లో యిచ్చారు అంటారు యాక్చువల్‌గా ఒక జోన్‌లో అందరు ట్రెయిన్డ్ క్వాలిఫైడ్ కాండిడేట్స్ లేకపోతే యింకోచోట ట్రెయిన్డ్ క్వాలిఫైడ్ కాండిడేట్స్ అన్‌ఎంప్లాయిడ్‌గా ఉంటే వారిని ఎడ్జస్టు చేయాలంటే ఏదో తీరుగా చేయకతప్పదు. ఈ situation ఎందుకు వచ్చినదో నాకు తెలియదు. I am going little deeper into the matter. అందుకొరకు నేను తెలుసుకుంటాను. జోన్స్‌వారిగా పోయే యిష్టం లేక ఆ జోన్స్‌లో ఉద్యోగం రాకపోతే, వారికి ఉద్యోగం లేకపోతే గౌరవసభ్యులు బాధపడవలసిన అవసరం ఉండదు అని మనవి చేస్తున్నాను

శ్రీ ఎం ఆదెయ్య —అధ్యక్షా, మంత్రిగారు సానుభూతితో ఉద్యోగాలు యివ్వడం జరిగింది అంటున్నారు. ఉద్యోగం యిస్తే యీ విధంగా అంటారు. లేకపోతే బాధపడతారు అని అంటున్నారు. ఏ జోన్‌లో వేసినా బాధ పడవద్దు అంటున్నారు. ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ప్రకారం యివి ఏర్పడ్డాయి. అయితే ఇక్కడి వారిని ఎక్కడో కడప, కర్నూలులో వేస్తే అతనింక జీవితాంతం ఆ జోన్ లోనే వుండిపోవలసి వస్తుంది. సిక్స్‌పాయింట్ ఫార్ములా వలన యీ విధంగా చేస్తున్నాను కాస్త సానుభూతితో వారి సమస్యలను అర్థం చేసుకుని, యిష్టం వచ్చినట్లుగా కాకుండా, వీలయినంతవరకు వారిని వారిజోన్‌లోనే వేస్తే మంచిది. ఆ విధంగా చేయడానికి ప్రయత్నిస్తారా ? 8-50 a.m

Mr. Deputy Speaker :— Six Point Formula is going to lapse by the end of March.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :— మన రాష్ట్రం కుష్టువ్యాధి వ్యాపకంలో అగ్రశ్రేణిలో వున్నదని మంత్రిగారు చెప్పారు. దాని నివారణకు తీసుకున్న కార్యక్రమాలు చూస్తే కేంద్రం నుంచి వచ్చే దాని నుండి 75 లక్షల కంటే ఎక్కువ ఖర్చు చేయలేదు. సెంట్ పర్సెంట్ గ్రాంటు వున్నప్పుడు, యీ సంవత్సరం కేంద్రం నుంచి రెండు కోట్ల వరకు అయినా డబ్బు సంపాదించి, పథకాలను రూపొందించి, యీ కుష్టువ్యాధిపై రాష్ట్రవ్యాప్తంగా దాడి చేయ దానికి ప్రయత్నిస్తారా ?

Sri A. Madan Mohan :— We are at it.

## Allocation of Funds to Regional Hospitals

173—

*2295-(T) Q.—Sri G V Anjaneya Sarma (Guntur-2).—Will the Minister for Health and Medical be pleased to state :

(a) the criteria adopted in determining which General Hospital is to be considered as a Regional Hospital for purposes of allocotion of funds

(b) the criteria to be adopted by Government in determing the three Hospitals in the State for giving specialised favoured treatment ;

(c) whether the Government have examined the qualifications of the General Hospital at Guntur for either of the above purposes; and

(d) the result of the examination if any, and on what grounds ?

శ్రీ ఎ మదన్ మోహన్:— (ఎ) ఏ వైద్య సంస్థను ఇంతవరకు ప్రాంతీయ ఆసుపత్రిగా వర్గీకరించడం జరుగలేదు.

(బి) ఏ ఆసుపత్రిలో గాని ప్రత్యేక అనుకూల చికిత్సా సదుపాయాలు కల్పించే ప్రతిపాదన ఏదీ లేదు.

(సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(డి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ జి. వి. ఆంజనేయశర్మ —మిస్టర్ స్పీకర్, సర్. ఏ హాస్పిటల్‌ను కూడా ప్రాంతీయ హాస్పిటల్‌గా వర్గీకరించలేదు అంటున్నారు. అయితే, హాస్పిటల్స్‌కు ఏ బేసిస్ పైన ఫండ్స్ ఎలోకేట్ చేస్తున్నారు ?

శ్రీ ఎ మదన్ మోహన్ :—బేసిస్ అంటూ ఏమీ లేదు. ఇప్పుడు జంట నగరాలలో సూపర్ స్పెషాలిటీస్ డెవలప్ చేస్తున్నాం. అదే విధంగా, కనీసం యీ మూడు ప్రాంతాలలో అన్ని సదుపాయాలూ కల్పించాలనే ఉద్దేశంతో వీటిని స్ట్రెంథెన్ చేస్తున్నాం. ఉదాహరణకు విశాఖపట్నం కింగ్ జార్జ్ హాస్పిటల్ విషయంలో సభ్యులు ఎంతో మంది బాధతో మాట్లాడారు. వాస్తవంగా, దాని పరిస్థితి కూడా అట్లాగే వుంది. అటువంటప్పుడు మొదట విశాఖ కింగ్ జార్జ్ హాస్పిటల్ టేకప్ చెయ్యాలి జంట నగరాలలోని హాస్పిటల్స్ గాకుండా, రాయలసీమ ప్రాంతంలో వుండే ప్రజల కొరకు, కోస్తా జిల్లాలలో వుండే ప్రజల కొరకు, యిక్కడ తెలంగాణాలో వుండే ప్రజల కొరకు—ఆయా ప్రాంతాలకు సంబంధించిన హాస్పిటల్స్‌ను స్ట్రెంథెన్ చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి వుంది. అయితే, ప్రత్యేకంగా రీజినల్ హాస్పిటల్స్‌గా పెంచాలనే ప్రతిపాదన ఏదీ యింత వరకు ప్రభుత్వం ముందు లేదు.

శ్రీ ఎ. ఈశ్వర రెడ్డి (తిరుపతి) —అధ్యక్షా, మంత్రిగారు యీ వర్గీకరణ జరగలేదు, ప్రాంతీయతత్వం లేదు అంటున్నారు, మంచిదే. కాని, తిరుపతిలో రూయా హాస్పిటల్ వుంది. దానిని గయా హాస్పిటల్ చేస్తున్నారు. నిధుల కేటాయింపులో దాని ప్రస్తావనే లేదు. సూపర్ స్పెషాలిటి బెనిఫిట్ నిజాం ఆర్థోపెడిక్ హాస్పిటల్‌కు కోటి రు॥ లు పెట్టినప్పుడు, ఏ రీతంగా యాత్రికులు వచ్చి కేంద్రమైన తిరుపతిలోని హాస్పిటల్‌కు రెండు లక్షలు కూడా కేటాయించక పోవడం ఏవిధంగా న్యాయం చేస్తున్నట్లు అని నేను అడుగుతున్నాను.

శ్రీ ఎ మదన్ మోహన్ :— నిజాం ఆర్థోపెడిక్ హాస్పిటల్‌కు రాష్ట్ర నిధుల నుండి యివ్వడం లేదు సిక్స్ పాయింట్ ప్రోగ్రాం క్రింద, కాపిటల్ డెవలప్‌మెంట్ క్రింద, ఆ నాడు వున్న ప్రాంతీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఆ నాడు వున్న కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. నిధులు కొరత తప్ప, వున్నంతవరకు ఆయా ప్రాంతాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని న్యాయబద్ధంగానే చెయ్యాలని రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తున్నది

శ్రీ జి వి ఆంజనేయశర్మ —లోగడ ప్రభుత్వం వారు—అసెంబ్లీలో చెప్పారు — మూడు రీజియన్స్‌లో ప్రాంతీయ హాస్పిటల్స్‌గా వర్గీకరించి అభివృద్ధి చేయడానికి అది ఏ బేసిస్‌పై చేయదలచుకున్నారు ?

శ్రీ ఎ. మదన్ మోహన్.—ఆయా ప్రాంతాల ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని, అన్ని హాస్పిటల్సునూ దృష్టిలో పెట్టుకుని చేస్తున్నాం.

శ్రీ పి. వెంకట్రావు —అధ్యక్షా, మంత్రిగారి సమాధానం వేగ్‌గా వున్నది మేము క్లియర్‌గా అడిగేది ఏమిటంటే—హైదరాబాద్ సిటీలో హాస్పిటల్స్ బాగా డెవలప్ కాకూడదని మాట కాదు అవతల కొన్ని కోట్ల ప్రజానీకం వుంది. రాయలసీమ, ఆంధ్ర ప్రాంతంలో—శ్రీకాకుళం నుంచి చిత్తూరుదాకా. ఒక కాలు విరిగి ఆర్థోపెడిక్ హాస్పిటల్‌కు, హైదరాబాదుకు రావాలన్నా, లేక కాన్సర్ ట్రీట్‌మెంటుకు హైదరాబాదుకు రావాలన్నా ఒక మనిషికి ఎంత ఖరీదు అవుతుందో మీకు తెలియనిది కాదు నూటికి అయిదు మంది ఆ విధంగా వచ్చి ట్రీట్‌మెంట్ తీసుకునే అవకాశం వుందా, లేదా? అటువంటప్పుడు ఆ ప్రాంతాలలోనే మీరు సూపర్ స్పెషాలిటీస్ డెవలప్ చేస్తే వొచ్చే నష్టమేమిటి? మీకు యంత్రాంగం వుంది. కావలసినంత మంది డాక్టర్స్ వున్నారు. వారు ఇతర దేశాలకు పోతున్నారు. వారిని అక్కడనే వుంచి, వారికి కావలసిన వసతులు యిస్తే, పేషెంట్సు యిక్కడి వరకూ రావలసిన అవసరం వుండదు వారికి దగ్గరగా వుంటుంది. మంత్రిగారిని కాంక్రీటుగా ఆలోచించమని నేను కోరుతున్నాను

Sri A Madan Mohan·—My answer has never been vague I have made abundantly clear that in view of the necessity and also keeeping in view of the aspirations of the people belonging to three regions these hospitals have to be strengthened On that score there is absolutely no dispute between me and the Hon Member Coming to strengthening of hospitals even the Government is of the same view that specialities have to be developed in these hospitals ఏ హాస్పిటల్‌లోనూ స్పెషాలిటీస్ లేవనడం నిజం కాదు. ఉదాహరణకు గుంటూరు హాస్పిటల్ తీసుకోండి. There we have got general medicine, communicable diseases, general surgery, orthopeadics, paediatrics, anaestia, T.B. Radiology, Veneriology, Dermotology, Psychiatrics, Obstetrics and Gynaecology, Dental, Cardio Thoracisx surgery, Cardiology, Urology I only request the hon members to keep all the information with them. Let us know how the hospitals are

functioning Only thing is Government also is not satisfied that all the facilities that they have so far provided to these hospitals. That is why Government is anxious to strengthen these hospitals. దీనిలో ప్రాంతీయ తత్వమేమీలేదు ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం చేయడానికి ఆలోచిస్తున్నది

శ్రీ యస్ ఆర్ టి పి. యస్. వీరపరాజు (సాలూరు) —లక్ష జనాభా గలిగిన సాలూరు తాలూకా హాస్పిటల్‌లో 30 బెడ్స్ మాత్రమే వున్నాయి. అక్కడ యింకా ఎన్ని బెడ్స్ అదనంగా పెంచుతారో మంత్రిగారు తెలియ జేస్తారా ? అక్కడ ఎక్స్-రే యూనిట్ కూడా లేదు.

శ్రీ ఎ. మదన్ మోహన్ :—వారి తాలూకాయే కాదు, నా నియోజక వర్గం—డివిజన్‌లో కూడా, అక్కడ రెండు మూడు లక్షల జనాభా వుంది, పట్టణంలోనే 50 వేల జనాభా వుంది,—ఎ గ్రేడ్, స్పెషల్ మునిసిపాలిటి మా వద్ద 26 బెడ్స్ మాత్రమే వున్నాయి నిధులు వస్తే వారి ఆసుపత్రిని, మా ఆసుపత్రిని స్ట్రెంథెన్ చేయడానికి వీలవుతుంది

శ్రీ కాసు వెంకట కృష్ణారెడ్డి :—అధ్యక్షా, మంత్రిగారు గుంటూరు జనరల్ హాస్పిటల్ గురించి చదివి టువంటి లిస్టు చాలా బాగుంది కాని యీ మధ్యన అక్కడ వున్న సూపరింటెండెంట్ ఎంతో కష్టపడి ఒక జనరేటర్ సంపాదిస్తే, కనీసం దానికి ఒక షెడ్డు కూడా కట్టించే స్థితిలో లేదు యీ ప్రభుత్వం. బాట్ పేమెంట్సు 8000 వరకు వుంటే 1500 మందికి కూడా సరిపడేట్లు డబ్బు కేటాయించడం లేదు ఈ కేటాయింపును పెంచడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ ఎ మదన్ మోహన్ :—నేను అది ఎగ్జామిన్ చేయాలి.

శ్రీ ఎన్ ఎస్ ఎన్. రెడ్డి :—మంత్రిగారు విశాఖపట్నం గురించి చెప్పారు. లిస్ సింపతీ వల్ల లాభం లేదు నేను మొన్న పడిపోయి, కాలు విరిగితే హాస్పిటల్‌లో బాండేజ్ కట్టడానికి కాటన్ లేదు. బయట స్టోర్సులో కొనుక్కు న్నాను. ఉన్న మందులన్నీ పిల్ ఫరేజ్ అయిపోతున్నవి బయట బజారులో అమ్మేస్తున్నారు, పేషెంట్సుకు యివ్వడానికి మందులు లేవు. అక్కడ దూది కూడా లేని పరిస్థితి వుంది. అంచేత, వున్న ప్రపోజల్స్ శాంక్షన్ చేసి యీ పరిస్థితిని బాగుచేయడానికి చర్యలు తీసుకుంటారా ?

Sri A Madan Mohan :—We have to detect the K. Ds. in the K.G. Hospital. I hope the hon. member will help me in this.

శ్రీ యస్. ఆళ్వార్ దాస్ (విశాఖపట్టణం—1) :—సౌత్ ఇండియాలోనే ఒకప్పుడు ఫేమస్‌గా వుండిన కింగ్ జార్జ్ హాస్పిటల్‌ను ప్రాంతీయ హాస్పిటల్‌గా చేసే ప్రపోజల్ ఏమైనా వుందా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—గౌ. సభ్యులు ఇప్పుడే సభలోనికి ప్రవేశించినట్లుగా వుంది. ఇంతవరకు జరిగిన చర్చ వారికి తెలియదనుకుంటాను. ఆయా ప్రాంతాలలోని ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, యీ హాస్పిటల్స్‌ను స్ట్రెంతెన్ చేయడం జరుగుతుంది ఈనాడు కె జి హాస్పిటల్ గురించి ఆలోచిస్తున్నామంటే, గుంటూరు హాస్పిటల్‌ను డెవలప్ చేయగూడదని కాదు. అక్కడ వుండే ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని మొదట దీని స్ట్రెంథెన్ చేయాలనే ఆలోచన వుంది

శ్రీ యస్ అళ్వార్ దాస్ —నా స్పెసిఫిక్ క్వొశ్చన్ ఏమంటే, కె జి. ని చేస్తున్నారా, లేదా ? అని

శ్రీ ఎ మదన్ మోహన్ :—చేసే ప్రయత్నం చేస్తున్నాం.

## Veterinary Hospital at Vempally, Pulivendla Taluk

174—

*3082 Q—Sri Y S Raja Sekhara Reddy (Pulivendla) —Will the Minister for Animal Husbandry be pleased to state ·

(a) whether there is a proposal to open a Veterinary Hospital at Vempally of Pulivendla Tq. Cuddapah District, and

(b) if so, when it will materialise?

శ్రీ బి. రామదేవ్ .—(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇది ఫిర్కా హెడ్‌క్వార్టర్సు విలేజ్. అక్కడ ఆరెలు ఒకటి వుంది. ఇది అప్‌గ్రేడ్ చేసే ప్రశ్న లేదు. ఇది పనిచేస్తున్నది ఇప్పుడు అవసరం లేదని ప్రభుత్వం అనుకుంటున్నది. అందువలన ఆ హాస్పిటల్ పెట్టే ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ వై. ఎస్. రాజశేఖర రెడ్డి ·—వేంపల్లిలో పశువుల హాస్పిటలు పెట్టాలని ఒక ప్రపోజలు అక్కడ వుండే రీజియనల్ డైరెక్టరుగారు హైదరాబాదు పంపించినట్లుగా, తరువాత, డైరెక్టరుగారు రికమెండ్ చేసిన తరువాత గవర్నమెంటుకు చేరినట్లుగా తెలుస్తున్నది. ఇప్పుడు మంత్రిగారు అటువంటి ప్రపోజలు లేదు, యీ ప్రశ్న ఉత్పన్నం కాదు అంటున్నారు. అదిగాక, వేంపల్లి అనేది ఒక పెద్ద ఊరు. దాదాపు 15 వేల జనాభా వున్నది. అక్కడ పశువుల హాస్పిటలు సౌకర్యం మాత్రం లేదు. దాని చుట్టుప్రక్కల పదిమైళ్ల వరకు ఎటువేపూ పశువుల ఆసుపత్రి సౌకర్యం లేదు. ఇక్కడ అడవులు ఎక్కువగా వున్నందువలన, పశు సంపద కూడా ఎక్కువగా వున్నది ఈ పశు సంపదకు కావలసిన ఆసుపత్రి సౌకర్యం మాత్రం లేదు. చాలా కష్టంగా వుంది. మంత్రి గారు దీని గురించి వివరించాలి.

శ్రీ బి. రామదేవ్ — ఇప్పుడే — రీజినలు డైరెక్టరుగారి ప్రపోజలు డైరెక్టరుగారికి వచ్చినట్లుగా తెలుస్తున్నది అది ప్రభుత్వానికి రాంగానే తగు చర్య తీసుకుంటాము.

## Arranging of 'Conducted Tours" for Devotees of Lord Venkateswara

175—

*2570 Q.—Sri A. Eswara Reddy :—Will the Minister for Tourism be pleased to state :

(a) whether the Andhra Pradesh Tourism Development Corporation is arranging 'conducted tours' for the convenience of devotees of Lord Venkateswara , and

(b) if so, the details of such 'conducted tours' ?

The Minister for Tourism (Smt, Roda Mistry) —(a) No, Sir.

(b) Does not arise

శ్రీ ఎ ఈశ్వర రెడ్డి —అధ్యక్షా, తిరుపతి ప్రక్కనే చంద్రగిరి మహల్, ఇటు కాళహస్తి, కైలాసకోన మొదలయిన చాలా యాత్రా కేంద్రాలు వున్నాయి టూరిస్టు సెంటర్సుగా వెలుస్తున్నవి వీటికన్నింటికి కండక్టెడ్ టూర్సు టూరిజమ్ డిపార్టుమెంటువారు కండక్టు చేస్తే బాగుంటుంది, ఏదో చేస్తున్నట్లు పేపర్సులో చూశాము దీని గురించి ఏమైన ప్రతిపాదన ప్రభుత్వం ముందు వున్నదా ?

*Smt Roda Mistry : —Travel and Tourist Corporation is contemplating to run tours They even started one in April last year But we don't have buses We are hiring them from the Corporation and the rates charged by them are not economical feasible TTC will acquire 8 buses Very soon we are going to have 8 buses As soon as they come we will certainly undertake tours to the most deserving places of tourist interest including Tirupati

Sri Bhattam Sriramamurthy. Will the Minister reconsider the question of converting some of the tourists as devotees with her charming personality

Smt Roda Mistry: Certainly I am a devottee of Lord Venkateswara and it will be much pleasure to do what the hon. Member says into devotees

శ్రీ ఎన్. పి. వెంకటేశ్వర చౌదరి .—ప్రశ్నలో—ఎ కి సమాధానంగా 'లేదు' అని చెప్పారు తరువాత ప్రైవేటు బస్సులు తీసుకుని ఆపరేట్ చేస్తున్నామన్నారు. హైదరాబాదు నుంచి తిరుపతికి కండక్టెడ్ టూర్సు ఏర్పాటు చేసినట్లు పేపర్సులో వచ్చింది, మేముకూడా చూశాము మొదట ప్రశ్నకు లేదు అన్నారు, తరువాత ప్రైవేటు బస్సులు తీసుకుని రన్ చేస్తున్నామన్నారు. ప్రైవేటు బస్సులు హైర్ చేసి కండక్టు చేసినా, అది చేసేది టూరిజమ్ డిపార్టుమెంటేగదా.

Smt Roda Mistry .—The question is very clear. It says whether the Andhra Pradesh Tourism Development Corporation

arranging conducted tours for the convenience of devotees of Lord Venkateswara My answer is 'no' Regarding running of tours we will certainly do when we acquire buses

శ్రీ ఎన్. పి. వెంకటేశ్వర చౌదరి :— ఎవరు కండక్టు చేస్తున్నారు? టూరిజమ్ డిపార్టుమెంటువారేనా, లేక యింకెవరైనానా ?

శ్రీమతి రోడామిస్త్రి :—టూరిస్టు కార్పొరేషన్ కొన్ని దినాలు చేసింది. లాస్ రావడం వలన, అది బంద్ అయిపోయింది.

Misuse of 'CARE' Food in Gurappavalasa

176—

1681 Q.—Sarvasri K. Govinda Rao and Ch. Vittal Reddy .— Will the Minister for Education be pleased to state .

(a) whether any complaints have been received about the misuse of 'Care Food' in Gurappavalasa, Pachipenta Samithi, Srikakulam district

(b) whether certain dealers at Pachipenta had been arrested by the Police on 8-6-78 for having found 'Care Food' bags at their residences and later let off ;

(c) whether any effort had been made find out the culprits who were illegally selling 'Care Food' to these dealers , and

(d) if so, the action taken thereon ?

విద్యాశాఖా మంత్రి (శ్రీ బి. వెంకట్రామ రెడ్డి) -(ఎ) లేదండీ

(బి) లేదండి. ఈ సంగతి విద్యాశాఖ వారికి తెలియదు

(సి) మరియు (డి) ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావు.

శ్రీ కె. గోవిందరావు — అధ్యక్షా, ఇంతకంటే సత్యదూరమైన విషయం యింకేమి వుంటుంది. ఆ కేర్ ఫుడ్ కొంతమంది డీలర్సు వద్ద పట్టుకుని పోలీసులకు అప్పగించిన తరువాత, ఏమీ లేదని మంత్రిగారు అంత తేలిగ్గా చెబితే ఎట్లా సాలూరు రిప్రజెంటేటివ్ కూడా యిక్కడనే ఉన్నారు. ఆయన దానికి విట్‌నెస్ కూడా.

శ్రీ బి వెంకటరామ్‌రెడ్డి :—అధ్యక్షా, వారు అడిగిన ప్రశ్నకు సంబంధించి వంతవరకు నేను చెప్పినదంతా కూడా కరక్టే గురప్పవలసలో ఏమైనా పట్టుకున్నారా ? అంటే, అక్కడేమీ పట్టుకోలేదని చెప్పాను. పాచిపెంటలో పట్టుకోవడం జరిగింది పాచిపెంట, వాగుల, చెన్నూరు, వుద్దండి, పెదకందూరు, గుమ్మడిగుంట అనేచోట్ల యిట్లాంటిది జరిగిందని అనుమానంలో ట్రైబల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటుకు కూడా రిఫర్ చేయడం జరిగింది. ఈ పాచిపెంట గ్రామంలో మాత్రం పోలీసులకు కంప్లెయింట్ చేయడం జరిగింది వారిని అరెస్టు చేసి వొదిలేశారా ? అంటే — అరెస్టు చేసి వొదిలేసిందీ లేనిదీ మాకు తెలియదు

గాని, ఇన్వెస్టిగేషన్ జరిగింది చార్జిషీటు ఫైల్ చేస్తున్నారని మాత్రం మాకు ఇన్ఫర్మేషన్ వుంది. పోతే పేర్ల కనులమ్మ. శేఖరావు, అప్పారావు అనేటటువంటి వారివద్ద యీ కేర్ ఫుడ్ బస్తాలు పట్టుకున్నారు అందువలన, ప్రశ్నకు సరియైన సమాధానం యివ్వబడిందని మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి —ఇప్పుడు మంత్రిగారు చదివిన గ్రామాలన్నీ శ్రీకాకుళం జిల్లాలోనే ఉన్నాయా ? తరువాత — 8-6-78న వారిని తీసుకు పోయి, పోలీసుస్టేషనులో విచారణ చేసి, వొదిలిపెట్టారా ? అని ప్రశ్నలో అడగడం జరిగింది. వొదిలివేయడం వాస్తవం అవునా, కాదా ? ఒకవేళ వాస్తవమైతే, మీరు చదివిన గ్రామాలలో కేర్ ఆహారం దుర్వినియోగం చేసి నట్లయితే, దానిపైన చర్యలు తీసుకునేందుకు పూనుకుంటారా ?

శ్రీ బి వెంకట్రామ రెడ్డి - వాళ్లపై వెంటనే చర్యతీసుకోవడం జరిగింది ఆరోజున — నేనిప్పుడు చదివిన పేర్లుగల వారివద్దనున్న బస్తాలతోసహా వారిని పట్టుకోవడం జరిగింది, కేసు ఇన్వెస్టిగేటుచేసి, ఛార్జిషీట్ ఫైలు చేయవలసి వున్నది, చేస్తున్నారు కూడా వారిని అరెస్టుచేసి, వొదిలి పెట్టారా లేదా అనే దానికి మాత్రం మాకు సమాచారం లేదు.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :— చార్జిసీటు ఫైల్ చేయవలసి వున్నది– అంటున్నారు. ప్రశ్న వేసి చాలా రోజులైందిగదా. ఇంకా చార్జిసీటు ఫైలు చేసే విషయం విచారణలో వుంది అంటున్నారు, ఇంకా ఎంతకాలం పడుతుంది ? ఒకటి రెండు సంవత్సరాలు పడుతుందా ?

9.10 a. m శ్రీ బి. వెంకట్రామ్ రెడ్డి — పోలీసు రిపోర్టు యివ్వడంలో జాప్యం జరగ లేదు. ఆ తరువాత, దానికి సంబంధించి జరగవలసిన చర్య గురించి నేను సమాధానం చెప్పవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వెంకటరావు —— కేర్ ఫుడ్ ఎక్కడకు ఎంత వస్తోంది ఎవరు ఎట్లా పంచుతున్నారు అనే అజమాయిషీ ఏమీ లేదు వారి డిపార్టుమెంటుకే సంబంధం వుంది. నాన్ అఫీషియల్స్‌కి సంబంధం ఏమీ లేదు. అందువల్ల నాన్ అఫీషియల్స్ కూడ అజమాయిషీ చేయడానికి వీలుగా వారి ఇన్‌వాల్వ్‌మెంటును వుండేటట్లు చేస్తారా ?

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి —ఇలాంటివాటిల్లో కొన్నిచోట్ల దుర్వినియోగం వుండవచ్చు. కాని గౌరవ సభ్యులు చెప్పినట్లు నాన్ అఫిషియల్స్ ఇన్‌వాల్వ్ మెంటు బాగుంటుందనే సూచనను తీసుకుంటున్నాను ఏమి చేస్తే పటిష్టముగా నడపగలుగుతామనేది పరిశీలన చేస్తాము. కమిటీలలో వున్న నాన్ అఫీషియల్స్ కూడ అందులో భాగమును పంచుకునే పరిస్థితి రావడం దురదృష్టకరము. అంత కన్న పటిష్టమైన పద్ధతి వుంటే తప్పకుండా పరిశీలన చేద్దాము.

శ్రీ యన్. యన్. యన్. రెడ్డి :— గట్టి చర్యలు తీసుకుంటారా ?

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి :—తీసుకుంటాము.

శ్రీ యస్.ఆర్.టి పి.యస్ వీరపరాజు —8-6-78 న జరిగినపుడు ఇంత వరకు చర్య తీసుకొనక పోవడానికి కారణమేమిటి ?

శ్రీ బి వెంకటార్మిరెడ్డి — చర్య తీసుకున్నామని మనవిచేస్తున్నాను. పోలీసుకు రిపోర్టు యిచ్చాం స్టాక్ సీజ్ చేశాము. కంప్లెయింట్ రిజిష్టర్ చేయడం, కేస్ రిజిష్టర్ చేయడం జరిగింది. ఛార్జి షీట్ ఫైల్ చేయడం, కష్టడీలోకి తీసుకొనడము పోలీసువారు చేయవలసిన చర్య. మా వైపునుంచి వెంటనే చర్య తీసుకున్నాం.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు .— తమ వైపు నుంచి తీసుకునే చర్య కంప్లెయింట్ చేయడము వరకే అన్నారు. ఈ డిపార్టుమెంటు నుంచి వెళ్ళిన తరువాత పోలీసు కష్టడీలోకి తీసుకుని ఛార్జిషీట్ ఫైల్ చేయకపోతే ఎందుకు చేయలేదు అని డిపార్టుమెంటువారు పర్స్యూ చేశారా ? లేటెస్టు పొజిషన్ ఏమిటి?

శ్రీ బి వెంకటార్మిరెడ్డి — ఛార్జి షీటు ఫైల్ చేయడానికి కావలసిన సమాచారమును యిచ్చాము. స్టాక్ సీజ్ చేసి, హేండ్ ఓవర్ చేశాము. ఇన్వెస్టిగేషనులో వుంది. ఛార్జి షీటు ఫైల్ చేయబోతున్నట్లు వారు తెలియచేశారు.

శ్రీ పి. రంగారావు (బందరు) — ఇది చాల బాధ్యతారహితంగా వుంది. చర్యతీసుకొనువరకు చూడవలసిన బాధ్యత వీరిదే. ఈ డిపార్టుమెంటు పూర్తి బాధ్యత తీసుకోవాలి. అది కాదని చెప్పగలరా ?

శ్రీ బి. వెంకటార్మిరెడ్డి — బాధ్యతా రహితమనడం న్యాయము కాదేమో. మాకు వున్న బాధ్యతను పూర్తిగా నిర్వర్తించాం కష్టడీలోకి తీసుకుని జైలులో మేమే వేయాలంటే ఆ పవర్స్ గౌరవ సభ్యులు మాకు యిప్పిస్తే మేమే చేస్తము.

శ్రీ సిహెచ్ విఠల్ రెడ్డి — పర్స్యూ చేస్తారా ?

శ్రీ బి. వెంకటార్మిరెడ్డి .—చేస్తున్నాము.

## ALLOTMENTS OF FUNDS TO THE INSTITUTION BY UGC

177—

*1789 Q Sri Paladugu Venkata Rao .—Will the Minister for Education be pleased to state ·

(a) the creteria followad by the UGC in allotting funds to the State and to the Institutions , and

(b) whether it is a fact that UGC is not providing funds to our Institutions to the extent necessary ?

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి .—(ఎ) విశ్వవిద్యాలయ నిధులు సంఘం, రాష్ట్రం వారిగా నిధులు కేటాయిస్తున్నట్లు కనిపించలేదు. ఈ సంఘంనుండి, వాటా ప్రాతిపదికపైన ఒక్కొక్క సంస్థకు రూ. 8 00 లక్షల నుండి రూ. 10.00 లక్షల వరకు ఆర్థిక సహాయం లభిస్తుంది. అయితే, కొన్ని నిబంధనల విషయంలో ఆ సంఘం సంతృప్తి చెందిన మీదట మాత్రమే పై సహాయం అందజేస్తుంది.

(బి) కాదండి.

శ్రీ పి. వెంకటరావు — గ్రాంట్ అంటే విరాళము అని ట్రాన్స్‌లేట్ చేశారు. ముందు మన గవర్నమెంటు దానిని విత్‌డ్రా చేసుకోవడం మంచిది. యు. జి.సి. గ్రాంట్ కాని అది విరాళం కాదు మన స్టేటు గవర్నమెంటుకు ఎంత మొత్తము గ్రాంటు వస్తుంది. అది సరిపోతుందా ? యూనివర్శిటీలలో వున్న రిసెర్చి స్కాలర్స్‌లో ఎవరికైతే రికమెండ్ చేస్తున్నారో వారికి స్కాలర్‌షిప్స్ దొరకడం లేదనే కంప్లెయింట్ వుంది.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి — సరిపోయినంత వస్తున్నదా లేదా అంటే యుజిసి వారు కొన్ని నారమ్స్ పెట్టుకున్నారు. దాని ప్రకారం ఏ కాలేజెస్ శాటిస్‌పై అవుతున్నాయో వాటికి మేటింగ్ గ్రాంట్ యివ్వగానే వారు అసిస్టెన్స్ యిస్తున్నారు. ఆ రకంగా 32 కాలేజీలు గ్రాంట్‌కి ఎలిజిబుల్ అయినాయి. ఇప్పటికి అసిస్టెన్స్ శాంక్షన్ అయినవి 20 గవర్నమెంటు కాలేజీలు వున్నాయి. నారమ్స్ చదువుతాను Colleges established after June, 1972 should be permanently affiliated to the University and should have a minimum enrolment of 40( students in Degree Classes and atleast 20 suitable qualified permanent teachers in respect of Men's College located other than backward areas, Colleges located in backward areas should have a minimum enrolment of 200 students in Degree Colleges and atleast 10 suitable qualified permanent teachers Colleges where 50% or more of the students population comes from Scheduled Castes and Scheduled Tribes also treated as Colleges in backward classes All colleges for Women in respect of their location will be treated on par with located in backward areas in respect of students enrolment and faculty strength.

శ్రీ యస్. జైపాల్‌రెడ్డి (కల్వకుర్తి) :— స్టేటు గవర్నమెంటు తరఫున కూడ మన యూనివర్శిటీలకు యుజిసి ఏర్పాటు చేస్తామని ప్రకటన ముఖ్యమంత్రి గారు చేశారు. అది ఎంతవరకు వచ్చింది ?

What steps have been taken in that direction ? Will the Minister explain ?

Sri B Venkatram Reddy :— I wish that it should be asked putting a seperate question; because it relates to the norms to the grants given by the U. G C and the State U G C. which has not yet come into existance It is a seperate question

Mr Deputy Speaker .— Is there any contemplation to have such a thing ?

Sri S Jaipal Reddy :— At least you confirm your statement. Our Education Minister is not so ignorant as to reply that he do not know what is going on

Sri B. Venkatram Reddy :— The question of being ignorant does not arise Whatever I say here may be premature if I do not have sufficient informatiou with me

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి (పరవాడ) :— శ్రీ రాష్ట్రములో వున్న అనేక విద్యా సంస్థలకు యుజిసి నుంచి తగిన నిధులు రాలేదని, న్యాయం జరగలేదనే అభిప్రాయం వుంది జె.యన్ టి.యు. దానిలో ఒకటి. దక్షిణాది రాష్ట్రాలకు

యుజీ. వేరే కావాలనే వాదనను మంత్రిగారు లేవదీశారు సరియైనది. ఉబలైనది అది కాబట్టి మనకు న్యాయము సమకూర్చుకొనడానికి ఏకమైన చర్యలు తీసుకొనడానికి ప్రయత్నం చేస్తున్నారు? కేంద్రానికి ఎటువంటి అభ్యర్థన చేశారు?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—గౌరవ సభ్యులు వ్యక్తము చేసిన అభిప్రాయంతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను యుజిసి మన రాష్ట్రములో వున్న విశ్వవిద్యాలయాలకు తగిన న్యాయం చేకూర్చడం లేదనే అభిప్రాయం నాకు కూడ వుంది. దక్షిణాదిలో వున్న విశ్వవిద్యాలయాలన్నింటికి సౌత్ ఇండియన్ యూనివర్సిటీ గ్రాంట్సు కమీషన్ కావాలని, హైదరాబాదులో క్యాంప్ ఆఫీసు పెట్టాలని చెప్పిన మాట వాస్తవము స్వయంగా కలుసుకుని వారు చేస్తున్న అన్యాయమును చెప్పడం జరిగింది. లెటర్ ద్వారా తెలియచేయడం జరిగింది విద్యామంత్రుల సమావేశములో ఇది వ్యక్తం చేయడం జరిగింది. ప్రజాప్రతినిధులద్వారా అయితేనేమి ప్రభుత్వంద్వారా అయితేనేమి ప్రయత్నం చేస్తున్నాం

శ్రీ యస్ ఆళ్వార్ దాస్ :— యుజిసి గ్రాంట్స్ మన స్టేటులోని యూనివర్శిటీలకు ఎంత వస్తున్నది? యుజిసి అసిస్టెడ్ కాలేజెస్ యు.పి లోను, తమిళనాడులోను ఎన్ని వున్నాయి? మన రాష్ట్రములో ఎన్ని వున్నాయి? ఆంధ్రప్రదేశ్ లో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు ఓపెన్ చేయకుండా చేయడానికి కారణమేమిటి? You must understand the spirit behind it 9-20 a. m.

Sri B Venkatram Reddy :— I understood the spirit

Sri Aalwar Das —What is the percentage of grants we are getting in relation to the total grants i e, when compared to other states?

Sri B Venkatram Reddy :—That information, I am not having at the moment.

Sri S Alwar Das .—Thousands of colleges in North and South India are having Post Graduate Courses with the assistance of U G.C. What action is our Government taking to pursue the U G.C. in this respect?

Sri B Venkatram Reddy :— I have already submitted that we are pursuing the U G.C for grants for favour P G, Centres We are discussing with them I am convinced that they are not treating us equally with those (Universities) of the North We are making all our efforts We are pressing the UGC through Members of both the the Houses of Parliament

శ్రీ యం ఓంకార్ :—యు జి సి వారు 20-7-78 నాడు కాకతీయ యూనివర్శిటీ, వరంగల్లు నాగార్జున యూనివర్శిటీ. గుంటూరుల గురించి ఈ రెంటికి యు జి.సి గ్రాంటు అర్హత వున్నదా లేదా అనే విషయం పరిశీలించి లెటర్ వ్రాశారు. దానిప్రకారం స్టేటు గవర్నమెంటు కాకతీయ యూనివర్శిటీకి 2 కోట్ల నిధి రిజర్వుచేస్తే అప్పుడు మాత్రమే తమ సహాయం లభిస్తుందని వారు వ్రాశారు దాని దృష్ట్యా రెండు కోట్ల నిధిని రిజర్వుచేసి వారికి యిచ్చారా? యు.జి.సి. సహాయం వారికి లభిస్తున్నదా?

శ్రీ బి. వెంకట్రామా రెడ్డి:—సెక్షన్ 12–ఎ. క్రింద రికగ్నైజ్ కావాలంటే యు.జి.సి. వారు రెండు కండిషన్స్ పెట్టారు అవి

7 That the State Government should amend the Universities Act and the Statutes in respect of the Universities as listed by the U.G.C.

2 The assistance from Commission should be provided only after the State Government has actually created assets of Rs 2 crores for each University envisaged in the rules

దీనిలో ఒక క్లాసు విషయంలో మేము అభ్యంతరం తెలిపాము మిగిలిన విషయాలు మొత్తం ఒప్పుకున్నాము. ఆ క్లాజు ఏమిటంటే కాకతీయ యూనివర్శిటీలో, నాగార్జున యూనివర్శిటీలో వుండే వైస్ ఛాన్సలర్స్ తప్పు చేసినప్పుడు వారిపై చర్య తీసుకొనడానికి, రిమూవ్ చేయటానికి సుప్రీంకోర్టులో కాని, హైకోర్టులో కాని పని చేస్తున్న లేక రిటైర్ అయిన జడ్జి ద్వారా విచారణ చేయించి, ఆ వైస్ ఛాన్సలర్స్‌కు సంజాయిషి చెప్పుకొనే అవకాశం యిచ్చిన తరువాత కూడా తప్పు చేశారనే ఉద్దేశ్యానికి వైస్ ఛాన్సలరీ వస్తే ఆ వైస్ ఛాన్సలర్‌ను తీసివేయవచ్చునని ఆ క్లాజులో వుంది. ఇటువంటి క్లాజు ఉస్మానియా యూనివర్శిటీ యాక్టులో, ఆంధ్ర యూనివర్శిటీ యాక్టులో, వెంకటేశ్వర యూనివర్శిటీ యాక్టులో వుంది. అందువల్ల కాకతీయ, నాగార్జున యూనివర్శిటీల యాక్టులలో అది గూడా పొందించడం జరిగింది. వైస్ ఛాన్సలర్‌ను తొలగించే అధికారం ఛాన్సలర్‌కు వుండకూడదు

Vice Chancellor is above the scrutiny of the Legislature అనే మాటను వ్యక్తం చేస్తూ ఆ క్లాజు తీసివేయండి అన్నారు మూడు యూనివర్శిటీలలో ఏవిధమైన క్లాజులు పెట్టామో అదే క్లాజు ఇక్కడ కూడా పెట్టాము కనుక దానికి మాత్రం ఎమెండ్‌మెంట్ పెట్టము. మిగిలిన విషయాలలో ఎమెండ్‌మెంట్స్ పెట్టటానికి సిద్ధంగా ఉన్నామని వారికి ఉత్తరం వ్రాశాము. వారి నుండి ఇంకా సమాధానం రాలేదు. రెండు కోట్ల నిధి గురించి సభ్యులు అడిగారు. నాగార్జున యూనివర్శిటీకి స్టేటు గవర్నమెంటు 97.50 లక్షలు. కాకతీయ యూనివర్శిటీకి 185.50 లక్షలు ఇవ్వడం జరిగింది. ఇది వారు ఖర్చుపెట్టి యుటిలైజేషన్ సర్టిఫికేటు ఇచ్చిన తరువాత మిగిలింది ఇవ్వటానికి సిద్ధంగా వున్నాము. అందు కోసం 12-ఎ క్రింద రికగ్నిషన్ రావలసిన అవసరం లేదు. వైస్ ఛాన్సలర్స్‌కు సంబంధించిన ఆ క్లాజును ఒప్పుకుంటే మిగిలిన వాటికి ఎమెండ్‌మెంట్స్ పెట్టటానికి మేము సిద్ధంగా వున్నాము. వాటిని సిద్ధం చేస్తున్నాం. వాటి విషయంలో చర్యలు తీసుకుంటున్నాము.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:—యు.జి.సి పర్మిషన్ తీసుకోకుండా జె.ఎన్.టి.యు. పెట్టారు కాబట్టి దానికి అభ్యంతరాలు పెడుతూ వచ్చారు. కాకతీయ, నాగార్జున యూనివర్శిటీలు యు.జి.సి వారి పర్మిషన్‌తో పెట్టినవే. వారి పర్మిషనుతో పెట్టినవాటి విషయంలో కూడా, తెలిసోని షరతులు పెట్టి వెనక్కి గుంజుతున్నారు. ఈ ప్రభుత్వం వచ్చినప్పటినుండే కాదు, చెందటినుంచికూడా యు.జి.సి వల్ల మనకు అన్యాయం జరుగుతున్నది యు.జి.సి వారు ఈ రాష్ట్రంపట్ల వివక్ష

చూపిస్తున్నారు, అన్యాయం చేస్తున్నారు అనటానికి అన్ని వివరాలనూ మాకు తెలియచేస్తే ప్రజాప్రతినిధులమైన మేము కూడా వత్తిడి చేయటానికి వీలుంటుంది కనుక ఇవాళ కాకపోతే ఇంకోసారైనా మొత్తం ఆ వివరాలు టేబుల్ మీద పెడతారా ?

శ్రీ బి. వెంకటరామారెడ్డి :—గౌరవసభ్యులు చెప్పిన విషయం చాలా సమంజసమైనది. ఇవన్నీ కన్సల్టేటివ్ కమిటీ ముందు పెడతాము. ఎవరు వివరాలు కావాలన్నా ఇస్తాను వారు చేసే ప్రయత్నాలకూ సదా ధన్యవాదాలు తెలియచేస్తాను

శ్రీ పి. వెంకటరావు.—మనకు అన్యాయం జరుగుతున్నదని మంత్రిగారు కూడా ఒప్పుకున్నారు, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహారులలో చాలా కాలెవెల్‌లో కూడా పి.జి. సెంటర్స్ పెట్టి ఇప్పుడు కొత్తగా పెట్టటానికి వీలులేదని సీలు వేసిన పరిస్థితి వుంది. దాని వల్ల మనం పెట్టుకోటానికి వీలు లేకుండా పోతున్నది. కేవలం కన్సల్టేటివ్ కమిటీలో మాట్లాడినంత మాత్రాన ఇది పరిష్కారం కాదు. ఇక్కడ ఈ సభల్లో మనం ఒక గంట చర్చించి ఏకగ్రీవంగా ఒక తీర్మానం చేసి పంపితే బాగుంటుంది ఆ రకంగా మనం ఫయిట్ చేయటానికి సిద్ధపడాలి.

Let us go to the U G.C. with unanimous resolution Let us fight with them

శ్రీ బి వెంకటరామారెడ్డి:—ఫయిట్ చేయడం అంటే వారి ఉద్దేశం ఏమిటో నాకు తెలియదు కాని తప్పకుండా యు జి.సి. వారి మీద వత్తిడి తగిన పద్ధతులలో తీసుకువచ్చే ప్రయత్నానికి మేము అంగీకరిస్తాము.

శ్రీ పి. వెంకటరావు :—ఒక గంట చర్చకు అవకాశం ఇవ్వండి.

Mr Deputy Speaker : If you agree for one hour discussion I have no objection It is an important issue.

Sri B. Venkatram Reddy: If the Hon'ble Dy. Speaker has no objection, I agree for one hour discussion,

Mr Deputy Speaker :—To-day we will take this subject from 11-00 a m to 12-30 p m

శ్రీ ఎస్. అళ్వార్ దాస్.—అనంతపురం జిల్లా కేంద్రం, అక్కడ..

శ్రీ బి. వెంకటరామారెడ్డి —అనంతపురం ప్రయత్నం చేస్తున్నాము. ఇటీవల కేంద్రమంత్రిగారు పర్మిషన్ లేకుండా పెట్టారు అన్నట్లుగా మాట్లాడారు. మేము ప్రయత్నం చేస్తున్నాము.

## Enquiry on behaviour of Director Of Oriental Manuscripts

178—

*1712 O—Sri M. Omkar :—Will the Minister for Education be pleased to state;

(a) whether any enquiry has been conducted by the Government on the conduct and behaviour of the Director of Oriental Manuscripts, and

(b) if so, whether the report will be placed on the Table of the House?

శ్రీ వి. వెంకటనారాయణ (విద్యాశాఖామంత్రిగారి తరఫున) —

(ఎ) అవునండి.

బి. ఈ విషయం పరిశీలనలో వుంది అయినప్పటికి యీ ప్రశ్నకు సమాధానం వ్రాయబడిన తరువాత ప్రభుత్వం పరిశీలించి డైరక్టరు గారికీ కాలపరిమితి అయిపోవడం చేత అవసరం లేదని వారు సర్వీసు నుంచి తప్పుకోవచ్చనే నిర్ణయం తీసుకుంది అందుచేత డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ టేబిలుమీద పెట్టవలసిన అవసరం లేదు. వారి వుద్యోగం పూర్తి అయిందని మనవి చేస్తున్నాను.

9-30 a. m. శ్రీ యం. ఓంకార్ — ఇది తీవ్రమైనటువంటి విషయం నేను యిదివరకు మంత్రిగా వున్న శ్రీ భాట్టం శ్రీ రామమూర్తిగారికి 30 జూలై 77 నాడు కంప్లేంటు యిచ్చాను. ఆ కంప్లేంటు ఇవ్వడంతో పాటు నేను చేసిన ఆరోపణలు రుజువు చేయడానికి వీలు అయిన యితర పత్రాలు కూడ ఇచ్చాను. ఆయన స్వదస్తూరితో వ్రాసిన 20 వుత్తరాలు యిచ్చాను. ఇందులో నేరం ఆరోపించింది ఏమంటే ఎపాయింటుమెంట్సులో, ప్రమోషన్సులో, చట్టాలను రూల్సును ధిక్కరించి యిర్రెగ్యులర్‌గా చేశాడని, విపరీతమైన లంచగొండితనం జరిగిందని, దానిని వ్యభిచార కేంద్రంగా మార్చాడని, అనేక మంది స్త్రీలను మోసగించాడు అని. అందుకని మేము రిమాండు చేసింది ఏమంటే, ఎంక్వయిరీకి అడ్డంగా వుంటాడని, వెనువెంటనే అతనిని సస్పెండు చేసి, ఆయనతో పాటు యితర డిపార్టుమెంట్సునుండి విచారణ జరిగిందని పేర్కొన్నాం. దానిలో వున్న మరొక విషయం. మంత్రుల, పెద్ద పెద్ద అధికారుల ప్రాపకాన్ని పొందడానికి రీసర్చి స్కాలర్ వ్రాసిన గ్రంథాలను యితను వారి పేరట—అత్తగారి సొమ్ము అల్లుడు దానం చేసినట్లు—అంకితాలు యిస్తూ తమ దుష్ప్రయత్నాలను సాధించుకుంటూ వచ్చాడు. ఇంత తీవ్రమైన ఆరోపణలు చేస్తే వుద్యోగ ఎక్స్‌టెన్షన్ రద్దు చేశాము, యిక అవసరం లేదు అంటున్నారు. ఎక్స్‌టెన్షన్ రద్దు చేశారు, బాగానే వుంది, ఒక విషయం. పూజ్యులు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు 12—9—75 నాడు విద్యాశాఖామంత్రిగారికి సెక్రటరీ గారికి ఒక వుత్తరం వ్రాశారు. చట్టరీత్యా జగన్నాథంగారికి యివ్వవలసిన పోస్టును యివ్వకుండా చేశారు. కేవలం వడ్లమూడి గోపాలకృష్ణయ్యను తీసుకు వచ్చే నిమిత్తం రూల్సును మార్చారు ఆయన కాంట్రాక్టు ముగిసింది, 76వ సంవత్సరములో అయినా న్యాయంగా రావలసిన జగన్నాథం గారికి ఆ స్థానం యివ్వమన్నారు ఇవ్వకపోగా 79వ సంవత్సరంలో కాంట్రాక్టు రద్దు చేస్తున్నారు. ఇన్ని చేసిన తరువాత విచారణ అంశాలు సభ ముందు పెట్టవలసిన అవసరం లేదని నేరాల మీద యాక్షను తీసుకోవలసిన

అవసరం లేదని మంత్రిగారు అంటున్నారు ఇది తీవ్రమైనటువంటి విషయం. ఆయన ఎక్కడ వున్నా నేరాల విచారణ జరుగాలి విచారణ సారాంశం టేబులు మీద పెట్టాలి దానిని అనుసరించి అన్ని చర్యలు తీసుకోడానికి సిద్ధపడుతారా?

శ్రీ వి. వెంకటనారాయణ —అధ్యక్షా. గౌరవ సభ్యులు చెప్పింది వాస్తవం, చాలా సంవత్సరాల నుండి నడుస్తున్న వ్యవహారం. విద్యాశాఖలో వున్నతాధికారి అయిన డైరెక్టరుగారిని ఎంక్వయిరీ చేయుమని వేశాను. ఎంక్వయిరీలో, గౌరవ సభ్యులు ఆరోపించిన ఆ స్త్రీ మరణించినట్లు తేలింది ఆ తరువాత ఒక పిటీషను పెట్టబడింది విరల్ రావు అనే పేరు వుంది అతనిని సమ్మన్ చేస్తే ఎంక్వయిరీ ముందుకు రాలేదు. గౌరవసభ్యులు చెప్పిన పత్రాలు మాత్రం మిగిలినవి. అందుచేత వారు యిచ్చిన వర్డిక్ట్‌లో—

'Enquiry was conducted to see whether there is truth in the complaint It was found after enquiry that the allegations of the mis-behaviour with the lady employee could not be established beyond doubt" అని వారు చెప్పడం జరిగింది ఈ ప్రభుత్వం మార్చిలో వచ్చింది. ఈ విషయం సెప్టెంబరు నెలలో నా దృష్టికి వచ్చింది. అప్పటినుండి ఎంక్వయిరీ చేయించి వివిధ కోణాల నుండి పరిశీలించి

Whether he is honest or not is also a point He does not appear to be honest అనే ధీరిలో యీ వుద్యోగం చాలించమనడం మంచిదని నాకు తోచింది. దానికి ప్రొసీజరు వుండడం వల్ల కొంత కాలవిలంబనం జరిగింది. వారిని షీల్డ్ చేయాలని కాని వారి రసికత్వం కొనసాగనివ్వాలని గాని ఏమీ జరగలేదు. అందుచేత యిది గతజలసేతు బంధనం అనిపించుకుంటుంది. కాలహరణం అనిపించుకుంటుంది. కాంట్రాక్టు టైము అయిపోయింది. వారిని చాలించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

శ్రీ పి వెంకటరావు :—అధ్యక్షా, వ్యక్తుల కోసం సంస్థలను నాశనం చేసే పద్ధతి మంచిది కాదు ఆయన దిగిపోయి ఇరు సంవత్సరాలు అయినా చర్య తీసుకోవలసిందే ఓంకారుగారు చెప్పింది నిజం అన్నారు. ఆయనకు ఆంధ్ర యూనివర్శిటీని గైడ్ చేయడానికి అథారిటీ ఇవ్వబోతున్నట్లు తెలుస్తున్నది. వెంటనే అది విత్ డ్రా చేయండి. దిగిపోయినంతమాత్రాన తప్పులు పోవు. విచారణ కొనసాగించాలి. వచ్చేవారికి సరైన మార్గం ఏర్పడేట్లు చూడాలని కోరుతున్నాను.

శ్రీ వి. వెంకటనారాయణ:— సమాచారం ప్రభుత్వానికి అందిందా అంటే నిజమే అని చెప్పాను విచారణాంశాలు నిజం అనలేదు. కొన్ని ప్రూవ్ అయినవి, కొన్ని కాలేదు ఉద్యోగములో వుంచడం మంచిది కాదని ప్రభుత్వం నిర్ణయం చేయడం జరిగింది.

శ్రీ పి. శోభనాద్రీశ్వరరావు —శ్రీమతి సరళకుమారి అనే ఆమెను డైరెక్టరుగారు అవుట్ ఆఫ్ ది వే ఎపాయింటు చేశారని లోగడ కంప్లైంటు

యివ్వడం జరిగింది-రిటన్‌గా-తనకు రావలసిన ప్రత్యేక ఫేవర్సును దృష్టిలో పెట్టుకొని, ఆవిడ భర్త పొజిషనును దృష్టిలో పెట్టుకొని అవుట్ ఆఫ్ ది వే ఎపాయింటు చేశారనే కంప్లైంటు యివ్వడం జరిగింది దానిమీద విచారణ జరిపించారా? సారాంశం ఏమిటి?

శ్రీ పి. వెంకటనారాయణ :—వారు చెప్పింది నా దృష్టికి రాలేదు. వ్రాతపూర్వకంగా యిస్తే తప్పకుండా పరీక్ష చేయిస్తాను అవుట్ ఆఫ్ ది వే ఉద్యోగములో వుంటు తొలగించే బాధ్యత తీసుకుంటాను.

శ్రీ యం వెంకయ్యనాయుడు (ఉదయగిరి) —అధ్యక్షా, మంత్రిగారు అలాంటి కంప్లేంటు నా వద్ద లేదు స్పెషల్‌గా యివ్వాలన్నారు. యాదగిరి రావు అనే సోషల్ వర్కర్ యితకు ముందు రిటన్ కంప్లేంటు చీఫ్ సెక్రటరీకి యిచ్చాడు. సరళకుమారి అనే అమ్మాయిని అపాయింటు చేశాడు, ఏదో వ్యవహారం నడిపించినందున ఆ అమ్మాయికి పెళ్ళి కాకముందే గర్భవతి అయి ఆత్మహత్య చేసుకున్నది వెంకటసుబ్బమ్మ అనే లెక్చరరు యీయన కారణంగా ఆత్మహత్య చేసుకుంది. దీనిమీద చర్య తీసుకోవాలని ముఖ్యమంత్రిగారికి చీఫ్ సెక్రటరీ గారికి ఫిర్యాదు చేశారు మంత్రి గారికి, వారి మీద ఫిర్యాదు చేసిన తెలియదు అంటున్నారు. అదొక పెద్ద గ్రంథం అటువంటి వ్యక్తి అన్ని అత్యాచారాలు చేస్తూ డిపార్టుమెంటులో వుంటే యిప్పుడు అయిపోయింది అని వదిలిపెట్టడం మంచిది కాదు. డిపార్టుమెంటల్ యాక్షను కాదు, క్రిమినల్ యాక్షన్ తీసుకోవాలి. దాదాపు ఆరుగురు స్త్రీల శీలంతో చెలగాటమాడిన వ్యక్తి తక్షణమే జైలులోకి పంపవలసిన అవసరముంది ఆంధ్ర యూనివర్శిటీకి మిగతా అన్ని యూనివర్శిటీలకు యీ వ్యక్తి గురించి హెచ్చరిక చేయాలి. వారికి అభిమానం వుంటే చక్రవర్తి అని బిరుదు యిచ్చుకోనివ్వండి అది వేరే సంగతి

శ్రీ పి. వెంకటనారాయణ — పరిపాలనలో అభిమానం దురభిమానం అనే ప్రశ్న రాదు. ఇక్కడ వున్న సమాచారం "Sri D. Yadagiri did not appear to give evidence since the petition appeared to be pseudonymous," ఇటువంటి సమాచారం పరస్పరంగా ఉండడంవల్ల ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది తప్ప ఏ వ్యక్తిని రక్షించడానికి కాదు. దుష్ట రక్షణ చేయడం ఈ ప్రభుత్వం ధర్మం కాదు వారు ఇచ్చిన సమాచారాన్ని పరిశీలించి తగు చర్య తీసుకుంటాము.

9-40 a. m. శ్రీ గౌతు లచ్చన్న (సోంపేట) :—శ్రీమతి సత్తెమ్మ అనే ఆమె ముఖ్యమంత్రిగారికి ఇదివరకు ఈయన అరాచకాలు, అక్రమాలు గురించి ఒక పిటిషను ఇచ్చారు అది మంత్రిగారి దృష్టికి వచ్చిందో, లేదో నాకు తెలియదు. వారి గురించి ఒక నోటు కూడా తయారు చేయడం జరిగింది. వీరికి సంబంధించినటువంటి ఉత్తరాలు ఒక కట్ట ఉన్నాయి వాటిని ఏమి లేఖలు అనాలో నేను చెప్పలేను. ఇవన్నీ ఉన్నాయి వీటిని తమద్వారా మంత్రిగారికి అందజేస్తున్నాను. వాటిని మంత్రిగారికి అందజేయడమైనది. వారు రిటైర్ అయినాసరే సమస్య కాకుండా వెంటనే వారిని సస్పెండు చేయాలి. వారి కేసు విచారణ అయ్యేవరకు

వారికి రిటైర్‌మెంటు ఇవ్వకుండా ఉండాలి పరిస్థితులన్నీ పరిశీలనచేసి చట్టం ప్రకారంగా తీసుకోవలసిన చర్యలు తీసుకోనడానికి ఆయన రిటైర్ కాకుండా ఉంచుతారా?

శ్రీ పి వెంకటనారాయణ :—ప్రతిపక్ష నాయకులు ఇచ్చిన పత్రాలు జాగ్రత్తగా పరిశీలించబడతాయి. రిటైర్‌మెంటు క్వశ్చను కాదు.

He was employed on contract basis His term was over and there is no question of his continuation.

శ్రీ గౌతు లచ్చన్న :—ఆ కాంట్రాక్టు కండిషన్సులో ఆయన నీతి నియమాలకు సంబంధించి ఉంటాయి. ఆ కాంట్రాక్టు కండిషన్స్ మాకు అందజేస్తే మేము కూడా చూస్తాము ఆ కాంట్రాక్టు కండిషన్స ప్రకారం ఆ వ్యక్తి నడవకపోతే ఆయనమీద చట్టం ప్రకారంగా ప్రభుత్వం చర్య తీసుకోనడానికి వాక్కు ఉంది. అందువల్ల ఆ కంట్రాక్టు అయిందని ఆయనను రిలీవ్ చేయకుండా తగిన చర్య తీసుకుంటారా?

శ్రీ పి. వెంకటనారాయణ —కాంట్రాక్టు షరతులలో ప్రతిపక్ష నాయకులు చెప్పినట్లుగా ఉంటే తప్పకుండా పరిశీలించవలసిందే. లేకపోతే నేను అవధానంగా ఆన్సరు చేయడం కష్టం అవుతుంది

శ్రీ పి సుందరయ్య (గన్నవరం) —నేరం చేశాడని, తప్పులు చేసాడని రుజువు అయిందని మంత్రిగారు సెలవిచ్చారు. ఒక నేరం చేసిన వ్యక్తి రిటైర్ అయ్యాడా, ప్రభుత్వోద్యోగములో ఉన్నాడా అనేది రెండవ ప్రశ్న అతనిమీద యాక్షను తీసుకని అతనికి ఉన్నటువంటి ఆస్తులను పరాధీనం చేయకుండా ఉండడానికి, తగిన శిక్ష వేయడానికి తగు చర్య గవర్నమెంటు తీసుకొంటుందా? దానికి సమాధానం చెప్పకుండా రిటైర్ అయినాడు. మా చేతులలో లేదు అని సమాధానం చెప్పడంవల్ల ఉపయోగం ఏమిటి? రెండు సంవత్సరాలనుంచి ఇది జరుగుతూ ఉంటే.. ఆయన వల్ల ఇతర విద్యావేత్తలకు నష్టం జరుగుతున్నప్పుడు ఆ పెద్ద మనిషిని కంట్రాక్టు బేసిస్‌లో తీసుకొని తప్పు చేశారు కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత అతని మీద ఎందుకు చర్య తీసుకోలేదు? ఈ ప్రశ్నలు వచ్చి 6 మాసాలు అయిన తరువాత, అన్నీ వచ్చిన తరువాత మేము ఖచ్చితంగా చర్య తీసుకుంటాము, లీగల్‌గా ఎన్ని అవకాశాలు ఉన్నాయో అవన్నీ తీసుకొని అతను చేసిన తప్పులకు తగిన శిక్ష వేస్తామని హామీ ఇవ్వకుండా తిరుగు సమాధానం చెబితే లాభంఏమిటి? ఇప్పుడైనా అటువంటి చర్య తీసుకుంటారా? రిటైర్ అయితే బెనిఫిట్స్ ఏమీ ఇవ్వకుండా తాత్కాలికంగా పెన్షను ఆపుచేసి ఇతని మీద వెంటనే చర్య తీసుకుంటారా?

శ్రీ వి. వెంకటనారాయణ — అన్యాయార్జితమైన ఆస్తి ఉందని శ్రీ సుందరయ్యగారు అభిప్రాయపడితే, we will take that information and we will work it out

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి :—మినిష్టరుగారు వీరికు సమాధానం చెబుతూ వారికి ఎక్స్టెన్షన్ ఇవ్వడం లేదు కనుక ఆ రిపోర్టు సభా సమక్షంలో ఉంచబడదని

అన్నారు. ఆ రిపోర్టులో ఉన్న కన్‌క్లూజన్సుతో మీరు ఎగ్రి అయి వాటిని దృష్టిలో పెట్టకొని ఎక్‌స్టెన్షన్ ఇవ్వకుండా ఉన్నప్పుడు సభానమక్షంలో పెట్ట డానికి అభ్యంతరం ఎందుకు ఉండాలి? కాబట్టి ఆ రిపోర్టు పెడతారా?

శ్రీ వి. వెంకటనారాయణ.—ఎడ్మినిస్ట్రేటివ్ ఎంక్వయిరీ జరిగింది. జుడీ షియల్ ఎంక్వయిరీ కాదు, మెజిస్టిరియల్ ఎంక్వయిరీ కాదు. ఆ ఎడ్మినిస్ట్రే టివ్ ఎంక్వయిరీలోని ఆ ఎక్‌స్ట్రాక్ట్సు అన్నీ నేను చదివాను. డైరెక్టరుగారు ఇచ్చిన రిపోర్టు వారు చూస్తాను అంటే పెట్టడానికి నాకు అభ్యంతరం లేదు

శ్రీ ఎమ్ ఓంకార్ — నేను కంప్లయింటరును. నాకు తెలియకుండా ఎంక్వయిరీ జరిపారు. నాకు చెబితే రుజువు చేసే వాడినో, కాదో, ఎట్లాగుండేదో? నేను అప్లికేషనులో వ్రాసినది చదువుతాను. It reads like this "The Director . . . .

Mr Deputy Speaker:—I cannot allow you to read out any thing. The question was put and the Minister answered If you want to give any further information, you pass it on to the Minister,

I do not allow any discussion on this now

శ్రీ ఎమ్. ఓంకార్.—మాకు రెండు గంటల టైము ఇవ్వండి.

శ్రీ వి వెంకటనారాయణ:— అధ్యక్షా, గౌరవనీయులైన సభ్యులు చెప్పి నట్లు అడ్డం పడడం కాదు. The points raised in the pettion of Mr, Omkar were denied in the Report

శ్రీ ఎమ్ ఓంకార్ :— నేను నోటీసు ఇస్తాను దానిని చర్చించడానికి 2 గంటల టైము ఇవ్వండి.

Mr. Deputy Speaker.—I do not think it is desirable to have 2 hours discussion on this matter.

(ఇంటెర్షన్సు)

శ్రీ ఎమ్ వెంకయ్య నాయుడు — ఈ ఆరోపణలలో కొన్ని ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుకు సంబంధించినవి ఉన్నాయి, కొన్ని పోలీసు డిపార్టుమెంటుకు సంబంధించినవి ఉన్నాయి, వీటన్నింటినీ క్రోడీకరించి వారిమీద యాక్షను తీసు కునేది ఎవరు?

Mr. Deputy Speaker : The Government should take action

శ్రీ ఎమ్, వెంకయ్య నాయుడు - ఈ ఆరోపణలమీద కాంప్రెహెన్సివ్ ఎంక్వయిరీ చేయిస్తామని మంత్రిగారిని చెప్పమనండి. ఇది చాలా ఆందోళనకరమైన విషయం.

Mr Deputy Speaker —It may not be possible.

శ్రీ ఎమ్ ఓంకార్ :—క్వశ్చన్ హావర్‌లో ఇవన్నీ చెప్పడం సాధ్యం కాదు కనుక రెండు గంటల టైము ఇవ్వండి

Mr. Deputy Speaker —If you are not satisfied with the action taken by the Governm nt you give a motion under the rules, and we will place it before the Business Advisory Committee

Disposal of Accumulated Stocks of Foodgrains

179—

*2004 Q —Sarvasri K V. Subba Reddy (Nellore) and C V Sesha Reddy (Sarvepalli) —Will the Minister for Civil Supplies be pleased to state

(a) the quantity and quality of food-grains available in all godowns in the state as 10-6-78,

(b) whether the said food grains are unfit for human comsumtion; and

(c) the steps taken by the Government for the speedy disposal of the accumulated stocks ?

పౌర సరఫరాశాఖ మంత్రి : శ్రీ ఎ. వీరప్ప —

(ఎ) బియ్యం 7,47,603 టన్నులు,
వడ్లు 2,35,509 టన్నులు
గోధుమలు 1,90,326 టన్నులు.

(బి) లేదండీ తినడానికి యోగ్యంగా ఉన్నాయి.

సి) కేంద్ర, రాష్ట్రాల క్రింద కొన్ని నిల్వలు భారత ఆహార సంస్థ వద్ద ఉన్నాయి రెండూను రాష్ట్ర శాఖ క్రింద భారత ఆహార సంస్థ వద్ద లభ్యమయ్యే నిల్వలను కేంద్ర రాశికి ఇవ్వ జూపడం జరిగింది. నిల్వలపై అనుషంగిక ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం భరించవలెనన్న షరతుకు లోబడి నిల్వలను తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం తమ అంగీకారాన్ని ఇటీవలే తెలియజేసింది. అందుకు సంబంధించిన ఆర్థిక విషయాలు పరిశీలించబడుతున్నాయి. త్వరలోనే ఒక నిర్ణయం తీసుకోబడుతుంది.

రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ వద్ద లభ్యమయ్యే నిల్వలు, పౌర పంపిణీ 9-50 a.m.
పద్ధతి క్రింద విడుదల కొరకు, ఉపయోగించబడుతున్నాయి. బహిరంగ మార్కెటులో నిల్వలను విక్రయించడానికి కూడా ఆంధ్రప్రదేశ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థకు అనుమతి ఇవ్వబడింది

శ్రీ గౌతు లచ్చన్న :— పేరుకుపోయిన ఆహారధాన్యాల విషయం ఇది. ఇప్పుడు వ్యవధి లేదు కనుక దీనిని వాయిదా వేయుంచమని కోరుతున్నాను.

Mr Deputy Speaker —At the request of Sri G Latchanna, I am postponing the question

## Collection of Cattle Grazing Fees From Girijans of Bhadrachalam Agency

180—

*1992.-Q —Sri Poola Subbaiah (Markapur) — Will the Minister for Forests be pleased to state :

(a) whether there is any agreement between the Government of Andhra Pradesh and Government of Madhya Pradesh that cattle grazing fees should not be collected from the Girijans of Bhadrachalam Agency when they take their cattle for grazing in Bastar area of Madhya Pradesh,

(b) whether the Government is aware of the fact that the Range Officer of Gollapalli, Bastar area of Madhya Pradesh State is forcibly collecting at the rate of Rs. 5/— per head of cattle from the Girijans,

(c) whether the Girijans of Bhadrachalam Area submitted representations to the Sub-Collector at Bhadrachalam in April, 1978 and also to the Forest Department of Madhya pradesh State, and

(d) if so, the steps taken by the Government to stop collection and to refund the amount already collected?

అటవీశాఖామంత్రి (శ్రీ) నిజాం వలీ :—(ఎ) లేదండీ

(బి) మధ్యప్రదేశ్ ప్రభుత్వం నిర్ణీత రేట్ల ప్రకారం ఇతర రాష్ట్రాలకు చెందిన పశువుల విషయంలోవలె మన రాష్ట్రానికి చెందిన పశువులకు కూడా 1974 నుండి పుల్లరి వసూలు చేస్తున్నది. మన రాష్ట్ర ప్రభుత్వం కూడ మన అడవులలో మేసే ఇతర రాష్ట్రాలకు చెందిన పశువులకు ఈ రకమైన రుసుము నిర్ణయించింది.

(సి) అవునండీ.

(డి) ఈ రెండు రాష్ట్రాల సరిహద్దు గ్రామాలలోని ప్రజలు తమ పశువులను ఉచితంగా మేపుకొనేందుకు అనుమతించడానికై మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకొనే విషయం పరిశీలనలో ఉన్నది.

Suspension of Mrs. Seetha Ratnam Typist.

144—

*1648-Q.—Sri M. Venkaiah Naidu :— Will the Minister for Marketing be pleased to state.

(a) whether the Government are aware of the fact that one Mrs. Seeta Ratnam, a typist was suspended from job by Chairman of the Agricultural Market Committee of Kodad in Nalgonda for marrying out side her caste; and

(b) if so, the action taken by the Government against the Chairman?

శ్రీ ఎం. ఎస్. వి ప్రసాదరావు —(ఎ) శ్రీమతి వి. సీతారత్నం అనే టైపిస్టు, తగిన అధికార్ల ద్వారా కాకుండా నేరుగా నల్గొండ మార్కెటింగు శాఖ అసిస్టెంటు డైరుక్టరుకు విజ్ఞప్తిని పంపుకున్నందువల్ల కోదాడ వ్యవసాయ మార్కెటు సంఘం చెయిర్మను ఆమెను సస్పెన్షనులో ఉంచారు

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

Necessary Steps to Prevent Ghastly incidents in Victoria Hospital, Visakhapatnam

180-A—

S No Q. No 3934-G—Sri S Alwar Das —Will the Minister for Health & Medical be pleased to state

(a) whether it is a fact that a child was carried away by a dog in the local Victoria Hospital for Women & Children (Ghosha Hospital) in Visakhapatnam a few days back; and

(b) if so, the steps taken by the Government to provide necessary facilities in the hospital, to prevent such ghastly incidents?

వైద్యశాఖామంత్రి (శ్రీ ఎ. మదన్ మోహన్) —(ఎ) కాదండీ.

(బి) ఉత్పన్నం కాదు.

శ్రీ ఎస్ అళ్వార్ దాస్:- అధ్యక్షా, ఇదే జవాబు ప్రతిపక్ష సభ్యులకు ఇస్తే వారు జుడిషియల్ ఎంక్వయిరీ పెట్టించమని అడిగేవారు. కాని నేను మా మంత్రిగారిని అంత ఇబ్బంది పెట్టను. బి. కి నేను అడుగుతున్నాను, ఇటువంటి పరిస్థితులు కలగడానికి కారణం ఏమిటి అంటే ఆ బిల్డిగు కారిపోతుంది. జాగా లేక మెట్ల దగ్గర వరండా దగ్గర ప్రసవించిన చిన్న పిల్లలను వేసేస్తున్నారు. బ్లడ్ బ్యాంకు లేదు. చచ్చి పోతున్నారు. బెడ్డు లేదు నిలబడడానికి. ఈ విషయాలు అన్నీ కూడా 8 నెలల క్రిందట మంత్రిగారికి స్వయంగా చూపించాము. ఇంతవరకు ఎందుకు పక్షను తీసుకోలేదు? 9-50 a. m.

శ్రీ ఎ. మదనమోహన్ —మా ఆలోచనలో ఉంది.

శ్రీ ఎస్ అళ్వార్‌దాస్ —ఎప్పుడూ ఇట్లాగే జవాబు ఇస్తే, ఒక ప్రశ్న ఇచ్చి ఉపయోగమేమిటి? ప్రతిసారి ఆలోచిస్తున్నాము అంటే ఎన్ని సంవత్సరాలు పడతుంది ఒకటి వ్రాయడానికి? స్పెసిఫిక్‌గా ఏమి చేశారు? ఎవరికి వ్రాశారు? ఏమి ప్లాను వేశారు? ఏమి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు, ఎంత డబ్బు మీరు శాంక్షన్ చేశారు?

Sri A Madan Mohan —Because of the paucity of funds, we could not take it up and as and when the financial position improves, we will take up.

శ్రీ ఎస్, ఆళ్వార్‌దాస్ —ట్టడానికి ఏ మాత్రం కావాలి? రిపేర్సుకి ఏ మాత్రం కావాలి? ఆ డబ్బు లేదూ? హైదరాబాదులో పది కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారే, పది వేల రూపాయలు లేదా దేనికి?

జవాబు లేదు.

## ENQUIRY COMMISSION ON NAGARJUNA AND KAKATIYA UNIVERSITIES

180—B.

S N.Q No. 3934-(M) Sri Bhattam Sreerama Murthy —Will the Minister for Education be pleased to state

(a) whether the Government decided to appoint an enquiry commission to go into the working of Nagarjuna and Kakathiya Universities,

(b) whether the High Court Judge appointed to go into the working of different departments of Osmania University has submitted his report to the Government, and

(c) if so, the details thereof ?

విద్యా శాఖ మంత్రి వి. వెంకట్రామిరెడ్డి.—(ఎ) లేదండీ.

(బి) లేదండి.

(సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి —నాగార్జున యూనివర్సిటీమీద కంప్లయింట్సు రాలేదు కాబట్టి మీరు ఎంక్వయిర్ చేయలేదు అంటారా? అసలు కంప్లయింట్సు ఉన్న సంగతి మరచిపోతున్నారా? ఈ నాగార్జున యూనివర్సిటీ మీద లక్ష కంప్లయింట్స్ ఉన్నాయి మొత్తం పేపర్లు అన్నిటిలోనూ ప్రతినిత్యం పడుతూనే ఉంది. ఇన్ని జరిగినప్పటికి ప్రభుత్వము ఎందుకు ఊరుకున్నారు? కనీసం ఎంక్వయిరీ అయినా చేయకుండా ఊరుకోడానికి కారణం ఏమిటి ?

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి :—అధ్యక్షా, ఒక సంఘాన్ని నియమించారా లేదా అనే దానికి నియమించలేదు అన్నాను గాని కంప్లయింట్సు లేవు అని చెప్పలేదు. విచారణ జరిపించడం లేదు అని కూడా చెప్పలేదు. కాకపోతే నాగార్జున యూనివర్సిటీ ఏక్టులో దీనికి సంబంధించి ఒక ప్రొవిజన్ ఉంది.

"The Government shall have the right to cause inspection to be made by such organisation as they may direct on the affairs of properties of the Universities, its buildings, Laboratories, Museums Workshops, Buildings or any College or Management recognised and affiliated to University and to cause an enquiry to be made into the teaching and other work conducted or done by the University or in respect of matters connected with the University The Government, can give notice to the University of the intention to cause such inspection or enquiry to be made on the University and, shall be entitled to represent there on" అందువల్ల ఈ ప్రోవిజను ప్రకారం గౌరవ సభ్యులు కొరటాల సత్యనారాయణగారు సుందరయ్యగారు ఇచ్చినటువంటి ఉత్తరాలలో ఉండే ఆరోపణలతో సహా దానికి మీరు ఏమి సంజాయిషీ చెబుతారు అని నోటీసు ఇవ్వడం జరిగింది. ఆ తరువాత సిండికేటువారు వారి అభిప్రాయాలతోటి మాకు తిరిగి సమాధానం ఇవ్వడం జరిగింది. మేము దీనిమీద చర్య తీసుకొని విచారణ సంఘం వేయడమా వేయక పోవడమా అనే నిర్ణయం త్వరలో తీసుకో బోతున్నాము.

శ్రీ పి. సుందరయ్య :— ఏ రిజిస్ట్రారుమీద ఆరోపణ చేశామో అది ఎంక్వయిరు చేయడం కోసం ప్రభుత్వము ఆలోచిస్తుంది అని చెబుతున్నారు. ఆయనను సిండికేటు రిజిస్ట్రారుగా పొడిగించేదానికోసం, సిండికేటు పొడిగించము అని తీర్మానం చేసిన తరువాత. సిండికేటులో ఆయన టరమ్ అయిపోతె ఎవరు రిజిస్ట్రారుగా ఉండాలి అంటే వీరిని పెట్టకూడదు ఎక్స్టెన్షన్ ఇవ్వకూడదు అని సిండికేటు తీర్మానం చేసిన తరువాత కొత్త నామినేషన్సు కోసం నోటిఫై చేస్తూ అదివరకు ఉన్నటువంటి క్వాలిఫికేషన్సు కాకుండా శ్రీమాన్ శ్రీ మన్నారాయణ రిజిస్ట్రారుగారికి సరిపోయేటట్లు, వారికి అనుకూలంగా ఉండేటట్లు టరమ్స్ ఆఫ్ రిఫరెన్సు మారుస్తూ అప్లికేషన్స్ కోరిన మాట వాస్తవమేనా, కాదా? ఆ రకంగా కొత్త రూల్సు ఒక వ్యక్తిని దృష్టిలో పెట్టుకొని లా పాసు కావాలని లేకుంటే డెవలప్‌మెంటు ఆఫీసరుగా ఉంటే ఒక రోజు ఉన్నా సరే ఆయన క్వాలిఫై అవుతాడు అని ఇలాంటి కొత్త అర్హతలు కలిగించి మళ్ళీ శ్రీమన్నారాయణగారు మళ్ళీ అప్లికేషను పెట్టుకోడానికి వీలుగా ఇది మార్చింది, ప్రభుత్వానికి దానిమీద ఇది చట్టానికి విరుద్ధమని కంప్లయింట్సు వస్తే మీరు ఎందుకు చర్య తీసుకోలేదు? ఆ తరువాత మరల సిండికేటు హెడ్‌క్వార్టర్సు అయినటువంటి నాగార్జున యూనివర్శిటి హెడ్‌క్వార్టర్సులో కాకుండా బెజవాడలో సమావేశము అయి, అక్కడ, ఈయననే ఉంచాలి అని చెప్పి ఆయన తరపున 8, 10 లారీలలో విద్యార్థులనే కాకుండా ఏంటీ సోషల్ ఎలిమెంట్సుని కూడాను ప్రోగుచేసుకొని వస్తూ ఉంటే ఇవి అన్నీ చూస్తూ ఉంటే దానికి ఒక డిమాన్‌స్ట్రేషన్ అర్గనైజు చేయవలసి వస్తుంది. అలాంటి వారిని, తప్పు చేశాము, చేస్తున్నాము అని చెప్పి

ఒక ప్రక్కన ఆలోచిస్తూ ఆ పెద్ద మనిషిని తిరిగి రిజిస్ట్రారుగా ఉండేదానికి అర్హత ఉందా లేదా అని చెప్పే దానికి మొబిలైజు చేసుకునేదానికి అవకాశం ఇస్తూ ఉంటే ఇదేనా మీరు నాగార్జునా యూనివర్శిటీకిగాని, ఏ యూనివర్సిటీకి గాని వాటిని నడిపేదానికి ప్రభుత్వం ఆలోచిస్తున్న విధానం ?

-00 a m. శ్రీ బి. వెంకటరామారెడ్డి :—అధ్యక్షా, ఈ యూనివర్శిటీలో అదే రిజిస్ట్రారుని కొనసాగించే ఉద్దేశం ప్రభుత్వానికి ఉన్నది అని చెప్పే మాట వాస్తవం కాదు ఆ రిజిస్ట్రారు హైకోర్టులో రిట్ వేస్తే అతను కూడా ఇంటర్వ్యూకి పోయేటటువంటి అవకాశం కల్పించవలసిందిగా, అన్ని కూడా ఇంటర్వ్యూ సెలక్షన్ అప్పుడు ఇంటర్వ్యూ చేయవలసిందిగా హైకోర్టు ఆదేశానుసారం అతనిని కూడా సిండికేటు వారు ఇంటర్వ్యూ చేశారు. పోతే అతనిని సెలక్టు చేయడం అనేటటువంటిది జరగలేదు. వాళ్ళు కొన్ని ఏవో రికమెండేషన్స్ ఇచ్చారు తరువాత ఏ వ్యక్తినో మనస్సులో పెట్టుకోనో లేదా ఇదివరకటి రిజిస్ట్రారునే మనస్సులో పెట్టుకొని చేశారా లేదా అనే విషయానికి వస్తే యూనివర్శిటీ అటానమీని ప్రొటెక్టు చేయాలని దాని విషయం నిర్ణయించే దానికి వైస్-చాన్సెలర్ కి గాని సిండుకేటుకు గాని అర్హతలు నిర్ణయించే అధికారం వారికి ఉన్నది కాబట్టి వారు నిర్ణయించుకొని అడ్వర్టయిజ్ చేశారు. ప్రభుత్వానికి దానికి సంబంధించి టువంటి ఆరోపణలుగాని వస్తే మనవారి అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగింది. ఈ రకంగా కాకుండా ఇతర రాష్ట్రాలలో యూనివర్శిటీలలో వారు రిజిస్ట్రారుకి ఇచ్చే క్వాలిఫికేషన్స్ మీరు కూడా ఇస్తే బాగుంటుందని అనేటటువంటి సూచన చేశాము. ఏది ఎట్లా ఉన్నా ఈ అర్హతలతో ఉండేవాళ్ళు కూడా 10 మంది ఇంటర్వ్యూకి వెళ్ళారు సిండికేట్ కు. ఇంటర్వ్యూ చేయటం జరిగింది కాబట్టి అతన్ని మళ్ళీ అపాయింట్ చేయాలన్న దురుద్దేశ్యంతో చేసినటువంటి విషయం ఒక వేళ వైస్-ఛాన్సిలర్ కు వీళ్ళకు ఉందేమో నాకు తెలియదు నేను ఇంత లోతుగా చెప్పలేను. ఆ విషయం లోతుగా పోయి చెప్పడానికి అవకాశం లేదు, కానీ ప్రభుత్వం ఇలాంటి విషయాన్ని ఎప్పుడూ సమర్థించదు. సమర్థించలేదు. పోతే వారిలతో కొంతమంది ఫర్ ది రిజిస్ట్రార్, ఎగయినెస్ట్ ది రిజిస్ట్రార్ వెళితే దానికి బాధ్యత ప్రభుత్వానిది కాదు అది దురదృష్టం. కాని సిండికేట్ ఒక నిర్ణయం తీసుకున్నారు. అది రిజిస్ట్రారుకు అనుకూలమైన నిర్ణయం మాత్రం కాదని నేను అనుకుంటున్నాను.

శ్రీ పి. సుందరయ్య :— విశ్వవిద్యాలయాల విషయం వచ్చినప్పుడు సిండికేట్, యూనివర్శిటీ అటానమస్ అని ఒక సాకు చెప్పడం ప్రభుత్వానికి అలవాటు అయిపోయింది. సిండికేట్ అటానమీ పేరుతో సిండికేట్ కు కరప్షన్ కు కూడా అటానమి ఇచ్చారా ప్రభుత్వం ? విద్యా విషయంలో ప్రభుత్వం రాజకీయంగా జోక్యం చేసుకోకూడదని దాని ఉద్దేశ్యం కానీ సిండికేట్ అటానమీ అనే పేరుతో ఇష్టం వచ్చినట్లు అవినీతిపాలు చేసి విద్యా విధానం నష్టం కలుగుతుంటే ఆ అటానమీ అడ్డం వస్తుందని చెప్పే ఈ పద్ధతి ప్రభుత్వం మాకుఉంటుందా భవిష్యత్తులో. ఈ సిండికేట్ ప్రజాస్వామికంగా ఎన్నుకోబడింది కాదు. నామినేట్ చేయబడిన సిండికేట్. ప్రభుత్వం చేత నామినేట్ చేయబడిన సిండికేట్ అయి

నప్పుడు అటాః మీ లేదు. కానీ వాళ్లు అవినీతి చేస్తున్నారని ఆరోపణలు వచ్చి నప్పుడు జోక్యం చేసుకోనడానికి అటానమీ అని సాకులు మానేసి, ఈ సిండికేట్ ను మీరే నామినేట్ చేశారు కాబట్టి దానిని రద్దు చేసి ప్రజాప్రతినిధులతో డెమోక్రటిక్ గా చేస్తారా ? ఈలోగా ఏమీ చేయకుండా ఈ సిండికేట్ అంతా మీరే హ్యాండ్ ఓవర్ చేసుకొని మీరే మాకు సమాధానం చెబితే మెరుగ్గా ఉంటుంది, దొంగచాటు పెట్టుకునే దానికన్నా.

శ్రీ బి. వెంకటరామరెడ్డి :—దొంగచాటు పెట్టుకోవలసిన అవసరం ప్రభుత్వానికి లేదు తప్పుచేసిన వారిని అటానమీ పేరుతో రక్షించాలనే ఉద్దేశ్యం అంతకన్నా లేదు. సిండికేట్ కు నామినేషన్స్ జరిగిన తరువాత "we wanted to restore the democratic norms in the Universities". ఉద్దేశ్యం చెప్పాను. దాని విషయం ఒక కమిటీ కూడా ఎప్పాయింట్ చేశాము. త్వరలో నే ఎన్నికలు జరిగేందుకు తగినటువంటి పద్ధతి రూపొందిచేందుకు. యూనివర్శిటీ ఏక్టు కూడా ఎమెండ్ చేయబోతున్నాము వీళ్లు సిండికేట్ కు నామినేట్ చేసిన తరువాత వాళ్లు కరప్షన్ అని ప్రశ్న కాదు యూనివర్సిటీలో ఉండే అధికారం దుర్వినియోగం గానీ ఆరోపణలు గానీ విచారించడంలో ప్రభుత్వం ఎప్పుడూ వెనకాడదు. అయితే స్టాట్యూట్ ప్రకారంగా నోటీసు ఇవ్వాలి కాబట్టి నోటీసు ఇవ్వడం జరిగింది. సిండికేట్ ఇచ్చిన అభిప్రాయాన్ని కూడా పురస్కరించుకొని పరిశీలన చేసిన తరువాత విచారణ సంఘాన్ని వేయడమా వేయకపోవడమా నిర్ణయం చేస్తాము. విచారణ సంఘాన్ని సిండికేట్ ఇచ్చిన తీర్మానం బట్టి రెండూ పరిశీలన చేసిన తరువాత వేయడం అనే విషయంలో నిర్ణయం తీసుకుంటాము ఈ విషయం కరెక్టు చేసే దాంట్లో ప్రభుత్వం వెనుకాడే ప్రశ్న లేదు అది అటానమీ కాబట్టి కరప్షన్ అటానమీగా చేసుకోవచ్చు అని మేము ఎప్పుడూ వప్పుకోము.

శ్రీ జి వీరాంజనేయ శర్మ (గుంటూరు-2) :—సుందరయ్యగారి లాంటి పెద్దవారు ఇక్కడ లేనటువంటి సిండికేట్ మెంబర్ను విషయమై వాళ్ళను వాళ్లు ప్రొటెక్టు చేసుకోలేని సందర్భంలో సిండికేట్ మెంబర్స్ అంతా కరప్టెడ్ అని ఆరోపణ చేయడం చాలా దురదృష్టకరం. అసలు సిండికేట్ కరప్టెడ్ అంటే ఏమిటో అర్థం కావడం లేదు సిండికేట్ బాధ్యతాయుతమైన సంస్థ. దాని డ్యూటీ అది సక్రమంగా చేస్తున్నది. ఏ పొరబాటు సిండికేట్ చేయలేదు సిండికేట్ మెంబర్సు ఇక్కడ లేని పరిస్థితిలో సిండికేట్ కరప్షన్ లో ఉందని సుందరయ్యగారు అనడం చాలా అభ్యంతరకరం

శ్రీ ఘాట్టం శ్రీరామమూర్తి :—ఇక్కడ ఉన్నవాళ్ళ మీద ఆరోపణలు చేయకూడదు. ఇక్కడ లేనివాళ్ళ మీద ఆరోపణలు చేయకూడదు. మంత్రి వారి తరఫున ఇక్కడ వకాల్తా పుచ్చుకోవచ్చా? ఏంబాగుంది చెప్పండి? ధర్మమా ఇది? అందుచేత ఇక్కడ సుందరయ్యగారు చెప్పినట్లుగా గ్రేవ్ చార్జెస్ ఉన్నాయి. ఇర్రెగ్యులారిటీస్ ఉన్నాయి. మిస్ యూస్ అండ్ మిస్ యుటిలైజేషన్ ఆఫ్ ఫండ్స్ ఉన్నాయి. నెపోటిజమ్ ఉంది. పరీక్షలు నిర్వహించడంలో అనేక

అవకతవకలు అక్రమాలు ఉన్నాయి. ఇన్ని చార్జెస్ ఉన్నప్పుడు ఎంక్వయిరీ కమిటీ తప్పక వేయాలి. ఆ కమిటీ వేసి దానిమీద తగినటువంటి చర్య తీసుకోవడం మాకు కావాలి దాని విషయంలో వెనుకాడమని మంత్రి చెప్పిన మాట నిజమే గానీ ఆ కమిషన్ వేసేటువంటి మాట కొద్ది రోజులలో ఎసంబ్లీ సమావేశాలు పూర్తి కాకముందు ప్రకటించడానికి, ఆ రిజల్టు తెలియపరచడానికి తయారుగా ఉన్నారా ?

Sri B Venkatram Reddy :–The suggestion of the Hon'ble Member is taken

శ్రీ సి. జంగారెడ్డి (శ్యాంపేట) :—కాకతీయ యూనివర్సిటీ మహా గందరగోళంగా ఉంది వారు చెప్పిన దాని కన్నా ఎక్కువ ఉంది. ప్రతీ మీటింగ్ లో మేము డిసెండ్ నోట్ ఇచ్చి బయటకు రావలసిన పరిస్థితి వచ్చింది కాకతీయ, నాగార్జున యూనివర్సిటీస్ గోయింగ్ యూనివర్సిటీస్ కమీషన్ వేసినట్లు పేపర్లో వచ్చింది మంత్రికి ఇచ్చిన ఎలిగేషన్స్ లో ఒక ఎలిగేషన్ చదువుతాను 200 మంది ఇంటర్ వ్యూకు వస్తే 48 మందిని సెలక్టు చేశారు అందులో 36 మంది ఇన్ ఎలిజబుల్ ఫర్ ఇంటర్వ్యూ మినిమమ్ 50 మార్కులు ఉండాలంటే 45 మార్కులు ఉన్నవాళ్ళను పిలిచి సెలక్టు చేశారు ఈవిధంగా అప్పాయింట్ మెంట్ లో గానీ ఫండ్స్ డిస్బర్సమెంటులో గానీ రకరకాలుగా కాకతీయ యూనివర్సిటీ బాధపడుతున్నది. కాబట్టి కాకతీయ యూనివర్సిటీ మీద వెంటనే ఒక కమిషన్ వేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ బి. వెంకటరామరెడ్డి —కాకతీయ యూనివర్సిటీ విషయంలో గానీ మరే యూనివర్సిటీ విషయంలో గానీ వచ్చిన ఆరోపణలు విచారించడంలో తగిన చర్యలు తీసుకోడంలో ప్రభుత్వం అలక్ష్యం చేయదని మనవి చేస్తున్నాను కాకతీయ యూనివర్సిటీ గురించి ఇప్పుడే జంగారెడ్డిగారు నాకు రిప్రజంటేషన్ ఇచ్చారు దాని విషయం ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా దర్యాప్తు చేసి చర్య తీసుకుంటాము.

శ్రీ ఘాట్టం శ్రీరామమూర్తి —అన్ని యూనివర్సిటీల మీద ఇటువంటి ఎలిగేషన్సు ఉన్నాయి ఒక్క ఆంధ్ర యూనివర్సిటీ మీద లేవనుకోండి ఆ ఎలిగేషన్సు అన్నీ టేబుల్ మీద పెట్టి సర్క్యులేట్ చేస్తారా ? ఎందుకంటే ఆ ఎలిగేషన్సు పెట్టిన వాళ్ళకు తెలుసు, విన్న వాళ్ళకు తెలుసు అందరికి తెలియవు కదా.

శ్రీ బి వెంకటరామరెడ్డి :— ఎలిగేషన్సు అంటే చాలా మంది ఉంటారు. చాలా ఉంటాయి అందువల్ల అది ప్రాక్టికల్లీ ఇంపాసిబుల్ ఏమైనా మేజర్ ఎలిగేషన్సు ఉంటే మరం చర్చించడానికి మీరు పర్మిషన్ ఇస్తున్నారు అనుకుంటున్నాను

Mr. Deputy Speaker :—The allegations may be placed on the Table of the House.

శ్రీ బి. సమ్మయ్య (పరకాల) :- కాకతీయ యూనివర్సిటీ గురించి గౌరవ సభ్యులు ఇప్పుడే చెప్పారు. అంతకంటే ఎక్కువ అవకతవకలు ఇంకా ఉన్నాయి. కమిషన్ వేస్తామని చెప్పారు. ముఖ్యంగా అప్పాయింట్‌మెంట్స్ విషయంలో 40 మందిలో 30 మంది వరకు కూడా ఇన్ఎలిజిబుల్ పర్సన్సును సెలక్టు చేయడం జరిగింది. ఇప్పుడు అక్కడ స్టాఫ్ చాలా అవసరం, కాబట్టి తిరిగి అప్పాయింట్‌మెంట్స్ చేయడానికి ప్రభుత్వం తొందరగా ఆర్డర్సు ఇచ్చి ఈ అవకతవకలకు ఎవరైతే బాధ్యులో వారి మీద వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటరామరెడ్డి :- కాకతీయ యూనివర్సిటీ మీద కమిషన్ వేస్తున్నామని నేను చెప్పలేదు. నేను చెప్పిన మాట సమ్మయ్యగారు చెప్పి దానిని మళ్ళీ ఎష్యూరెన్సు కానివ్వవద్దు. కాని విచారణ చేయిస్తాము. తప్పకుండా దర్యాప్తు చేయిస్తాము. అవసరమైన చర్య తీసుకుంటామని మాత్రం మనవిచేస్తున్నాను.

## MATTERS UNDER RULE 329

re. (1) Decision of the State Medical Employees Union to launch agitation.

Sri A. Madan Mohan.— Sir. The State Medical Employees Union has decided to launch an agitation through the state commencing from February, 26th for the redressal of their demands which might dislocate the medical services. There is an urgent necessity to solve these problems, to avoid any inconvenience to the people at large.

A notice of agitation for settlement of pending grievances was sent by the Andhra Pradesh Medical Employees Union through their letter no. 50/Govt./79 Dt. 17th February, 1979. In that, it was stated that the first phase of the agitation would be Hunger Strike and protest demonstrations before the Secretariat from 26th February, 1979 which will subsequently be extended to district head quarters.

A meeting was held in my Chambers on 24 2 1979 to discuss about the demands of the Andhra Pradesh Medical Employees' Union. The President and the Secretary of the Union attended the meeting. The demands raised by the Union were discussed and decisions reached. After detailed discussions, the Union Leaders have stated that the Employees would not be proceeding on strike.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :- మంత్రిగారు ఎంప్లాయీస్ యూనియన్ 10-10 a.m.
చేసుకొన్న ఒప్పందం గురించి సాధారణముగా చెప్పారు. వారు సమ్మెను విరమించుకొన్నారని చెప్పారు. ఈ ఎంప్లాయీస్ కోరిన మౌలికమైన సమస్యలు ఏమిటి? వాటి పరిష్కారం ఏ విధంగా చేస్తామని అంగీకరించారు? ఆ పరిష్కారం చేసుకొన్నదానిని ఎప్పటి నుంచి అమలు జరుపుతారు?

శ్రీ ఎ. మదన్ మోహన్ :- వారికి మాకు జరిగిన చర్చలలో చాలావరకు డిమాండ్సు కన్సీడర్ చేయడం జరిగింది. దానితో వారు చాలా సంతృప్తికరంగా ఉన్నారు. మిగతావి పే రివిజన్ కమీషనర్ విచారిస్తున్నారని చెప్పడం జరిగింది.

వారి విచారణలో లేకుండా అట్లానే వదలివేస్తే మరల మేము వారు వెంబడే కూర్చొని చర్చించి ఒక నిర్ణయానికి రావడానికి మాకు ఏమీ అభ్యంతరం లేదని మా నిర్ణయాన్ని వారికి చెప్పడం జరిగింది. అందుకోరకు వారి రిప్రజెంటేటివ్స్ చాలా సంతృప్తికరంగానే పోయినారని మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :- మీరు చేసుకొన్న పరిష్కారాన్ని వెంటనే అమలుపరిచారా? అమలుపరచడానికి ఏదయినా టార్గెట్ డేట్ పెట్టుకొన్నారా లేక అటువంటిదే అవసరమే లేకుండా పరిష్కారం చేసుకొన్నారా?

శ్రీ ఎ. మదన్ మోహన్ :- మేము నిర్ణయానికి వచ్చిన వాటి విషయంలో వెంటనే అమలు చేస్తున్నాము, మిగతా వాటి విషయంలో we will wait till the Pay Revision Commissioner's Report comes.

re (2) The bad condition of the Warangal Grain Market

శ్రీ యం. ఓంకార్ :— వరంగల్ మార్కెటు మన రాష్ట్రములో వున్న ముఖ్యమైన మార్కెట్లలో ఒకటి. అక్కడ మార్కెటు లోపల ఇన్‌టర్నల్‌గా రోడ్లు వేయడానికి, యితర మరమ్మత్తులుచేసే దానికి తీసుకున్న కంట్రాక్టర్లు చేస్తున్న అవకతవకలు, ఇంకా ఏమో కారణాలు వారికి తెలుసు. మార్కెట్లో బండ్లు కాని, మనుష్యులు కాని పోవడానికి వీలులేని పరిస్థితి వుంటే యీ రైతులు తమ ధాన్యాన్ని ప్రక్కనే ఉన్న అజంజాహి మిల్సు గ్రౌండ్స్‌లోకి మార్చేశారు. దానికి రక్షణ లేదు అది దొంగలకు మహాకేంద్రము. ప్రతిదానికి ఎక్స్‌పోజు అవుతున్నాయి. రైతులు దొంగల బెడదలకు గురౌతున్నారు రైతులు చాలా రోజులు తమ ధాన్యం మొత్తైనవి విడ్డుల అయ్యేవరకు కాపలా వుండవలసి వస్తోంది. చాలా కష్టాలకు గురౌతున్నారు. పంటలకు రక్షణ లేదు. డబ్బుకు రక్షణలేని పరిస్థితి కూడా ఏర్పడుతోంది వెనువెంటనే మార్కెటు యార్డును బాగు చేయించి ఈ పంటను మార్కెట్‌కు తరలించాలి. మార్కెటు వెంబడే అనుకొని సుమారు రెండు ఫర్లాంగుల దూరము కలిగిన రోడ్డు వుంది. ఈ రోడ్డేమో బండ్లు, లారీలు నడవడానికి వీలులేకుండా శిథిలమైపోయిన స్థితిలో వుంది. మునిసిపాలిటీ వారూ మార్కెటు కమిటీ వారు మీదంటే మీదనుకొని మేము వేస్తే మాకు ఎంత పన్ను యిస్తారు అని వారు, మేము వేస్తే మాకు ఎంత పన్ను యిస్తారు అని వీరు అనేక రకాలుగా రైతులను యిబ్బందులకు గురిచేస్తున్నారు. దీనిని వెంబడే పరిష్కారం చేయవలసిన పరిస్థితి వుంది.

శ్రీ సి.హెచ్. జంగారెడ్డి :— ఇప్పుడు మార్కెటు యార్డులో ప్లాటుఫారమ్స్ కట్టడానికి మార్కెటు కమిటీ వారు టెండర్లు పిలిచారు. టెండరు శాంక్షన్ చేసిన తరువాత ఆ కంట్రాక్టరు రాళ్లు పరచాడు, కంకర వేశాడు. అక్కడ ఉన్నటువంటి చైర్మన్‌కు వైస్ చైర్మన్‌కు వాటాలో పంపకాలు కుదరక ఆ పని కంప్లీట్‌గా ఆగిపోవడం జరిగింది. ఆ సందర్భములో నలుగురు కమిటీ మెంబర్లు ప్రొటెస్టుగా రిజైన్ చేశారు. దాదాపు ఒక నెల రోజులలో (28 వ తేదీలోగా) ఆ పని చేయకపోతే అందరూ రిజైన్ చేస్తామని కమిటీ మెంబర్స్ ప్రొటెస్టు చేశారు.

అక్కడ ఆ రోడ్డు మీద అసలు మనుష్యులు తిరగటానికే వీలులేదు. కంకర పరిచారు. దాని మీద సిమెంటు పరచాలి. సిమెంటు ఎస్టిమేట్లు డబ్బు ఎత్తుకున్నారు. దానిలో మార్కెట్ కమిటీ చైర్మన్ దానిలో ఇన్వాల్వు అయి ఉన్నాడు. ఇది ఒక ఆస్పెక్టు. రెండో ఆస్పెక్టు–మార్కెటు కమిటీకి తూర్పు దిశన ఒక రోడ్డు వుంది. ఆ రోడ్డును రిపేర్ చేసి మున్సిపాలిటీ వారికి హాండోవరు చేస్తామని మార్కెటు కమిటీ వారు తీర్మానము చేశారు. ఆరు మాసాల క్రిందట వారు తీర్మానము చేశారు. మున్సిపాలిటీ వారు అంగీకరించారు కాని మార్కెటింగు డైరెక్టరు మన రోడ్డు కానప్పుడు మనము ఎందుకు రిపేర్ చేయాలని అడుగుతున్నారు. నలుగురు మార్కెటు కమిటీ సభ్యులు రిజైన్ చేశారు. మార్కెటు కమిటీ చైర్మన్ మీద చాలా ఎలిగేషన్స్ ఉన్నాయి. చాలా గందరగోళంగా వుంది. ఈ మార్కెటు కమిటీ చైర్మన్, వైస్–చైర్మన్ పంపకాలలో రైతులు బాధపడుతున్నారు. వెంటనే ఈ కార్యక్రమం చేపట్టడానికి పూనుకోవాలని కోరుతున్నాను.

మార్కెటింగ్ శాఖామంత్రి (శ్రీ యం.యస్.వి ప్రసాదరావు) :— అధ్యక్షా, వరంగల్ మార్కెట్ కమిటీకి సుమారు 38 ఎకరాల యార్డు ఉన్నది ఉత్పత్తిదారులకు, కొనుగోలు దారులకు క్రమబద్ధమైన మార్కెటు యార్డులో కలుగచేయవలసిన సౌకర్యములు అన్నీ వరంగల్ మార్కెటు ఏర్పాటు చేసింది ఈ రోజుకు ఈ సౌకర్యాల కొరకు రూ 18 లక్షలు ఖర్చు చేయడంకూడా జరిగింది. అయితే రాను రాను మార్కెటు యార్డులోకి వచ్చే సరుకులు ఒత్తిడి మరింత ఎక్కువ కావడం వల్ల ఈ సౌకర్యాలు తగినంతగా లేకపోవడం నిజం. మార్కెటు యార్డుకు గాను ఇరవయితొమ్మిదన్నర ఎకరాల స్థలం అదనముగా తీసుకోనేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఆ రాబోయే కొత్త యార్డులో మిరప, ప్రత్తి అమ్మకం జరగడానికి వీలవుతుంది. అంతేగాక ఇప్పుడు యార్డులో నేలను సిమెంటుతో చదును చేయకపోతే సరుకులు మట్టితో కలిసి చెడిపోతున్నవి. అందుకు గాను రూ. 3.28 లక్షలు ఖర్చుచేసి సిమెంటు చేయించడానికి పనిప్రారంభించడం అయినది. ఈ పని 9–12–1978 నాటికి పూర్తి కావలసియున్నది. అయితే శ్రీ వై. ఆగయ్య, కంట్రాక్టరు పెద్ద సైజు కంకర వేసినందున అసిస్టెంటు ఇంజనీరు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఈ తప్పులను సరిదిద్దమని కంట్రాక్టరుకు ఆదేశాలు ఇచ్చారు. కంకర అంతా మళ్లా పోగు చేయాలి కాబట్టి ఈ పని 9–4–79 నాటికి పూర్తి కావడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఈ సిమెంటు పని 18,996 చదరపు మీటర్ల భాగంలో జరుగుతూ ఉన్నందున ప్రక్కన ఉన్న అజంజాహి మిల్సు స్థలం 5 ఎకరాలు తాత్కాలికంగా తీసుకోవడం జరిగింది. తాత్కాలికంగా తీసుకున్న ఈ యార్డులో కనీస సౌకర్యాలు కల్గించారు. ఈ యార్డు చుట్టూ వెదురు బొంగులు ఫెన్సింగు వేయించారు. ఈ తాత్కాలిక యార్డులో వేరే సెనగకాయల్ల అమ్మకం జరుగుతున్నది. వీటి సీజను మార్చి నెలాఖరు వరకు ఉంటుంది. దాదాపు ఏప్రిల్, 1979కి పాతగంజ్‌లో పూర్తిగా సిమెంటు చేయబడడం వల్ల సీజను తగ్గడం అప్పటికి పాత యార్డులో అమ్మకాలు జరగడానికి అవకాశాలు ఉన్నాయి.

ఈ రోడ్డు గురించి ఇద్దరు సభ్యులు చెప్పడం జరిగింది. ఆ రోడ్డు మున్సిపాలిటీది అని ఒక వాదన ఉంది. అందువల్ల డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ ఎడ్మినిస్ట్రేషన్‌ని, డైరక్టర్ ఆఫ్ మార్కెటింగుని కూడా కలిసి వెళ్ళి చూసి వచ్చిన తరువాత ఎట్లా వీలు ఉంటుందో అలాగ చేయమని చెప్పడం జరిగింది. ఇద్దరూ వెళ్లారు, వారు ఇద్దరూ రిపోర్టు ఇస్తే వెంటనే చర్యలు తీసుకుంటాము.

శ్రీ యం. ఓంకార్ — అజంజాహి మిల్సు గ్రౌండులో దొంగలకు రక్షణ కల్పించాము అన్నారు ఉత్తగా అడ్డం పెట్టారు. పందులకు, కుక్కలకు గొడ్లకు అన్నిటికీ స్వేచ్ఛగా ఉంది. ఇక దొంగలకు పెద్ద కొద్దిగోడ కట్టే ఎగవు అక్కడో గుంజ, అక్కడో గుంజ నాటితే ఏమవుతుంది. వేరుసెనగే కాకుండా మిర్చి, వడ్లు అన్నీ కూడా అక్కడే పోస్తున్నారు. చాలా నష్టం జరుగుతోంది. కనీసం ఒక వారం, 10 రోజులు అయినప్పటికి మార్కెట్ యార్డుకు తీసుకుపోయే దానికి అవసరమైన చర్యలు తీసుకుంటారా? కంట్రాక్టర్లకు వారికి ఏమయినా పేచీ వస్తే అవసరమైన విచక్షణాధికారంతో పరిష్కరించి ఉన్న కంట్రాక్టరు కంట్రాక్టు రద్దు చేసి ఇంకొకరికి ఇచ్చి పని చేయించండి. లేకపోతే ఇంకా రెండు సంవత్సరాలయిన ఇలాగే మరమ్మత్తులు లేకుండా ఉంటుంది. ఇద్దరు డైరక్టర్లను పంపిస్తామన్నారు చాలా సంతోషం. ఇప్పటి 20 సంవత్సరముల నుంచి తగాదా ఉంది. అది మాత్రం గమనములో ఉంచుకోండి. అక్కడ కూర్చొని ఏదో ఒక పొలిటికల్ డెసిషన్ తీసుకోండి. అది వెంబడే జరిగేటట్లు—ఈ బడ్జెటు సెషన్ అయ్యేలోపల ఎవరికో ఒకరికి ఖచ్చితముగా అప్పచెప్పి — మున్సిపల్ ఎడ్మినిస్ట్రేషనో లేకపోతే మార్కెటింగు వారో ఎవరో ఒకరికి ఇచ్చే దాని మీద ఏమయినా చెప్పగలుగుతారా?

శ్రీ యం. యస్. వి. ప్రసాదరావు — అజంజాహి మిల్సు గ్రౌండ్‌లో తాత్కాలికంగా వేశారు. అక్కడ ఉన్న మార్కెట్ యార్డుకు ఇంకొక ఇరవై తొమ్మిదిన్నర ఎకరాలు కావాలని ఎక్విజిషన్‌కు ప్రయత్నాలు జరుగుతూ ఉన్నాయి. అది వస్తే వెంటనే మార్చేస్తాము. ఇకపోతే కంట్రాక్టరు అసలు వేయవలసిన విధానముగా కాక పెద్ద కంకర వేసినందువల్ల దానిని తిరిగి తీసి వేసి సిమెంటు చేయించాలని చెప్పి ఆదేశాలు ఇచ్చారు. అది కొంచెం లేటవుతుంది. రెండు నెలలలో పని పూర్తి అవుతుంది.

10-20 a. m. శ్రీ సి. జంగారెడ్డి :— నలుగురు మెంబర్సు రిజైన్ చేశారు. వర్క్ టేకప్ చేయకుండా. 26న ప్రొటెస్టు లెటర్ యిచ్చారు. కంకర పరిచారు. మనుషులు తిరిగేటట్లు లేదు. బండ్లు తిరిగేటట్లు లేదు. ఆరు మాసాలు అయిపోయింది. ఈ తగాదాలలో రైతులను పాడు చేస్తున్నారు. మార్కెట్ కమిటి వారు ఈ రోడ్ మాది, మేము రిపేర్ చేస్తాము, మునిసిపాలిటి రోడ్ కాదు. They are saying, "it is our road; we are ready to take up the road". They have

passed a resolution also. వాళ్లు రిపేర్ చేయడానికి అంగీకరించారు. మధ్య వీరి అడ్డం ఎందుకు? మునిసిపాలిటీ వారు రిపేర్ చేయము అని చెప్పినారు. టెక్నికల్ సాంక్షన్ కాకపోయేటప్పటికి ఆలస్యం అవుతున్నది.

శ్రీ ఎమ్. ఎస్. వి. ప్రసాదరావు — అది మునిసిపాలిటీ రోడ్ మార్కెటింగ్ యార్డ్‌కు దాని మీద కొంత డబ్బు వీరు కట్టాలని వివాదం వున్నది. వెళ్లి ఆలోచన చేయమన్నాము. చేస్తున్నారు. రిపోర్ట్ వచ్చిన తరువాత చూస్తాము. మెంబర్స్ ఎవరు రిజైన్ చేశారు అనేది మాకు రాలేదు వచ్చిన తరువాత చూస్తాము.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి — నేను ఒక తీవ్రమైన విషయం యివ్వాళ అసెంబ్లి సమావేశం ప్రారంభం కాకముందు రూల్ ౩౨౯ క్రింద యిచ్చాను. భూమికి సంబంధించినది హరిజనులను, స్త్రీలను బలహీనవర్గాలను తీసుకువెళ్లి పోలీసు స్టేషన్‌లో పెట్టారు. కనీసం వారిని విడుదల చేసేటందుకు. ...

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ — స్పీకరు అనుమతి లేనిదే తీసుకోడానికి వీలు లేదు. స్పీకర్ చాంబర్స్‌లో కలవండి స్పీకర్ దృష్టికి తెస్తే తప్పకుండా అవకాశం యిస్తారు.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

Re : (1) Irregularities in the matter of selection of candidates to the Balawadi Training School at Eluru.

The Minister for Tourism, Women and Child Welfare (Smt Roda Mistry) :—Sir,

The Balasevika Training School at Eluru is being run by the A.P. State Council for Child Welfare. There is no control of the Department of Women & Child Welfare either financially or otherwise on the institution. The institution was drawing the grants from the State Government but for the last three years, the Department of Social Welfare which was funding the institution has not released any grant-in-aid.

For the running of the Balasevika Training Course, 180 candidates were called for interview, out of which 50 were selected for training. This was done because it was found not possible to call all 3,056 applicants for interview.

Only the candidates who had passed matriculation or S.S.C. examination at a time were considered for selection. No compartmentally passed candidates are eligible under the Central Indian Council for Child Welfare Rules. Economically backward candidates who have been sponsored with job guarantee have been given preference in selection. Under the rules the permissible age is upto 35 years and general preference has been given for ladies between the age group of 0 to 33 as it was considered that they were matured enough to deal

with young children between the ages of 2 years to 3 years and they have limited opportunities in the employment market

Suitable preference was also given to Scheduled Caste Backward Classes, minority and weaker communities and destitut recommended by the State after Care Homes and cyclone victin whose husbands died and persons whose husbands were mental affected. A committee consisting of parliamentary representative Legislators and other interests as mentioned below met on 7-2-19' and interviewed the 180 candidates and selected 50 out of them f Training —

The members who were present for the interview were :—

(1) Sri Thakur V. Hari Prasad, President. A.P State Council for Child Welfare as Chairman.

(2) Sri M. Satyanarayana Rao, M.P.

(3) Sri C Narayana, M.L.A Harijan M L A. and Chairman, High Power Committee on Scheduled Castes and Scheduled Tribes.

(4) Sri P Jagannadham, General Secretary, A P. State Council for Child Welfare.

(5) Sri M. Sudhakar Reddy, Advocate and Vice President, A.P. State Council for Child Welfare.

(6) Mrs. A. Swarnalatha Devi, Principal, Balasevika Training Institute, Tirupati.

(7) Miss. N. Kalavatamma, Principal, Balasevika Training Institute, Eluru.

Sri M. Narayana Rao, I.A S., District Collector and Presiden for District Council for Child Welfare, Eluru: Smt. Durga Bhakta Vatsalam, Chairman of the A.P State Social Welfare Advisory Boar and Smt. Krishna Kumari N, Rao, Joint Director, Women & Chil Welfare could not attend the meeting due to other preoccupations.

While selecting the candidates for training, the Selectio Committee observed the following guidelines :—

(1) Maximum representation was given to Scheduled Castes Backward Classes, Economically weaker sections and other eligibl communities.

(2) Special preference was given to the candidates who hav been deserted by their husbands, who have many children to lookafte

who have several dependents to look after, persons who lost their parents, widows, cyclone victims, candidates who are the daughters of retired Class IV employees and daughters of Elementary school teachers.

Some candidates have been given preference because of their depending ailing parents suffering from acute diseases like Cancer, T.B. etc. Even in the case of candidates from forward communities economic conditions of the family was taken as the main criteria.

The following is the percentage of selection of the candidates:—

Strength of the candidates interviewed : 180

selected candidates : 50

| | | |
|---|---|---|
| | | (Stipendary) |
| Scheduled Castes | 17 | 34% |
| Backward classes | 18 | 36% |
| Other comunities | 14 | 28% |
| Destitutes | 1 | 2% |
| Total , | 50 | |

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు — అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఫర్ చైల్డ్ వెల్ ఫేర్ కు ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ చైల్డ్ వెల్ ఫేర్ వారు దాదాపు 20 లక్షల రూపాయలు బాల సేవిక ట్రెయినింగ్ కాంపస్, బాలవాడి క్లాసెస్ నడిపేదానికి వస్తున్నది 3,056 అప్లికేషన్ వచ్చినాయని చెప్పారు. 180 మందికి స్క్రీన్ కమిటీ వేసి యింటర్ వ్యూస్ పంపించారు. దీనిలో ఒక్క గైడ్ లైన్స్ ఫాలో అవలేదు అని మనవిచేస్తున్నాను నేను చెప్పిన దానికి కట్టుబడి ఉన్నాను అని మనవిచేస్తున్నాను. షెడ్యూల్డు కాస్టు కాండిడేట్స్ ను సెలక్ట్ చేశాము అన్నారు. 17 పర్సంట్ చేశాము అన్నారు. మంచిదే కాని ఈ చేసినటువంటి దానిలో నేను మనవిచేస్తున్నాను. ముగ్గురు కాండిడేట్స్ షెడ్యూల్డు కాస్టుకు సంబంధించిన వారు — ఎస్ మనోరంజని, 47/27–A బుధవారపు పేట, కర్నూలు 50 పర్సంట్ మార్క్స్ వచ్చినాయి. Single attempt లో pass అయినది. English Convent స్కూల్ లో పని చేస్తున్నది. ఇంటర్ వ్యూ పంపలేదు. నా నియోజక వర్గంలో కపిలేశ్వరపురం గ్రామం నుంచి Harijan. Christian girl ఎ. థెరెసెమ్మ డాటర్ ఆఫ్ బాలస్వామి. 44.6 మార్కులువస్తే యింటర్ వ్యూ పంపించలేదు వి అరుణకుమారి, daughter of Samuel వుయ్యూరు. హరిజన్ గాక 45 పర్సంట్ మార్కులు వచ్చినాయి. హరిజనులకు, హరిజన క్రైస్తవులకు కలకు వారికిగాని వారి parents కు గాని ఏమి property లేనప్పటికీ ఇంటర్ వ్యూస్ పంపకుండా ఫార్వర్డ్ కాస్ట్స్ లో 40 మార్కులు వచ్చిన వారికి ఇంటర్ వ్యూస్ పంపించారు.

దీనిలో చాలా పక్షపాతంగా డబ్బు తీసుకుని – రెండు వందలు, మూడువందలు, 10-30 a.m
నాలుగు వందల్లు యీవిధంగా డబ్బు తీసుకుని సెలెక్టు చేశారని నేను మనవి

చేస్తున్నాను. ఇది చాలా దుర్మార్గం. అక్కడ బాధ్యతగలిగిని కౌన్సిల్, మేనేజిమెంటు వున్నప్పటికి గైడ్‌లైన్స్ ఏమీ పాలో కాలేదు గైడ్‌లైన్స్ పాలో అయి చేసినప్పుడు – యీ కాండిడేట్స్‌కు వచ్చినా, రాకపోయినా మేము బాధపడే వాళ్ళం కాదు. కాని, యిక్కడ చాలా పక్షపాతంతో, అవినీతితో కూడిన పద్ధతుల్లో యీ కార్యక్రమం చేశారు. రెండవవిషయం. అసలు యీ కౌన్సిల్ మంచి సక్రమంగా జరుగుతుందని మనం ఆశించడం కూడా పొరబాటని నేను మనవి చేస్తున్నాను. లోగడ దీనికి ప్రెసిడెంటుగాచేసిన ఠాకూర్ వి హరిప్రసాద్ అనే ఆయన, యీ రోజున కూడా ఆయనే దీనికి ప్రెసిడెంటుగావున్నారు. లోగడ యీ కౌన్సిల్‌లో అనేక అవకతవకలు జరిగినవి. లక్షల రూపాయలు దుర్వినియోగం చేశారని శాసన సభలో ఆరోపణలు వస్తే వానిపై ఎం. నారాయణరెడ్డిగారితో ఒక హౌస్‌కమిటీని వేయడం వారు స్పష్టంగా తమ యివ్వడం జరిగింది దానిలో వారు స్పష్టంగా చెప్పారు. 19 డిశంబరు 77 న యీ రిపోర్టును శాసనసభకు సమర్పించారు. అందులో...

The committee recommend that the previous members of the Council who are found to be guilty of mismanagement and malpractices should be debarred from serving the council in any capacity in future

The Committee observe that all such office-bearers and the Members of the Executive Committee who are found guilty of misuse of their power or and misconduct in relation to the affairs of the council should be disqualified from continuing as Members of the Council. Similarly any existing Member of the Council under any category is found to have acted against the interest of the Council in such manner as to bring dispute to the Institution should also be disqualified from the membership

After careful consideration of the evidence and material placed before the committee, the Committee have come to the conclusion that former Secretaries i.e. (1) Sri Thakur V Hari Prasad (2) Dr. P. Tirumala Rao and (3) Sri K. R Amos are found to be guilty of missues of their office and also misconduct in relation to the affairs of the Council in varying degrees - And on this ground they should be debarred from continuing as Members of the Council

The Committee recommend that the Government must appoint a responsible officer to conduct detailed enquiry in to the financial irregularities, etc., for the purpose of effecting recoveries as well as launching prosecution wherever necessary.

(Mr. Speaker in Chair)

ఇంత స్పష్టమైన నివేదిక, బాధ్యతగలిగిన హౌస్ కమిటీవారు యిస్తే, ఎవరయితే లోగడ యిందులో తప్పులు చేశారని ఆ కమిటీ వారు పేర్కొన్నారో, ఆ

మనుషులే యీ రోజున కూడా ఆ కుర్చీల్లో కూర్చున్నారు, కొన్ని లక్షల రూపాయలు మిస్ఎప్రోప్రియేట్ చేసి కొన్ని వేల రూపాయలు కాండిడేట్స్‌నుండి తీసుకొని రిజర్వింగ్ కాండిడేట్స్‌కు యిచ్చి, రిజర్వింగ్ కాండిడేట్స్‌కు ఇంటర్వ్యూకు కూడా పిలవకుండా చేశారు. లోగడ ఏలూరు, తిరుపతి వంటి చోట్ల, అక్కడక్కడ డిస్ట్రిక్టు కలెక్టరు ఇంటర్వ్యూస్ జరిపేసారు. కావాలంటే మీరు రుజువు చేస్తాము ఈ కాండిడేట్స్ కంటే తక్కువ మార్కులు వచ్చిన వారికి మీరు సీట్సు యిచ్చారు వీరు హరిజనులు. ఈ కాండిడేట్స్ కంటే తక్కువ మార్కులు వచ్చిన ఫార్వర్డ్ కాస్ట్సు కాండిడేట్స్‌కు మీరు సీట్సు యిచ్చారా, లేదా? ఎందుకు యీవిధంగా జరిగింది? కేంద్రప్రభుత్వం, ఆలిండియా కౌన్సిల్ ఫర్ చైల్డ్ వెల్‌ఫేర్ వారు యిచ్చిన డబ్బు దుర్వినియోగం చేయడానికి ఎవరిచ్చారు వీరికి అధికారం? మంత్రిగారు స్టేట్ గవర్నమెంటు కంట్రోల్ లేదు అంటున్నారు కేంద్రప్రభుత్వం నుంచి కొంత డబ్బు వస్తున్నది, ఆలిండియా కౌన్సిల్ ఫర్ చైల్డు వెల్‌ఫేర్ నుంచి కొంత డబ్బు వస్తున్నది మన రాష్ట్రప్రభుత్వం కూడా కొంత డబ్బు యిస్తున్నది. అట్లానే డిస్ట్రిక్ట్సులో నయాపైస టోకెన్స్ అని, ఫ్లవర్ టోకెన్స్ అని కలెక్టర్సుద్వారా ప్రింటు చేసి కలెక్టు చేయడం కూడా వుంది మంత్రిగారు తమకు కంట్రోల్ లేదు అంటున్నారు కొన్ని లక్షల రూపాయలు యీవిధంగా యిస్తున్నప్పుడు — కొంతమంది థగ్స్, బాండికూట్స్ యీవిధంగా చేస్తుంటే మాకు కంట్రోల్ లేదని చెప్పడం-ఈజిట్ నాట్ షేమ్‌ఫుల్ ఆన్ ది వార్డ్ ఆఫ్ ది గవర్నమెంట్? దీనిపై తప్పకుండా తీవ్రమైన చర్యలు తీసుకోవాలి. లేకపోతే చాలా గందరగోళం చెలరేగుతుందని నేను మనవిజేస్తున్నాను సరే, కొంతమందికి సీట్సు యిచ్చారు, వారు చదువుతున్నారు. ఇవాలటికైనా రికగ్నిషన్ వుందా పాస్ అయినవారికి? రేపు వారికి ఉద్యోగం దొరుకుతుందనే హామీ వుందా? Has the Government of Andhra Pradesh recognised this Balasevika Training Programme itself ?

ఒక సర్క్యులర్ కూడా మన రాష్ట్రప్రభుత్వానికి పంపించారు, డిపార్టుమెంటు ఆఫ్ సోషల్ వెల్‌ఫేర్ న్యూఢిల్లీ నుండి, 'You are requested to kindly consider giving formal recognition to the Balsevika Training Course by prescribing the training as essential or desirable qualification for posts an illustrative list of which has been given in the previous paragraph You may also issue a directive to the organisations which receive grant from the State Government/Union Territory so that candidates who have passed the Balsevika Training Course are employed for such posts.

నేను మనవిజేసేది — మూడు సంవత్సరాలైంది ట్రెయినింగ్ అయి. ఈ వాటికి స్టేట్ గవర్నమెంటు రికగ్నిషన్ ఇవ్వలేదు. త్రిశంకు స్వర్గంలో వున్నట్లుగా వుంది. ఈ పరిస్థితిని పరిశీలించమని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను దీనిలో గ్రాస్ ఇరెగ్యులారిటీస్ జరిగినవి. దుర్వినియోగం చేశారు. అవినీతి

కరమైన పద్ధతులలో చేశారు, ఫేవరిజం చూపించారు. దీనిని వెంటనే ఆపుజేసి, వెంటనే తీవ్రమైన చర్యలు తీసుకోవాలి. మీరు కొన్ని గైడ్‌లైన్స్ పెట్టుకని, వాటిని స్ట్రిక్టుగా అనులుపరచండి. మాకు అభ్యంతరం లేదు దీనిపై స్పష్టమైన హామీ మంత్రిగారు ఇవ్వాలని కోరుతున్నాను.

*Smt Roda Mistry —The Hon Member has said almost everything This notice pertains to the Eluru Balasevika Training School Notice clearly says 'selection of candidates for admission to Balasevika Training School at Eluru' I will rest in myself, particularly with this notice subject itself The Hon Member has brought it to notice that there were irregularities. We have done our best and enquired As it is a voluntary institution there is no control of the Government. over it. Moreover WWTC Welfare Care not guiding. It is very difficult for us to do anything more than to get all the information by sending our officers to the institution Regarding three candidates he mentioned, to the best of my knowledge they have told us that compartmental candidates were not entertained as per rules of the Central I C C W If these three are compartmental candidates do not get within the rules and they were not selected it must be because of this reason

Sri V Shobanadreswara Rao :— They have passed in single attempt for your information

Smt Roda Mistry .—In that case the recommendation must have reached late We don't know what was the missing link The method laid down by them seems to be very elaborate and we were not partners or witnesses to it We can't say anything in the matter but I could only say that the application might have not received or received. 17% of harijans were taken This is more than the quota. As I have mentioned already besides 17% to harijans 18% was given to backward classes which is more than the quota stipulated and other communities are 14 and one is a destitute There are many reasons for allocation also.

*Sri Gouthu Latchanna —18% for backward classes cannot be more than the required quota

*Smt Roda Mistry :—Stipulated quota, I said They were selected for various reasons and not purely on marks alone There were some destitutes, some widow, some people coming from State Home I have answered this question to the hilt The selection was not purely on marks alone This is a training for people service who have jobs opportunities earlier, were given preference. Widows were

given preference May be because they did not come into these categories they were eliminated If the member had taken these recommendations earlier I am sure they would have been kept under consideration. I think there is nothing else that we could add. I have already made it clear.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు — మంత్రిగారు ఈ విధంగా తమ అశక్తతను వెలిబుచ్చటం చాలా శోచనీయం. They have passed in single attempt. 10-40a.m
Why should their names be considered while calling interviews? మెంబరు చెప్పినందుకే మేము కన్సిడర్ చేసే వారము అన్నారు. ఆ విధంగా కన్సిడర్ చేయనక్కరలేదు గైడ్‌లైన్సు ఫాలో ఐతే చాలును. 40 శాతం వచ్చిన వారికి పంపించి 50 శాతం మార్కులు వచ్చిన వారికి పంపకపోతే ఎట్లా? అక్కడ ఫర్నిచర్ కూడా కాజేశారు. హెల్ప్‌లెస్ అంటే ఎట్లా? మనం కళ్లు మూసుకుని కూర్చోవాలా? ప్రభుత్వం ఫండ్సు నుంచి డబ్బు వెళుతోంది మిస్‌యూజ్ అవుతుంటే చర్య తీసుకోకపోతే ఎట్లా? నోటీసు పంపిన తరువాత వారు బొంబాయి వెళ్ళే ముందు ఏర్‌పోర్టులో కలిసి ఇచ్చాము. Have you taken pains in getting the information, as to who were the candidates who had applied for Eluru centre and who were the candidates called for interview and who were selected? మెంబరు పంపిన దానిలో వాస్తవం ఏమైనా వుందో లేదో చూసారా?

శ్రీమతి రోడా మిస్త్రీ — ఇప్పుడే చెప్పాను. మార్కులు మాత్రమే క్రైటీరియన్ కాదని పదేపదే తక్కువ మార్కులు ఎక్కువ మార్కులు అంటే ఎట్లా? With regard to Eluru candidates, if he wants I can get information for those three cases గౌరవ సభ్యులు చెప్పిన దానికి వారికి కావాలంటే స్పెసిఫిక్ ఇన్‌ఫర్మేషన్ తెప్పిస్తాను I cannot say anything more than that as I have no control over these institutions.

Sri G. Latchanna — The Minister has assured that she will get all the information Along with that information let us have also guidelines on which the selections were conducted and also the date on which the information can be given us

Smt. Roda Mistry — Guidelines are here I can read out- గౌరవ సభ్యులు ఫాలో కాలేదని చెప్పారు ఇన్‌స్టిట్యూషన్ వారు ఫాలో అయినట్లు చెబుతున్నారు. ఎవరిని నమ్మాలి?

(interruptions)

Sri G Latchanna — The report of the institution is being questioned in the House It is the Minister to get the thing tallied and give correct information to the House.

Smt. Roda Mistry —I have given the correct information to the House Our officers went and enquired.

Mr. Speaker .—You promised to give detailed information about Eluru centre.

Smt Roda Mistry —About the three specific cases as to why they were not selected, I will put a paper on the Table of the House

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు .—మెయిన్ పాయింట్ ఏమిటంటే—

మిష్టర్ స్పీకర్ .—ఇప్పటివరకు అందరు చెప్పినవి మెయిన్ పాయింట్స్ కావా.

Sri M Venkaiah Naidu —The Minister while replying said that the Member Sri Shobhanadreeswara Rao made all the points except the points which were quoted in the Calling Attention The Minister seems to have not read సెలెక్షను ఇరెగ్యులారిటీలు జరిగాయని చాలా ఆందోళనకరంగా ఉందని నోటీసు ఇచ్చాము. ఇరెగ్యులారిటీలు ఎవరు చేసారు సెలక్షన్ కమిటీ చేసింది. సెలక్షన్ కమిటీయే ఇరెగ్యులర్ అని రిపోర్టు అందులో ఉండే సభ్యులు అర్హతలేని సభ్యులు, ఇనెలిజిబుల్ వారు చేసిన సెలెక్షన్ కూడ ఇన్వాలిడ్ అవుతుంది మంత్రిగారి చేతులలో ఉంది.

It is not a simple voluntary organisation. The State Government is the appointing authority They are nominating the people to the Child Welfare Council They have got every right to rectify the misuse if any Here is a specific case of a man in the previous years he has swallowed so many lakhs of rupees There were so many allegations against him Even the House Committee report says that he cannot become even a Member So, our request is let the Minister see that fresh interviews are called for and candidates are selected on merit basis and see that the Child Welfare Council also is reconstituted with people who are having integrity and honesty. My charge is this Committee consists only of one region. There is no representation for Andhra region, there is no representation for Rayalaseema people Is it only for Hyderabad city? This can't be a full-fledged Committee. My request is let the Minister give an assurance to see that interviews are called for afresh and the Committee suspended and a new Committee is appointed at an early date.

*Smt Roda Mistry'— I have mentioned that we have no administration control to give such instructions. We cannot give such assurance to the Hon Members As far as the three candidates who have not been selected, we will require through W.W.T.C Welfair deparmental pressure to find out and lay a paper on the Table It is

said that we have appointed the Committee and we are putting our people on the Committee It is not true. There is no official representation as such There is no recognition either

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు వారి ఎకౌంట్సు చూడడానికి ఎవిడెన్సు తీసుకోడానికి అధికారం ఉంటే ఇది తెలుసుకోడానికి ఇబ్బంది ఏమిటి

Sri M Venkaiah Naidu — Then how this was appointed when there is no control of the State Government ? How can the House Committee go into and enquire into the details

Smt Roda Mistry — The House Committee was appointed on a different issue. I cannot give answer to that.

Sri M Venkaiah Naidu.— No

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు — ఇన్‌డైరెక్టుగా కలెక్టర్ల ద్వారా డబ్బులు ప్రోగు చేయించి వారికి ఇప్పించడం లేదా?

*Smt Roda Mistry — House Committee was appointed if an institution was funded by other Departments of the Govt So, Members asked for a House Committee and it was appointed For there years we have given nothing No funds have been released to them.

మిస్టర్ స్పీకర్ .—కమిటీ విషయం కాదు, ఏలూరు సెంటరులో సెలక్షన్లలో జరిగిన అవకతవకలు గురించి ఆ వివరాలు తెప్పిస్తాను అన్నారు. రాంగూర్ హరిప్రసాద్‌ను తీసివేయడం వేరే విషయం.

శ్రీ ఎస్ నరసింహారెడ్డి (ముషీరాబాద్) .—హౌస్ కమిటీని ఎవరు అప్పాయింట్ చేశారో చెప్పాలి కదా ?

శ్రీ వి శోభనాద్రీశ్వరరావు ;—హౌస్ కమిటీ రిపోర్టుపై చర్యలు తీసుకోవడం వేరే విషయం, మంత్రిగారికి ఇన్ఫర్మేషన్ ఇచ్చాను. ముగ్గురు కేండిడేట్సు హరిజనులు. మీరిచ్చిన గైడ్‌లైన్సుకు లోబడి ఉన్నవారు. అన్యాయం జరిగింది. కనుక్కుంటాము అన్నారు న్యాయం చేయాలంటే అవకాశం లేకుండా పోయే పరిస్థితి కాకుండా ఏ చర్యలు అవసరమో తీసుకుని మేము చెప్పిన దానిలో న్యాయం వుంది అనుకుంటె న్యాయం చేయండి.

మిస్టర్ స్పీకర్ —విచారించిన తరువాత న్యాయం చేయవలసి ఉంటే చేయండి,

శ్రీమతి రోడా మిస్త్రీ :—తప్పకుండా చేస్తాం.

Sri M Venkaiah Naidu ;—It is stated that Sri M Narayana Rao, IAS, District Collector and President for District Council for Child Welfare, Eluru. Smt Durga Bhaktavatsalam, Chairman of the

A P State Social Welfare Advisory Board and Smt Krishna Kumari N Rao, Joint Director, Women & Child Welfare could not attend the meeting due to other preoccupations.

మిస్టర్ స్పీకర్ - ఇన్‌ఫర్మేషను తీసుకోడానికి ఏమి ?

Smt Roda Mistry —I will get the information

Sri M Venkaiah Naidu —How can she get the information She cannot She says she has no control How she can get when it is not under control ?

మిస్టర్ స్పీకర్ .—కంట్రోలు లే పోయినా ఇన్ఫర్మేషను తెప్పించడానికి ఏమి ?

Smt. Roda Mistry :—We can get information if they are willing to give, otherwise they can refuse to give information but they have given us information.

Sri M Venkaiah Naidu —Then what is the fun of giving an assurance ?

Mr. Speaker —She is pleading her helplessness

శ్రీ యం. వెంకయ్యనాయుడు — హెల్ప్‌లెస్‌నెస్ వుండకూడదంటున్నాను.

మిస్టర్ స్పీకర్ —అది వేరే డిస్కస్ చేయాలి. హౌస్ కమిటీ వారు కరప్షన్ ఛార్జెస్ లెవెల్ చేసిన వారిని ఎందుకు అప్పాయింట్ చేశారనేది వేరే చర్చిద్దాము. ఆ రిపోర్టును తెప్పించుకుని చేయాలి.

10-50 a.m శ్రీ యస్. పి వెంకటేశ్వర చౌదిరి — 3 వేల పైన అప్లికేషన్స్‌వస్తే 180 మందికి ఇంటర్‌వ్యూకి పంపించారు ఆ 180 మంది నుంచే సెలక్ట్ చేశారు. స్క్రూటినీ చేసేదానికి ఒక కమిటీ వుంది. స్క్రూటినీ చేసినవారే సెలక్టు చేశారా? 180 మందికి 50 మందికి సెలక్టు చేశారు. ప్రభుత్వము తరపు నుంచి ఆ కమిటీలో మనుష్యులు వున్నప్పుడు. .

మిస్టర్ స్పీకర్ —ఆమె లేదని అంటున్నారు. వారి ఫంక్షన్స్ ఏమిటి? ఎందువల్ల తప్పు చేసినవారిని ప్రెసిడెంటుగా పెట్టారు అనేది వేరుగా చర్చిద్దాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి (కమలాపూర్) —చర్చకు అవకాశం యిప్పించండి.

మిస్టర్ స్పీకర్ .—అది వేరే విషయం. So far as the constitution of the Committee and whether proper people were appointed by the Committee or not is a matter for discussion. You will get an opportunity. It is only a question of selection. As for as possible she will get the information and place it on the Table

శ్రీ యస్. పి. వెంకటేశ్వర చౌదరి :—3 వేల అప్లికేషన్లు వస్తే 180 మందిని ఇంటర్వ్యూకి పిలిచారు.

మిష్టర్ స్పీకర్ :—సర్వీసు కమీషనులో కూడ 10 వేలు అప్లికేషన్సు వస్తే అవసరమయినంతవరకే పిలుస్తారు కదా కమిటి వేసినదని చెబుతున్నాను

శ్రీమతి రోడా మిస్త్రీ —వారు స్క్రూటినీ కమిటీ అప్పాయింట్ చేశారు.

Smt Roda Mistry —Scrutiny Committee was appointed The applications were scrutinised by the Screening Committee consisting of the following

(1) Smt T Revati Bhaskaran, M.Sc , B Ed , Principal, Balasevika Training Centre, Hyderabad

(2) V Sarojini, B A , B Ed , Lecturer in Education.

(3) Smt. M Suseela Bai, Special Teacher

(4) Kum Savitri devi, Special Teacher.

(5) Ambika, Special Teacher.

## PAPERS LAID ON THE TABLE

re Notifications with which Certain Amendment to Rules issued under the A P. Panchayat Samithis and Zilla Parishads Act, 1959.

Sri A. Vengala Reddy —Sir, on behalf of the Minister Panchayati Raj I beg to lay on the Table copies of the following notifications with which certain amendments to rules issued under the Andhra Pradesh Panchayat Samithis aad Zilla Parishads Act, 1959 as required under sub-section (2) of section 69 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959.

| S No. | Reference to the G O and date with which the notification has been published in the Andhra Pradesh Gazette | Reference to the Gazette and date. |
|---|---|---|
| 1. | G.O Ms. No. 1004. Panchayati Raj (Sam I) Department, dated 6–10–1978 | Published at pages 893-894 of Rules Supplement to Part–I of A P Gazette, dated 19–10–1978 |
| 2 | G O. Ms No 1133, Panchayati Raj (Sam I) Department, dated 15–11–1978 | Published at pages 1–4 of Rules Supplement to Part–I of A. P. Gazette, dated 17–11–1978 |
| 3. | G O Ms No 1134, Panchayati Raj (Sim, I) Department, dated 15–11–1978. | Published at pages 1–4 of Rules Supplement to Part–VII of A P. Gazette, dated 17–11–78 |

re: (2) Amendments to Rules Issued in G O Ms No. 598, Education, dated 19-5-1978

Sri A Vengal Reddy :—Sir, on behalf of the Education Minister I beg to lay on the Table a copy of the amendments to the Rules issued in G O Ms No 598, Education, dated 19-5-1978 under Section 17 (2) of the Andhra Pradesh Intermediate Act, 1971

Mr. Speaker —Papers laid

PAPERS PLACED ON THE TABLE

re (1) Statement regarding equation of D A M of Kerala University with that of L.I M of Madras

Sri A Vengal Reddy —Sir, on behalf of the Minister for Technical Education and Indian Medicine I beg to place on the Table a copy of the statement regarding equation of D A,M of Kerala University with that of L I.M of Madras, in pursuance of assurance given on 28-8-1978 while answering L A Q No 1503 (S)

Mr Speaker :—Papers placed

Statement placed in pursuance of promise made by M (TE & IM) on 28-8-1978 while answering L A,Q. No 1503 (S)

The Board of Examiners in Indigenous Medicine, Madras have awarded the qualifications of L I M (Madras) and G C.I M (Madras then these courses were run by the composite Madras State Whereas the D A.M qualification is awarded by the Government of Kerala and the said course is being run by that Government Thus the question of equating the D A.M. Course with the L I M (Madras) and G.C.I.M. (Madras) is out side the purview of Government of Andhra Pradesh as both these courses are extra jurisdictional to this State The question of equating D. A M, of Kerala with that of LIM and G C.I.M of Madras can be considered as and when the Government of Tamilnadu takes a decision to equivate D.A M Qualification of Kerala with L I.M./G C I M. (Madras) Thereafter the Osmania University can consider to equate or otherwise the courses of other States with its own degree courses if these agencies request the same to do so

re: (2) Targets Achieved in Controlling Leprosy under National Leprosy Control Programme

Minister for Transport on behalf of Minister for Health & Medical) Sri A Vengal Reddy) :—Sir on behalf of the Minister for Health and Medical I beg to place on the Table a copy of statement containing targets achieved in controlling leprosy under National Leprosy Control Programme in pursuance of an assurance No 2813 given while answering LAQ No *9040 on 31-3 1977.

Mr Speaker Paper placed.

Paper placed on the Table

General Report on the National Leprosy Control Programme in Andhra Pradesh State by Dr M. C Appa Rao, Additional Director of Medical and Health Services (C D )

The total population of Andhra Pradesh State is 43 5 millions and the total Population is declared as endemic population The estimated number of leprosy cases in Andhra Pradesh is 6.2 lakhs

Leprosy is endemic in all the Districts of Andhra Pradesh. The average prevalance rate according to the surveys conducted in the control Project, areas is 11 7 per 1,000 However the prevalance rate varies from district to district Specially the districts of the Srikakulam, Chittoor and Warangal have the highest prevalance rate among other districts of Andhra Pradesh State.

To control the spread of Leprosy, a National Leprosy Control Programme was launched during the year 1955 the last year of the 1st Five-Year Plan by setting up three leprosy subsidiary centres. The programme expanded considerably plan after plan by establishing Leprosy Control Units, Survey Education Centres, Urban Leprosy Centre, Temporary Hospitalisation Wards, Reconstructive Surgery Units and Leprosy Training Centres The expansion was undertaken by implementing the Targets given as Annual Plan

Leprosy Control Units :

There are 57 Leprosy Control Units in Andhra Pradesh State. At least there are 3 Leprosy Control Units in each district. A Leprosy Control Unit covers a population of 4,00,000 (Four lakhs) and there will be 20 Non Medical Assistants in each Leprosy Control Unit. The Medical Officer will be the incharge of Leprosy Control Units Under each Leprosy Control Units there will be 20 Sub-centres and for each Sub-centres, there will be one Non Medical Assistant who will do survey work He will examine and detect the Leprosy cases and he will give treatment to the Leprosy Patients.

Survey Education & Treatment Centres :

There are 492 Survey Education and Treatment Centres in all the districts of Andhra Pradesh Including Sub-Centres and Survey Education and Treatment Centres totally, there are 1560 Non-Medical Assistants who are covering the population of Andhra Pradesh for that Survey work is being carried out throughout the State for detection of Leprosy Cases Health Education is also being imparted to the Leprosy patients and their contacts etc

Urban Leprosy Centres .

There are 35 Urban Leprosy Centres in the State which are attached with the District Headquarters Hospitals and Non-Medical Supervisor will be the incharge of Urban Leprosy Clinic who will work under the Control of Dermatologist. He will give treatment to the leprosy cases comes under the Urban area.

Temporary Hospitalisation Wards :

Temporary Hospitalisation Ward are attached with the District Headquarters Hospitals Each temporary Hospitalisation wards consists of 20 bedded for the treatment of acute and complicated cases of Leprosy There are 27 Temporary Hospitalisation wards in Andhra Pradesh State.

Reconstructive Surgery Units

For the treatment of complicated deformed leprosy cases reconstructive surgery units are also established There are 10 Reconstructive Surgery Units in the State, which are attached with the big hospitals where the Orthopaedic Surgeon is available

Government Leprosy Hospitals :

There are 5 Government Leprosy Hospitals in Andhra Pradesh State which are as follows.

| | | |
|---|---|---|
| 1. | Government Leprosy Hospital, Narayanpet, Mahabubnagar District | 60 bedded |
| 2 | Government Leprosy Hospital, Nellore | 24 bedded |
| 3. | Government Leprosy Hospital, Ramachandrapuram, East Godavari District .. | 10 bedded |
| 4 | Government Leprosy Hospital, Kesarapalli, Krishna District | 30 bedded |
| 5. | Government Leprosy Hospital, Pogiri, Srikakulam district. .. | 50 bedded |

Voluntary Organisations :

In addition to the Government Institutions there are 28 Voluntary Organisations in Andhra Pradesh State which are engaged in Anti Leprosy work These organisations have to do control work by utilising the services of the trained Para Medical Workers They should under take survey of the population, to detect leprosy cases, Educate the patients and public and treat all the detected cases

These Voluntary Organisations are getting grants-in-aid from Government of India as well as from the State Government also

Leprosy Training Centres :

There are Five Leprosy Training Centres in the State for the Para Medical Workers training course Apart from that Medical Officers and Physiotherapist Taining course also is being conducted.

The Government of India encourages the Volutary Organisations for rehabilitations of the handicapped and leprosy patients by giving them financial assistance on recommendations of the State Government. This assistance is given by the Department of Social Welfare. Government of India

Upto the end of 1976 (492) S E T Centres 57 Leprosy Control Units, 35 Urban Leprosy Centres 27 Temporary Hospitalisation wards 10 Reconstructive Surgery Units, 14 posts of Zonal Leprosy Officers. 5 Leprosy Training Centres have been established In addition to that there are 28 Voluntary Organisations which are engaged in Anti-Leprosy work

Field Achievements :

Upto the end of March, 1978 these are the following field achievements :

| | |
|---|---|
| Population examined . | 2,38,07.033 |
| Total No of cases registered. | 2 97,030 |
| No. of Healthy contact under observation. . | 8.70,205 |

Budget and Expenditure ·

| Budget | Expenditure |
|---|---|
| 1976-77 | |
| Rs 33 30 | Rs 68 27 |
| 1977-78 | |
| Rs 82.94 | Rs. 110 47 |

Motion Under rule 187 of the rules of procedure and Conduct of Business in the Legislative Assembly.

re. Granting Leave of Absence to Sri N. Raghava Reddy, M L.A. for this Session as he is ill

Sri M. Omkar:—Sir, I beg to move :

"That under rule 187 of the Rules of procdure and conduct of business in the Andhra Pradesh Legislative Assembly leave ot absence be granted to Sri N. Rghava Reddy, M.L A. for this session as he is ill.

Mr. Speaker ·—Motion moved. The question is :

"That under rule 187 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly leave of absence be granted to Sri N Rahava Reddy, M.L A. for this session as he is ill."

The motion was adopted and leave of absence was granted to Sri N. Raghava Reddy, M.L A.

## Annual Financial Statement (Budget) For 1979-80
## Voting of Demands for Grants

Public Works
Road Development
Minor Port Development
Transport Department

Sri M. Manik Rao :—Sir, I beg to move:

'That the Government be granted a sum not exceeding Rs 11,7088,000 under Demand No. XVI —— Public Works"

"That the Government be granted a sum not exceeding Rs. 60,60,24,000 under Demand No XL VIII-- Road Development."

Sri N. Bhaskara Rao —Sir, I beg to move.

"That the Governament be granted a sum not exceeding Rs.1,43,36,000 under Demand No. XLVII-Minor Port Development".

Sri A. Vengal Reddy : —Sir, I beg to move

"That the Government be granted a sum not exceeding Rs. 7,51,11,000 under Demand No XI-- Transport Department"

Mr. Speaker :—Demands moved

**Sri Bhattam Sriramamurty:— Sir, I beg to move.**

**To reduce the allotment of** Rs. 7,51,11,000 for Transport **Department by** 100

అన్ని గ్రామములకు రోడ్డు సౌకర్యములు పునరుద్ధరించి బస్సు సౌకర్యములు కల్పించగలమని గంభీర వాగ్దానంచేసిన ప్రభుత్వము మాట తప్పినందుకు గాను.

**To reduce the allotment of Rs.** 7,51,11,000 **for Transport Department by** **Rs.** 100

ప్రైవేటు బస్సులు తిరుగుతున్న ప్రాంతాలలో ముఖ్యంగా విశాఖ జిల్లాలో ప్రతి బస్సు మీద 100—125 మంది వరకు ఓవరు లోడ్‌చేసి బస్సులు రద్దీగా ప్రయాణం చేస్తున్నప్పటికి తగినన్ని ప్రయివేటు బస్సులు వేయనందుకు గాను.

Sri Ch. Vittal Reddy **:—Sir, I beg to move:**

To reduce the allotment of Rs. 7 51,11,000 for Transport Department by Rs 100

మెదకు జిల్లాలో జిల్లాపరిషత్తు రహదారులపైన మరియు సమితుల యొక్క రహదారులపైన బస్సు సర్వీసులు ప్రారంభించనందుకు నిరసనగా.

Sri M Omkar :—Sir, I beg to move

To reduce the allotment of Rs. 7,51,11,000 for Transport Department by Rs. 100

Since the Government have failed in solving the long shading problems of the A.P.S.R.T C Employees.

Sri Veesam Sanyasi Naidu :—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 7,51,11,000 for Transport Department by Rs. 100

ఎలమంచిలి పంచాయతీ సమితిలో రాజానపాలెం నుంచి ఒక కిలోమీటరు పొడువున రోడ్డు మరమత్తు చేసి తంతిడి గ్రామం వరకు బస్సు నడపనందున నిరసనగా.

To reduce the allotment of Rs 7,51.11 000/- for Transport Department by Rs. 100

ఎలమంచిలి పంచాయతీ సమితిలో కలవలాపల్లి, పదూళ్ళమ్మలో వరకు విశాఖపట్నం — రాంబిల్లి బస్సు పొడిగింపబడినప్పటికి, బస్సునడిపించ నందున నిరసనగా.

To reduce the allotment of Rs. 7,51,11,000 for Transport Department by Rs. 100

విశాఖపట్నం జిల్లాలో, ఎలమంచిలి తాలూకాలో తుని, నర్సీపట్నం, విశాఖపట్నం పోవుటకు సరిపడు బస్సులు నడపనందున.

Sri K. Venkateswara Rao :—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 7,51,11,000 for Transport Department by Rs. 100

మహబూబ్‌నగర్ నుండి కొల్లాపురం, వనపర్తి నుండి కొల్లాపురం, హైదరాబాదు నుండి కొల్లాపురం సకాలములో బస్సులు నడిపించక ప్రయాణీకులను నిర్దాక్షిణ్యంగా హింసిస్తున్నందుకు.

Sri B. Machendar Rao :—Sir, I beg to move :

To reduce the allotment of Rs 7,51,11 000 for Transport Department by Rs, 100

For not opening the bus depot at Bolaram, Secunderabad, which is a long pending issue

To reduce the allotment of Rs, 7,51.11,000 for Transport Department by Rs, 100

For not providing the new Buses to A.P S R T C as the present buses are not in good condition .

Mr Speaker . Cut motion moved:

Sri Bhattam Sreeramamurthy —Sir, I beg to move;

To reduce the allotment of Rs. 11 70,88,000 for Public Works by Rs. 100

పబ్లిక్ వర్క్సు డిపార్ట్ మెంటులో పనులు సమంగా జరగనందుననూ, దుబారా ఖర్చులు, దుర్వినియోగం విపరీతంగా జరుగుతున్నందుననూ, టెండరు మొత్తం లో సగభాగం కూడా పనులు మీద ఖర్చు కాని దుస్థితి ఏర్పడినందుననూ,

To reduce the allotment of Rs. 11,70,88,000 for Public Works Department by Rs. 100

At Edwarpet and Kottapalli village, (Narsampet Taluk of Guntur District) in 1973. There was a construction on Vagu, which seapage water overpows from Guntur Branch of N S.H. Canal, but in recent cyclone it was completly damaged Many representations by farmers to the Government and also to the District Collcetor and S.E., the District Collector recommended long back, but no action, it was constructed to provide water facility to Small and Marginal farmars (600 families) all are Harijan and Weaker sections. An agitation may take place, if it is not treated as urgent.

Sri Ch. Vittal Reddy:—Sir, I beg to move.

To reduce the allotment of Rs, 11,70,88,000 for Public Works by Rs. 100

మెదకు జిల్లా, నర్సాపురం తాలూకాలో అతి వెనుకబడిన ప్రాంతములో రహదారులు చేపట్టటానికి విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 11,70,88,000 for Public Works by Rs. 100

మెదకు జిల్లా నర్సాపురం తాలూకాలో వున్న పోలీసు స్టేషను, నర్సాపూర్ మరియు తహశీలు ఆఫీసు రిపేరింగు మరియు వైట్ వాష్ చేయటంలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 11,70,88,000 for Public Works by Rs. 100

మెదకు జిల్లా నర్సాపూర్ తాలూకాలో చిటుకుల నుండి పటాన్ చెరువు వరకు వున్న రహదారిని అతిత్వరగా రిపేరు గాని, నిర్మాణము చేయటానికి పూనుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 11,70,88,000 for Public Works by Rs. 100

ఇట్టి శాఖకు తక్కువ డబ్బులు కేటాయించినందుకు గాను నిరసనగా

To reduce the allotment of Rs. 11,70,88,000 for Public Works by Rs. 100

To criticise the failure of the Government in maintaining the roads, which is hindering the growth of the transport facilities.

To reduce the allotment of Rs. 11,70,88,000 for Public Works by Rs. 100

For the inordinate delay and negligence of the Public to lay and maintain the road from Koratla to Vemulavada in Sircilla Taluk of Karimnagar district, which is causing untold hardship to the people of that area.

Sri M. Omkar :—Sir I beg to move:

To redure the allotment of Rs. 11,70,88,000 for Public Works by Rs. 100

For not regularising the services of work charged N.M.R. and Contingency workers.

To reduce the allotment of Rs. 11,70,88,000 for Public Works by Rs. 100

For not completing the repairs to P.W.D. roads in the state in general and Warangal district in particular.

Sri D. China Mallaiah :—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 11,70,88,000 for Public Works by Rs. 100

ఇందుర్తి నియోజక వర్గములోని వాగులు, ఒర్రెలపై వంతెనలను నిర్మించగల అవకాశము లేనందులకు నిమర్శనగా.

Sri P. Janardhana Reddy .—Sir, I beg to move

To reduce the allotment of Rs 11,70,88,000 for Public Works by Rs. 100

For not implementing High Court Judgment giving all benefits to work charged employees on par with other employees

Sri P. Janardhana Reddy :—Sir, I beg to move .

To reduce the allotment of Rs. 11,70,88,000 for Public Works by Rs. 100

కాజీపేట మరియు రామగుండము ఇండస్ట్రియల్ టౌను కలిపే హుజూరాబాదు తాలూకాలో మానేరు నదిపై రోడ్డు వంతెన నిర్మాణము చేయనందుకు.

Sri Kasu Venkatakrishna Reddy —Sir, I beg to move :

To reduce the allotment of Rs 11,70,88,000 for Public Works by Rs. 100

గుంటూరు జిల్లాలో, నరసరావుపేట తాలూకాలో, మాచవరం గ్రామములో, కోటప్పకొండ వద్దగల కొండకవూరు–వమిడిమద్దు గ్రామము మధ్యగల వాగుపై బ్రిడ్జి నిర్మాణము (ఇప్పటికి సుమారు రెండు ప్రాంతములలో పదిమంది మనుష్యులు, కొన్నివందల పశువులు మరణించిరి) అలక్ష్యము చేసినందుకు గాను, నిర్లక్ష్య వైఖరికి గాను.

Sri Veesam Sanyasi Naidu —Sir I beg to move:

To reduce the allotment of Rs. 11,70,88,000 for Public Works by Rs. 100

విశాఖజిల్లా యలమంచిలి తాలూకాలో ఉప్పరగెడ్డ డ్రైనేజ్ స్కీమును, శేషుగెడ్డ రిజర్వాయరును, సానికాల్వ స్కీమును అమలుపరచనందున.

Mr. Speaker —Cut motions moved.

Sri Bhattam Sreeramamurthy — Sir, I beg to move

To reduce the allotment of Rs 60,60,24,000 for Road Development by Rs. 100

గుంటూరు జిల్లా, నర్సరావుపేట తాలూకా చిలకలూరిపేట-నర్సారావుపేట మధ్యగల కుప్పగంజి వాగుమీద బ్రిడ్జి నిర్మాణము చేయనందుకు అనేక సంవత్సరములనుంచి ప్రజానీకము అష్టకష్టములు పడుతున్నందునా, ప్రభుత్వ అలక్ష్యవైఖరికి నిరసనగా.

Sri Ch. Rajeswara Rao — Sir, I beg to move

To reduce the allotment of Rs, 60,60,24,000/- for Road Development by Rs 100/-

To criticise the department to take up the laying of and maintance of roads from Keratla to Vemulavada in Sircilla taluk of Karimnagar district.

Sri M. Omkar — Sir, I beg to move

To reduce the allotment of Rs. 60,60,24,000/- for Road Developmeut by Rs. 100/-

For not sanctioning required amount to repairs and maintanance of roads in the State in general and Warangal district in particular, and for not coverting the Hyderabad Karimnagar Road via, Hanuma konda and Vijayawada-Karimnagar Road, via., Hanumakonda into National High ways

Sri Veesam Sanyasi Naidu — Sir, I beg to move:

To reduce the allotment of Rs. 60,60,24,000/- for Road Development by Rs. 100/-

విశాఖజిల్లా ఎలమంచిలి పంచాయతీ సమితిలో, ఎలమంచలి—పైడారుపేట, రాయవరం—ధర్మవరం రోడ్డు, జి పి.వై. రోడ్డు నుంచి వెంకటాపురం రాంచిల్లి రోడ్డుకు రోడ్లు, రహదారులశాఖ తీసుకొని సరిగా మరమ్మత్తు చేయనందున

Sri K. Venkateswara Rao — Sir, I beg to move:

To reduce the allotment of Rs. 60'60.24,000/- for Road Development by Rs. 100/-

తెల్లరాళ్ళపల్లెవాగు పై బ్రిడ్జి నిర్మాణం. శ్రీవారి సముద్రం, సింగపట్న అలుగు వెనక బ్రిడ్జి నిర్మాణం చేపట్టనందున.

To reduce the allotment of Rs. 60,60,24,000/- for Road Development by Rs 100/-

వనపర్తి నుండి కొల్లాపురం వయా పానల్లు రోడ్డు ముప్పది ఐదు కిలో మీటర్ల పొడవునా ప్రత్యేక మరమ్మత్తుకై ఎస్టిమేటు చేసి నేటికి శాంకను చేయక పని ప్రారంభించక నిర్లక్ష్యం చేస్తున్నందుకు

To reduce the allotment of Rs, 60,60,24,000/- for Road Development by Rs, 100/-

రఘువతిపేట వాగు (మహబూబ్‌నగర జిల్లా) పై బ్రిడ్జి నిర్మాణం చేపట్ట నందుకు.

Sri B Machander Rao — Sir, I beg to move:

To reduce the allotment of Rs. 60,60,24,000/- for Road Development by Rs 100/-

Delay in taking over the Z.P Road construction from Lalaguda Railway Quarters to Malakajagiri, Hyderabad district

Mr Speaker — Cut motions moved

శ్రీ యస్. జై పాల్ రెడ్డి — హౌస్ కమిటీని అప్పాయింట్ చేసే విషయం.

Mr. Speaker — I am going to announce the Committee without terms of reference

శ్రీ యస్. జై పాల్ రెడ్డి — టరమ్స్ ఆఫ్ రిఫరెన్స్.

మిస్టర్ స్పీకర్ — లేదు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు — టరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ లేకుండా హౌస్ కమిటీ ఉపయోగము ఏమిటి ?

మిస్టర్ స్పీకర్ — టరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ ప్రత్యేకంగా ఏమీ చేయలేదు. ఇంతవరకు ఇక్కడ చేసిన స్టేట్ మెంట్సు వున్నాయి. దాని బేసిస్ మీద విచారణ చేయాలి.

శ్రీ యస్ జయపాల్ రెడ్డి — టరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ ఫిక్సెడ్ గా చేయునపుడు గౌరవ సభ్యులు ఈరన్నగారు కలెక్టరుకు, యస్ పి కి, మున్సిఫ్ కు ముఖ్య మంత్రిగారి, ఐ జి.పి.కి, రిప్రజెంటేషన్సు యిచ్చారు. వారందరికి పరిశీలించడానికి హౌస్ కమిటీకి అధికారం వుండాలి కాంప్రెహెన్సివ్ గా ఎంక్వయిరీ చేయడానికి వైడ్ స్కోప్ వుండనివ్వండి.

## ANNOUNCEMENT :

re Constitution of the House Committee to enquire into the allegations made by Sri Eranna, M L A regarding his entry into Mutt at Mantralayam on 24th November, 1978.

Mr Speaker —As unanimously decided by the House on 21-2-1979 I appoint the following as Members of the House Committee to enquire into the allegations made by Hon'ble Member, Sri M Eranna, regarding his entry into Mutt at Mantralayam on 24th November, 1978

1 Sri K Venkatramaiah
2 Sri G Saidiah
3 Sri Ch Syamala Rao
4. Sri V. Yellaiah

5 Sri B Kistaiah
6 Sri G Siddaiah
7 Sri B Machender Rao
8. Sri M Omkar
9 Sri Kasu Venkata Krishna Reddy
10 Sri D China Mallaiah

I nominate Sri K. Venkatramaiah as the Chairman of the House Committee and the report may be presented to the House on the 1st day of next meetings of Assembly.

## Annual Financial Statemement (Budget) for 1979 80
## Demands for Grants. (Contd )

శ్రీ కె.బి. సిద్దయ్య (పుత్తూరు) :—అధ్యక్షా, రవాణా డిమాండు చాలా ముఖ్యమైనది. అలాగే పబ్లిక్ వర్క్స్, రోడ్ల అభివృద్ధి, ఓడ రేవుల డిమాండులు కూడా ముఖ్యమైనవే. ఈ శాఖలు రాష్ట్రాభివృద్ధికి కీలకపాత్ర వహించవలసి వుంది. 1978 గవర్నరుగారి ఉపన్యాసంలో రోడ్డు రవాణా గురించి చెబుతూ రోడ్డు రవాణా సంస్థలవారు ఇప్పుడున్న మార్గాలలో మరికొన్ని బస్సులు వేయాలని, కొత్త మార్గాలు ప్రారంభించాలని ప్రజలు అధికంగా కోరుతున్న విషయం ప్రభుత్వానికి తెలుసు. ఈ కోర్కెలు తీర్చడానికి గల అవకాశాలను ప్రభుత్వం సవివరంగా పరిశీలిస్తున్నది తెలుపబడింది. ప్రతి గ్రామానికి బస్సు వేయడానికి ప్రభుత్వం పూనుకున్నది. ఆ విధంగా ప్రణాళిక వేస్తున్నామని చెప్పడం జరిగింది కాని ఆ విషయంలో పూర్తిగా విఫలం అయింది. మా ప్రాంతంలో బస్సులు లేని గ్రామాన్ని అడవి కొంప అని అంటారు. కాని 1979 గవర్నరుగారి ప్రసంగంలో బస్సుల ప్రస్తావన ఎక్కడా లేదు. మరో విషయం ఇంటింటా చెట్టు వూరూరా అడవి అని చెప్పారు. బస్సుల కార్యక్రమం పోయి అడవుల కార్యక్రమం చేబడుతున్నట్లు దీనిని ఒట్టి బస్సుల విషయంలో విఫలం అయినట్లు, ప్రస్తుతం అడవులు పెంచడమే ప్రభుత్వ ధ్యేయమన్నట్లు తెలుస్తున్నది. 25 సంవత్సరాల క్రితం ఆంధ్ర రాష్ట్రం, 22 సంవత్సరాల క్రితం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు చేసుకుని మనం మన అభివృద్ధి చూసుకుంటూ ఒకటిగా వుందామని అనుకున్నాము. .. 11.00 a.m.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—ఏ డిమాండు మీద చర్చ జరుగుతున్నదో దానికి సంబంధించిన మంత్రి సభలో వుండాలి. ఆ మంత్రులు సభలో లేనప్పుడు మేము మాట్లాడి ప్రయోజనం ఏమిటి?

శ్రీ అహమద్ షరీఫ్ :—కౌన్సిల్‌లో ప్రశ్నలు వుండటం వల్ల వెళ్ళారు. నేను నోట్ చేసుకుంటున్నాను.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—మంత్రులకు బయట డిమాండ్ హెచ్చుగా వుందేమో. బయట డిమాండులు అయినా చూడమనండి ఇక్కడ మా ముందు వున్న డిమాండుల విషయమైనా చూడమనండి.

Sri S. Jaipal Reddy .—We will not agree. You are undermining the authority and dignity of the House

Mr. Speaker —Let us not waste the time of the House

Sri M Venkaiah Naidu :—Some ministers are not in the Council at this moment.

Sri S. Jaipal Reddy :—They know full well one week in advance that these demands will come up today. They can ask for post-ponement

Sri M Venkaiah Naidu :—This is too bad. What for we are sitting here? This is an insult to the House

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—ఈ షెడ్యూల్ ఫిక్స్ చేసి వారం రోజులు అయింది.

మిస్టర్ స్పీకర్ :—క్వశ్చన్ సమయంలో లేకపోయినా క్వశ్చన్ పోస్ట్‌పోన్ చేయవచ్చు కాని డిమాండ్స్ సమయంలో డిమాండు మూవ్ చేసేవారు వుండాలి. డిమాండ్స్ సమయంలో మంత్రులు ఇక్కడ సభలో వుండేట్లు చూడాలి.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—వారు ఆబ్సెంట్ అయినప్పుడు మేము ఎలా ప్రొటెస్ట్ చేయాలో మీరు మాకు సలహా ఇవ్వండి.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—మంత్రులు లేకపోతే మేము చర్చల్లో పాల్గొనము.

శ్రీ పి. సుందరయ్య :—329 వచ్చినా, కాలెటెన్షన్ వచ్చినా ఇక్కడ అడిగితే కౌన్సిల్‌లో వున్నారంటున్నారు. కౌన్సిల్‌లో అడిగితే ఇక్కడ వున్నారంటున్నారు. డిమాండ్స్ చాలా ముఖ్యమైనవి కాబట్టి వారు వచ్చేవరకూ సభను వాయిదా వేయండి.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—మా హక్కులకు భంగం కల్గిందని మేము ప్రివిలేజ్ మోషన్ ఇస్తాము తాము అంగీకరించండి. లేదా సభను వాయిదా వేయండి.

Sri S. Jaipal Reddy :—The House must be adjourned.

(Interruptions)

Mr. Speaker :—I will give a general instruction to the Ministers that the Ministers who are moving their demands must be present in the House.

శ్రీ పి. సుందరయ్య :—మంత్రులు వచ్చే వరకూ వాయిదా వేయండి.

మిస్టర్ స్పీకర్ :—రవాణాశాఖా మంత్రిగారు వచ్చారు, మిగిలినవారు కూడా వస్తున్నారు. ఇంతవరకూ మాట్లాడుతూవుండండి.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి, — అధ్యక్షా, మా కట్ మోషన్సు సమయములో మేము లేమని మీరు డిస్ఎలా చేశారు.

మిష్టర్ స్పీకర్ — వెయిట్ చేశాను మీరు ఎంత సేపటికి రాలేదు. కావాలంటే ఇప్పుడు మూవ్ చేయండి. మునిగిపోయిందేమి వుంది 11-10 a.m.

Sri A Vengal Reddy :—It so happened that all the Ministers who moved their demands are in the Council answering the questions We requested the Chairman to postpone the questions for which he refused. Actually the note is here. That is why we were held up there· We have asked to take up our questions in advance. I have answered my questions and Mr Manik Rao is answering there. He is coming. That is the reason why we were not here

(ఇంటరప్షన్స్)

మిష్టర్ స్పీకర్ — వారిది రెస్పాన్సిబుల్ హౌస్. చెప్పుకోని తొందరగా వచ్చామని చెబుతున్నారు కూడ I cannot allow anybody to talk. Please resume your seats.

Sri S, Jaipal Reddy ·—If these demands are postponed . . .

మిష్ట స్పీకర్ —అన్సరు చేస్తున్నారు. వస్తున్నారు ఆయన ఒప్పుకో లేదట. అన్సరు చేసి వస్తున్నారు.

శ్రీ బి. శ్రీరామమూర్తి ·—దయచేసి మా కట్ మోషన్సు ఎలా చేయండి.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, మీరు అధ్యక్షులుగా వుండి మా హక్కులను రక్షించాలి ప్రభుత్వానికి సహాయం చేస్తే ఎట్లా ?

మిస్టరు స్పీకరు :—నేను ఏమీ చేయలేదు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు·—మీరు రెస్క్యూకు రాకపోతే యిప్పుడు ప్రభుత్వం చేసిన పని ఏమిటి ? ముగ్గురు మంత్రులు రాలేదు, యీ హౌస్‌ను అగౌరవపరచడం కాదా ?

మిస్టరు స్పీకరు .— అన్సరు చేసి వస్తున్నారు. Have some sympathy I say.

శ్రీ యం. వెంకయ్యనాయుడు .— అచ్చన్నగారు మాట్లాడినప్పుడు కూడ, ... ఏ చేసినప్పుడు కూడ మంత్రులు లేరు. ప్రతిపక్ష సభ్యులు మాట్లాడినా, ప్రతిపక్షనాయకులు మాట్లాడినప్పుడుకూడ లేకపోతే ఎట్లా ?

మిస్టరు స్పీకరు :— వస్తున్నారు Mr Venkaiah Naidu, Please resume your seat.

శ్రీ పి సుందరయ్య —మిగిలిన మంత్రుల సంగతి ఏమిటి ?

మిస్టరు స్పీకరు — వస్తున్నారు సుందరయ్యగారు మీరు అట్లా అంటే ఎట్లా ? కొన్ని నిముషాల్లో వస్తున్నారు; అంటే ఒప్పుకోకపోతే ఎట్లా?

శ్రీ పి. సుందరయ్య —ఎడ్జర్న్ చేయండి.

Mr. Speaker·—That is not good చీటికి మాటికి ఎడ్జర్న్ చేయమనడం.

He is coming within few minutes

శ్రీ ఎ. వెంకటరెడ్డి —నా క్వశ్చన్సు అయిపోయాయి, నేను వచ్చాను, మాణిక్ రావుగారు వస్తున్నారు

Mr. Speaker. I gave categorical assurance that the Ministers who presented their Demands will be present in this House hereafter. చెప్పానుగదా, దానికి ఒప్పుకోకపోతే ఎట్లా?

శ్రీ పి. సుందరయ్య —ఎందుకు ఒప్పుకోవడం లేదంటే The Government should not set this convention, ఎందుకంటే మనం ఎడ్జస్టు చేసుకుంటామనుకున్నాము. ప్రజలకు గాని ప్రభుత్వానికిగాని మనం కౌన్సిల్ రెండు బాధ్యత వహిస్తున్నాయని ఎడ్జస్టు చేసుకుంటున్నాం. ఎడ్జస్టు అనే పేరుతో మంత్రులు వారికి ఏ వుద్దేశమున్నా, అక్కడ వచ్చినప్పుడు, యిక్కడ క్వశ్చన్స 329 వున్నాయని, యిక్కడ వచ్చినప్పుడు అక్కడ వున్నాయని చెప్పడంవల్ల ఆ హౌస్‌కు మర్యాద జరగదు, యీ హౌస్‌కు మర్యాద జరగదు. ఇక ఎడ్జస్టుమెంటు చేసుకుంటున్నాం. కన్సరన్ మినిస్టరు లేకపోతే క్వశ్చన్స్ అయిపోవాలి We are not going to accept the convention because that is misused పైగా అబ్యూజ్ చేస్తున్నాం. ఇక్కడ డిమాండ్సు వున్నవి. Any Legislator should take the demands which are more important than the questions Questions can be postponed.

I came to know that the request of the Ministers for postponement of their question was not conceded there Then way should we allow the Ministers to be absent if that House is not giving that much obligation to us. Why should this House oblige ? This House is not prepared to give that much obligation to them.

మిస్టరు స్పీకరు :— ఆ హౌస్ యీవిధంగు పెట్టుకుంటే బాగుంటుంది. ప్రభుత్వానికి రిప్రజంటు చేద్దాం.

Sri P Sundaraiah ·—That is the only thing which you could do, వారి ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి ఏమైనా మంత్రులు వుండితీరాలి

అని యిన్సిస్టు చేస్తే మన హౌస్ చేయగలిగిందేమంటే, అయ్యా, మీది మీరు చేసుకోవచ్చు. మా హౌస్‌లో కూడ మా డిమాండ్సు వచ్చినప్పుడు కనసరస్తు మంత్రి వుండితీరాలి. వారు లేకపోతే we are not going to proceed. అనేది క్లియరుగా చెప్పాలి అప్పుడు ప్రభుత్వం, చైర్మన్. స్పీకరుగార్లు కూర్చుని ఆలోచించడి.

మిస్టరు స్పీకరు:— డిమాండ్సు మూవ్ చేసినప్పుడు కనిసరస్ మినిస్టర్సు they must be present otherwise, I have to adjourn the House

శ్రీ పి. సుందరయ్య — ఇద్దరు మినిస్టర్సు లేరు. ఎడ్జర్న్ చేయండి. 11-20 a m

Sri S. Jaipal Reddy — We shall now adjourn the House.

Mr Speaker — Let me give them a chance.

Sri G Rajaram.— Mr Speaker, Sir, This has to be very amicably settled This is not fair on the part of this House or that house to claim superiority over the other In the Parliamentary tradition, it is always better that both the houses cooperate with each other and respect each other. Sir, we do agree that when the Minister move their demands, they should be present in the house This will be sorted out in the other house also when Ministers are engaged in moving their demands here, they should be allowed to be absent from that house for some time and then questions may be taken subsequently. We will sort out like that.

శ్రీ యం. వెంకయ్యనాయుడు:— మాణిక్ రావు గారు కౌన్సిల్‌లో ప్రశ్నలకు అన్సర్సు చెబుతున్నారని వెంగళరెడ్డి గారు చెప్పారు. బహుశ: మంత్రి గారు కౌన్సిల్‌లో లేరు. అది తమ దృష్టికి తెస్తున్నాం.

Sri G Rajaram:—He is in the Council I am coming straight away from the Council. Minister for Law and Ports is also in the Council.

మిస్టర్ స్పీకర్ :—ప్రశ్న వుంటే, జవాబు చెప్పివస్తానని లా మినిష్టరుగారు నాకు చెప్పారు.

శ్రీ కె. బి. సిద్దయ్య —మంత్రులు అక్కడ యిక్కడ ఏక కాలములో వుండే ప్పుడు యిక్కడ త్రోసివేసి అక్కడ వుండడానికి కారణం ఏమిటి ? మనలను అగౌరవపరచడం కాదా ? అక్కడివారు అనుమతించలేదని చెప్పారు ?

Mr, Speaker —Why do you bring it again when the mattter is settled.

మీరు డిమాండ్సుమీద మాట్లాడండి.

శ్రీ కె. బి సిద్దయ్య —మీరే యిప్పుడు రూలింగు యిచ్చారు. డిమాం డ్సుకు సంబంధించిన మంత్రులు లేనప్పుడు...

మిస్టర్ స్పీకరు :—అవునండి, వస్తున్నారు అని చెప్పానుగదా.

శ్రీ బి. రాజారాం :—నేను మనవిచేశాను.

For the present, let the House continue We will take the notes But in future, we see that this is sorted out amicably.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకరు :—నేను చెబుతూ వుంటే కళ్లు మూసుకుంటే ఎట్లా? చెప్పిందే చెబితే ఎట్లా Are not prepared to speak? వారు వస్తున్నారని చెబుతున్నాను.

శ్రీ కె. బసిరెడ్డయ్య :—ఇదివరకు చాలాసార్లు చెప్పాను. మీద మాటలను వారు గౌరవించడం లేదు.

మిస్టరు స్పీకరు :—మీరు గౌరవించినట్లు? I do not think that you have got respect to the Chair.

శ్రీ పి సుందరయ్య :—మంత్రులు లేకుండా మాట్లాడనవసరం లేదు. వారు లేకున్నా అధికార పార్టీవారిని మాట్లాడుమనండి. మంత్రులు వున్నప్పుడే మేము మాట్లాడుతాము మా అపోజిషను వారం మాట్లాడము.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—మేము అంతా వెళ్ళిపోతున్నాం. వారు వచ్చిన తరువాత వచ్చి మాట్లాడుతాము.

(All the Members from Janata Party and Congress Party staged a walkout.)

Mr. Speaker :—Mr. H Satyanarayana will speak now.

Mr. H. Satyanarayana (Adoni) :—Mr Speaker, Sir, My friends, the Transport Minister and other Ministers have made a gallant effort to do something good to the country I wish to speak on the demand on Transport I have to congratulate the A P S R T C. because they have increased the employment potential to about 53,000 people and more so they have given a large chunk of employment to the Scheduled Caste and Scheduled Tribe people after training All these are really plus points in their favour Without going into the usual remarks about the A P.S R T C about their late coming ranshakleness of their buses and other things, I would like to suggest few things which if they take into consideration may get them out of woods.

The note indicates, at the beginning of the year 1972, the number of buses were about 2,600 or so Now it has come to about 6994 or roughly about 7,000 buses There were two workshops and there are 3. I may very respectfully urge, the number of workshops must also increase in commensuration with the number of buses. Only when you increase the workshops, you will be able to run the buses

efficiently and if you run the buses efficiently, you will get more passengers and thereby get more money I know the Government is spending large amounts of money in hauling their goods For instance, the A P State Dairy Development Corporation and other Corporations which have to haul up their goods have hired lorries. I am told that with the hiring charges of lorries. you can purchase fleet of lorries If that is true, I very respectfully urge that the A P S R T C may also take up this By this, I am sure, their revenue will increase.

The second point is that there are number of concessions given to journalists, students and others With regard to journalists concessions, I would urge that these concessions may also be given to Editors and Journalists of periodicals They must also be treated on par with other journalists

Concessions are given only to College students But unfortunately high school students are not given these concessions Especially in a country where there are number of villages which have got some high schools, concessions should be given to high schools students As it is high school students are not given any concession

The note tells us that they are getting large amount of losses due to running of buses in the city The villagers give more money, the Corporation get lot of profit from the muffasil service but they are using these funds to the city service, This is really discrimination against the poor villager As a matter of fact, the service in the city should not get any loss because the roads are good, the bus-depots are very near where you can get repair facility Then why should they get loss? I request you to appoint a Committee to go into and findout the reasons why there is loss in the city service Adding to this, you are also getting loss from the Hyderabad and Secunderabad city services. You have already decided to nationalise the city services in Visakhapatnam and Vijayawada If you take these two services, I am afraid, your losses may be doubled in which case, you have to make good the losses from the profits of the village services, My friend will agree that these village services are gold mine services for them.

The village service buses are neither in time nor very smooth. They are contradictory to all the three words what my friend, the Transport Miniater has used in the preamble So I would urge that they would take steps to see that village services are improved so that the village brothern will get more benefit out of the A P S R T.C.

Here itself I would like to point out my friend that there is a brave statement—that all the villages will be linked with buses, It is really a brave statement. What is the amount you have allotted to 11-30 a m.

these link services ? In the note, we will see that you have made only Rs. 50 lakhs With that amount you may get about 50 buses I am afraid even God cannot link all the villages with these 50 buses. You allot more money to link more villages with buses ; then your statement become true Always our friend, the Transport Minister say 'we do not have funds' For this I have got a suggestion The Transport Department is getting Rs 50 crores every year by way of taxation What you give to the A.P S R.T C is only Rs, 6 crores or 7 crores I would like to say here, that the A P S R T C. itself contribute by way of taxes about Rs 16 crores now, and in future, it may be estimated that it may go up to Rs 20 crores to the Transport Department

When those people are given Rs 20 crores by way of taxes is it not unfair they will get 6 or crores by way of help to have them to run buses. I respectfully urge to increase it double or treble so that they can get more chasis. As it is my friends are telling that they are purchasing 4 chasis per day and this has to be increased. If you give money will purchase more buses. I will request Mr Vengal Reddy to see that more money is granted, about 15 or 20 crores out of the taxation money which he gets by way of taxation of the buses, lorries which are owned by private people. I see in the note that there is a very poor response for all India taxi cabs But there is great response for the omnibuses If you are getting some more by way of taxation. why don't you increase omnibuses No doubt some people clandestidely make use of it Omnibuses give lot of money by way of taxation You increase the omnibuses, because it will reduce the congestion of the traffic on the buses If you increase it, not only you will be giving employment to a nu ber of people but also increasing facilities for the commuters to go about With regard to city buses I would like to urge one word In the Subordinate Legislation Committee, I remember very well a suggestion was made to reduce the congestion of the buses in the city We make a suggestion that there may be staggering of working hours in the offices and schools so that the R. T. C. people need not have the necessity of getting more buses. With the number of buses available they can give a very efficient service to the commuters I hope my friend will take all these suggestions and I leave the other criticisms to my other friends both on the other side and this side. Thank You

Sri Mohd Ibrahim Khan (Kurnool) — Sir, as we all know R. T. C. is making all efforts to maintain the efficiency of transport yet it is not very satisfactory There are some complaints about the time schedule. These buses do not maintain the time schedule, specially the local services, mofussil services They are late by many hours, on account of which there is a lot of or-crowding in the

mofussil and local buses. So far as the mofussil services concerned I would request the Corporation to see that efficient time schedule is maintained there. There is a propo-ar of the Corporation that they intend to make new constructions of the bus stand at Kurnool town The new stand is two miles away from the centre of the town There has been a representation from the people of the town to the Hon'ble Minister for Transport to see that the old bus stand also is maintained in the interim period and an asrurance as been given by the Minister to maintain the old bus stand also and to make improvements on the old bus stand. But I am sorry to observe that nothing has been done so far. In case the new bus stand is completed and put in workable order, in that case also I would suggest that a shuttle service is maintained from the new bus stand to the town so that during night time the passengers could travel withont much difficulty There are no houses there and they will have to pass throngh deserted area during night time and there will be women passengers also It is difficult for ladies to reach their town. I request that a shuttle service is maintained from the new bus stand to the town Another point is, those who are engaged in this field, especially the drivers and the conductors in the transport department, have no houses. Their's also is essentioal service Many of them are without houses It if necessary that they must be given financial help by the Gove nment to own their own houses, I understand that the Corporation is not able to increase the buses that are necessary. I understand that the Corporation requires 500 to 600 buses every year and they don't have sufficient funds for that. Many of the buses are rickety The buses of mofussil area are rickety. They have to be replace number of buses every year and they have to be purchased every year The Corporation is not having sufficient funds As my learned friend Mr H. Satyanarayana suggested that the Government should provided more money, more funds for the purchase of new buses. When the Government is taking Rs 20 crores by way of taxation it shall not be difficult for the Government to make available more funds for purchase of new buses and replace old buses 1 hope the Government would give necessary consideration to this suggestion Thank you.

శ్రీ ఎం. నారాయణరావు (పర్చూర్):—అధ్యక్షా, మంత్రిగారు బస్సుల విషయంలో ఎవంటిలో చెప్పేది బయట అమలు జరగడం లేదు. ఎందుకంటే ఏరియా లోనికి వస్తే ప్రతీ ఏరియాలోనూ బస్సు స్టేషనులు ఉన్నాయి. చైర్మన్ ఆ ఏరియావారు అయినందువల్ల కానివ్వండి మరొక కారణం కానివ్వండి. ఆంధ్ర ఏరియాలోనికి వెళ్లితే ఎక్కడ కూడా కొత్త బస్సు స్టేషను లేదు. ఇక్కడ నూటికి నూరు జరిగితే అక్కడ నూటికి ఒకటి కూడా రావడం లేదు. ఆ విషయంలో మంత్రిగారు జోక్యము కలుంజేసుకొని ఇక్కడ ఏరియాకి కూడా అన్యాయం జరగ

కుండా బస్సు స్టేషనులు ఎక్కువగా కలుగజేయమని కోరుతున్నాను. రేపియో ప్రకారం అమలు జరిగేటట్లు చేయమని కోరుతున్నాను పోతే ప్రకాశం జిల్లా నుంచి అద్దంకి తాలూకా గుండా హైదరాబాదుకి ఒక డీలక్సు సర్వీస్ కావాలని నేను నా మిత్రులు బలరామ కృష్ణమూర్తి కోరాము. కాని ఇంతవరకు కూడా అవి ఆచరణలో అమలు జరగలేదు. రెండవది చీరాల నుంచి చిల్లరపేట వయా నగరు గుండా ఇంతకుముందు పగటి వేళ ఒక బస్సు తిరిగేది. ఇప్పుడు ఆ బస్సు కూడా తీసివేశారు. బస్సులు లేక మేము విజయవాడ మీదుగా రావలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. బస్సులు అచ్చంగా ప్రజల సౌకర్యార్థమే ఆర్.టి.సి ఉందని ప్రజలు అనుకుంటున్నారు. కాని పక్కా వ్యాపార సంస్థ మాదిరిగా బస్సు రవాణా సంస్థ పని చేసోందో గాని ప్రజల ఉపయోగార్థము చేసోందని మాత్రం
11-40 a.m. నమ్మడానికి ఆస్కారం కనబడడం లేదని చాలా విచారిస్తున్నాను. అదేవిధంగా ట్రాన్స్‌పోర్టు మంత్రిగారికి కొన్ని విషయాలు మనవిచేస్తాను. ఏ దేశంలో ఏ భాగం బాగుపడాలన్నా రోడ్లు చాలా ముఖ్యం. మన బడ్జెటులో చూస్తే రోడ్ల పరిస్థితి చాలా హీన స్థితిలో ఉంది. ఎప్పుడో వంద సంవత్సరాల క్రిందట బ్రిటిష్ వారి కాలంలో వేసిన రోడ్లే ఇప్పుడు ఉన్నాయి. గుంటూరు నుంచి ఇంకొల్లు దాకా రోడ్డు ఉంది. అక్కడ నుండి ఒంగోలు వరకు రోడ్డు లేదు. అది హైవే రోడ్డు, ఇంపార్టెంట్ రోడ్డు, జిల్లా హెడ్‌క్వార్టర్సుకు పోయే రోడ్డు. ఆ రోడ్డు ఇంతవరకు పూర్తి కాలేదు. అదేవిధంగా బాపట్ల—పరుచూరు రోడ్డు రెండు సంవత్సరాల క్రితం మంజూరు చేశారు కానీ ఇంతవరకు పని జరగడంలేదు. అటువంటి పరిస్థితులలో ఏరకంగా మేము రోడ్ల విషయంలో ప్రజలకు నచ్చచెప్పాలో అర్థం కావడం లేదు. గుంటూరు-పరుచూరు రోడ్డులో ఒక బ్రిడ్జి పోతే అక్కడ నిర్మాణం ఇంతవరకు ప్రారంభం కాలేదు. చీరాల—పరుచూరు మధ్యలో రెండు బ్రిడ్జిలు పోయాయి. ఆ ఏరియాలో దాదాపు వంద బస్సులు నడుస్తున్నాయి. కానీ అక్కడ ఇంతవరకు బ్రిడ్జిలు కట్టడం జరగలేదు. ఇట్లా ఉంటే ప్రభుత్వం ఉందా అని ప్రజలకు అనుమానం కలుగుతున్నది. అందువల్ల ప్రభుత్వం ఈ విషయాలలో చెప్పిన వాస్తవాలను పరిశీలించి వెంటనే చేయాలని కోరుతున్నాను.

శ్రీ బి. రామారావు (జగ్గయ్యపేట) :—అధ్యక్షా, రవాణా శాఖామాత్యులు వెంగళరెడ్డిగారు ప్రతిపాదించిన డిమాండ్సు బలపరుస్తూ కొన్ని సూచనలు చేస్తున్నాను. గతంలో బడ్జెటు ప్రవేశపెట్టినప్పుడు కొందరు మిత్రులు ఈ ఆర్.టి.సి. అంటే నిర్వచనం ఏమిటో చెప్పారు ఆర్ అంటే రాదు అని, టి. అంటే తెలియదు అని, సి. అంటే చెప్పలేము అని. ఇది అప్పుడు గతంలోనే చెప్పారు. ఇప్పుడు కొత్త నిర్వచనం వచ్చింది. ఆర్. అంటే రంగు లేదు, ఆ బస్సులకు రంగు ఉండదు, టి. అంటే ఎక్కడికి వెళుతుందో తెలియదు, దానికి బోర్డు ఉండదు, సి. అంటే చెప్పలేని పరిస్థితిలో ఉంటుంది, బస్సు వెళుతుందా వెళ్లదా అనేటువంటి పరిస్థితిలో ఉన్నాయి. ఈ కొత్త నిర్వచనం నేను చెబుతున్నాను. జనవరి 30వ తేదీన ఇక్కడ నుండి విశాఖపట్టణం వెళ్ళే సూపర్ డీలక్సు బస్సు మధ్యలో ఆగిపోయింది. దానికి టైరు పంచర్ అయితే ఆ టైరు

తీసి టైరు వేయడానికి అక్కడ జాకీ లేనటువంటి పరిస్థితిలో సూపర్ డీలక్సు బస్సు ఆగిపోయింది. అక్కడ రెండు గంటల సేపు ఆ బస్సు ఆగిపోయి, దాంట్లో ఉన్న ప్రయాణీకులు లారీలను ఆపి, వారిని అర్థించి, లారీ డ్రయివర్లను బ్రతిమలాడి జాకీ తీసుకొని ఆ బస్సుకు టైరు వేయవలసిన దుర్గతి పట్టింది. ఇక్కడ నుండి విశాఖపట్టణం వెళ్ళవలసిన సూపర్ డీలక్సు బస్సే అంత అధ్వాన్న పరిస్థితిలో ఎందుకు ఉందని ప్రశ్నిస్తున్నాను. ఇట్లాంటి దూరం వెళ్ళవలసిన బస్సులో ఇలా నడుస్తుంటే ఇంక దగ్గిర ఊళ్ళకు వెళ్ళవలసిన పాసింజర్ బస్సుల పరిస్థితులు చెప్పనక్కరలేదు. నేను ఒక పాసింజర్ బస్సులో ప్రయాణం చేస్తున్నాను. అక్కడ ఒక మహానుభావుడు ఎక్కాడు తనకు పాస్ ఉంది అన్నాడు కండక్టరు ఇది పాసింజరు ఎక్స్‌ప్రెస్ కాదు అన్నాడు ఆయన కోపోద్రిక్తుడై పాస్ అని ఇంగ్లీషులో సమాధానం చెప్పాడు. ఏమిటో ఈ పాస్, ఎక్కడిదో ఈ పాస్. నేను జగ్గయ్యపేట నుండి బెజవాడ ప్రయాణం చేస్తున్నాను. నందిగామలో ఎక్కాడు ఆ మహానుభావుడు. ఆ పాస్ వెరిఫయి చేద్దాము కండక్టరును తీసుకు రమ్మంటే అది స్టేట్ ట్రాన్స్‌పోర్ట్ అథారటీవారు లెటర్ పాడ్ మీద ఫలానా వారు డ్యూటీ మీద వెళుతున్నారు అని పర్సన్ పేరు వ్రాసి ఉంది. ఆయన ఒక ఎల్.డి.సి అని ఉంది. ఈ పాస్ చెల్లుతుందా? నిజంగా ఏ ఆఫీసరయినా వస్తే ఈ కండక్టరు ఉద్యోగం ఊడుతుంది ఆ పాస్ పెట్టుకుని దీనిమీద కంప్లయింట్ ఇవ్వమని నేను కండక్టరును కోరాను. అప్పుడు అతను వచ్చి తప్పు అయిపోయింది 1.00 p. m.

(శ్రీమతి ఎమ్. ఎన్. విజయలక్ష్మిదేవి ఇన్ ది ఛెయిర్)

మేము ఇట్లా వెళుతూవుంటాము, వాళ్లు ఎలా చేస్తూ వుంటారు అని చెప్పడం జరిగింది. ఈరకమైన పాసులవల్ల బస్సులో టిక్కట్టు కొనుక్కున్నవారికి కూర్చునే పరిస్థితి లేదు. పిల్లలతో వెళ్ళేటువంటి ఆడవాళ్ల పరిస్థితి చూస్తే చాలా దుర్భరంగా ఉంది. ఒక చంకలో బిడ్డను, ఒక చంకలో మూటను వేసుకొని వెళ్ళేటువంటి పరిస్థి ఆర్.టి.సి బస్సులలో కల్పిస్తున్నారు. పాస్‌లు అనే నెపంతో వేలాదిమంది ఈ బస్సులలో వెళుతున్నారు. ఈ పాస్‌లను బస్సులలో ఎందుకు ఎలా చేస్తున్నారని అడుగుతున్నాను. దీనిని మంత్రి దర్యాప్తు చేయాలని కోరుతున్నాను. ఎన్ని పాస్‌లు ఎలా చేశారు అని నేను ఒక ప్రశ్న కూడా వేశాను, అది మూడు నాలుగు రోజులలో రావచ్చును. ఈ పాస్‌లు ఎలా చేయడానికి ప్రొవిజన్ ఉందా? ఆర్.టి.సి. ఉద్యోగస్తులా వాళ్లు? లేకపోతే నాన్ అఫీషియల్సా? లేకపోతే లెజిస్లేటర్సా? లెజిస్లేటర్సు కానటువంటి వారికి మీరు పాసులు ఇచ్చారా అని అడుగుతున్నాను. కానీ వంటవాడి దగ్గిర నుంచి కుంటివాడి వరకు ఇవ్వాళ్ల పాసులు ఇస్యూ అయివున్నాయని రుజువు చేస్తాను. ఇక నుంచి అటువంటి పాసులు ఇస్యూ చేయవద్దని కోరుతున్నాను. అట్లాంటి పాస్‌లు నాన్ అఫీషియల్సుకు ఇస్యూ చేసినందువల్ల పాసింజర్సు సఫర్ అవుతున్నారు. దుర్భరమైన పరిస్థితిలో పాసింజర్సు ప్రయాణం చేయవలసి వస్తున్నది. టిక్కెట్టు కొనుక్కున్న ప్రయాణీకుడు నిలబడి ప్రయాణం చేస్తున్నాడు. పాస్ అని చెప్పి అనఫీషియల్‌గా ప్రయాణం చేయడం జరుగుతున్నది. ఊరు ఊరుకు బస్సు అన్నాము బాగుంది.

నా నియోజకవర్గంలో ఏ ఊరుకు బస్సు పోవడం లేదు. నా నియోజకవర్గంలో చూస్తే మైన్ రోడ్డు నుంచి వచ్చే బస్సు ప్రక్కన ఒక మైలులో ఉన్న ఊరు మాత్రం వెళ్ళి మళ్ళి మైన్ రోడ్డుకు తిరిగివస్తున్నది. అంతేతప్ప ప్రతి ఊరు కలుపుకునే పరిస్థితి లేదు. అసలు రోడ్డు ఉంటే గదా బస్సు వెళ్ళడానికి? అసలు రోడ్డులే లేవు కదా. ఇటువంటి పరిస్థితిలో ఈ ఆర్.టి.సి ఆ రోడ్డు కలుపుకొనడానికి ప్రయత్నం చేయడమూ లేక ఆ ఒక మైలు రోడ్డునే వెళ్ళడమూ, ఆ ఒక్క మైలు వెళ్ళివచ్చి ఆర్.టి.సి లో ఇన్ని ఊళ్లు కలిపాము అంటే బస్సులు బస్సు మాత్రం ఊరు వచ్చింది వెళ్ళింది అని చెప్పడానికి తప్ప బస్సులో ప్రయాణం చేయడానికి మాత్రం అవకాశం లేదని మనవిచేస్తున్నాను. కోదాడ నుంచి జగ్గయ్యపేట బస్సు బయలుదేరితే మధ్యలో నల్లబండగూడెం అనే ఊరు ఉంది. రోడ్డు మీద ఉంది ఆ ఊరుకు మాత్రం బస్సు పోయి వస్తుంది. కోదాడలోనే బస్సునిండా జగ్గయ్యపేట వెళ్ళేవాళు ఎక్కేస్తారు బస్సు ఊళ్ళోకి వెళ్ళి వస్తుంది కాని బస్సు ఎక్కడానికి ఖాళీ ఉండదు. ఇలాంటి అధ్వాన్న పరిస్థితిలో ఉంది ఈ అర్.టి సి ప్రయివేటు బస్సుల వాళ్ళుఎందుకు లాభాలు సంపాదిస్తున్నారు? ఈ సంవత్సరం ఒక టూరిస్టు బస్సు కొనుక్కుంటే వచ్చే సంవత్సరం మరొక టూరిస్టు బస్సు కొనుక్కోగలుగుతున్నారు. ఎందుకు ఆర్ టి.సి కి లాస్ వస్తున్నది? ఏమిటి కారణం? పరిశీలన చేయాలని కోరుతున్నాను. బల్ బేరింగ్స్ విషయంలో మనవి చేశాను. ఇండ్ నిప్పన్ బేరింగ్స్ మనం ఎందుకు ఉపయోగించడం లేదు? అది ప్రభుత్వ కంపెనీ కదా? మన ఆర్. టి. సి. ఉపయోగించ వచ్చుకదా? మీరు ఎందుకు ఉపయోగించడం లేదని అడుగుతున్నాను. మరి ఆర్. టి. సి. వారు ఇట్లాంటివి అన్నీ ప్రైవేటు వారికి ఎందుకు కాంట్రాక్టు ఇస్తున్నారు? మన గవర్నమెంటు తరపున వున్న సంస్థలలో తయారయ్యే వాటిలో ముఖ్యంగా బేరింగ్సు, మోటార్ స్పేర్ పార్ట్సు ఆర్ టి సి. వారు ఎందుకు తీసుకోవడం లేదు. వీరి దగ్గరనుంచి టెండర్లు ఎందుకు కాల్ ఫర్ చేయించడం లేదని నేను అడుగుతున్నాను. వారు సప్లయి చేయలేకపోతున్నారా? ఇట్లాంటి లోపాలు ఉన్నవి. ఇంకా చెప్పాలంటే ఆర్ టి సి. లో చాలా లోపాలు వున్నాయి. ఈ టెండర్సు విషయములో ముఖ్యముగా ఒక విషయం గమనించాలి. ఎక్కడెక్కడ ఎన్నెన్ని టెండర్స్ పెట్టిన విషయాలు నేను మనవి చేస్తాను. ఒకే వ్యక్తి ఆర్.టి.సి కి టెండర్లు చేసేటప్పుడు 3 టెండర్లు పెడుతున్నాడు. ఒకటి లోయస్టుగాను, రెండవది కొంచెము హయ్యస్టుగాను మూడోది హయ్యస్టుగాను పెట్టే అవకాశాలు ఆర్.టి.సి. లో కలుగుతూ ఉన్నాయని మనవి చేస్తున్నాను. ఈ లోపాలను అన్నింటిని సవరించాలి. సాధించలేకపోతే మనము మొట్టమొదట గవర్నరు గారి ప్రసంగములో ఊరూరికి బస్ వేసే బాధ్యత అన్నాము. అది ప్రభుత్వం బాధ్యత, కర్తవ్యం. కాబట్టి రవాణా శాఖా మాత్యులు ఆర్.టి సి. లో వున్న లోపాలను అన్నిటిని దృష్టిలో పెట్టుకోవాలి. ఊరూరా బస్ వేయడానికి మార్గాలను అన్వేషించి, వారి దృష్టికి వచ్చిన లోపాలను సవరించి ఇక ఆర్ టి.సి లో లోపాలు జరక్కుండా అరికట్టే మార్గాలను కూడా అన్వేషించాలని మనవిచేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన అధ్యక్షుల వారికి నా నమస్కారాలు చెబుతూ శెలవు తీసుకుంటున్నాను

శ్రీ జి. మల్లికార్జునరావు (గురజాల):—ఈనాడు ప్రవేశ పెట్టిన యీ డిమాండ్సు చూస్తే యిటు రవాణా శాఖకు అటు రోడ్లు మరియు భవనాలు శాఖకు అవినాభావ సంబంధం ఉండాలి. యెందుకంటే రోడ్లు ఉంటేనే బస్సులు వుంటాయి బస్సుల కొరకు రోడ్లు వుండాలి. కాబట్టి యీ రెంటికి అన్నదమ్ముల సంబంధం వుండాలి. కాని ఈ రెంటికి అన్నదమ్ముల సంబంధం లేదు. ప్రభుత్వానికి కూడా ఈ రెండు డిపార్టుమెంటుల మీద సవతితల్లి ప్రేమ ఉన్నట్లుగా అర్థమౌతోంది యెందుకంటే యీ డిమాండ్సులో ప్రవేశ పెట్టినవి చూస్తే పబ్లిక్ వర్క్సుకు రోడ్ల అభివృద్ధికి ఇచ్చినది మాత్రం రూ. 60 కోట్లే 1978–79 లో రూ. 30 కోట్లు కావాలని అడిగితే ప్రభుత్వం వారు రోడ్ల అభివృద్ధికి ఇచ్చినది రూ. 17 కోట్లు. అదే విధంగా 1979–80 కి 25 కోట్ల రూపాయలు కావాలంటే ఇచ్చినది రూ. 18.94 కోట్లు. ఇంత ముఖ్యమయిన యీ శాఖకు ఇంత తక్కువ మొత్తాన్ని కేటాయించడం చాలా దురదృష్టకరమయినదని తెలుసుకోవాలి. ఎందుకంటే అటు నేషనల్ హైవేస్, స్టేట్ రోడ్సు యిటు కొత్తగా తీసుకున్న జిల్లా పరిషత్తు, పంచాయతీ సమితుల రోడ్లకు ఇచ్చిన మొత్తంతో దూరము చూసినట్లయితే 45,413 కిలోమీటర్ల దూరము ఉంటుందని తెలియచేస్తున్నారు. ఇన్ని వేల కిలోమీటర్ల దూరము ఉన్న రోడ్సుకు కేటాయించిన మొత్తము మాత్రము చాలా తక్కువ కాబట్టి ఈ రోడ్లు బాగుపడే అవకాశం మాత్రం కనబడడం లేదు. నేను మొన్న ఒక్క క్వశ్చన్ సందర్భంలో చెప్పాను. ముఖ్యమైనటువంటి మార్గాలలో ఉన్న బ్రిడ్జిలను, కల్వర్టులను రిపేర్ చేసే అవకాశం లేకుండా పోతుంది. ముఖ్యముగా నాగార్జునసాగార్ వచ్చిన తరువాత ఆ ఏరియాలో లో బ్రిడ్జెస్ ఉన్నందువల్ల చిన్న వర్షానికే నీరు ఎక్కువగా వచ్చేసి ఈ బ్రిడ్జీలు మునిగిపోయి ట్రాఫిక్ కూడా ఆగిపోయే పరిస్థితి కూడా ఉంది అంతే కాకుండా గత నాలుగు సంవత్సరాలుగా వచ్చినటువంటి సైక్లోన్స్ వల్ల రోడ్లు నాశనం అయి రవాణాకు పూర్తి ఆటంకము ఏర్పడ్డాయి వీటి రిపేర్ కోసం ఎక్కువ మొత్తం కావలసి ఉన్నది. ఆది అందరికి తెలిసిన విషయమే. అదే విధంగా చూసినట్లయితే ఆర్ అండ్ బి శాఖ వారికి నేను ముఖ్యముగా సూచనలు చేస్తున్నను మనము మద్రాసు నుంచి హైదరాబాదుకు రావాలంటే వయా విజయవాడే హైదరాబాదుకు రావలసివస్తున్నది. నా యొక్క సలహా ఏమిటంటే మద్రాసు నుంచి హైదరాబాదు రావాలంటే షార్ట్ రూట్ ఒకటి ఉన్నది. ఒంగోలు నుంచి నడికుడి మీదుగా పొందుగల దగ్గర కృష్ణా నది దాటి నల్గొండ మీదుగా హైదరాబాదువస్తే దాదాపు 75 మైళ్ళు తక్కువలో రావడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి దీనిని ఏ విధంగా నడికూడ–బీబీనగర్ రైల్వేలైను వస్తోందో అలాగ రోడ్డు మార్గం వేసినట్లయితే మద్రాసు నుంచి హైదరాబాదుకు వచ్చే దూరం 75 మైళ్ళు తక్కువ అవుతుందని దీనిని తప్పకుండా టేకప్ చేయాలని ఆర్ అండ్ బి మంత్రిగారికి నేను మీ ద్వారా సలహా ఇస్తున్నాను. జిల్లా పరిషత్తుల నుంచి తీసుకున్నటువంటి రోడ్డు వైశాల్యం చూస్తే 9,250 కిలోమీటర్ల దూరం ఉంది. తీసుకున్నటువంటి ఈ రోడ్లు ఏ పరిస్థితిలో ఉన్నాయంటే తీసుకున్న నాడు ఏ పరిస్థితిలో ఉన్నాయో ఈనాడు అదే పరిస్థితిలో ఉన్నాయి 11-50 a.m.

మెటల్ కాకపోయినా వాటి మీద మట్టి వేసిన పాపాన పోలేదు. నిజముగా ఈ శాఖ వారు చేయగలిగింది కూడా ఏమి లేదు కాని ఏ విధంగా అయినా సరే దీనికి ఎక్కువ మొత్తాన్ని కేటాయించి క్రొత్తగా తీసుకున్నటువంటి జిల్లా పరిషత్తు రోడ్లు వెంటనే మెటల్ వేసి గ్రామ గ్రామానికి బస్ సౌకర్యం కలుగజేయాలని కోరుతున్నాను.

మన ఆర్ టీసికి సంబంధించినంతవరకు చూసినట్లయితే ఇది కార్పొరేషన్‌గా అయి 21 సంవత్సరములు అయింది వారిచ్చిన లెక్కలు చూస్తే ఇది భారీ కార్పొరేషనని అందరూ అంగీకరించవలసినదే. మరి భారీ కార్పొరేషన్‌లో కొన్ని లోటుపాట్లు ఉండడం సహజం. అది మొన్న నేను చెప్పాను ఈ ట్రాన్సుపోర్టుకు ఇచ్చిన మొత్తం చాలా తక్కువ. మన ఆర్ టిసి వారు మేము ప్రజలకు ఎలా సేవ చేయగలము డబ్బు లేదు అంటున్నారు. దానికి నేను ఒక సూచన చేయదలచుకొన్నాను. ఆర్ టిసి కూడా ప్రజల నుంచి అప్పులు తీసుకొని దానికి కావలసిన వాటికి ఉపయోగించుకోవాలి ఎలక్ట్రిసిటీబోర్డు, ఇంకా ఇతర కార్పొరేషన్లు తీసుకొన్న విధంగా ప్రజల నుంచి ఆర్ టిసి వారు కూడా అప్పులు తీసుకొని వారికి కావలసిన బస్సులు, బస్ స్టేషన్లు ఇంకా అవసరమైన సౌకర్యాలు చేసుకుంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఇంకొక సూచన ఏమిటంటే— ఇది ఒక పెద్ద కార్పొరేషన్. ఒక చోటే ఉండే మొత్తం అంతా కంట్రోలు చేయాలంటే కష్టం. దీనిని 3 రీజియన్స్‌కు—రాయలసీమకు ఒకటి, తెలంగాణాకు ఒకటి, ఆంధ్రాకు ఒకటి—మూడు కార్పొరేషన్స్‌గా చేసినట్లయితే దీని ఎడ్మిని స్ట్రేటివ్ కంట్రోలు ఎఫెక్టివ్‌గా చాలా బాగుంటుంది ఈ నాడు నిజముగా ఈ కార్పొరేషన్‌కు ఆంధ్రా నుంచి ఎక్కువ ఆదాయం వస్తోంటే ఆంధ్రాకు చాలా అన్యాయం ఈ ఆర్ టిసీలో జరుగుతోంది. ఆదాయం మాత్రం ఆంధ్రా నుంచి ఎక్కువ వస్తోంది. తెలంగాణా నుంచి తక్కువగా వస్తోంది కాని సౌకర్యాలు చూస్తే ఇక్కడ ఉన్నటువంటివి ఆంధ్రలో లేవు అది మాత్రం అందరికీ తెలిసిన నగ్నసత్యం. అందరూ ఒప్పుకుంటారని నేను అనుకుంటాను. గ్రామ గ్రామానికి బస్సు వేశారు. చాలా సంతోషం కాని వేసిన బస్సులలో ఎన్ని తిరుగుతూ ఉన్నాయో గ్రామాలలో ఉన్న మాలాంటి వారికి తెలుస్తుంది ఇక్కడ పట్టణాలలో ఉండి సిటీ బస్‌లు ఇంక్రీజు చేయాలని చెప్పే ఈ పట్టణ వాసులకు గ్రామాలలో ఉండే పరిస్థితి తెలియదు. నా నియోజక

12-00 noon వర్గానికి సంబంధించినంతవరకు మంత్రిగారికి కూడా చెప్పాను గత సంవత్సరం మాచెర్ల డిపో నుంచి మాదన్నపాడు, భట్లపాడు గ్రామాలకు ఆ స్కీమ్ క్రింద బస్ వేశారు ఈ సంవత్సరం తీసివేశారు. ఈ సంవత్సరం స్వయంగా వెళ్ళి లాస్టు యియర్ ఏ పంపించారు గదా, ఈ సంవత్సరం యెందుకు పంపరు అని అడిగితే ఆర్.టి.సి. ఎంప్లాయీస్ యూనియన్ వారు ఆ రూట్‌లో వెళ్ళలేక పోతున్నాము అన్నారు అందుకోరకు వేయలేకపోతున్నాము అంటు న్నారు. అంటే కండక్టర్స్ డ్రైవర్స్ దయా ధర్మాలమీద నడుస్తున్నదని అంటే సిగ్గుపడాల్సిన విషయం గ్రామ ప్రజలు వచ్చి అడిగారు గత సంవత్స రం వచ్చినది గదా ఈ సంవత్సరం కూడ వేయమని అడిగారు. ఇక్కడ ఆర్ టి.సి

జనరల్ మేనేజర్ వారందరు వున్నారు కాబట్టి నోట్ చేసుకుని ఈ గ్రామాలకు బస్సు పంపించే ఏర్పాటు చేయమని కోరుతున్నాను. మిత్రుడు రామారావు గారు చెప్పారు ఆర్.టి.సి. బస్సులలో ముఖ్యంగా పాసెంజర్ బస్‌లో. గ్రామాలకుపోయే బస్సులు ఎక్కువ అవే; వాటిలో కూర్చున్న తరువాత ప్రజలు మాట్లాడే మాటలు ఎవరికి వినబడవు ఎటువంటి రణగొణ ధ్వనులు. బస్సులో కూర్చుంటే, ముఖ్యంగా పాసెంజర్ బస్సులో అసహ్యంగా వున్నాయి ఇటువంటివి పట్టణాలలో వుండవు. గ్రామాలకు రోడ్స్ లేవు బస్‌లు కావాలంటే మంచివి చౌన్స్‌కు యిస్తారు. మా గ్రామానికి ఎ పి జడ్ 1726 ఆర్ టి.సి. కార్పొరేషన్ పుట్టిన నాడు వచ్చిన బస్. ఆ బస్ యిప్పుడు తిరుగుతున్నది అటువంటి బస్సులలో అయినా ప్రజలు ఎక్కి ప్రయాణం చేస్తున్నామని సంతోషిస్తున్నారు. గత మూడు సంవత్సరాలక్రితం మా నియోజక వర్గంలో నిడుగురాళ్ళ, బ్రాహ్మణపల్లి, మాచరావపల్లి, క్రొత్తపల్లి, వేమవరం గ్రామాలలో ప్రైవేటు బస్సు నడుస్తున్నది. గ్రామస్థులువచ్చి ఈ రూట్‌ను ఆర్ టి సి వారు తీసుకొని ఆర్.టి సి బస్ కావాలని కోరినారు మంత్రిగారికి రిప్రజెంట్ చేయగా ఆర్ టి.సి. బస్ తీసుకువచ్చారు దాని మీద ప్రైవేటు బస్ ఆపరేటర్స్ కోర్ట్‌కు పోయి స్టే తీసుకువచ్చారు, గత మూడు సంవత్సరాల నుంచి స్టే ఎందుకు వెకేట్ చేయడం లేదో తెలియడం లేదు ఆర్ టి సి, బస్ పెట్టడానికి ఎంత ఖర్చు అయినా పెడతాము అంటున్నారు. అది కూడ శ్రద్ధ తీసుకొని ప్రైవేటు బస్ ఉన్నప్పటికి ఆర్.టి.సి. బస్ వేసి అక్కడున్న ప్రజలకు వారి సంతోషాన్ని నిలబెట్ట డానికి ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ కె.బి. సిద్దయ్య — అధ్యక్షా, ఇందాక మాట్లాడడం మొదలుపెట్టి నప్పుడు మంత్రులు ఎవరూ లేక ఆగిపోవలసి వచ్చింది ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులపైన అభిమానం ఉంచి యిక్కడికి విచ్చేసినందుకు చాలా సంతోషంగా ఉంది. నేను యిదివరకు ప్రారంభిస్తూ తెలియజేసినాను ఆంధ్ర ప్రాంతం తమిళనాడులో ఉన్నప్పుడు తమిళులలో కలిసి ఉండి మనకు న్యాయం జరుగుతూ వున్నది మన ప్రాంతాలను అభివృద్ధి చేసుకోలేము, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కావాలని ఎన్నో త్యాగాలు, ఎన్నో పోరాటాలు చేసిన తరువాత 25 సంవత్సరాల క్రితం ఆంధ్ర రాష్ట్రం, 23 సంవత్సరాల క్రితం ఆంధ్రప్రదేశ్ వచ్చినది రెండున్నర శతాబ్దాల కాలంలో ఆంధ్రప్రాంతాన్ని ఏ విధంగా అభివృద్ధి చేసుకొన్నాము ? ఈనాడు తమిళనాడుతో పోల్చి చూస్తే మన రాష్ట్రం ఏ స్థితిలో ఉన్నది ఆలోచన చేసుకోవలసినదిగా అది ముఖ్యమైన విషయంగా భావిస్తున్నాను. బస్సులు ఏర్పాటు చేయడంలో ఈ రాష్ట్రంలో పరిస్థితిని పరిశీలన చేస్తే దక్షిణాది రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్‌లో ఈ దినం బస్సుల సంఖ్య 7,580 కర్ణాటకలో 8,500; కేరళలో 7,100; తమిళనాడు రాష్ట్రంలో 9,900 బస్సులు మనం జనసంఖ్యలో గాని, విస్తీర్ణంలో గాని దక్షిణాది రాష్ట్రాలలో అన్నిటికన్న పెద్ద రాష్ట్రం. అందరికీ తెలిసిన విషయమే. కేరళ మన రాష్ట్రం వైశాల్యంలో

ఏడింట ఒక భాగం జనసంఖ్య సగం. సగం జనసంఖ్యగల కేరళ రాష్ట్రంలో 7,123 బస్సులు వారు నిర్వహిస్తూ ఉంటే 7 వంతులు పెద్దగా ఉన్న మన రాష్ట్రంలో 7 వేల బస్సులు మాత్రం నడిపి ప్రజలందరికి మేము సరైన బస్ ప్రయాణ సౌకర్యం కలిగిస్తాము అని చెప్పేదానిలో అర్థమే లేదని సభాదృష్టికి తెస్తున్నాను. రూట్స్ విషయం పరిశీలన చేస్తే బ్లాక్‌టాప్ ఉన్న రోడ్స్ ఆంధ్ర ప్రదేశ్‌లో పి.డబ్ల్యు.డి.కి సంబంధించి 19,000 కిలోమీటర్లు. కర్ణాటకలో 23,000 కిలోమీటర్లు కేరళలో 10 వేల కిలోమీటర్లు. తమిళనాడులో 26 వేల కిలోమీటర్లు. ఇందులో కూడ మనం అందరికన్న తక్కువ స్థాయిలో ఉంటూ ఉన్నాము బ్లాక్ టాప్ ఉన్న రోడ్స్, పి డబ్ల్యు డి రోడ్స్ తీసుకుంటే దక్షిణాది రాష్ట్రాలలో కన్న అతి తక్కువ స్థాయిలో ఉన్నాయి ఆంధ్రప్రదేశ్‌లో. టోటల్ సర్‌ఫేస్, అన్ సర్‌ఫెస్ తీసుకుంటే మన రాష్ట్రంలో 28 వేల కిలో మీటర్లు. కర్ణాటకలో 51 వేల కిలోమీటర్లు. కేరళలో 15 వేల కిలోమీటర్లు. తమిళనాడులో 31 వేల కిలోమీటర్లు. ఇవన్నీ పరిశీలన చేస్తే సర్‌ఫేస్ అన్ సర్‌ఫేస్ రోడ్స్ విషయంలో కూడ ఆంధ్రలో కన్న తక్కిన దక్షిణాది రాష్ట్రాల్లో ఎక్కువ నిడివి గలిగి ఉండడం గమనించవలసిన విషయం, 100 కిలో మీటర్స్ విస్తీర్ణంలో ఉన్న రోడ్స్ పొడవు గలిగిన రోడ్స్ ఎంత ఉన్నవని పరిశీలన చేస్తే ఆంధ్రప్రదేశ్ 35 కిలో మీటర్స్, కర్ణాటక 51, కేరళ 201, తమిళనాడు 83 కిలో మీటర్స్. 100 కి. మీ. విస్తీర్ణంలో ఎంత రోడ్ పొడవు వున్నదని పరిశీలన చేస్తే భారత దేశం యావరేజ్ కంటె రెండు కిలో మీటర్స్ తక్కువ ఉండడం కాకుండా దక్షిణాది రాష్ట్రాలలో పోల్చి చూసినప్పుడు ఎంత దీనాతిదీనంగా ఉన్నారో మనవి చేస్తున్నాను. కేరళ చిన్న రాష్ట్రం. భారత దేశానికి ప్రథమ స్థానంలో ఉంటే, తమిళనాడు మూడవ స్థానం. కర్ణాకట 7వ స్థానంలో ఉంటే ఆంధ్రప్రదేశ్ 12వ స్థానంలో వున్నదని చెప్పడానికి చాల సిగ్గుగా వున్నది. జనసంఖ్యతో ఉన్న మోటార్ బండ్లనుగాని పరిశీలన చేస్తే— 1975 మార్చి ఆఖరుకు ఒక లక్ష జనాభా ఉన్న మోటారు బండ్ల విషయం పరిశీలన చేస్తే ఆంధ్రప్రదేశ్‌లో 298, కర్ణాటక 651, కేరళ 420, తమిళనాడు 328. ఈ విధంగా ఏ ఒక్క విషయంలో కూడ ఆంధ్రప్రదేశ్ విశిష్ట స్థానం
12 10 p. m గాని కనీసం రెండవ స్థానం గాని మూడవ స్థానం గాని లేకుండా వున్నది. ఈ ఈ నాలుగు రాష్ట్రాల స్థితి మనం పరిశీలన చేసినప్పుడు రోడ్స్ విషయంలో గాని, బస్సులను ఏర్పాటు చేయడంలో గాని, అతి క్రింది స్థానంలో, అధమాధమ స్థానంలో ఉండడం తీవ్రమైన విషయం. దీనిని గురించి పరిశీలన చేసి మన పురోభివృద్ధికి ఎక్కువ చర్యలు తీసుకోవలసిన అవసరం వున్నది. ఈ విషయాన్ని నేను స్వయంగా చెప్పానని భావిస్తే అది పొరబాటు అవుతుంది. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు తమ డ్రాఫ్ట్ ఔట్‌లైన్ వాల్యూం 1 లో తెలియజేశారు.

The above analysis shows that judged from any indicator Andhra Pradesh is backward compared to many States in the Indian Union.

ఈ విధంగా ట్రాన్స్‌పోర్ట్, రోడ్స్‌కు సంబంధించి యీ వైట్ పేపర్‌లో మన ప్రభుత్వంవారు ప్రకటించారు. ఈ పుస్తకంలోని 49వ పేజీలోని 22వ పేరాలో యీ విషయాన్ని స్పష్టం చేశారు. వాస్తవంగా యీనాడు దక్షిణాది రాష్ట్రాలలో అన్ని రంగాలలోను మనం చాలా వెనుకబడి వుండడం చాలా తీవ్రమైన విషయమని మనవి చేస్తున్నాను

మరొక ముఖ్యమైన విషయం. మన రాష్ట్రంలో—ఊరు వుంటే రోడ్డు వుండదు, రోడ్డు వుంటే బస్సు వుండదు, బస్సు వుంటే రోడ్డు సక్రమంగా వుండదు వాస్తవానికి-రోడ్డుకు బస్సులకు అవినాభావ సంబంధం వున్నది. రోడ్డు లేకపోతే బస్సు పోలేదు. బస్సులు వున్నంతమాత్రంచేత ప్రయోజనం లేదు. కాని యీనాడు యీ రెండు డిపార్టుమెంట్సుకు ఎలాంటి సంబంధం లేదు. అయోధ్య లేదు, సయోధ్య లేదు ఎవరికివారే యమునాతీరేగా నడిచిపోతున్నవి ఆ విధంగా కాకుండా, రాష్ట్రస్థాయిలో యీ రెండు డిపార్టుమెంట్సు మధ్య-రవాణా శాఖకు, ఒక రోడ్ల అభివృద్ధి శాఖకు కోఆర్డినేటింగ్ బోర్డు వుండి తీరాలని నేను యీ సందర్భంలో ప్రభుత్వానికి సూచిస్తున్నాను. అదేవిధంగా ప్రతి జిల్లా స్థాయిలోను కూడ. ప్రతి డిపో స్థాయిలో కోఆర్డినేటింగ్ కమిటిని వుండాలని మనవి జేస్తున్నాను. ఆవిధంగా కోఆర్డినేటింగ్ కమిటీస్ వుంటేతప్ప యీ రెండూ సక్రమంగా పనిచెయ్యడానికి వీలువుండదని నేను మనవిజేస్తున్నాను.

అధ్యక్షా, బడ్జెట్ ప్రసంగాన్ని పరిశీలన చేస్తే-2,320 గ్రామాలకు మేము అదనంగా బస్సు సౌకర్యం కలగజేశాము అన్నారు. దీనిగురించి కొన్ని వివరాలు మీ డిమాండులో కూడ వున్నాయి. ఇది అబద్ధమని కాదుగాని, సత్యానికి చాలా దూరంగా వున్న విషయం. కనీసం ఏ ఏ గ్రామాలకు వారు బస్సు సౌకర్యం కలిగించారో ఆ వివరాలతో కూడిన ఒక కాపి టేబుల్‌పై పెట్టవలసిందిగా నేను మంత్రిగారిని కోరుతున్నాను. అట్లాగే వచ్చే ఏడు రెండువేల గ్రామాలకు బస్సులను ఏర్పాటు చేస్తామన్నారు. పోయిన సారి కంటే యీసారి ఎక్కువ బస్సులను ఏర్పాటు చేయబోతున్నామని చెప్పినప్పుడు, వీటికోసం ఎంత మొత్తం అధికంగా కేటాయించారోనని చూస్తే—గత సంవత్సరం 7.96 లక్షలు కేటాయిస్తే యీ సంవత్సరం 7.50 లక్షలు కేటాయించారు. ఎక్కువ చేస్తామని చెబుతూ తక్కువ మొత్తం కేటాయిస్తే యింక వీరు దీనిని ఏ విధంగా చేస్తారో, ఎట్లా నమ్మాలో అర్థం కాకుండా వుంది. గత బడ్జెట్ ప్రసంగంలో 777 రూట్లు స్థిరీకరించారు, అందులో 191 రూట్సులో బస్సులు వేస్తే తక్కిన 586 రూట్సులో బస్సులు ఎప్పుడు వేస్తారో మంత్రిగారు ఖచ్చితంగా చెప్పాలని, ఒక హామీ యివ్వాలని నేను కోరుతున్నాను. మన రాష్ట్రంలో 63,80 గ్రామాలు వున్నాయి. కొన్ని వేల గ్రామాలకు ఈనాటికి బస్సు సౌకర్యం లేదు. అయిదు కిలోమీటర్సు నుండి పది, పదిహేను కిలోమీటర్సు వరకు కాలినడకన నడుస్తూ, అనేక యిబ్బందులకు గ్రామీణ ప్రజలు గురి అవుతున్న విషయం ప్రభుత్వానికి తెలుసు, 'ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కలిగించడమే మా ధ్యేయం' అని స్పష్టంగా యీ సభలోను, బయట కూడా ప్రకటించారు. కాని, రెండు సంవత్సరాలనుండి, మూడు సంవత్సరాలనుండి,

అయిదు సంవత్సరాలనుండి ఒక నిర్ణీతమైన గడువులోపల—యిన్ని సంవత్సరాలలో, మేము తప్పకుండా ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కలగజేస్తామని చెప్పండి. ఒక కిలోమీటరుకంటె ఎవరూ ఆంధ్రప్రదేశ్ లో నడవకూడదని స్పష్టంగా వాగ్దానం చేశారు, వారి వాగ్దానం ఫలానా సంవత్సరంలోగా పూర్తి చేస్తామని ఒక గడువు చెప్పి, దానిని అమలుజరపడానికి చిత్తశుద్ధితో ప్రయత్నించాలని నేను చెబుతున్నాను.

అధ్యక్షా, యింకా యీ హైదరాబాద్ సిటీలో, యీ వన్ వే ట్రాఫిక్ తో మనమందరం పడుతున్న బాధ మీకు తెలుసు. మన దరం యింత బాధపడుతుంటే యీ విషయం మంత్రిగారి దృష్టికి రాలేదా? సామాన్య జనం ఎంతో బాధ బాధపడుతున్నారు. ట్రాఫిక్ సమస్య కూడా వారికి వుంటే వుండవచ్చు. కాని, సందుల్లోంచి పోవడం ఏ ఆటో వాడు, టాక్సీ వాడు రాకపోవడం, లేకపోతే చాలా అధికంగా అడగడం, అర్ధ కిలోమీటరు దూరం వుంటే రెండు మూడు కిలోమీటర్లు చుట్టు తిరిగి వెళ్ళవలసి రావడం దీనితో సామాన్యజనం చాలా బాధ పడుతున్నారు. ఈ ఆటోలుగాని, టాక్సీలుగాని వీళ్లు మీటర్ రేటుకు రావడంలేదు, పైగా చుట్టుతిరిగి వెళ్ళడం,చాలా యిబ్బందిపడుతున్నారు ప్రజలు.బస్సుడిపోనుండి గాని, రైల్వేస్టేషన్స్ నుంచి గాని వారు మీటరు రేటుకు రావడం లేదు. వారిపై ఎవరికీ కంట్రోలు వున్నట్లు లేదు. దీని గురించి ఆలోచించ వలసిందిగా కోరు తున్నాను.

ఇక, నైట్ సర్వీసులలో పోవాలో అక్కర్లేదో తెలియడం లేదు, ప్రతి ఒక్కరిలోనూ సంశయం బయల్దేరింది. మీకు తెలుసు మొన్న యీమధ్య 27 న మైలు వద్ద జరిగిన ఉదంతం ఏమిటో. నేను తిరుపతి నుంచి హైదరాబాదుకు వస్తుంటే జరిగిన మరొకటి వుంది. అది సభ ముందుకు చర్చకు వస్తుంది, అప్పుడు చర్చించుకోవచ్చు. రాత్రి బస్సులలో ప్రయాణం చేయడానికి ప్రజలు భయ భ్రాంతులవుతున్నారు. దీనిని తొలగించడానికి తగు చర్యల గురించి ఆలోచించాలని నేను కోరుతున్నాను

ఇక, బస్సుల జాతీయకరణ విషయమున్నది. 17 జిల్లాలలో చేశారు. ఇంకా అయిదు జిల్లాలలో యీ జాతీయకరణ చేయవలసి వున్నది. ఈ చేసిన జిల్లాలలో కూడా లాభం లేని రూట్సు చేస్తున్నారు. ఉదాహరణకు—చిత్తూరు జిల్లాలో లాభం లేని రూట్సు చేశారు, తిరుపతి నుంచి తమిళనాడుకు పోయే బస్సు రూటు చాలా ముఖ్యమైనది. ఇంటర్ స్టేట్ అని దానిని వదలేసి, ఎలాంటి చర్య తీసుకోలేదు. మంచి లాభాలు వచ్చే యీ రూటులో తమిళనాడు వారు తమ స్వంత బస్సులు నడుపుకుంటున్నారు. దయచేసి, తిరుపతి నుంచి మద్రాసు వైపు పోయే అన్ని బస్సులు—యీ రూట్సు మొట్టమొదట నేషనలైజ్ చేయ్యాలి. అలాగే, ఇటీవల నేషనల్ పర్మిట్స్ యిచ్చారు, ఇతర రాష్ట్రాలవారికి, మాజీ సైనికులుగా వుండి, బస్సు రూట్సు వుండి పోగొట్టుకున్న వారికి న్యాయం కలుగ జెయ్యలేదనే ఒక అపోహ వుంది. దీని గురించి కూడ ఆలోచించమని నేను కోరుతున్నాను.

ఇంక, టాక్సేస్ విధానంలో కూడా ఒక పొరబాటు వుంది. 500 కి.మీ. పోయే బండికి, వెయ్యి కి.మీ పోయే బండికి సీట్సునుబట్టి ఒకే రకంగా టాక్సు వేస్తున్నారు. ఇందులో లోపం వుంది. ఆ విధంగాగాకుండా, మైలేజ్ ప్రకారం యిన్ని కి.మీటర్లకు పర్మిషన్ యిస్తున్నాము అని ఆ నిష్పత్తిలో టాక్సు వేస్తే ధర్మంగా వుంటుందని మనవిజేస్తున్నాను.

ఇంక, 1975 నుంచి ఇప్పటివరకు ఆర్. టి. సి.కి వున్న బస్సుల సంఖ్య యిచ్చారు. ఇవి క్రమంగా తగ్గుతూ వస్తున్నవి.

శ్రీ ఎ. వెంగళరెడ్డి :—అది ఇంటర్ స్టేట్‌కు సంబంధించి.

శ్రీ కె బి. సిద్దయ్య —మన ఆర్ టి.సి లో కూడా తగ్గి వుంటాయని అనుకుంటున్నాను. దానిని విపులీకరించవలసిందిగా కోరుతున్నాను.

కేంద్రప్రభుత్వం యిటీవల రైల్వే బడ్జెట్ ప్రవేశపెట్టింది. ఆ రైల్వే బడ్జెట్‌లో ప్రయాణీకులకు వారు చాలా సౌకర్యాలు కలగజేయడానికి పూనుకున్నారు. అందులో-ఇంతవరకూ మూడు సంవత్సరాల వరకు పసిపిల్లలకు మినహాయింపు వుండేది, దానిని అయిదు సంవత్సరాల వరకు అని వారు పెంచారు అయిదు సంవత్సరాల వరకు వారు చార్జ్ లేకుండా మినహాయించారు అదే విధంగా అయిదు సంవత్సరాల వరకు బస్సులలో కూడ వేసి పిల్లలకు చార్జి లేకుండా మినహాయించాలని నేను కోరుతున్నాను.

మరొక ముఖ్యమైన విషయం, పట్టణాలలో, పల్లెటూళ్ళవైపుకంటే ఎక్కువ బస్సులు వుంటాయి,ఇక్కడ హైస్కూలు విద్యార్థులకు బస్సు పాసులు వున్నాయి. పల్లెటూళ్ళలో వుండి హైస్కూలుకు వెళ్లి చదువుకునే విద్యార్థులకు మాత్రం అక్కడ బస్సు పాసులు యివ్వడం లేదు. గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థుల గురించి ఆలోచించడం లేదు. హైస్కూలుకు పోవాలంటే వారు చాలా దూరం పోవలసివుంది వారికి కూడా అక్కడ బస్సు పాసులను యివ్వవలసిందిగా వారి తరపున నేను మంత్రిగారిని కోరుతున్నాను. నాకు వారితరపున వచ్చిన పెటిషన్ వచ్చింది. మంత్రిగారికి తెలియజేశాను ఇదే శాసన సభలో ఇదే వేదికపై ఇదివరకు ట్రాన్స్‌పోర్టు మంత్రిగా వున్న 12-20 p. m హనుమయ్యగారు హైస్కూలు విద్యార్థులకు కన్సెషను పాసులు ఇచ్చే విషయం చేస్తామని సభలో హామీ ఇచ్చినారట ప్రతిచోట హైస్కూలు లేదు. మూడు మైళ్ళకు ఐదు మైళ్ళకు ఒక హైస్కూలు ఉంది. గ్రామ ప్రాంతాల నుండి హైస్కూలుకు వెళ్లాలంటే సైకిలు కూడా కొనుక్కోలేని పేద విద్యార్థులు ఎంతో మంది ఉన్నారు. అటువంటి వారి కోసం ఈ సౌకర్యం సత్వరం కలుగచేయాలని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. తిరుపతి, హైదరాబాదు వంటి పట్టణాలున్నాయి. కూరగాయలు ఎత్తుకొనిపోయి అమ్ముకునే అలవాటు ఉన్న స్త్రీలున్నారు. వారేమీ మహారాజులు కారు, సామాన్యమైన జనాలు. వారు బస్సులలో పోవడానికి ఎన్నో యిబ్బందులు పడుతున్నారు. రైళ్ళలో వెళ్లడానికి క్వార్టర్లీ సీజన్ టికెట్లు ఏ మాదిరి ఇస్తున్నారో అదే మాదిరిగా వారికి బస్సులలో

వెళ్ళడానికి క్వార్టర్లీ సీజన్ టికెట్లు యిచ్చి ఆదుకోవాలని కోరుతున్నాను. బస్సు స్టేషన్లు బ్రహ్మాండంగా కడుతున్నారు. పుత్తూరు పట్టణంలో బ్రహ్మాండంగా కడుతున్నారు పట్టణాలలో చూడడానికి ఆశ్చర్యకరంగా ఉండేట్లు కడుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో చేసేది ఏమిటి ? ముఖ్యమైన కేంద్రాలలోనైనా బస్సు షెల్టర్లు కట్టడానికి ఎందుకు పూనుకోరు ? గ్రామీణ ప్రాంతాలలో కూడా ముఖ్యమైన చోట్ల మిని-బస్సు స్టాండులు కట్టడానికి పూనుకోవాలి. జిల్లా హెడ్ క్వార్టర్సులో పట్టణాలలో లక్షలు ఖర్చు చేసి బ్రహ్మాండంగా కట్టేటప్పుడు గ్రామీణ ప్రాంతాలలో కూడ వర్షం వస్తే స్త్రీలు, బిడ్డలు, ముసలివాళ్ళు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు కనుక ముఖ్యమైన చోట్ల మిని-బస్సు షెల్టర్సు కట్టడానికి పూనుకోవాలని కోరుతున్నాను. తిరుపతిలో ఇంతవరకు ఎనౌన్సుమెంటు చేసే పద్ధతి లేదు. భారత దేశంలోనే పెద్ద యాత్రా స్థలం. అనేక ప్రాంతాల వారు అనేక తెగలవారు వచ్చిపోయే యాత్రాస్థలంలో ఫలానా బస్సు వస్తున్నది ఫలానా బస్సు పోతున్నదని ఎనౌన్సు చేసే సౌకర్యం లేకపోవడం విచారకరమైన విషయం. దీనిపై చర్య తీసుకోవాలని కోరుతున్నాను. నియమిత వేళలలో బస్సులు నడవడం గురించి ఏవో అంకెలు ఇక్కడ ఇచ్చారు కాని ఇది సత్యదూరమైన విషయం. బస్సులు నియమిత వేళలలో నడిచే ఏర్పాటు చేయాలి. నేను ఇదివరలో ట్రాన్స్‌పోర్టు మీద మాట్లాడినప్పుడు తమిళనాడు రాష్ట్రంలో నియమిత వేళలలో సక్రమంగా బస్సులు ఏ విధంగా నడుస్తున్నది చెప్పి అక్కడ బస్సు కండక్టర్లు ప్రయాణీకులను పిలిచి పిలిచి ఎక్కించుకుంటున్నారని అదే విధంగా మన రాష్ట్రంలో బస్సులు సక్రమంగా నడవడానికి వీలుగా పరిశీలన చేయడానికి ఒక కమిటీని వేయాలని చెప్పాను. అక్కడ బస్సు ప్రయాణీకులకు బస్సు స్టాఫ్‌కు మధ్య ఘర్షణలు లేవు క్యూలో పదిమంది నిలబడాలి, అందరూ వెడితే కాని బస్సు వెళ్లదు. పంచింగ్ చేసి బిల్లు మాదిరి టికెటు ఇచ్చే పద్ధతికి వారూ వచ్చారు. బస్సు ప్రయాణీకులకు స్టాఫ్‌కు మధ్య గందరగోళం జరిగే విధానం ఇక్కడ అవలంభిస్తున్నారు. ఒక కమిటీని ఏర్పాటు చేసి వారు తమిళనాడులో ఏ విధంగా నడుస్తున్నదో పరిశీలించి తగిన మార్పులు తేవడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ప్రతి బస్సులోను తలుపులు పెట్టే యోచన చేయాలని కోరుతున్నాను. నావైపు నుంచి ఎక్కుతారు, మరొక వైపు నుంచి దిగుతారు. టికెట్లలో కూడా మనకు స్కేర్సిటీ. 40 పైసల టికెట్లు దూరం ప్రయాణం చేస్తుంటే 40 పైసల టికట్టు లేదు, 60 పైసలు ఇచ్చి ప్రయాణ చేస్తే చేయి, లేకపోతే దిగు అంటున్నారు. ఇది నా కళ్ళతో నేను చూచిన విషయం. ప్రతి బస్సులోను కావలసిన స్పేర్ పార్ట్సు ఉండడం లేదు. మధ్యలో టైరుకు ఏదైనా ఐతే స్పేర్సు ఉండవు, దానితో అంతే, ప్రతి బస్సుకు కనీసం అవసరమైన స్పేర్ పార్ట్సు ఇవ్వాలని కోరుతున్నాను. భవనాలపై దుబారా గురించి ఆ శాఖకు సంబంధించిన విషయాలు మాట్లాడుతూ చాలామంది మిత్రులు సెలవిచ్చారు. వాటిని దృష్టిలో పెట్టుకుని గ్రామీణ ప్రాంతాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని చేయాలని కోరుతున్నాను. రోడ్ల అభివృద్ధిని గురించి మంత్రిగారు తెలియచేసారు. ఇందులో కూడామనం ఇబ్బందులలో ఉన్నాము. మనకు 1972-78 లో 465 కి. మీ. సిమెంటు రోడ్లు

1976–77 కి 886 కి. మీ. ఐనది. అంటే తగ్గిపోయింది. అన్నీ పెరుగుతుంటే ఇది తగ్గుతోంది. 1972-73 లో బ్లాక్ టాప్ రోడ్లు 17 వేల కి. మీ ఉంటే ఇప్పుడు 19 వేల కి. మీ ఉంది. ఇన్ని సంవత్సరాలకు మనం సాధించింది రెండు వేల కి. మీ. మెటల్ రోడ్లు తీసుకుని చూచినప్పటికి మనం ఏమీ అభివృద్ధి సాధించ లేదు ఎక్కువగా బ్లాక్ టాపు చేయడానికి తగిన కేటాయింపులు డిపార్టుమెంటుకు ఉండవలసిన అవసరం ఉంది. ఆర్ అండ్ బి రోడ్లు అంటే గవర్నమెంటు రోడ్డు, దానికి ఒక స్థాయి, గౌరవం ఉంది. ఆర్ అండ్ బి రోడ్లలో కూడా నేటికి 1806 కి. మీ. మట్టి రోడ్డు ఉందంటే ఇది చాలా అగౌరవం. బ్లాక్ టాపు చేయించక పోయినా కనీసం మెటల్ ఐనా చేయించాలని కోరుతున్నాను. జాతీయ రహదార్లు 2500 కి. మీ, ఆర్ అండ్ బి రోడ్లు 22 వేల కి. మీ, పంచాయతీ రోడ్లు 62 వేల కి మీ ఉన్నాయి. మనం ఇచ్చిన కేటాయింపుల ప్రపోర్షను కేవలం తారుమారుగా ఉంది. జాతీయ రహదారులకు ఎక్కువ కేటాయింపులు, తరువాత ఆర్ అండ్ బికి. పంచాయతీ రోడ్లకు అన్నింటికంటె తక్కువ. గ్రామీణ ప్రాంతాలలోని రైతులకు సౌకర్యాలు లేవు. ఇటీవల ఆర్ అండ్ బి వారు తీసుకున్నవి, అంతకు ముందే తీసుకున్నవి పంచాయతీ రోడ్ల విషయమై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరున్నాను. ఇంకా ఎక్కువగా కృషిచేయవలసిన సందర్భంలో పోయిన సంవత్సరం కంటే సంవత్సరం కేటాయింపు తగ్గించారు క్రితం సంవత్సరం 10 కోట్ల 40 లక్షలుండేది ఈ సంవత్సరానికి 11 కోట్లు 72 లక్షలు కేటాయించారు. కొంత పెంచారు.

1978–79లో పబ్లిక్ వర్క్సుకి 10 కోట్లు అలాట్ మెంట్ అయితే ఇప్పుడు 11 కోట్లు చేశారు భవన నిర్మాణాలకు గత సంవత్సరం 63 కోట్ల 40 లక్షలయితే ఇప్పుడు 60 కోట్లకు తగ్గించారు. రోడ్లకు తక్కువ కేటాయింపులు చేసి, భవన నిర్మాణాలకు ఎక్కువ కేటాయింపులు చేశారు. ఇది న్యాయం కాదు. ప్రభుత్వ భవన నిర్మాణాలకన్న గ్రామీణ రోడ్స్ పైన కేంద్రీకరించవలసిన అవసరం ఎక్కువ వుంది. జిల్లా పరిషత్తులు, సమితుల నుంచి 9,250 కి. మీ. తీసుకొన్నట్లు చెప్పారు. వాటి పరిస్థితి చాల అధ్వాన్నముగా వుంది. మెటల్ చేసి బస్ లు తిరగడానికి వీలు కల్పించాలి. మా రోడ్ ఆర్ అండ్ బి రోడ్ వర్షాకాలములో 2 నెలలు బస్ లు పోలేదు. అక్కడి అధికారులను అడిగితే వారికి కేటాయింపులు లేవంటారు కనీసము మెటల్ చేస్తే కేటాయింపులు వచ్చినపుడు బ్లాక్ టాపు చేయవచ్చు. ఉన్న బస్ రూట్స్ లో అయినా బస్ లు పోవడం లేదంటే చాల అగౌరవమైన విషయం మన రాష్ట్రపు సరిహద్దు ప్రాంతాలలోని గ్రామాల రోడ్లు చాల అధ్వాన్న పరిస్థితిలో వున్నాయి. వాటి విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఆర్ అండ్ బి కి ఒకసంస్థ వుంది జాతీయ రోడ్స్ కి ఒక సంస్థ ఉంది. అట్లాగే గ్రామీణ రోడ్స్ కి కూడ ఒక సంస్థ వుండాలని కోరుతున్నాను. గ్రామీణ రోడ్స్ కి ఎక్కువ కేటాయింపులు చేసి వాటి అభివృద్ధికి ఎక్కువ కృషి చేయాలి. 12–30 p.m.

పోర్ట్స్ గురించి. మన రాష్ట్రములో 8 పోర్ట్స్ వున్నాయి. వాటిని సమగ్రముగా అభివృద్ధి చేస్తే జాతీయ స్థాయిలో మన రాష్ట్ర గౌరవం పెంపొందే అవకాశం ఉంటుంది. గత సంవత్సరం 1 కోటి 46 లక్షలు యిస్తే యిప్పుడు

1కోటి43లక్షల చిల్లర కేటాయించారు.ఎక్కువ కేటాయింపులు చేయవలసినఅవసరం వుంది. పోయిన సమావేశములో భీమిలి దగ్గర పోర్ట్‌ని అభివృద్ధి చేయాలని, కళింగపట్నం పోర్ట్‌ని అభివృద్ధిచేస్తే బోట్ ట్రాఫికు పెరిగే అవకాశము వుంటుందని చెప్పాం. అన్ని పోర్ట్స్‌ని రోడ్స్ ద్వారా కలిపే ప్రయత్నం చేసి వీటిని అభివృద్ధి చేయడానికి పూనుకోవాలని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. మన రాష్ట్రంను దాటి ఏ తమిళనాడులోని గ్రామంలోనో ప్రవేశించేటప్పటికి రోడ్ ఎంతో బాగా వున్నట్లు కన్పిస్తుంది. మన రాష్ట్రంలోని సరిహద్దు గ్రామాల రోడ్స్ చాలా అద్వాన్నముగా వుంటాయి. అందువల్ల ఈ సరిహద్దు ప్రాంతాలలోని గ్రామీణ రోడ్స్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. వెంకటేశ్వర్లు :—అధ్యక్షా,.రోడ్ డెవలప్‌మెంట్ గురించి మిత్రులు సిద్దయ్యగారు చాల విషయాలు మాట్లాడినారు. పంజాబు, హార్యానాలతో పోల్చి చూస్తే మనం ఎంత వెనుకపడి వున్నామో తెలుస్తుంది. ఆ రెండు రాష్ట్రాలలో ప్రతి గ్రామానికి మామూలు మెటల్ రోడ్ కాకుండా నూటికి 90 గ్రామాలకు బ్లాక్ టాప్ రోడ్ వుంది. మన రాష్ట్రములో 25 శాతము గ్రామాలలో కూడ మెటల్ రోడ్ కాదు కదా మట్టి రోడ్ కూడ లేదు గ్రామీణ రోడ్స్ గురించి ఒక కార్పొరేషనును ఏర్పాటు చేసి అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా వుంది, గ్రామాల ఆర్థిక పరిస్థితి అంతా కమ్యూనికేషన్స్ మీద ఆధారపడి వుంటుందనేది వేరే చెప్పనక్కర్లేదు. వారు పండించిన పంటలు కాని, వారు తీనుకునివెళ్ల వలసిన సరుకులు వర్షాకాలములో 3, 4 మైళ్లు వీపుమీద, బండ్లమీద తీసుకువెళ్ల వలసి వుంటుంది ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకుని—ముందు 2 వేల జనాభా వున్న గ్రామాలు, తరువాత 1500 జనాభా, తరువాత 1000 మంది జనాభా, వున్న గ్రామాల రోడ్స్‌ని అభివృద్ధి చేసే కార్యక్రమాన్ని తీసుకుని ,డెవలప్ చేయవలసి వుంది. మా వినుకొండ వెనుకపడిన తాలూకా. నర్సరావుపేట ఆర్ అండ్ బి డివిజనులో వుంది. ఈ డివిజన్‌కు రోడ్ డెవలప్‌మెంటుకు, బ్రిడ్జెస్ విషయములోను ఒక్క రూపాయి గ్రాంటు కూడ యిచ్చినట్లు లేదు. మెయింటెనెన్స్ గ్రాంటు వుంది. గుండ్లకమ అభివృద్ధి గురించి పని ప్రారంభం చేశారు, తగిన గ్రాంటు దానికి యివ్వలేదు. గుంటూరు—కర్నూలు కర్నూలు కేపిటల్‌గా వున్నపుడు స్టేట్ హైవేగా వుండేది. ఆ రోడ్‌లో వున్న అనేక ప్రాంతాలలో వర్షాకాలములో బస్‌లు, లారీలు, బండ్లు వాగులలో కొట్టుకుపోయిన పరిస్థితి వుంది, నాగార్జునసాగర్ వచ్చినతరువాత సంతమాగులూరు దగ్గర వున్న సహాజాపురం దగ్గర ఎప్పుడూ 2, 3 అడుగుల లోతున నీరు ప్రవహిస్తూ వుంటుంది. అక్కడచిన్న కాల్స్ వెళ్లే పరిస్థితి వుండదు, 2, 3 గంటలు ట్రాఫిక్ ఆగిపోతుంది. అక్కడ రెండు వంతెనలు శాంక్షన్ చేయాలి. మంగళగిరి వద్ద ఓవర్ బ్రిడ్జి కట్టి 2 సంవత్సరాలైనది, అప్రోచ్ రోడ్స్ పని ఇప్పుడు ప్రారంభించారు. ఎందుకు యింత ఆలస్యము చేశారో తెలియదు, నూటికి 25 వంతుల రోడ్ క్రాసింగ్స్ దగ్గర ఓవర్ బ్రిడ్జీలు లేవు. పంజాబు, హార్యానాలలో చూస్తే నూటికి 90 లెవెల్ క్రాసింగ్స్ దగ్గర ఓవర్ బ్రిడ్జిలు

వున్నాయి, ఇక్కడ మైళ్ళదూరము వరకు ఆగిపోవలసి వుంటుంది అందువల్ల ఓవర్ బ్రిడ్జిలు కట్టడానికి పూనుకోవాలి.

ఏ.పి యస్ ఆర్ టి.సి. ప్రతినెలా దాదాపు 125 బస్‌లు రిప్లేస్‌మెంటుకు కొత్త రూట్స్‌కి గాని కావలసివుంటాయి. ఏ పి.యస్,ఆర్.టి సి. కి బస్ బాడీ బిల్డింగ్ వర్క్‌షాపు వుంది అక్కడ 80 బస్ బాడీలకన్నా ఎక్కువ నిర్మాణం కావడానికి స్కోప్ లేదు. మిగతా 100 బస్ బాడీలు ఆల్విన్ మెటల్ వర్క్స్‌కి యిస్తున్నారు ఏ పి యస్ ఆర్ టి.సి. చేసే బాడీ బిల్డింగ్‌కి 63 వేలు యిస్తే ఆల్విన్‌కి 75 వేలు యిస్తున్నారు. ప్రతి బస్ మీద 12 వేలు ఖర్చుపెడుతున్నారు 100 బస్‌లు అంటే 12 లక్షలు సంవత్సరానికి 144 లక్షలు ఎక్కువఖర్చు పెడుతూ రోడ్డు రవాణా సంస్థకు నష్టముతీసుకు వస్తున్నారు. ప్రభుత్వానికి తెలిసికూడా ఈ బస్ బాడి బిల్డింగ్ విషయంలో ఆల్విన్ సంస్థకు ఎందుకు ఎక్కువ చెల్లిస్తున్నారో అర్థంకాదు దీనిలో ఏదో కుంబకోణము వుంది. మంత్రిగారువిచారించి ఏ పి.యస్. ఆర్.టి సి. కి అయ్యే 144 లక్షల అధిక వ్యయాన్ని తగ్గించాలని మనవిచేస్తున్నాను. ఇక బస్ ఫేర్స్ పెంచవలసిన అవసరం కలిగినట్లు చైర్‌మన్ నరశింగరావుగారు పత్రికా ప్రకటన చేశారు. మద్రాసులో వల్లన ట్రాన్స్‌పోర్టు వారు మైలుకు 6,7 పైసలు తీసుకుని నడపుతూ లాభాలు సంపాదిస్తున్నారు మన స్టేటులో 9 నుండి 13 పైసల వరకూ వసూలు చేస్తున్నా నష్టం వస్తున్నదంటున్నారు బస్ రేట్లు పెంచితే ప్రజలు సహించరని మనవిచేస్తున్నాను. రైళ్ళలో 5 సంవత్సరముల వయస్సు లోపు వున్న పిల్లలకు సగం చార్జి వసూలు చేస్తామని రైల్వేమంత్రి గారు ప్రకటించారు, అలాగే బస్సులలో కూడా 5 సంవత్సరముల వయస్సు లోపు వున్న పిల్లలకు సగం చార్జిలు వసూలు చేయాలని కోరుతున్నాను. వినుకొండ తాలూకాలో నాలుగు రూట్సు శాంక్షన్ చేస్తే ఒక్క రూట్‌కుకూడా బస్సు వేయలేదు. ఆ తాలూకాలో 160 గ్రామాలు వుంటే 20 30 గ్రామాలకు బస్ సౌకర్యంలేదు. టైం బౌండ్ ప్రోగ్రాం తీసుకోకపోతే వెనుకబడిన ప్రాంతాలు వెనుకబడే వుంటాయి. శాంక్షన్‌చేసిన నాలుగురూట్లనే గాక అదనంగా మరికొన్ని రూట్లను కూడా ఈ సంవత్సరం తీసుకోవాలని, వినుకొండ బస్ డిపోను ఇండిపెండెంట్ డిపోగా కూడా చేయాలని కోరుతున్నాను ప్రస్తుతం ఆ డిపోలో 27 బస్సులువుంటే అందులో 5 బస్సులు ఎందుకూ పనికిరాకుండా మూలబడివున్నాయి ఈ సంవత్సరం బస్సుల సంఖ్య పెంచి మంచి కండిషన్‌లో వున్న బస్‌లను వేయాలని కోరుతున్నాను. విశాఖపట్టణానికి 30 బస్సులు పంపారు. అక్కడ అల్లరి జరిగినందుకు బస్సులు పంపి అల్లర్లు జరగలేదని మిగిలిన చోట్లకు బస్సులు పంపక పోతే అక్కడ కూడా అల్లర్లు జరుగుతాయని, మేము కూడా అల్లర్లు చేయటానికి సిద్ధంగా వున్నామని మనవిచేస్తున్నాను. కనుక అల్లర్లకు ప్రాముఖ్యం ఇవ్వకుండా ప్రోగ్రాం ప్రకారం, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని బస్సులు వేయాలని మనవిచేస్తున్నాను ఇక, ఏ బస్సు ఎన్ని గంటలకు వస్తుందో ఎన్ని గంటలకు వెడుతుందో ప్రయాణీకులకు తెలియదు. కనుక ప్రతి జిల్లాకు ఒక 12-40 p.m

టైమ్ టేబుల్ పబ్లిష్ చేయాలని కోరుతున్నాను. ఆర్. టి.సి. బస్సు ఒక్క దానికి 8 మంది ఉద్యోగులు వున్నారు. ప్రైవేటు బస్సులకు నలుగురైదుగురు ఉంటారు అయినా ప్రయివేటు బస్సు వున్నంత నీట్‌గా ఆర్. టి.సి. బస్సు ఉండటంలేదు. బస్ ట్రిప్‌కు ట్రిప్‌కు కనీసం గంట టైమ్ వుంటుంది. ఆ సమయంలో శుభ్రంచేయవచ్చు కనుక బస్సుల విషయంలో శ్రద్ధ వహించాలని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ బి. సమ్మయ్య:— అధ్యక్షా, మంత్రులు ప్రవేశ పెట్టిన మూడు డిమాండ్లను బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. రోడ్ల డెవలప్‌మెంటుకు కేటాయించిన 60 కోట్ల 60 లక్షల రూపాయలు చాలా తక్కువ. వున్న అవసరాలనుబట్టి సరిపోదని కనుక దానిని పెంచాలని కోరుతున్నాను. మా వరంగల్లు జిల్లాలో భూపాలపల్లి - అజంపూరం 18 మైళ్ళ రోడ్డు వుంది. అది 80 గ్రామాలను కలిపే రోడ్డు. అది ఇంతకు ముందు ఫారెస్ట్ డిపార్టుమెంటు క్రింద వుంది. అక్కడ ప్రజలు రవాణా సౌకర్యం లేక ఎంతో ఇబ్బంది పడుతున్నారు. గత బడ్జెట్ సమావేశంలో నేను మాట్లాడుతూ అక్కడి ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా, ఏ క్రూర జంతువు కరచినా, స్త్రీ ప్రసవమాతృపరిస్థితి ఏర్పడినా రవాణా-సౌకర్యం లేక మధ్యలో చనిపోతున్నస్థితి వుంది. కనుక రవాణా సౌకర్యం కలుగచేయాలని చెప్పాను. ఎసెంబ్లీలో ఏది చెప్పినా ఆ సమస్యలు పరిష్కరింపబడటం లేదనే అభిప్రాయం కలుగుతున్నది. ఇక ప్రజలకు ఏమి జవాబు చెప్పాలో మాకు అర్థం కావడం లేదు. ఇప్పుడు అదే విషయం చెబుతున్నాను. ఆ 18 మైళ్ళ రోడ్డును వెంటనే వేసి రవాణా సౌకర్యం కలుగచేయాలని కోరుతున్నాను. గూడెంపాలెం-పరకాల పి.డబ్ల్యు.డి. రోడ్డును ఈ మధ్యనే రిపేరు చేశారు. పరకాల-మహాదేవపురం రోడ్డుకు రిపేరు జరగలేదు. దానిని త్వరగా రిపేరు చేయించాలని, ఆర్. టి.సి. బస్సు వేయాలని కోరుతున్నాను. మా ప్రాంతంలో రోడ్డువున్నచోట బస్సులు లేవు, బస్సులున్నచోట రోడ్డు లేవు. బస్సులు వున్న చోట్ల రోడ్లు బాగు చేయించాలని, రోడ్డు వున్నచోట బస్సులు వేయాలని కోరుతున్నాను. పరకాల తాలూకా హెడ్‌క్వార్టర్స్. అక్కడ నుండి హైదరాబాదుకు ఒక ఎక్స్‌ప్రెస్ బస్సు వేయాలని కోరుతున్నాను. హనుమకొండ నుండి పరకాల వరకూ 20 మైళ్ళ దూరం వుంది. మధ్యలో ఎక్కడా బస్ షెల్టర్స్ లేవు. పరకాల మహాదేవ్‌పూర్ మధ్య కూడా బస్ షెల్టర్స్ నిర్మించాలని కోరుతున్నాను. పరకాలలో సరియైన బస్‌స్టాండ్ లేదు. బస్‌స్టాండ్‌కు స్థలం కేటాయించడం జరిగింది. వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఫౌండేషన్ స్టోన్ వేశారు. పని నిర్మాణం ఆగిపోయింది. స్థలం ఓనర్ కోర్టు నుండి తెచ్చుకున్న స్టే ఆర్డర్ కూడా మొన్ననే వెకేట్ అయింది. కనుక పని ప్రారంభించాలని కోరుతున్నాను. బస్ డిపో కూడా పరకాలకు అవసరం కనుక బస్ డిపో ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఆర్. టి.సి. బస్సులలో ఎం.ఎల్.ఏ.లకు, ఎం.ఎల్.సి.లకు రిజర్వేషన్ వుంది. రిజర్వ్‌డ్ ఫర్ ఎం.ఎల్.ఏ. అని వ్రాయడం తప్ప అది జరగడం లేదు. ఆర్. టి.సి. అధికారుల అలక్ష్యమే దానికి కారణమని మనవి చేస్తున్నాను. ప్రజా ప్రతినిధులకే వారు గౌరవం ఇవ్వకపోతే మామూలు ప్రజలకు ఎలా గౌరవం ఇస్తారని అనుకుంటున్నాను. కనుక ప్రజాప్రతినిధులకు కేటాయించిన సీట్లు వారికే కేటాయించాలని స్ట్రిక్ట్‌గా ఉత్తర్వులు ఇవ్వాలని

కోరుతున్నాను ఇప్పుడు ప్రయాణం చేస్తున్న ప్రయాణీకుల సంఖ్య బట్టి వున్న బస్సులు సరిపోవడం లేదు. ఓవర్ లోడ్ చేస్తే ఆర్.డి.వో. కేసు పెడుతున్నారు. బస్సుల సంఖ్యనైనా పెంచాలని లేదా ఆర్ డి.వో వారు కేసులు పెట్టకుండా అయినా చూడాలని కోరుతున్నాను ఇక్కడ పని చేసే ప్రభుత్వోద్యోగులకు బస్ పాసులు ఇస్తున్నారు కాని జిల్లాలలో పని చేసే వారికి ఇవ్వడం లేదు. ఈ వివక్షణ వుండడం మంచిది కాదు కనుక జిల్లాలలో పని చేసే ప్రభుత్వోద్యోగులకు బస్ పాసులు ఇప్పించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి కె. ప్రభావతమ్మ (రాజంపేట్) :— మేడమ్ స్పీకర్, మొన్న బడ్జెటు డిస్కషనులో ఒక పాయింటు రేజ్ చేశాను ఆర్. టి. సి.కి సంబంధించి; ఓవర్ లాపింగ్ వున్నందువల్ల బస్సులు గ్రామాల్లోకి వెళ్ళలేక అసౌకర్యం కలుగుతున్నది. ఒక లిమిట్ పెట్టి 60 కిలో మీటర్సులోపు వున్న రూట్సు అన్నీ ఆథన్ పద్ధతిలో పెట్టాలని ప్రపోజ్ చేశాను జనరల్ డిస్కషన్‌లో సమాధానం రాలేదు స్పెసిఫిక్‌గా ఒక నిర్ణయం తీసుకోవాలి. ప్రభుత్వం తీసుకోకపోతే ఆర్ టి సి వారిని ఆథన్ చేయమనండి. ఆథన్ చేస్తే ఫండ్సు వచ్చినప్పుడు Those funds could be utilised for the improvement of R T. C ఇకపోను బస్సులు, సిటీ బస్సులు అని పెడుతున్నారు. ఉదాహరణ రాజంపేట నుండి తారు రోడ్డు వున్నప్పటికి ప్రాజెక్టు ఏరియాకు వర్కర్సు పోవడానికి బస్సులు వేయమని అడిగితే ఆర్.టి సి. బస్సులు వేయలేక పోతున్నది కారణం ఏమిటి అంటే బస్సులు లేవు అంటారు. బస్సులు లేవని ప్రయాణీకులకు అసౌకర్యం కలిగించడం న్యాయం కాదని మనవి చేస్తున్నాను. రోడ్సు అండ్ బిల్డింగ్సు గురించి ఒకటి చెబుతాను. బ్రిడ్జెస్ మీద టోల్ పన్ను కలెక్టు చేస్తున్నారు. కలెక్టు చేసిన డబ్బు మిగతా చోట్ల ఖర్చు పెడుతున్నట్లు డిమాండు నోటులో వ్రాశారు. ఇది చాలా అన్యాయం ఎక్కడైతే కలెక్టు చేస్తున్నారో ఆ బ్రిడ్జి ప్రజలకు అనుకూలంగా వుందో లేదో చూడాలి. మొదట ఆ బ్రిడ్జిని అభివృద్ధి చేయాలి. తరువాత దాని చుట్టు ప్రక్కల రోడ్సుకు వినియోగించాలి. అప్పటికి ఫండ్సు మిగిలితే మరొక చోటకు డైవర్టు చేయాలి. రాజంపేట నందలూరు మధ్యన లోలెవల్ కాజ్‌వే వుంది. దాని మీద ప్రయాణం చేయాలంటే చాలా కష్టం. ప్రభుత్వము వారికి తెలియదు. వారికి తెప్పు పుట్టాలు. మాలాంటి వారికి, ప్రజా ప్రతినిధులు అనండి, సామాన్య వ్యక్తులు అనండి, కష్టంగా వుంటుంది మదరాసు బొంబాయి రోడ్డు దాని మీద వెళ్లే ప్రతి ఒక్కరు ఆ బ్రిడ్జి వద్ద రెండురూపాయలు చెల్లించి వెళ్లాలంటే తిట్టుకుంటూ పోతున్నారు. కలెక్టు చేసినా దానిని ఇంప్రూవ్ చేయడానికి ప్రయత్నం చేయాలి. అందుకని నేను చెప్పేది రెండు చేయాలి. ఒకటి ఆర్. టి. సి ఆథనింగు, సెకండ్ Secondly, you have to spend the money that you collect a particular bridge and also provide facilities to the common man. ఆర్.టి.సి. బస్సు స్టాండ్సు అనేక చోట్ల పెడుతున్నారు నాకు తెలిసినంతవరకు అనంతపురంలో ఒక వివాదస్పదమైన స్థలంలో ఫౌండేషను వేయడం జరిగింది ఈనాటికి కన్‌స్ట్రక్షను జరుగలేదు. ప్రజలకనుకూలంగా వుండే సైట్‌ను సెలక్టు

చేస్తే మంచి పని చేసినవారం అవుతాము. ఈ మూడింటిపైనా స్పెసిఫిక్‌గా రిప్లయి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కాసు వెంకటకృష్ణారెడ్డి — అధ్యక్షా, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ డిపార్టుమెంటు మరియు ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటు రెండు అవినాభావ సంబంధంగల డిపార్టుమెంట్సు. భార్యాభర్తలకు ఏ విధమైన సంబంధం వుంటుందో అంత సంబంధం పెంచుకోవలసిన డిపార్టుమెంటు. ఎందుకంటే మనం చూస్తున్నాం ఇప్పటికి ఆంధ్ర దేశములో గ్రామీణ వాతావరణం, చేతివృత్తులపై ఆధారపడి రైత్వారీ పద్ధతులలో రైతు కూలి పద్ధతులలో వుంటున్న రాష్ట్రం. నేషనల్ ఇన్కంను దృష్టిలో పెట్టుకున్నప్పటికి అగ్రికల్చరల్ ఔట్‌పుట్ ఎక్కువ వున్నప్పుడే మన ఇన్కం పెరగడానికి దేశముయొక్క ప్రగతి ముందుకు పోవడానికి ఆస్కారం వుందని పెద్దలు చెబుతున్నారు. కాబట్టి ఈ రెండు డిపార్టుమెంట్సు ప్రత్యేక శ్రద్ధ వహించి కార్యక్రమాలు చురుకుగా తీసుకున్నప్పుడే గ్రామీణ ప్రాంతములో రైతులకు కూలీలకు న్యాయం జరిగి వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడడానికి వీలుండి భవిష్యత్తులో పైకి రావడానికి ఆస్కారం వుంటుందనుకుంటున్నాను. ఏ రాష్ట్రము నుండి ఎవరు వచ్చినప్పటికీ, ముఖ్యంగా మదరాసు దాటగానే ఆంధ్ర ప్రదేశ్‌లో అడుగు పెట్టినప్పుడు మన రాష్ట్రంలో వున్న రోడ్సు పరిస్థితి ఏమిటి? గుంటూరు జిల్లా విషయానికి వచ్చినప్పుడు కుప్పగంజివాగు వుంది. ఎప్పుడు బ్రిటిష్‌వారి కాలములో కట్టిన బ్రిడ్జి చిన్న వర్షం పడినా సుమారు వంద రెండు వందల వెహికల్స్ ఆగిపోవడం జరుగుతుంది. ఆ చుట్టుప్రక్కల గ్రామాలవారికి బాగా తెలుసు. ఆ ప్రాంతంలో వున్నటువంటి శాసనసభ్యులు సాంబయ్యగారు నేను ముఖ్యమంత్రిగారికి తదితర మంత్రులకు యీ విషయం గురించి అనేక పర్యాయాలు రిప్రజంటు చేయడం జరిగింది. ఉత్తరాల ద్వారా తెలియపర్చాం. కాని ఇంతవరకు ఎలాంటి చర్య తీసుకోలేదు. అదే విధంగా మరో విషయం. మాకు మాచవరం అనే గ్రామం వుంది. ఓగేరు వాగు వుంది. ఇంతవరకు జిల్లాపరిషత్తు రోడ్డుగా వుండేది. ఇప్పుడు ఆర్ అండ్ బి.లో కలిపారు. రైతు తన పొలానికి పోవాలంటే ఆరు మైళ్లు ఒక బ్రిడ్జి దాటి తన పొలానికి వెళ్ళవలసిన పరిస్థితి వుంది. గ్రామానికి యిటుప్రక్క పొలం అటుప్రక్క వాగు, అర ఫర్లాంగు దూరం వుంటుంది. కాని యీ పరిస్థితులలో తన పొలం వెళ్ళి రావాలంటే రైతు ఎంత అవస్థ పడుతున్నాడో అక్కడివారికి తెలుసు. చాలాసార్లు కలక్టరుకు చెప్పడం జరిగింది. ఇది చాలా అన్యాయం, అక్రమం. తగిన న్యాయం చేయాలని చెప్పడం జరిగింది. కాని యింతవరకు ఏ విధమైన చర్య తీసుకోలేదు.

అదే విధంగా కొండకావూరు కొమడిమఱ్ఱు అనే గ్రామం వుంది. పవిత్రమైన కోటప్పకొండ వద్ద వున్నది. కోటప్పకొండకు సుమారు 6 లక్షల జనం వస్తున్న పరిస్థితి వుంది. కర్నూలు నుండి అటు రాయలసీమ ప్రాంతాలనుండి ఒంగోలు నుండి రావాలంటే 30 మైళ్ళు తిరిగి రావలసి వస్తుంది. ఎప్పుడైతే నాగార్జునసాగరు కెనాల్స్‌లో నీరు వదులుతారో సీపేజ్ వాటరు ఎక్కువ అయి కొండకావూరు వద్ద కొంతమంది ఆడవారు చనిపోయారు. అది ప్రభుత్వ దృష్టికి తెచ్చాము. అదేవిధంగా మాచవరంవద్ద ఇద్దరు స్త్రీలు చనిపోయారు. గొడ్ల సంగతి చెప్పనక్కరలేదు. ఇలాంటివి దృష్టిలో పెట్టుకొని ఎమర్జన్సీ కార్యక్రమాలు చేపట్టాలని

అని శాసనసభలో ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పటికీ, మంత్రులకు రిప్రజంటు చేసినప్పుడు యివి నిజమా కాదా ఎమర్జన్సీ అవునా కాదా అనేది ఆలోచన చేయవలసిందిగా వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను. బాధ్యత కలిగినటువంటి పదవులలో వున్నటువంటి పెద్దలు రాజకీయ మాట చెప్పి కాలక్షేపం చేస్తామంటే జరిగే రోజులు కావు. ప్రజలు చాలా తెలివితేటలు గలిగి వున్నారు. జరుగుతున్న కార్యక్రమాలు చూస్తున్నారు. చెబుతున్న కార్యక్రమాలు చూస్తూ వుంటే ఉట్టికెక్కనమ్మా స్వర్గానికి ఎక్కింది అనే సామెత జ్ఞప్తికి వస్తున్నది. ఇదిగో సమాజములో చిన్నవాడికి ఆర్థికంగా బాగు చేయడానికి ఈ కార్యక్రమం చేశామని ఘంటాపథంగా చెప్పగలరా అని అడుగుతున్నాను. కాబట్టి దూరము ఆలోచించి సంఘములో వున్నటువంటి అన్ని గ్రామ ప్రజల బాగోగులు ఆలోచించండి. ముఖ్యంగా యీ దేశములో భావిభారత యువకులు ముందుకు రావాలంటే ప్రతివారు కోరుతున్నారు. యువకుల యొక్క ఉద్దేశాలను ఈ ప్రభుత్వం గమనిస్తుందా లేదా? ఈ రోజున ఎందుకు అన్ని యూనివర్శిటీలు మూత పడ్డాయి. రాష్ట్రంలో ఈ సభలో ఉన్నటువంటి వారికన్నా ఎంతో అనుభవం కలిగిన పెద్దలు బయట చాలా మంది ఉన్నారు. మనం చెప్పిందే వేదాంతం, మనకు తెలిసిందే రామాయణం అనుకోకుండా అనుభవం కలిగినవారి సహకారం తీసుకోండి. అప్పుడు మనం మంచి కార్యక్రమాలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. ట్రాన్స్‌పోర్టు మినిష్టరుగారు, ముఖ్యమంత్రిగారు గ్రామీణ ప్రాంతాలకు బస్‌లు వేస్తామని అంటున్నారు. చాలా మంచిది. ఒక్కొక్క గ్రామంలో రోడ్డు సక్రమంగా లేకపోవడంవల్ల రైతులు 50 వేల రూపాయల నుంచి లక్ష రూపాయలవరకు నష్టపోతున్నారు. బస్తాకు అర్ధ రూపాయి ఇచ్చేటటువంటిచోట 2, 3 రూపాయలు ఇవ్వకోవలసివస్తున్నది. ఈనాడు గ్రామాలలో సక్రమమైన రోడ్లు లేవు. రవాణా సౌకర్యాలు లేదు. లారీలు పోవడానికి వీలులేదు, బ్రిడ్జిలు లేవు. కాబట్టి రెండు డిపార్టుమెంటులకు మ్యూచువల్ అండర్‌స్టాండింగ్ ఉండి కూర్చుని సంప్రదించుకోవాలి. ప్రతిపక్షంలో ఉన్న వారిని, దేశంలో అనుభవం కలగిన పెద్దలను పిలిచి కూర్చొని ఒక నిర్మాణాత్మకమైన చక్కటి కార్యక్రమం తీసుకుంటే గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి రైతు వర్గానికి, రైతు కూలీకి లాభం కలుగుతుంది. ఏ ప్రజలకోసం అయితే ప్రభుత్వంలోకి వచ్చామని మీరు చెబుతున్నారో, హరిజనులకు, గిరిజనులకు, బలహీనవర్గాలకు ఎవరికైతే మీరు సహాయం చేస్తామని చెబుతున్నారో వారిని అయినా దృష్టిలో పెట్టుకొని ఇకముందు చేసే కార్యక్రమాలలో అనుభవం గల పెద్దల సహకారం తీసుకొని ముందుకు పోతారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

1-00 p.m.

శ్రీ ఎస్. గణపతిరావు (నగరం) —అధ్యక్షా, రోడ్లు, భవనాలు, రవాణా శాఖ రేవు శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండ్లను బలపరుస్తూ నేను కొన్ని సూచనలు చేయదలుచుకున్నాను. మాది తూర్పు గోదావరి జిల్లా రాజోలు తాలూకా. ఈ రాజోలు తాలూకా ఒక లంక ప్రాంతం. దీనిచుట్టూ గోదావరి ఉంది. ఈ ప్రాంతానికి ఏ ఉద్యోగస్తునినైనా ట్రాన్స్‌ఫర్ చేస్తే వాడు తపసు చేసి అయినా రానని అంటాడు. అక్కడ రవాణా సౌకర్యాలు లేవు. కాబట్టి అక్కడికి ఎవరూ

రానంటారు. అందుచేత ఈ ప్రాంతానికి రవాణా సౌకర్యాలు కల్పించాలని మనవి చేస్తున్నాను. ఈ ప్రాంతం అమలాపురం, కొత్తపేట, రాజోలు, ముమ్మిడివరం తాలూకాలో నిండి ఉంది. ఇది 7 లక్షల జనాభా కలిగిన ప్రాంతం. ఇచ్చట రవాణా సౌకర్యాలు ఏమీ లేవు ఏ రోడ్డు వేసినా అది కాలువ పైపు వెళుతుంది. మధ్యలో ఎక్కడా రోడ్డు లేదు అందుచేత ఎన్నిసార్లు ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినా ఆ రోడ్లు నిలవడం లేదు. ఆ కాలువకు రివిట్ మెంటు కట్టే ప్రతిపాదన లేకపోవడంవల్ల ఈ రకమైనటువంటి పరిస్థితి ఏర్పడ్డాయని మనవి చేస్తున్నాను. ఈ మధ్య ఆలమూరు బ్రిడ్జి పడిపోయింది తరువాత అక్కడ ప్రజలు పడుతున్న రిపేర్సు ఇంతవరకు పూర్తికాలేదు. కాబట్టి ప్రభుత్వం వారు దీనిని వెంటనే పూర్తి చేసే సహకారం చేయాలని మనవి చేస్తున్నాను. ఈ రహదారులను అభివృద్ధి చేయడానికి ఈమధ్య దొడ్డిపట్ల—పాటిపాకమరం రోడ్డు వద్ద గోదావరి నది మీద ఒక వంతెన కట్టాలని ప్రభుత్వం నిర్ణయం చేసిందని విన్నాము. అది చాలా సంతోషించదగ్గ విషయం. ఇది వెంటనే చేసట్టాలని మనవి చేస్తున్నాను. జరిగితే కోనసీమ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలు తిరిగి రాకుండా సరాసరి హైదరాబాద్ రావడానికి వీలుకలుగుతుంది దీనిని వెంటనే చేబట్టవలసిన అవసరం ఎంతయినా ఉంది. ఇల్లెందు పోలవరం అని ఒక ప్రాంతం ఉంది. అందులో ఒక ఇల్లెందు ఉంది, అక్కడ మురమళ్ళ వంతెనకు గత ముఖ్యమంత్రిగారు 2, 3 సంవత్సరాల క్రితం శంకుస్థాపన చేశారు కాని ఇంతవరకు ఆ కార్యక్రమం చేబట్టలేదు వెంటనే దానిని నిర్మాణ కార్యక్రమంచేబట్టాలని మనవిచేస్తున్నాను. కోనసీమ ప్రాంతంలో కొబ్బరి, కంద పెండలం, పసుపు మొదలైన వ్యాపార పంటలు ఎక్కువ పండుతాయి, ధాన్యం కూడా బాగా పండుతుంది. అక్కడ చేపల వ్యాపారం కూడా బాగా సాగుతుంది. ఈ ప్రాంతం నుంచి చేపలుకాని ధాన్యంకాని అపరాలుకాని ఇతర వ్యాపార పంటలు కాని ఇంకొక ప్రాంతానికి తీసుకొని వెళ్ళడానికి ఎటువంటి రవాణా సౌకర్యం లేదు ఈ విషయాలన్ని వెంటనే ఆలోచించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధిచేయడానికి తగు శ్రద్ధ తీసుకోవాలని మనవిచేస్తున్నాను. కోటిపల్లి, పాసెర్లపూడి, నర్సాపురం ఫెర్రీ రోడ్లను ప్రభుత్వము వేయవలసిఉంటుంది ఇది కె ఎస్.ఎఫ్ రోడ్డుపైన ఉన్నటువంటి రేవుల మీద వంతెనలు ఏర్పాటుచేయాలని మనవిచేస్తున్నాను రాజమండ్రి బ్రిడ్జి దగ్గర టోలుగేట్ వసూలు చేసుకునే కార్యక్రమంగా అయినా టోలుగేట్ను వసూలు చేసే కార్యక్రమం తీసుకొని ఈ బ్రిడ్జిను పూర్తిచేస్తే కోనసీమలో ఉన్న ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలతో సంబంధాలు పెట్టుకోనడానికి అనుకూలంగా ఉంటుందని మనవిచేస్తున్నాను. అమలాపురం, అంబాజీపేట, గన్నవరం, రాజోలు, సఖినేటిపల్లి వెళ్ళే రోడ్డు ఈవేళ రోడ్డుగా లేదు. ఈ విషయం ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా చూసేవారు లేరు, అమలాపురం నుంచి గన్నవరం వచ్చేవరకు రోడ్డు మధ్య భాగంలో వస్తుంది కాని గన్నవరం నుంచి సఖినేటిపల్లి వెళ్ళేవరకు కాలువ ప్రక్కనే వెళుతుంది. ఆ రోడ్డు ఎన్నిసార్లు వేసిన కాలువలో పడిపోతున్నది. కాబట్టి ఈ రోడ్డును

వెడల్పు చేసి రివిట్ మెంటు కట్టాలి. గాలి వాన వచ్చినప్పటి నుంచి ఈ రోడ్డు మీద మనుషులు నడవడంలేదు నడిచే అవకాశం కూడా లేదు. బస్ లు కూడా వెళ్ళే పరిస్థితులు లేవు. అందుచేత వెంటనే ఈ రోడ్డును మరమ్మతుచేసే కార్యక్రమం ప్రభుత్వం తీసుకోవాలని మనవిచేస్తున్నాను. పానెర్లపూడి టు సఖినేటిపల్లి వెళ్ళే రోడ్డు కె.ఎస్.ఎఫ్. రోడ్డు, దానిని వెడల్పు చేసే కార్యక్రమం తీసుకోవాలి. ఎందుకంటే అది బాగా జనాభా కలిగిన ప్రాంతం ఎక్కువ వ్యాపార పంటలుపండే ప్రాంతం ముఖ్యంగా కొబ్బరి పండే ప్రాంతం. అక్కడ లారీలు దానికి రోడ్లను వెడల్పు చేసే కార్యక్రమానికి ప్రభుత్వం వెంటనే చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవిచేస్తున్నాను. ముంగిళ్ళ, బండారులంక, గన్నవరం దగ్గర ఉన్న మూడు వంతెనలు కూలిపోయే పరిస్థితులలో ఉన్నాయి. చాలా ప్రమాదకరమైన పరిస్థితులలో ఉన్నాయి. అవి కూలిపోయిన తరువాత వాటిని చేపడితే ఆ కోనసీమలో ప్రజలు తిరిగే పరిస్థితులు ఉండవు. కాబట్టి బండారులంక, ముంగిళ్ళ, గన్నవరం రోడ్లమీద ఉన్న మూడు వంతెనలకు వెంటనే కొత్త వంతెనలు కట్టే ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను.

ఈనాడు మనకు చాలా బస్ లు ఉన్నాయని అంటున్నారు. కోనసీమ ప్రాంతంలోని నగరం నుంచి బయలుదేరి హైదరాబాద్ రావాలంటే చాలా తేలిక కాని కోనసీమలోని ఒక భాగం నుంచి ఇంకొక భాగంలోకి వెళ్ళాలంటే 21 గంటలు కూడా చాలదు ఈ పరిస్థితులలో ఇక్కడ బస్సులు ఉన్నాయి. ఎందుకంటే అక్కడ రోడ్లు లేవు. ఆ బస్ లకు తగిన రోడ్ల సౌకర్యం లేదు. అమలాపురంలో బస్ డిపో 16 మైళ్ళ దూరంలో ఉంది అమలాపురం బస్ డిపో నుంచి ఫోను చేస్తే అక్కడనుంచి బస్ బయలుదేరాలి. ఇటు సఖినాటెపల్లి వెళ్ళాలి. ఈ మధ్య రోజులలో బస్ డిపో కడుతున్నారు. అక్కడ నుంచి బస్ లు వస్తే రవాణా సౌకర్యం అభివృద్ధి అవుతుందని అంటున్నారు. కాని ఆ విశ్వాసం నాకు లేదు. అక్కడి రోడ్లు చాలా ఇరుకుగా ఉన్నాయి. అక్కడ రోడ్లమీద ఉన్నటువంటి చిన్న చిన్న దుకాణాలు తీసివేసే కార్యక్రమం ప్రభుత్వం తీసుకొనడం లేదు. ఒక వేళ ఏమైనా తీసివేస్తే ప్రభుత్వం నుంచి స్టే ఆర్డర్లు తీసుకొని వచ్చి ఇరకాటములో పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు మామిడి కుదురులో ఒక బస్ డిపో కట్టడానికి ప్రభుత్వం శాంక్షను చేసింది. అక్కడికి మెటీరియల్ కూడా వచ్చింది. అది మార్చి 31వ తేదీకి అంతం అవుతుంది ఈలోపుగా ఇక్కడ కొంత రాజకీయంగా పలుకుబడి కలిగినవారు ఆ స్థలం నుంచి ఆ ఎరువు మానిని వెళ్ళగొట్టకుండా చేయాలని స్టే ఆర్డరు తీసుకొని వచ్చారు ఇప్పుడు అసలు ఈ బస్ డిపో పోయేటట్లు ఉంది. ఈ రకమైనటువంటి స్టేలు ఇచ్చేప్పుడు అది ప్రజా సౌకర్యానికి ఉపయోగపడుతుందా లేదా అని ట్రాన్స్ పోర్టు మినిస్టరుగారు, ఆర్ అండ్ బి మినిష్టరుగారు ఆలోచించి చేయాలని మనవిచేస్తున్నాను. మామిడి కుదురులో మార్చి 31వ తేదీలోపల మీరు ఇచ్చినటువంటి స్టేను వెకేట్ చేసి డిపో కట్టే కార్యక్రమం తీసుకోకపోతే ఆ ఎలాట్మెంటు వేస్టు అవుతుందని మరల ఎన్ని సంవత్సరాలకు అక్కడ బస్ డిపో చూస్తామో చెప్పలేమని మనవిచేస్తున్నాను. అందుచేత ఈ రకమైన కార్యక్రమాలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

హైదరాబాదునుంచి రాజోలు వరకు పోయే బస్సు రాజోలునుంచి హైదరాబాదు రావడానికి 12 గంటలు పడుతుంది. ఆ బస్సు చాల అధ్వాన్నంగా ఉంటుంది. సామాన్య ప్రజానీకం ప్రయాణం చేసే బస్సు కన్నా చాల అధ్వాన్నంగా ఉంది. అందుచేత రాజోలు వెళ్ళే బస్సుని, అమలాపురం వెళ్ళే బస్సుని సూపరు డీలక్సు బస్సుగా ఏర్పాటు చేసినట్లయితే ప్రయాణీకుల సౌకర్యం అభివృద్ధి అవుతుంది. అదే విధంగా, ప్రయాణం చేసే ప్రయాణీకులకు టిక్కెట్‌లను సత్వరంగా సప్లయి చేసే కార్యక్రమం కూడా చేయాలి. బస్సు కండక్టర్లకు చిల్లర ఇచ్చే కార్యక్రమం కూడా మనం చేపట్టాలి. కొంతమంది ప్రజలను దోపిడీ చేసే కార్యక్రమం ఉందని మంత్రిగారు గుర్తించి ఈ కార్యక్రమాలను వెంటనే చేపట్టవలసిందిగా కోరుతున్నాను.

1-10 p. m. శ్రీ కె. గోవిందరావు - అధ్యక్షా, నేను నాకు ఉన్న స్వల్ప వ్యవధిలో ఒక ఆర్.టి.సి. గురించి మాత్రమే నేను మాట్లాడదలచుకున్నాను. మాకు ఇచ్చినటువంటి నోటు ప్రకారం 5,904 బస్సులు మనకు ఎ.పి.ఎస్. ఆర్.టి.సి. క్రింద ఉన్నాయని సుమారు 85 కోట్ల రూపాయలు మనం కేపిటల్ ఇన్వెస్టుమెంటు పెట్టామని తెలియజేశారు. అందులో 78-79 సంవత్సరానికి మరిన్ని ఆర్.టి.సి. బస్సులను నడపుతాము. అనేప్పుడు మనకు వస్తున్న ప్రాఫిట్స్ ఎంత అని చూస్తే మైనస్ 3.47 కోట్లు మొత్తం రాష్ట్రంలో అని చెప్పి వ్రాసారు. ఎందుకు ఇట్లా నష్టాలు వస్తున్నాయి? మనం ప్రజలందరు కోరుకున్న ప్రకారం మిగతా జిల్లాలకు మిగిలిపోయిన ప్రాంతాలకు మనం ఎందుకు కొత్త బస్సులను వేయలేకపోతున్నాము? ఇప్పుడు నడుస్తున్న బస్సులను పాతబడిపోయినవాటిని క్రొత్త వాటితో ఎందుకు రిప్లేసు చేయడానికి పూనుకోవడం లేదు అనే సమస్యను మనం జాగ్రత్తగా ఆలోచించవలసిన అవసరం ఉంది. అన్నిటికన్నా ప్రధానమైనది ఏమిటంటే, నష్టం ఎందుకు వస్తోంది అంటే ఆపరేషనల్ లాసెస్ ఎక్కువ అవుతున్నాయి. ఈ ఆపరేషనల్ కాస్టు ఎక్కువ అవడంవల్ల మనకు నష్టము వస్తోందని చెప్పి చెప్పబడుతూ ఉంది. నిజానికి కొన్ని పాత రోడ్డులలోనే ఆర్.టి.సి. బస్సులో అసలు కూర్చోవడం చాల కష్టముగా ఉంది. ఎందువల్ల? ఇవి నాలుగు లక్షల కిలోమీటర్లు వచ్చిన తరువాత కూడా, దానికి మించి నడిచిన తరువాత కూడా ఈ పాత డొక్కులనే నడపడం అనేది జరగడం చాల విచారకరమైన విషయం. ఎందుకు అట్లా జరగాలి, కొత్తవి ఎందుకు వేయడంలేదు అంటే ఫండ్సు లేవు అంటున్నారు కార్పొరేషను వారు. పాత వాటిని నడపడంవల్ల మనకు ఉపయోగము లేదు. దానివల్ల రిపేర్సు కాస్టు పెరుగుతుంది. ఆ సౌకర్యం కలుగుతుంది. దీనిని పబ్లిక్ సెక్టార్‌గా తీసుకుపోవడం వల్లనే, దీనిని అవసరమైన ప్రయారిటీస్ ఇవ్వక పోవడం వల్లనే మనం ఈ చాసిస్ ఇతర స్పేరు పార్టు వగైరా తెచ్చుకోడానికి అవకాశము లేక పోతుంది అని చెప్పి నేను మనవి చేస్తున్నాను. కొత్త వాటిని తీసుకురావాలి కొత్త బస్సులను వేయాలి అంటే కొత్త చాసిస్ కావాలి, కొత్త స్పేరు పార్టు కావాలి. వీటి అన్నిటికి కూడా మనం తెచ్చుకోవడానికి మనకు కావలసిన ప్రయారిటీస్ అసలు ఏమైనా ఉన్నవా? ఆ ప్రయారిటీలు లేవు. ఇది నేషనలైజ్డ్ కన్సర్ను అయినప్పటికి కూడా దీని అవసరమైన ప్రయారిటీస్

లేకపోవడం వల్ల పాత డొక్కులతోనే మనం వ్యవహరించడం అనేటటువంటిది చాలా విచారకరమైన విషయం దీనిని మార్చడానికి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నం చేయవలసిన అవసరమని నేను మనవి చేస్తున్నాను

(Mr Speaker in the Chair)

ఈ నష్టానికి కంట్రిబ్యూట్ చేస్తున్నటువంటి ఇతర ఫ్యాక్టర్స్ ఏమిటి అనేది కూడా జాగ్రత్తగా చూడాలి. ఇది ఎక్కువగా ఈ టాప్ హెవీ ఎడ్మినిస్ట్రేషను ఏమైనాగాని కారణమేమో కొంచెం జాగ్రత్తగా ఆలోచించవలసిన అవసరం ఉంది ఆఫీసర్స్‌ని తగ్గించవలసిన అవసరం ఏమైనా ఉందేమో జాగ్రత్తగా ఆలోచన చేయాలి. విశాఖపట్టణంలో సిటీబస్సులు అన్నీకూడా నేషనలైజు చేశారు. చేసిన తరువాత అక్కడ ఉన్నటువంటి ప్రయివేటు ఆపరేటర్సు రన్ చేస్తున్నటువంటి బస్సులు అన్నికూడా మఫోజిల్‌లోనికి వచ్చేశాయి. ఆర్ టి.ఏ. పర్మిషను తీసుకొని, బహుశః కలెక్టరుగారి పర్మిషను తీసుకొనిగాని మరి ఏమి కుంభకోణము జరిగిందో మాకు తెలియదుగాని అవి టూరిస్టు బస్సులుగా ఇవి అన్నీ కూడా తిరుగుతున్నాయి. ఆ టూరిస్టు బస్సులుగా తిరగడంవల్ల వారు అన్నవరం టు సింహాచలం అనో ఏదో ఒక టూరిస్టు పర్మిట్ పుచ్చుకొంటున్నారు అది అప్పటికప్పుడు ఎక్స్‌టెండు చేసుకుంటున్నారు. ఇట్లా పెట్టడంవల్ల ఏమి జరుగుతున్నది? వారు అన్నవరం టు సింహాచలం పోవడంలేదు అనకాపల్లి టు విశాఖపట్టణం, నర్సీపట్టణం టు విశాఖపట్టణం, చోడవరం టు విశాఖపట్టణం అట్లా వెళ్ళి మొత్తంపైన ఈ ఆర్.టి సి. బస్సులకు వచ్చే ఆదాయం చాల తగ్గిపోతున్నది. మా వూరు అనకాపల్లి కూడలి స్థానం నేను అక్కడ ఉన్న ఆర్ టి.సి. బస్సు స్టాండుకి వెడితే అక్కడ ఒక్క మనిషి కనపడడంలేదు ఎక్కడో దూరప్రాంతానికి వెళ్ళేవాళ్ళు తప్ప విశాఖపట్టణం వెళ్ళే బస్సులకు మనుషులు కనపడడంలేదు. కారణమేమిటంటే మరి ప్రయివేటు ఆపరేటర్సు ఏమి కుంభకోణం జరుపుతున్నారో మాకు తెలియదు, మేము కారణం సరిగా చెప్పలేముగాని మొత్తంపైన వీరు వారు కలిసి ఆర్.టి.సి. రూట్సు మీద ఒక రకమైన ఇన్‌ఫ్రింజిమెంటు చేస్తున్నారు అనేదానిని ఆలోచన చేయాలి అది జరుగకూడదు అని టాక్సేషన్ చాలా హెవీగా ఉంది. ఈమధ్య ఈ ప్రయివేటు వెహికిల్సు అన్నిటికీ కూడా మేము అదనంగా టాక్సేషన్ పెంచుతామని చెప్పి చెప్పడం ఆ తరువాత వారు సమ్మె చేయడం, మళ్ళీ తిరిగి పునరాలోచన చేస్తామని చెప్పడం వగైరాలు అన్నీ జరిగినాయి. కాని ఏమి జరిగినా వారికేమో తగ్గించినట్లుగా కనబడుతుంది గాని ఆర్.టి సి కి మాత్రం ఒక కోటి రూపాయలు అదనంగా పన్ను వేసినట్లుగా కనిపిస్తున్నది. ఇది న్యాయమేనా అని అడుగుతున్నాను. మనకున్న కనసర్న్ ఎంతో కష్టంమీద నడుస్తున్నది. దీనిపైన ఒక కోటి రూపాయల మేరకు పన్నులు వేసే దానిని ఇబ్బందులకు గురుచేయడం అనే పద్ధతి మంచిదేనా అని అడుగుతున్నాను. ఇంతకుముందు ఏదైనా ఎడిషనల్ టాక్సేషన్ వేస్తే గవర్నమెంటు లోన్స్ ఇవ్వడం వగైరాలు చేసేది. ఇప్పుడు ఆ లోన్స్ ఇవ్వడం మానేసి ఆ రకంగా దానిని నష్టపరచడం భావ్యమా? ఇక వర్కర్సు గురించి ఒక మాట నేను చెప్పాలి. ఏ సంస్థ నడవాలి అన్నా కార్మికులు సంతృప్తికరంగా

పని చేయవలసిన అవసరం వుంది. మరి విశాఖపట్టణంలోనే నా దృష్టికి వచ్చిన ఒక విషయాన్ని నేను మనవి చేస్తాను. ఈ మధ్య సిటీబస్సులు నేషనలైజు చేసిన తరువాత అక్కడ వున్నటువంటి బస్సులలో వున్నటువంటి స్టాఫ్‌ని కేజువల్ బేసిస్ పైన చేయిస్తున్నారు. అది ఏమిటి ? ఇంత పెద్ద రోడ్డు రవాణా సంస్థ వుంటే, విశాఖపట్టణం సిటీలో మాత్రం వున్నటువంటి వర్కర్సుని కేజువల్ బేసిస్ పైన పని చేయించి వారికి ఏదో మినిమం వేజస్ ఏక్టు క్రింద రోజుకు 5 రూపాయలు 6 రూపాయలు చొప్పున ఇవ్వడం జరుగుతోందని నేను విన్నాను. ఇది యెందుకు చేస్తున్నారో నాకు అర్థము కావడంలేదు ఇది డిస్‌గ్రేస్ కాదా. రాష్ట్రం మొత్తం మీద లేనటువంటిది, డిస్ట్రిక్టు రూట్సు అన్నిటిలోనూ లేనటువంటి ఒక్క సిటీ బస్సులలో మాత్రం అవి పెట్టి వారికి ఆ అసంతృప్తి కలుగ చేయవలసిన అవసరము ఏమి వుంది కాబట్టి ఈ డిస్‌గ్రేస్‌ఫుల్ ప్రాక్టిస్‌ని మానేయమని వాళ్ళందరినీ కూడా మిగతా వారితో సమానంగా చూడమని నేను కోరుతున్నాను. అలాగనే టైమ్ కీపర్సు సమస్య ఒకటి వుంది విశాఖపట్టణంలో మా కలెక్టరు గారు ఈ ప్రయివేటు ఆపరేటర్సు అందరిచేత బలవంతంగా టైమ్ కీపర్సుని అప్పాయింట్ చేయించారు. ఈనాడు ఆ టైమ్ కీపర్సు అందరూ నేషనలైజు అయిన తరువాత వాళ్ళని తీసుకోడానికి ఎబ్‌జార్బు చేసుకోడానికి కార్పొరేషన్‌ను అంగీకరించడంలేదు ఇది న్యాయమేనా? మన ఆర్ టి సి బస్సులకు మాత్రము టైమ్ కీపర్స్ అవసరంలేదా? ఏ బస్సు అయినా టైమ్‌కు వస్తోందా? రావడంలేదు అందుచేత ఈ టైమ్ కీపర్స్ అనే వారిని ప్రయివేటు బస్సు ఆపరేటర్స్ క్రింద పని చేసిన వారిని అందరిని అనవసరంగా తీసివేయడం అనే పద్ధతి మాత్రం న్యాయం కాదు. వారిని ఎబ్‌జార్బ్ చేయవలసిన అవసరం వుంది ఈ విషయాల పట్ల మంత్రిగారు ప్రత్యేకంగా కార్మికుల పట్ల దయాదాక్షిణ్యాలతో వ్యవహరించి సరి అయిన ఎష్యూరెన్స్ ఇవ్వాలని నేను కోరుతున్నాను. మోటార్స్ వెహికిల్స్ ఏక్టు రూలు 7 క్రింద టికెట్ లెస్ ట్రావెల్ గురించి ఒక చిన్న సమస్య వుంది రైల్వేస్‌లో ఎవరైన టికెట్టు లేకుండా వుంటే అక్కడ టికెట్ కలెక్టరు ఫేర్ వసూలు చేసి ఏదైనా పెనాలిటీ వేయవలసి వుంటే చేస్తారు అదే పద్ధతి ఇక్కడ కూడా చేస్తామని గవర్నమెంటువారు హామీ ఇచ్చారు కాని దానిని అమలు జరపకపోవడం బాగాలేదు. ఆ కమిట్‌మెంట్‌ని హానరు చేసి దానిని అమలు జరపాలని నేను కోరుతున్నాను. అలాగనే రిక్రూట్‌మెంటు విషయంలో కరీంనగరులో ఒక విషయం మా దృష్టికి వచ్చింది అక్కడ వున్నటువంటి వర్కర్సు రిక్రూట్‌మెంట్ విషయంలో కొంచెం అన్యాయాలు జరుగుతున్నాయని, కొంచెం అంధగోడితనం జరుగుతున్నదని, ఆ సూపరింటెండెంటుద్వారానో, ఎవరిద్వారానో మొత్తంపైన లంచాలు పుచ్చుకొని మనుషులను వేస్తున్నారు అనే వదంతి చాల బలంగా వుంది. దయచేసి అటువంటిది జరగకుండా చేయవలసిన అవసరం వుంది. ట్రాన్సుపోర్టుకు సంబంధించినంతవరకు నేను ఒకటే మాట చెబుతున్నాను పర్మిట్సు ఇచ్చేటప్పుడు ప్రభుత్వం కొంత జాగ్రత్తగా ఉండాలి. రూల్సుకు వ్యతిరేకంగా కాకుండా రూల్సుకు అనుగుణ్యంగా వ్యవహరించాలని కోరుతున్నాను మా దృష్టికి గత సంవత్సరం ఒకటి వచ్చింది. కోపరేటివ్ మోటార్ ట్రాన్సుపోర్టు సొసైటీస్ వున్నాయి. వాళ్ళకు అవసరమైనన్ని

పర్మిట్లు రాలేదని వాళ్ళు అంటున్నారు. రూల్సుకు విరుద్ధంగా జరగకుండా చూడవలసిన అవసరం వుంది. వాటి విషయంలో జాగ్రత్త పడాలని కోరుతున్నాను. తడ-ఇచ్ఛాపురం రోడ్డు చాలా ముఖ్యమైంది ప్రభుత్వం హామీ యిచ్చింది చేస్తామని. ప్రభుత్వం చెప్పింది యింతవరకు చేయలేదు అది సముద్ర తీర మొత్తంపైన ఆ చివరినుంచి ఈ చివరివరకు వెళ్ళడాని ఉపయోగ పడుతుంది. దాని నిర్మాణానికి పూనుకోవలసిన అవసరం వుంది అది కాలహరణం లేకుండా చేయాలని కోరుతున్నాను ఆర్. అండ్ బి. లో కూడా పి డబ్ల్యు. డి లో లాగానే కరప్షన్ ఒక అలవాటుగా పరిణమించిందని చెప్పడం సాహసం కాదు ఏదైనా ఒక ఆరోపణ కనీసం పెద్ద పెద్ద ఆఫీసర్లపైన వచ్చినప్పుడు, విజిలెన్సు కమిషన్ దగ్గిర అవి వున్నప్పుడు, ఒక ఆఫీసరు రిటైరు అయిపోయాడు తరువాత మేము ఏమీ చేయలేము అని చేతులు ముడుచుకుని కూర్చొంటున్నాము. సకాలంలో చర్య తీసుకోవడం అవసరం దానిని నానుస్తూ వుంటే మంచిది కాదని, వెంటనే ఎంక్వయిరీ ప్రారంభం చేయించాలని కోరుతున్నాను.

శ్రీ జి రామచంద్ర రాజు (ఉండి) :— అధ్యక్షా, మా ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన రోడ్డు రవాణా డిమాండును బలపరుస్తూ కొన్ని ప్రత్యేకమయిన సూచనలు మా మంత్రులకు చేయబోతున్నాను, డిమాండ్సు ప్రవేశపెట్టినప్పుడు వెనుక 10 సంవత్సరాలు పరిశీలన చేసి వ్రాస్తే యింత విమర్శకు గురయ్యేది కాదేమో. ముఖ్యంగా రోడ్లు వున్నాయి. రోడ్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఎంత డబ్బు వస్తున్నది, ఏ ఏ సంవత్సరాలలో ఎంతెంత డబ్బు వచ్చింది, ఏ ఏ సంవత్సరాలలో ఎంతెంత డబ్బు మురిగిపోయింది, అనే విషయాలను మీరు పరిశీలన చేసుకొని బడ్జెట్ ప్రవేశపెట్టేప్పుడు అవికూడా కొద్దికొద్దిగా ఉదహరించినట్లయితే కొంత విమర్శతగ్గి ప్రశంస కూడా తగ్గేది రాబోయే బడ్జెటులో అలా చేయాలని కోరుతున్నాను. ఈ దేశానికి, రాష్ట్రానికి వచ్చిన ప్రమాదం కాని చెడు పరిస్థితి కానీ ఒకటి వుంది. అధికారంలో వున్నవారు మాత్రం తమ దగ్గరిలో సిమెంటు రోడ్లు వేయించుకోడం, బిల్డింగులు కట్టించుకోడం, గెస్టుహౌసులు కట్టించుకోడం, బస్సు స్టేషన్లకు విపరీతమయిన డబ్బు ఖర్చుపెట్టడం ఇదివరలో జరిగింది. దానిని తిరిగి ఒకసారి విచారణ చేయాలి, మన ప్రభుత్వంలో ఆ చెడు జరగకుండా చూడాలి. కారణం అధికారంలో ఉన్నవారు కట్టుకుంటే పేదవారి వెనుకబడినవారి గతి ఏమి కావాలి? ఏమి కావాలని మీరు ఆలోచన చేస్తున్నారు. అందుచేత పాత పద్ధతులకు స్వస్తిచెప్పి కొత్త పద్ధతులు తీసుకు వస్తామని నమ్మి, పేద ప్రజలు, కూలీవాళ్లు వోట్లు వేశారనే విషయం మరువవద్దని మా మంత్రులకు మనవిచేస్తున్నాను అందుచేత పాత పద్ధతులకు స్వస్తి చెప్పాలి, కొత్త పద్ధతులు అవలంభించాలి. సిమెంట్ రోడ్లు ఆపుచేసి, తాలూకా హెడ్ క్వార్టర్సుకు రావడానికి దారి లేనటువంటి పేదవారికి ముందు రోడ్లు నిర్మించాలని నేను పోయిన బడ్జెటు మీటింగ్‌లో చెప్పాను. ఇవ్వాళ మళ్లీ చెబుతున్నాను. మనకు వోట్లు వేసినవారికి సాంఘిక న్యాయం జరగాలి, శాస్త్రీయమైన న్యాయం జరగాలి. 1-20 p.m.

మీరు కట్టబోయే బిల్డింగుస్సలో ఎయిర్ కండిషన్ పెట్టకూడదు. మీరు ఢిల్లీలో బిల్డింగు కట్టబోతున్నారు అక్కడ కూడా ఎయిర్ కండిషన్ అక్కర లేదు. మన దేశ పరిస్థితికి, మన ప్రజల అవసరాలకు అనుగుణ్యంగా తక్కువ డబ్బుతో నిర్మించండి. బస్సు స్టేషనులు కడుతున్నారు. కొన్ని కోట్లు ఖర్చు పెడుతున్నారు. ఎయిర్ కండిషన్సుతో కడుతున్నారు ఎవరిది ఈ డబ్బు? మీరు పాత పద్ధతులు ఎందుకు అనుసరించాలి? మనకు అనుకూలమైన బడ్జెటు వేయండి. పూర్వకాలంలో ఎన్ని సంవత్సరాలలో డబ్బు మురిగిపోయాయో పరిశీలన చేసి ఒక నివేదిక ఎసెంబ్లీకి ఇవ్వాలని కోరుతున్నాను. ఇన్ని సంవత్సరాలు కుంటుపడిపోవడంవల్లనే ఈ ఆంధ్ర రాష్ట్రం గతి ఒక్కసారి రోడ్లు వేయవలసి వచ్చింది ఒక్కసారి వెనక్కుపోయి చూసుకున్నట్లయితే ఈ దుస్థితికి కారణం ఎవరో తెలుస్తుంది. మాజీ మంత్రులుగా ఉన్న పెద్ద భూస్వాములు, ప్రముఖులు అందరు కూడా దీనికి కారణమే. విపరీతంగా విమర్శిస్తున్నటువంటి మాజీ మంత్రులకు కూడా దీనికి బాధ్యత ఉంది. రోడ్ల విషయంలో అలా పరిశీలన చేయాలని కోరుతున్నాను అందుకే మేము భీమవరంలో కొత్త బ్రిడ్జి అడగలేదు మా ఊళ్ళో పడిపోయిన పాత బ్రిడ్జి ఉంది దానిని లక్షా యాభై వేలతో బాగుచేయండి, కొత్త బ్రిడ్జి మన పరిస్థితినిబట్టి అడగవద్దని, పాత బ్రిడ్జి రిపేరు చేసి ప్రజలకు సౌకర్యం కలుగచేయమని చెప్పాను దానికి వెన్వెంటనే ఏక్షన్ తీసుకొని అటువంటి పాతవి తక్కువ ఖర్చుతో కనీస సౌకర్యం ఇచ్చేవాటిని రిపేరు చేయమని కోరుతున్నాను. సంజీవరెడ్డిగారి ధర్మమా అంటూ బస్సులు జాతీయం చేయబడ్డాయి వారిని ప్రశంసిస్తున్నాను. ఆయన బస్సులు నేషనలైజ్ చేసి నప్పుడు ఎన్నో అభివృద్ధి నిరోధక శక్తులు ఆయనను అడ్డగించాయి. నాకు తెలుసు, అనేక మంది డబ్బులు కూడా కాజేసి ఆ రోజులలో ఆయన దగ్గరకు వెళ్ళి అడ్డుపెట్టారు గెటవుట్ అన్నారు ఆయన ఆ మహానుభావుణ్ణి అభినందిస్తున్నాను. దానికి వారసులుగా వచ్చిన మీరు న్యాయం చేయండి. ఆయన పేదవారి కోసం చిన్న రైతుల కోసం చేశారు. అయితే పోయిన సంవత్సరం మీరు చెప్పిన కార్యక్రమాలకు మిమ్మల్ని అభినందిస్తున్నాను. చాలా చిన్న గ్రామాలకు కూడా బస్సులు వెళ్ళి కొన్ని బస్సులకు నేను ప్రారంభోత్సవం చేసే పరిస్థితి కల్పించిన ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను అలాగే ఇంకా కుగ్రామాలకు కూడా బస్సులు ఇవ్వండి. బస్సులు బాగుచేయండి. అయితే ఒక విచారం వ్యక్తం చేస్తున్నాను. ఈ బస్సులు మావి, మన డ్రయివర్లు, కండక్టర్లు అందరూ కూడా ఈ బస్సులు మావి అని ఫీల్ అయ్యేట్లు ఒక నూతన పరిస్థితి ఈ ఆర్.టి.సి. కల్పించాలి. మీ బస్సులు బాగుపడతాయి అప్పుడే. లాభాలు వస్తాయి. దానికి విధానం రూపొందించాలి. అందులో మా సహకారం తీసుకోండి. అన్ని పార్టీల సహకారం తీసుకొని ఈ బస్సులు మావి, ఇవి చెడిపోకూడదు. బాగుచేయాలి, అనే జిజ్ఞాస క్రియేట్ చేసే ఒక పద్ధతి అందులో ప్రవేశపెట్టుమని మంత్రులను కోరుతున్నాను. బుట్ట తట్ట నెత్తిన పెట్టుకొనిపోయే కూలీవాళ్ళ నుంచి కూడా బస్సులలో వారి సామానుకు కూలీ వసూలు చేస్తున్నారు. ఇది అన్యాయం. ఆ పేదవారు కూలీ ఎక్కడ నుండి కట్టగలుగుతారు. కనుక వారి నుండి ఈ విధంగా కూలీ వసూలు చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్.వి. వెంకటేశ్వరచౌదరి — అధ్యక్షా, ఆర్థిక క్లిష్టత కారణంగా రాష్ట్ర ప్రభుత్వం 1979-80 లో రూ 18.94 కోట్లకు మించి రోడ్ల కోసం కేటాయించజాలలేక పోయిందని తెలియజేశారు. ఇది చాలా దారుణమయిన విషయమని మనవి చేస్తున్నాను. వర్క్సు కూడా డిటెయిల్డుగా చూస్తే చాలా వరకు పాత వర్క్సే. 1977 కి ముందు సాంక్షన్ చేసినవే 1978 లో సాంక్షను చేసినవి 3, 4 వర్క్సు తప్ప అన్నీ పాత వర్క్సు వున్నాయి. పాత వర్క్సు మేము చేస్తున్నవని చెప్పుకోవలసిన అవసరం ప్రభుత్వానికి ఎంతమాత్రం లేదని మనవిచేస్తున్నాను. ఏదో సామెత చెప్పినట్లు మా తాతలు నేతులు తాగేరు, మా మూతులు వాసన చూడండన్నట్లు అన్నీ పాత పనులే. ఏ 3, 4 మాత్రమే కొత్తగా వున్నాయి. మా చిత్తూరు జిల్లా తీసుకుంటే కొత్త పని ఒకటీ లేదు. మూడు నాలుగు సంవత్సరాలుగా బడ్జెట్‌లో వస్తున్నవాటిని చూచుకొని సంతోష పడుతున్నాము. అవి కూడా రెండు, మూడు వర్క్సు మాత్రమే. చిత్తూరులో రైల్వే ఓవర్ బ్రిడ్జి, కుప్పంలో రైల్వే అండర్ బ్రిడ్జి మేమే కంప్లీటు చేశామంటున్నారు. నాకు తెలిసినంతవరకు అవి కంప్లీటయి మూడు సంవత్సరాలు అయింది. యిప్పుడు వాటి గురించి కొత్తగా చెప్పుకోవలసిన అవసరం ఏమి వచ్చిందో నాకు అర్థం కావడంలేదు. పోయిన సంవత్సరం ఏ ఏ పనులు టేకప్ చేశామో వాటిని పూర్తి చేయడానికి ఆలోచించవలసిన అవసరం యెంతయినా వుంది. అదే విధంగా స్థానిక సంస్థల నుంచి చాలా వరకు రోడ్లు తీసుకున్నారు వాటి మీద మెటల్ వేయలేదు సరికదా కనీసం మట్టి కూడా వేయలేదు. ఆర్.టి.సి. బస్సులు ఎట్లా పోతాయి. చిత్తూరు-పెనుమర్రి రోడ్డు మీద ప్రతిరోజూ ఒక ఆర్.టి.సి. బస్సయినా బ్రేక్ డౌన్ అవుతుంది. ఆ రోడ్డు ఆర్. అండ్ బి తీసుకొని రెండు సంవత్సరములు దాటినా యింతవరకు మట్టి కూడా వేయలేదు. అటువంటి దారుణమయిన పరిస్థితి ఈనాడు స్థానిక సంస్థల నుంచి తీసుకున్న రోడ్లకు వుంది. అధ్యక్షా, మీరు కూడా గమనించే వుంటారు. రోడ్ల పైన పెద్ద పెద్ద గోడలు కట్టి "రహదారులు నాగరికతను సూచించును" అని చాలా బాగా వ్రాశారు. మరి మన రహదారులు యెటువంటి నాగరికతను సూచిస్తున్నాయో మనము ఆలోచించవలసిన అవసరం వుంది. రోడ్డు ప్రక్కన అటూ యిటూ బస్సులు తప్పుకోవాలంటే ఒక అడుగులోతు దిగిపోయె పరిస్థితి చిత్తూరు తిరుపతి రోడ్డులో వుంది. ఆ రోడ్డు మీద బెంగుళూరు నుంచి వచ్చే పోయె ట్రాఫిక్ ఎంతయినా వుంటుంది. ఆర్.టి.సి. బస్సులు కాని ప్రైవేటు బస్సులు కాని పడిపోయె పరిస్థితి వుంది. రోడ్లు ఈ విధంగా ఉన్నప్పుడు ఈ బోర్డులు చూసి మనలను మనము కించపరచుకోవడమే అవుతుందే తప్ప యిది గర్వించదగిన విషయం కాదని నేను మనవి చేస్తున్నాను. మద్రాసు—బెంగుళూర్ నేషనల్ హైవేలో చిత్తూరు వుంది. ఈ నేషనల్ హైవే మీద చిత్తూరు దాటిన తరువాత ఇరువరం వంతెన ఒకటి వస్తుంది. ఇది బ్రిటిష్ కాలములో కట్టినది. ఆ తరువాత లక్ష్మయ్య కండ్రిగ గ్రామం ఉంది. బెంగుళూరు పోతే దారిలో మాదిగవానితోపు చిత్తూరు నుంచి 10 మైళ్ళు ఉంటుంది. ఇక్కడ ఒక టర్నింగు ఉంది. ప్రతి నెలలో ఒక ఆక్సిడెంటు ఈ రోడ్డుమీద జరుగుతూ ఉంది. అది జరగని నెల లేదు. వారానికి కూడా ఒక ఆక్సిడెంటు జరుగుతూ ఉంది. అటు

1-30 p.m.

వంటివి జరక్కుండా ఇక్కడ రోడ్డుమీద - ఈ నేషనల్ హైవే ఇంప్రూవ్ చేయాలని కోరుతున్నాను. నేషనల్ హైవే మీద బోర్డ్ సైన్స్ లేవు. ఎప్పుడో పూర్వ కాలములో టర్నింగు ఉందని, డబల్ కార్నర్ టర్నింగని, వేరో రోడ్డని సైన్స్ ఉండేవి. ఇప్పుడు అటువంటివి లేవు. కన్ను మూసుకొని పోవలసిన అవసరం ఉంది. డ్రైవర్ కు ముందుగా తెలుసుకొనే అవకాశం లేకుండా పోయింది. రోడ్ సైన్స్ పెట్టించాలని మనవి చేస్తున్నాను.

ఆర్.టి.సి. విషయంలో ఆ పార్టీవారు ఈ పార్టీవారు అందరూ కూడా అది ఎలా నడుస్తోంది, ప్రజలకు ఎంత బాగా ఉపయోగపడుతోంది అన్నది కూలంకషంగా చర్చించారు. ఆర్ టి సి. వారి మాట "ప్రజాసేవే మా కర్తవ్యం" అని మరి వారు ఎటువంటి ప్రజాసేవ చేస్తున్నారో అన్నది మాత్రం అర్థం కావడం లేదు. ప్రజలను ఇబ్బంది పెట్టే పరిస్థితి మాత్రమే కల్పిస్తున్నారు. చిత్తూరు నుంచి హైదరాబాదుకు నేరుగా ఒక బస్ వస్తుంది. దానిని ఇప్పుడు ఎందువల్లనో రాయచోటి వచ్చిన తరువాత ఒక 15 మైళ్ళు మట్టిరోడ్డుమీద లక్కిరెడ్డిపల్లి పోయిన తరువాత హైదరాబాదుకు వస్తుంది. ఇలా వెళ్ళడంవల్ల చిత్తూరు నుంచి నేరుగా హైదరాబాదుకు వచ్చే ప్రయాణీకులకు ఎంతో ఇబ్బంది కలుగతోంది. అంతే కాకుండా అదనముగా ఛార్జెస్ కూడా ఎక్కువగా వసూలు చేస్తున్నారు. ఇదేనా ప్రజాసేవ అని ప్రశ్నిస్తున్నాను. ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్సుకు డీలెక్స్ బస్సులు ఉన్నాయి. అదేమి పాపమో మా చిత్తూరుకు పూర్వం ఉన్న ఒక్క డీలెక్స్ బస్సులేదు. హైదరాబాదునుండి చిత్తూరుకు డీలక్స్ బస్ కలుగజేయాలని కోరుతున్నాను. ఇక ఆర్ టి.సి బస్స్టాండ్స్ ఇక్కడ చూస్తున్నాము. జడ్చర్ల కొత్తపేట బస్ స్టాండ్స్ చూస్తూ ఉంటే చాలా బాగున్నాయి. మా చిత్తూరు జిల్లా హెడ్ క్వార్టర్స్ అయినా అక్కడ ఆర్. టి. సి. బస్ స్టాండు కట్టడానికి పరిస్థితులు కల్పించలేదు. ఆ విధంగా ఉండడంవల్ల జిల్లా హెడ్ క్వార్టర్స్ పోయే వారికి చాలా కష్టమని మనవి చేస్తున్నాను. ఈ మధ్యనే కొత్తగా బస్ రూట్సు ఇస్తున్నామని చెప్పారు. ప్రైవేటు రూట్సు నోటిఫై చేసేటప్పుడు అప్లికేషన్ ఒక్కంటికి రూట్సులీజ్ కి ఇచ్చేందుకు ప్రైవేటువా నుంచి పదిరూపాయలు వసూలు చేశారు. ఏవో కొద్ది తప్ప రూట్సు వారికి లేకుండా చేశారు. తీసుకున్న డబ్బు కూడా వారికివరికి వాపసు చేయలేదు. ఇదే ఎవరైనా ప్రైవేటు వ్యక్తులు చేస్తే 420 కేసులు బుక్ చేసేవారు, మరి ప్రభుత్వమే చేసేటప్పుడు-వారికి డబ్బు వాపసు చేయలేదు. ఆ మొత్తం కొద్దిగానేఅయినా వాపసు చేయకుండా ఉండడం న్యాయం కాదని మనవి చేస్తున్నాను. చిత్తూరుజిల్లాలో ఆర్ టి.సి. నేషనలైజు చేసిన తర్వాత కొత్త రూట్లు వేయకపోయినా ఉన్న రూట్లలో బస్సులు తగ్గిపోయాయి. అదే విధంగా ఆర్. టి. సి. వారు 8 కిలో మీటర్లు పైగా ఉన్న రూట్లు ప్రైవేటు వారికి ఇవ్వకూడదని అంటున్నారు. ఉన్న ఆర్. టి సి. బస్సులు తగ్గిపోతున్నాయి. చిత్తూరు జిల్లాలో నేషనలైజు చేసినప్పుడు ఉన్నన్ని బస్సులు ఈ వేళ ఉన్నాయా అన్నది తెలుసుకోమని మంత్రిగారికి తమ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ సి వి. శేషారెడ్డి :— అధ్యక్షా, రోడ్లు మరియు భవనాలు, ఓడ రేవుల, ట్రాన్స్‌పోర్టు మంత్రులు ప్రతిపాదించిన బడ్జెట్‌లను బలపరుస్తూ కొన్ని సూచనలు మాత్రము చేస్తున్నాను. బస్సుల జాతీయం అని చెప్పి ఒక పిచ్చితో జాతీయం చేయడం జరుగుతోంది కాని ఎన్ని బస్సులు ఉన్నాయి, ఎన్ని రూట్లు ఉన్నాయి బస్సులు సరిపోతాయా అన్నది చూసి రూట్లు ఓపెన్ చేయడం జరగడం లేదు నెల్లూరు జిల్లాకు సంబంధించినంతవరకు బస్సులు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడతున్నారు నేషనలైజు చేసేటప్పుడు ఒక ప్రోగ్రాముగా నిధులు వీలైనంత కేటాయించి ఆ నిధులను పెంచుకుంటూ చేయాలని కోరుతున్నాను. రోడ్డు రవాణా సంస్థ కేవలం లాభ నష్టాలు చూసుకోకుండా, బేరీజు చేసుకుంటూ పోకూడదని మనవి చేస్తున్నాను హైదరాబాదు నుంచి నెల్లూరుకు ఇదివరకు రెండు బస్సులు ఉండేవి ఇప్పుడు ఒక్క బస్ చేశారు. దీనివల్ల ప్రయాణీకులకు చాలా ఇబ్బందిగా ఉంటోంది. ఎక్కువ చేయాలని మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

ఆర్ అండ్ బి కి సంబంధించినంతవరకు నా నియోజకవర్గములో రెండు రోడ్లు ఉన్నాయి, అవి వెంకటాచలం—మోతుకూరు, అదే విధంగా నెల్లూరు—కుడితిపాలెం వయా మైపాడు. రెండు సంవత్సరముల క్రిందట ఆర్ అండ్ బి తీసుకోవడం జరిగి ది నానా కాలములో బస్సులు నడవకుండా ఈ రోడ్డు మరమ్మత్తులలో ఉన్నవని మనవి చేస్తున్నాను. ఈ రెండు రోడ్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోమని ఆర్ అండ్ బి మంత్రిగారికి మనవి చేస్తున్నాను. విలాసవంతమైన భవనాలకు, గెస్టు హౌస్‌లకు ప్రభుత్వం డబ్బు వెచ్చించకుండా ఇటువంటి రోడ్లు బాగు చేసి ప్రజలకు సౌకర్యం కలుగచేయడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను మనకు సుమారు వెయ్యి కిలో మీటర్ల సముద్ర తీర ప్రాంతము ఉన్నది. ఈ తీర ప్రాంతములో బెస్తవారు, ఉప్పు పరిశ్రమలో జీవించే వారు, కార్మికులు ఉన్నారు. అక్కడ ఉత్పత్తి అయ్యేవి తీసుకు పోవడానికి వీలుగా తడ నుంచి ఇచ్ఛాపురం వరకు రోడ్డు నిర్మించిన రోజున అక్కడి వారికి అన్ని విధాల సౌకర్యాలు ఏర్పడుతాయి. ఆ రోడ్డు నిర్మాణం త్వరగా చేయాలని కోరుతున్నాను.

న్యాయశాఖ మంత్రిగారు ప్రతిపాదించిన ప్రతిపాదనలో ఓడ కృష్ణపట్నం ఓడ రేవు అభివృద్ధికి గత 10 సంవత్సరాలుగా ఖర్చు పెట్టిన మొత్తం రూ 6 లక్షలు మాత్రమే. 10 సంవత్సరాలుగా రూ 6 లక్షలు ఖర్చు పెట్టి మా నెల్లూరు జిల్లాను ఒక విధంగా చిన్న చూపు చూస్తున్నారు. అటు రాయలసీమ, ఇటు నెల్లూరు జిల్లాకు కృష్ణపట్నం ఓడ రేవు ఎంతయినా ముఖ్యం. ప్రకృతి సౌందర్యముతో ఉండి ఎంతో ప్రశాంతముగా ఉన్న ఈ ఓడ రేవుకు ఎక్కువ నిధులు కేటాయించవలసినదిగా మంత్రిగారికి మీ ద్వారా మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను

శ్రీ పి సన్యాసినాయుడు (ఎలమంచిలి) :—అధ్యక్షా, ట్రాన్స్‌పోర్ట్ శాఖా మంత్రులు నానా శాఖామంత్రులు ప్రవేశ డిమాండ్స్ ప్రజలకు అంత ఉపయోగ కరంగా లేవని తమద్వారా తెలియజేసుకుంటున్నాను. ఈ పోర్ట్ల విషయంలో 1-40 p. m.

విశాఖపట్టణం భీముని పట్టణం ట్విన్ సిటీస్‌లాగా దగ్గరగా ఉన్నాయి. భీముని పట్టణం పోర్ట్‌ను ఏవిధమైన అభివృద్ధి తలపెట్టలేదు అందుకు తీవ్రమైన అసంతృప్తిని తెలియజేస్తున్నాను రవాణా శాఖామాత్యులు గత సంవత్సరం జూన్ నెలలో ఒక representation యిచ్చాను. సైకారావుపేట, రాయవరం ధర్మవరంరోడ్, Zeepway Road నుంచి రామ్‌బిక్, కంకడ మీదుగా మత్తూరు Zeepway Road ఈ మూడు రోడ్స్ తీసుకోమని చెప్పాను. ఇంతవరకు ఏ కార్యక్రమం జరగలేదు. ఎలమంచిలిలో ఉన్న జూనియర్ కళాశాల భవనం చాల పురాతనమైనది దాని మరమ్మతుల టేకప్ చేయవలసి చెప్పాము. ఇంతవరకు ఏ కార్యక్రమం జరగలేదు. అది వెంటనే చేయించమని కోరుతున్నాను. ఎలమంచిలి నుంచి విశాఖపట్టణం వెళ్ళేందుకు మూడు గంటలు ప్రయాణం అవుతున్నది. అనకాపల్లి ఊరి మధ్యలో ఉన్న రోడ్డు యిరుకుగా వున్నది. తప్పుకోడానికి అవకాశం లేదు. వర్షకం విపరీతంగా వున్నది. దానికి బైపాస్ రోడ్ వేయడానికి ఎన్నో ప్రపోజల్స్ పెట్టి యింతవరకు ఏమి చేయలేరు కాబట్టి వెంటనే టేకప్ చేయమని కోరుతున్నాను. భవన నిర్మాణాలకు సంబంధించి యిప్పుడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాల నిర్మాణం టేకప్ చేశాము అన్నారు రాలూకా హాస్పటల్ భవనాలు మరమ్మతు లేదు. ఎలమంచిలి హాస్పటల్‌లో లేడీ డాక్టర్‌ను వేయిలేదుగాని వేస్తే కూర్చో డానికి జాగా లేదు. Patients క్యూలో నిలబడవలసిందే. రిప్రిజంటేషన్ యివ్వడం జరుగుతూఉన్నదిగాని ఏమీచేయడంలేదు పాతవి చిన్నచిన్న మరమ్మతులు చేసి తరువాత పక్కా భవనాలు టేకప్ చేయాలని కోరుతున్నాను. రోడ్ ట్రాన్స్ పోర్ట్ జాతీయం చేసినటువంటివి ప్రజలకు చాల బాధాకరంగా వున్నదని మనవి చేస్తున్నాను. ఒక్కడకు వెళ్ళేదానికి బస్ లేదు. విశాఖపట్టణంలో అన్ని ఎక్స్ ప్రెస్ బస్సులు ఒకే గంటలో వెళ్ళిపోతాయి. ఆ ఒక్క గంటలో ఒక బస్ నిండు తున్నది. మిగతా బస్‌లు అన్నీ ఖాళీగా వెళుతున్నాయి. టైమింగ్స్ ఏర్పాటు చేయడం లేదు. గంట, అరగంట యింటర్‌వెల్‌లో బస్ వెళ్ళే ఏర్పాటు చేయండి. 100, 150 మైళ్ళు దూరం వెళ్ళేవన్నీ ఒక్కసారే బయలుదేరి భయం లేకుండా వెళ్ళిపోతాయి. ఎలమంచిలి నుంచి విశాఖపట్టణం 9 గంటల నుంచి 8 గంటల వరకు బస్ లేదు. బస్‌ల కొరత లేదు అంటారు. తూర్పు గోదావరి జిల్లాలో దండిగా ఉన్నాయి అంటున్నారు. విశాఖపట్టణం జిల్లాలో దండిగా లేవు. దానికి కారణ ఏమిటో అర్థం కావడం లేదు రవాణా శాఖా మాత్యులు హెచ్చు బస్సులు పంపించమని, విశాఖపట్టణం జిల్లాలో రవాణా సౌకర్యాలు బాగా ఏర్పాటు చేయమని కోరుతున్నాను

శ్రీ వి రంగారావు:—ఇప్పుడు చాలా మంది సభ్యులు రోడ్ రవాణా సంస్థ మీద, కొద్ది మంది ఓడరేవుల మీద మాట్లాడాలు. ఒక మాట చెప్పదలచు కున్నాను. స్వాతంత్ర్యం సంపాదించుకొని 30 సంవత్సరాలు అయింది దురదృష్టం ఏమంటే— ఈ 30 సంవత్సరాలలో నిర్మాణయుతంగా నడిపే రాజ్యాన్ని స్థాపించు కోలేకపోయాము అది చాల దురదృష్టకరమైన విషయం మనం క్రొత్తగా విధానాన్ని రూపొందించుకోలేక పోవడమే ఈ లోపానికి కారణం అని ఒక సారి తమ దృష్టికి తీసుకువస్తున్నాను. తూర్పు ప్రాంతంలో 1000 కిలోమీటర్ల

కోస్తా ప్రాంతం వున్నది. దీనిలో 8 ఓడరేవులు ఉన్నాయి. దీనిలో పెద్దది విశాఖపట్టణం. మూడు మధ్య తరహా రేవులు ఉన్నాయి. కాకినాడ, మచిలీపట్టణం. కృష్ణపట్టణం నాలుగు చిన్న ఓడరేవులు ఉన్నాయి. వీటికి జరిగిన న్యాయం ఏమిటి? ఎంత డబ్బు కేటాయించారు? దేశం యొక్క సంపదను పెంచుకోవాలంటే మన ఆలోచన ఏ విధంగా ఉండాలి? అది మనం చూడాలి. మచిలీపట్టణం చేశారా? కృష్ణ పట్టణం చేశారా, కాకినాడ చేశారా, అనేది కాదు నా అభిప్రాయం దేశంలో 1000 మైళ్ల తూర్పు కోస్తా ప్రదేశం ఆంధ్ర దేశంలో ఉంటే ఆ ప్రదేశానికి కావలసిన సౌకర్యం, రవాణా ద్వారాగాని, లేక ఆర్థిక వనరుల పరిమితి చేసుకొని ఆలోచనా శక్తి ఏ విధంగా నడుస్తున్నదో తమరు ఆలోచన చేయండి కొన్ని విషయాలు చెవుతాను. మచిలీపట్టణం మధ్య తరహా రేవు. ప్లాన్‌లో 1971 లో 1,84,07,0,0 రూపాయలు శాంక్షన్ చేశారు. ఈ 8 సంవత్సరాలలో 36 లక్షల రూపాయలు ఖర్చు పెట్టారు 1971లో ఒక కోటి 84 లక్షల రూపాయలు శాంక్షన్ చేస్తే 8 సంవత్సరాలలో ఖర్చు పెట్టినది 36 లక్షల రూపాయలు. ఇట్లా వున్నది మన ప్లాన్, మన ఆలోచనా శక్తి. మన యొక్క నిర్మాణయుతమైన కార్యక్రమం ఈ విధంగా నడుస్తున్నది మన ఆర్థిక స్థోమతను పెంచకొనే కార్యక్రమాలు మొదలు తీసుకొని, ఒక్ట్ప్లేస్‌లో ముందుకు తీసుకుపోవడానికి తగిన కార్యక్రమాలు తయారు చేసుకోవాలి ఖర్చు పెట్టిన డబ్బు వృథా కాకుండా చూసుకోవాలి 5 లక్షలు ఖర్చు పెట్టి తిరి ఖర్చు పెట్టకపోయేటప్పటికి ఖర్చు పెట్టి 5 లక్షల రూపాయల పని చేతికిరాదు. ఈ 5 లక్షల రూపాయలు సముద్రములో కలిసి పోయినట్లు అవుతుంది. ఆ విధంగా 40 లక్షల రూపాయలు సముద్రములో కలిపేశారు ఈ గవర్నమెంట్ వచ్చిన తరువాత న్యాయశాఖామాత్యులు నాదెళ్ళ భాస్కరరావుగారు ఈ శాఖను చేపట్టిన తరువాత మాకు కొంత మంచి జరిగింది. అందుకు వారికి ప్రత్యేకంగా అభివందనలు చెవుతున్నాను 22 లక్షల 50 వేల రూపాయలు కేటాయించారు. ఈ సంవత్సరం. కాని ఈ 22 లక్షల 50 వేల రూపాయలు చాలదని మనవి చేస్తున్నాను ఇక్కడ 80 లక్షల రూపాయల కాంట్రాక్టు యిచ్చారు. మీరు బడ్జెట్‌లో యిచ్చినది 22 లక్షల రూపాయలు మాత్రమే. ఆ పని చేస్తూ చేస్తూ సగంలో ఆపివేయాలనో, పూర్తి చేసుకోవాలో నాకు అర్థం కాలేదు అందువల్ల గవర్నమెంట్ వారు దాని పూర్వ చరిత్రను కూడ చూసుకొని కేటాయింపులు పెడితే బాగా ఉంటుందని మనవి చేస్తున్నాను. 1978 లో 5 లక్షలు ఖర్చు పెట్టారు అని చెప్పాను తరువాత ఈ విధంగా జరిగింది. ఇంకో విషయం మనవి చేస్తాను బందరు ఓడరేవు సంవత్సరం క్రితం రిఓపెనింగ్ జరిగింది. ఇప్పటికి 10 నెలలు. ఈ 10 నెలలలో 30 వేల టన్నులు ఆ రేవులో దిగుమతి చేశారు ఒకప్పుడు అది జాతీయ పోర్ట్ ఆల్ యిండియాలో ప్రసిద్ధి చెందిన పోర్టు. అక్కడ అన్ని రంగాలలో నిపుణత చెందిన కార్మికులు ఉన్నారు. ఈ మధ్య ఒక స్టీమరు గడ్డకట్టుకు పోయిన ఎరువులు తీసుకువచ్చి నప్పుడు విశాఖపట్టణం పెద్ద రేవులో దించుకోమని చెప్పారు. అది మా ఓడరేవుకు వచ్చింది. ఇక్కడ పని జరుగుతున్నది. అటువంటి పెద్ద రేవు మా వల్ల కాదని చెప్పినది మా కార్మికులు ఛాలెంజ్‌గా తీసుకొని దింపుతున్నారు అంత నిపుణత కలిగిన, శక్తి కలిగిన కార్మికవర్గం మా రేవులో వున్నదనేది గమనించాలి.

అటువంటి స్టీమర్ను, వేల టన్నుల ఎరువును యితర దేశానికి తిరిగి పంపకుండా వీళ్ళు దిగుమతి చేస్తున్నారని గమనించాలి. అది అట్లా ఉండగా యింకో స్టీమరు వచ్చినది ఎటువంటి కష్టాలు వచ్చినప్పటికి, నిపుణతతో వాటిని ఎదుర్కొనగలిగిన శక్తి మా కార్మికులకు వున్నదని నేను మనవిజేస్తున్నాను

1-50 p.m. అధ్యక్షా, అదే విధంగా, ఇప్పుడు మా ఓడరేవుకి చాలామంది వర్తకులు ఎగుమతులు-కాకినాడ, విశాఖపట్నం కి పంపించాలంటే చాలా దూరంగావున్నదని, మచిలీపట్నం ద్వారా పంపిస్తామని చెబుతున్నారు. కొద్ది సౌకర్యాలు చేస్తే-తక్కువ మొత్తంతో ఎక్కువ ఆదాయం వచ్చే సౌకర్యం మా మచిలీపట్నం పోర్టుకు వున్నదని మనవిజేస్తున్నాను 20 లక్షల రూ॥లు ఖర్చుపెట్టి అక్కడ ఒక గోడౌన్ గనుక నిర్మించినట్లయితే, 10 లక్షల రూ.లు ఖర్చుపెట్టి రోడ్లు గనక మరమ్మతు చేసినట్లయితే ఈ ప్రధానమైన సరుకు అంతా - కడప, కర్నూలు ప్రాంతాలనుంచి కూడా యిటువంటి సరకు యావత్తూ, ఎగువతి సామానంతా, మా మచిలీపట్నం రేవు నుంచి వెళ్ళడానికి ఎంతో వుపయోగంగా వుంటుంది. దీనివలన వర్తకులకు, రైతులకు చాలా మేలు, లాభం కలుగుతుందని తమ ద్వారా నేను హృదయపూర్వకంగా ప్రభుత్వానికి మనవిజేస్తున్నాను. దీనిని తమరు దృష్టిలోకి తీసుకోవాలని కూడా నేను మనవిజేస్తున్నాను.

అదేవిధంగా, అక్కడ వాటర్ సప్లయ్ కూడా అవసరముంది. ఎక్కడనో విశాఖపట్నం నుంచి వాటర్ తెచ్చుకోవలసి వస్తున్నది, యీ పోర్టులో వున్న స్టీమర్సుకు. మంచినీళ్ళ సౌకర్యం కూడా కలుగజేయాలి. నీళ్ళు మా వద్ద వున్నాయి, లైన్సు మేము వెయ్యగలం, మునిసిపాలిటీతో యీ పని మేము చెయ్యగలం పది లక్షల రూ॥లు ఖర్చుపెట్టి అక్కడొక టాంకు ఏర్పాటు చేయమని నేను మనవిజేస్తున్నాను. ఇది కూడా దృష్టిలో వుంచుకోవలసిందిగా మినిస్టర్ గారిని నేను వేడుకుంటున్నాను . ఈ సందర్భంలోనే మరో చిన్న విషయం కూడా వుంది దీనికి ఆర్ అండ్ బి వారికి కూడా సంబంధం వున్నది, కాబట్టి మాణిక్యరావు గారిని కూడా వినవలసిందిగా నేను కోరుతున్నాను నర్సాపూర్ (వెస్టు గోదావరి) నుంచి గుంటూరు పోవాలంటే యినాడు ముక్కు ఎక్కడ వుంది అంటే చుట్టు తిప్పి చూపి చవలసివస్తున్నది. అందుచేత నేను మనవిజేసేదేమంటే-అవనిగడ్డ వద్ద ఒక రేవు వుంది ఆ రేవును గనుక వంతెన కడితే చాలా తక్కువ మార్గంలో ప్రయాణం చేయడానికి వీలవుతుంది. వెస్ట్ గోదావరి, కృష్ణా యీ రెండు జిల్లాలవారు ఏరు దాటి గుంటూరుకుగాని, రేపల్లెకుగాని, తెనాలికిగాని వెళ్ళడానికి చక్కని మార్గం ఏర్పడుతుంది. అది కూడా తమరు దృష్టిలోకి తీసుకోవాలని నేను మనవి చేస్తున్నాను ఈ రేవుకు సంబంధించి, సపోర్టింగుగా మరొక విషయం కూడా మనవి చేస్తున్నాను గుంటూరు నుంచి గుంతకల్లు లైను మీటర్ గేజ్గా వుంది. అది బ్రాడ్ గేజ్ చేస్తే- అక్కడనుంచి సరుకులు డైరెక్టుగా మచిలీపట్నం రేవుకు రావడానికి సౌకర్యంగా వుంటుంది. రైతులందరికి కూడా చాలా లాభసాటిగా ఉంటుంది. సెంట్రల్ గవర్నమెంటువారు మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు వత్తిడి తీసుకువచ్చి యీ మార్పు చేయడానికి ప్రయత్నించాలని నేను మనవిజేస్తున్నాను.

పోతే మన ఆర్. టి. సి. గురించి నేను మాట్లాడనక్కరలేదనుకుంటాను చాలా ఎక్కువమంది మాట్లాడారు వారు చెప్పిన విషయాలను మన ఆర్.టి సి మంత్రిగారు దృష్టిలోకి తీసుకుంటే చాలునేమోనని నేననుకుంటున్నాను. అందు వలన ఎక్కువ టైము తీసుకోదలచుకోలేదు కాని చాలా దురదృష్టకరమైన సంఘటనలు ఉన్నాయి. తిరిగి నేను ఏకరువు పెట్టడం అంత మంచిది కాదేమోనను కుంటున్నాను. ప్రయాణం చేస్తున్నప్పుడు మనం కళ్ళారా చూచేవి, అనుభవించేవి బాధలు చాలా వున్నాయి, వాటిని దృష్టిలోకి తీసుకుని సరిజేయడానికి ప్రయత్నించాలని నేను మనవిజేస్తున్నాను.

ఇకపోతే ఆర్ అండ్ బి వారికి చెప్పవలసిన విషయాలు కొన్ని ఉన్నాయి. ఎంతమంది చెప్పినప్పటికి నేను కూడ చెప్పవలసివున్నది. ఎందుకంటే-ఉప్పెన వచ్చి అప్పుడే 17 నెలలు అయింది. 17 నెలల క్రిందట కొట్టుకుపోయిన వంతెనలకు సంబంధించి ఈ రోజుకు కూడా ఎస్టిమేషన్స్ రాలేదు. ఇప్పుడు యీ ప్రణాళికలో చేర్చారు. చాలా సంతోషం; అందుకు వారికి ధన్యవాదాలు తెలుపుకున్నాను. అయితే దురదృష్టకరమైన విషయం- 17 నెలలయినా మన ఇంజినీర్లు ఏమిటి చేస్తున్నారు ? వారి చేతులలోనే యీ దేశం బాగుపడాలి, ఏరోజుకు అయినప్పటికీ. కొట్టుకుపోయిన ఆ వంతెనలు కట్టడానికి యీరోజువరకూ వారు ఎస్టిమేట్సు పంపించలేదు కొట్టుకుపోయిన వంతెనలు కట్టడానికి మీరు సిద్ధంగా వున్నా, మీ అధికారుల నుండి మీకు ఎస్టిమేట్సు రాలేదు ఇయర్ మార్క్ చేశారు మీరు. ఇయర్ మార్క్ చేసినందుకు, ప్రణాళికలో చేర్చినందుకు నేను హృదయపూర్వకంగా ధన్యవాదాలు అర్పిస్తున్నాను. అయితే డిపార్టుమెంట్సు యొక్క పరిస్థితి ఏమిటి ? 17 నెలలు అయినప్పటికి మీరు ఒక్క వంతెనలకి సంబంధించి ఎస్టిమేట్సు తెప్పించలేకపోతే మీ చేతుల్లో వారున్నారా ? వారి చేతుల్లో మీరున్నారా ? ఒక్కసారి ఆలోచించుకోండి ఇది మంచిది కాదు. దేశానికి క్షేమం కాదు. దేశానికి క్షేమం కావాలనుకొంటే నిర్మాణాత్మకంగా పనులు జరగాలి. 17 నెలలు గడిచిన అవసరమైన వంతెనలకు ఎస్టిమేట్సు రాలేదు. ఇది మన స్టేట్‌లో వున్న దుస్థితి. తమరు యువకులు, శక్తివంతులు సామర్థ్యం కలిగిన వారు, మీరు మాకు చేయాలి. ఈ స్టేట్ యొక్క భవిష్యత్తు మీ చేతుల్లో వుందని నేను మనవి జేస్తున్నాను. అది ఎట్లాగో నేను నిరూపిస్తాను. అదే కాదు, యింకొక విషయం కూడా మనవిజేస్తాను. తమరు మా ప్రాంతానికి వచ్చారు. చిన్నాపురం ప్రాంతానికి తమతో నేను కూడా వచ్చాను. ఒక మట్టి రోడ్డు- 23 కి మీ. రోడ్డు - దానిపై రబ్బిష్ వేయడానికి సంవత్సరం క్రిందట పని మొదలు పెట్టారు. ఇంత వరకు పూర్తి కాలేదు. అయ్యా, అలా వుంది ఆర్. అండ్ బి అధికారుల సంగతి. చాలామంది డబ్బు ఎక్కువ కావాలి అంటున్నారు. కేటాయింపు తక్కువ ఉన్నదని అంటున్నారు. నేను ఆ మాట అనడం లేదు. డబ్బు కేటాయింపు చాలా వుంది. దానిని సద్వినియోగం చెయ్యాలి సద్వినియోగం కావడం లేదు, మన సొమ్ము అది ఎట్లాగో చెబుతాను. ఒక రోడ్డు శాంక్షన్ అయితే, అది మార్చి వరకు పూర్తి కాదు. మార్చిలో పూర్తి అవుతుంది. కాల్వ త్రవ్వాలంటే నీళ్ళు వొచ్చేముందు పూర్తి అవుతుంది ఈ డబ్బంతా ఎక్కడికి పోతున్నది, ఏమిటవుతున్నది? అనేది ఆలోచించండి ఉన్న

డబ్బు చాలా యీ దేశానికి, దీనిపై పెత్తనం తీసుకుని. అజమాయిషీ తీసుకుని మనం పనిచేయడం ప్రారంభిస్తే చాలా తక్కువ కాలంలోనే యీ దేశాన్ని బాగు చేయవచ్చు డబ్బు అప్పచెప్పుతున్నాం, కాని ఏమి జరుగుతున్నదో తెలియదు. అజమాయిషీ లేదు. పరిపాలన యీ విధంగా వుంది. ఈ పరిపాలనా దుస్థితిని మనం మార్చకపోతే దీని తర్వాత వొచ్చేది ఏమిటో తమరే వూహించండి. అందు వలన ముఖ్యంగా నేను తమకు మనవిజేసేదేమంటే మార్పు జరగడంలేదు. ఏ విధమైన ప్రజావసరాలు తీర్చలేకపోతున్నాం. ఎంత డబ్బు కేటాయించినప్పటికి, ఎంత అవస్థపడినప్పటికి, పనులు మాత్రం జరగడంలేదని నేను మనవిచేస్తున్నాను. ఇది మంత్రిగారు గమనించాలని నేను కోరుతున్నాను. గుంటూరు జిల్లాకు వెళ్ళడానికి, నర్సాపూర్ నుంచి గుంటూరుకు, పెనమూరు దగ్గర యిది జరిగితే బాగుంటుందని మూడు జిల్లాలకు అనుకూలంగా వుంటుందని మనవిచేస్తున్నాను దీనిని ఆలోచనలో పెట్టాలని కూడా మనవిజేస్తున్నాను.

ఇంకొక విషయం చెబుతాను. వికలాంగులు కొందరు నాకొక పిటిషను పంపించారు ఆర్.టి.సి వారి దృష్టికి తీసుకురావడానికని వారేమంటున్నారంటే మా వికలాంగులవద్ద ఆర్.టి.సి. వారు డబ్బు వసూలు చేస్తున్నారు. కాళ్ళో, చెయ్యో, నడుమో, కన్నో పోయిన వారికి ఏదయినా సౌకర్యం కల్పించాలని ఆర్ టి సి. వారు, మొత్తం మీరు యివ్వలేకపోయినా, కనీసం హాఫ్ చార్జి సౌకర్యం తమకు కల్పించమని, యీ సమస్యను ప్రభుత్వం ముందుకు తీసుకురావలసినదని వేరొక మెమొరాండం పంపించారు అది నేను ఆర్ టి.సి మంత్రిగారికి చెపుతున్నాను ఇది చాలా న్యాయమైన కోరిక. ఇది మన్నించాలని నేను తమకు మనవి చేస్తున్నాను

టైము ఎక్కువ లేకపోవడం వలన, నేను మంత్రిగారికి ఒకే ఒక విషయం చెప్పి ముగిస్తాను. ఎక్కువగా ఫీల్డుపై వుండండి, ఈ 30 మంది మంత్రులు ఫీల్డుపై ఉంటే, మీ వెనకాల మేము వుంటాము, యీ దేశాన్ని చాలా తక్కువ కాలంలో బాగుచేయగలమనే నమ్మకం నాకు వుంది. మీరు ఇక్కడ కూర్చుని దేశాన్ని బాగు చెయ్యాలంటే, కాగితాలపై దేశం బాగుపడదు. నేను అనుభవశాలిగా, చేస్తున్నవాడిగా, 40 ఏళ్ళ కార్యకర్తగా మనవిజేస్తున్నాను. మీరు ఫీల్డుపై నిలవండి, పనులు చేయించండి. దుర్వినియోగాన్ని అరికట్టండి. లంచగొండితనాన్ని రూపుమాపండి. మీరు ఇవన్నీ ఎప్పుడు చేస్తే అప్పుడు దేశం బాగుపడుతుందితప్ప యింకొకటి కాదని మనవిజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

2-00 p m శ్రీ ఎమ్ మాణిక్ రావు (రోడ్లు, భవనాల శాఖామంత్రి) :— ఈ రోజున మొత్తం 17 మంది గౌరవ సభ్యులు, అనుభవంలో పెద్దలు ప్రత్యేకంగా రోడ్డు రవాణా విషయాలపై సలహాలు ఇచ్చారు. ప్రత్యేకంగా నా తరఫున వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. నేను ఇచ్చిన బడ్జెటు నోటులో చెప్పినట్లు, మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో 8138,06 కి.మీ. రోడ్లు ఉన్నాయి. తరువాత జిల్లా పరిషత్తు రోడ్ల విషయం మనవిచేస్తాను. ఈ రోజున ఉన్న నారమ్స్ ప్రకారం,

గ్రామాలలోని రోడ్లను బాగు చేసుకోవాలంటే ఎంత తక్కువగా అంచనా వేసుకున్నప్పటికి 30 కోట్లు రూపాయిలు కావాలి. పోయిన సంవత్సరం ఇందుకు ఐదు కోట్లు పెట్టుకున్నాం. రాబోవు సంవత్సరానికి ఎక్కువ కావాలన్నప్పుడు 18 కోట్ల 84 లక్షలు ఇక్కడ పెట్టుకున్నాం. గౌరవ సభ్యులు సిద్ధయ్య గారు చక్కగా బాధతో కొన్ని సలహాలు—

మిస్టర్ స్పీకర్ :— గోవిందరావు గారు అందరిని వదలిపెట్టి ఒక్కరూ వెళ్ళడం బాగా లేదు.

శ్రీ కె. గోవిందరావు :— వెళ్ళడం లేదు. గుడివెలు పీకివేసారట. వారు వచ్చారు. అక్కడకు వెడుతున్నాను.

శ్రీ ఎమ్. మాణిక్ రావు :— మిత్రులు సిద్ధయ్య గారు బాగా చెప్పారు యార్డుస్టిక్కు, స్టాటస్టిక్కు చూపి. తమిళనాడు, కేరళ రాష్ట్రాలతో పోల్చి చూసుకుంటే; 30 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వాలు వేటిపై ఖర్చు చేసారని చూచినప్పుడు, మనం పవర్ ఇరిగేషనుపై ఎక్కువగా ఖర్చు చేసాం, తమిళనాడు కర్నాటక, కేరళ రాష్ట్రాల వారు రోడ్లు, ఎలక్ట్రిసిటీపై ఎక్కువ ఖర్చు చేసారు. ఐతే లెక్కలు చూసుకుంటే గత మూడు నాలుగు సంవత్సరాలలో మనం డబ్బు బాగానే ఖర్చు చేసాం. చేసినది ఇంకా సరిపోవడం లేదని నేను ఒప్పుకుంటాను. ఉన్న డబ్బు బాగా ఖర్చు చేయాలని కూడా నేను ఒప్పుకుంటాను. సిద్ధయ్యగారు చెప్పినట్లు, జిల్లా పరిషత్తు, పంచాయతీ సమితి, గ్రామీణ రోడ్లు ఆర్ అండ్ బి లెవెలుకు తేవాలంటే మొత్తం అన్ని రోడ్లు అట్లా బాగు చేయాలంటే 120 కోట్లు రూపాయిలు కావాలి. కల్వర్ట్సు, బ్రిడ్జిలకే 40 కోట్లు కావాలి. ఎర్తువర్కుకు 25 కోట్లు కావాలి. మెటల్ చేసుకుంటే కనీసం 60 కోట్లు కావాలి. డబ్బు ఉన్నప్పుడు ఈ పనులు చేసుకుంటామని మనవి చేస్తున్నాను. మల్లికార్జున రావు గారు, నారాయణ రావు గారు, ఇబ్రహీం గారు సలహాలు ఇచ్చారు. పెద్ద రోడ్లకు సంబంధించి కూడా చిన్న కల్వర్టుసు, బ్రిడ్జిలు ఎందుకు తీసుకోడం లేదన్నారు. ముఖ్యమంత్రిగారు మొన్ననే ప్రకటన చేసారు అన్ని రోడ్లకు కల్వర్ట్సు, బ్రిడ్జిలు లేనందువల్ల గ్రామాలకు లింక్ లేకపోతోందని. కల్వర్ట్సు మొదలు తీసుకోవాలని ప్రత్యేకించి ఎస్టిమేట్లు తయారుచేయిస్తున్నాము. మొన్ననే కేంద్ర ప్రభుత్వం కూడా అడిగింది రూరల్ ఏరియాలకు మాస్టర్ ప్లాను తయారు చేయాలని. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి కలిసి మాస్టర్ ప్లాను తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపి ఆరవ ప్రణాళికలో మనకు డబ్బు వస్తుందేమో ప్రయత్నం చేస్తున్నామని మనవి చేస్తున్నాను. నేషనల్ హైవేస్ గురించి చెబుతూ మిత్రులు మంగళగిరి వద్ద ఆలస్యం గురించి చెప్పారు. ఎప్రోచ్ రోడ్లు అనే చిన్న విషయం. రైల్వే లైన్లు మీద వారు కట్టడంతో బాధ లేదు. యావరేజిన ఐదారు లక్షలు అవుతుంది. కాని ఎప్రోచ్ రోడ్లకు 80 లక్షల వరకు అవుతుంది. అక్కడక్కడ కోర్టులకు పోయినందువల్ల ఆలస్యం. ఐవడి వెంకటేశ్వరరావుగారు, నాగ్యానా, పంజాబు రోడ్లు బాగా వున్నాయని, మనవి బాగా లేవని అన్నారు. రెండు

రాష్ట్రాలు కలిపి చూసుకున్నా మనవి చాలా ఎక్కువగా ఉంటాయి. మనవికూడా మంచిగా చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని మనవి చేస్తున్నాను. సోమయ్యగారు వరంగల్లు జిల్లాలో ట్రైబల్ ఏరియాలోని రోడ్లు తీసుకోవాలని చెప్పారు. ఏజన్సీ ఏరియాలకు సంబంధించి, శ్రీకాకుళం, అదిలాబాదు, వరంగల్లులోని ప్రాంతాలకు ఒక మాస్టర్ ప్లాను చేసి ఈ సంవత్సరం కోటి రూపాయలకు కేటాయించాం. ఇది సరిపోదని మాకు తెలుసు. భారత ప్రభుత్వం నుండి డబ్బు తీసుకుని మాస్టరు ప్లాను చేసుకుంటే కొన్నిరోడ్లు ఎక్కువగా చేసుకోడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను. ప్రభావతమ్మగారు టోల్ టాక్సు కలెక్టు చేస్తున్నారు, ఆ డబ్బు వేరే చోట్ల ఖర్చు చేస్తున్నారని చెప్పారు. యాక్టు ప్రకారం 10 లక్షల కంటె ఎక్కువైనప్పుడే ఆ టోల్ టాక్సు వసూలు చేస్తున్నాం. మనది వ్యవసాయ రాష్ట్రం అని చిలకలూరుపేట ప్రాంతంలో రెండు మూడు తాలూకాలకు నాగార్జున సాగరు వచ్చిన తరువాత కాజ్‌వేలు కాలేదని కాసు కృష్ణారెడ్డిగారు చెప్పారు. మొన్ననే ఈ విషయమై ప్రశ్నలు వేస్తే మనవి చేసాను. దానిని ఎస్టిమేటు చేస్తున్నాను. గణపతిరావుగారు రాజోలు తాలూకాలు ప్రభుత్వం మరచిపోయిందని అక్కడ రోడ్లు విషయం ఎవరూ చూడడం లేదని అన్నారు. ఇంతవరకు లెక్కలు తీసుకుంటే రాయలసీమ, తెలంగాణాలలో కి.మీ.కు రూ. 4,500లు ఖర్చు ఐతే కోస్టల్ జిల్లాలలో 7-8 వేల మధ్య ఖర్చు అవుతున్నది. ఒక కారణం ఏమిటంటే 90-120 కి.మీ. దూరంనుండి రా మెటీరియల్ రావలసి వస్తుంది. అందువల్ల కాస్ట్ పెరిగిపోతున్నది. కోనసీమ ఆ ప్రాంతాలకు సంబంధించి గౌరవసభ్యులతో కలిసినప్పుడు మాట్లాడడం జరిగింది. డ్రైనేజీ సెస్సు పెట్టుకున్నాం. ఇంకా ఎన్నో సెస్సులు పెట్టుకున్నాం తప్ప రోడ్డు సెస్సు లేదు. రోడ్లకు అంటే ఎవరూ డబ్బు యివ్వడానికి తయారుగా లేరు. రోడ్డు సెస్సు పెట్టుకుని ఆ ప్రాంతం డబ్బు వేరే ఇవ్వవద్దు, మీ ప్రాంతంలో ఎంత కలెక్టు చేసుకుంటారో దానికి 50 శాతం ప్రభుత్వం ఇచ్చి ఏరియాను డెవలప్ చేసుకోవచ్చునని చెప్పాం. అక్కడ పసుపు, కొబ్బరికాయలు వరెటి వ్యాపారం వంట అవుతుంది. దానికై ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను. తడ నుంచి ఇచ్ఛాపురం రోడ్డు విషయమై గోవిందరావుగారు అడిగారు. సదర్న్ మినిస్టర్సు కాన్ఫరెన్సులో దీనిని చర్చించాం. పార్లమెంటు సభ్యులకు వివరాలు యిచ్చాను. రాష్ట్రపతి సంజీవరెడ్డిగారికి మనవిచేసుకున్నాను. కేంద్ర ప్రభుత్వం ఇన్వెస్టిగేటు చేస్తున్నారని అన్నారు. కాని ఫిషరీస్, టూరిస్టు ఇండస్ట్రీస్ డిపార్టుమెంటులు అన్నీ కలిసి కంప్లీట్ ఎకనమిక్ రిపోర్టు యివ్వాలని అడిగారు. మేము వరంగల్లు ఇంజనీరింగు కాలేజి విద్యార్థులచేత మూడు నాలుగు సంవత్సరాల క్రితం రిపోర్టు తయారు చేయించి పంపాము. ఇంకా డిటైల్డు రిపోర్టు కావాలన్నారు. దానికి ప్రయత్నం చేస్తున్నామని మనవి చేస్తున్నాను.

రామకృష్ణరాజుగారు పెద్దలు, వారికి అనుభవం ఉంది. చిన్న చిన్న రోడ్సు కావాలని చెప్పారు. ఫుడ్ ఫర్ వర్కు స్కీము క్రింద జిల్లా పరిషత్తులనుంచి మేము తీసుకున్న అప్రోచ్ రోడ్సు పూర్తి చేయాలని పని చేస్తున్నాము. చిత్తూరు జిల్లాను మరచిపోయామని వెంకటేశ్వర చౌదరిగారు అన్నారు. అన్ని

డివిజన్స్‌లో కూడ ఇంత మైలేజి లెక్కన డబ్బు యిస్తున్నాం. డబ్బు సరిపోవడం లేదు. ఈ సంవత్సరం రాయలసీమలోని ఏయే రోడ్లకు ప్రయారిటీ యివ్వాలనేది ఆలోచన చేస్తున్నాం. ఆఫీసర్ల చేతులలో మంత్రులు వున్నారా, మంత్రుల చేతులలో ఆఫీసర్లు ఉన్నారా అని రంగారావుగారన్నారు. వారు పెద్దలు. అనుభవము వున్నవారు. ఎక్కడ అవసరము వుంటే అక్కడ యివ్వడానికి ప్రయత్నం చేస్తున్నామని మనవి చేశాను. జిల్లా పరిషత్తు రెవ్యూ కమిటీలో ఇ.ఇ.ని, యస్ ఇ ని కూర్చోబెట్టి ఈ ప్రొవిజను యిచ్చాము, పని ఎందుకు అవడములేదని చర్చించి ఎక్కడికక్కడ ఇన్‌స్ట్రక్షన్స్ సి.ఇ. లెవెల్‌లోను, గవర్నమెంటు లెవెల్‌లోను ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చి రెవ్యూ చేయడం వల్ల పని జరుగుతున్నది. ఈ డిపార్టుమెంటులో కరప్షన్ వుంది. నిర్మూలనకు ఏమి చేస్తున్నారని కొంతమంది అన్నారు. కరప్షనుకు సంబంధించి ప్రభుత్వానికి తెలిసినప్పుడు చిన్న ఆఫీసర్ కాని, పెద్ద ఆఫీసర్ కాని ఎవరిని పిల్లు చేయడంలేదు. చట్టము ప్రకారం ఎంక్వయిరీచేసి చర్య తీసుకొంటున్నాము. గౌరవ సభ్యులు ఏకగ్రీవముగా ఈ డిమాండును పాస్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. వెంగళరెడ్డి :—అధ్యక్షా, మా కొలీగ్ చెప్పినట్లు ఈ 8 డిమాండ్ల మీద 15 మంది మాట్లాడినారు చాలమంది ఆవేశముతో మాట్లాడినారు. డిఫెక్ట్సు కొన్ని వున్నవి. నిజమే. పెద్ద ఆర్గనైజేషన్. 6 వేల వెహికల్స్, 54 వేలమంది ఎంప్లాయీస్ మొత్తము రాష్ట్రమంతా కలిసినప్పుడు ఎక్కడో చిన్న డిఫెక్ట్సు వుంటే వాటిని హైలైట్ చేస్తూ ఎచీవ్‌మెంట్స్‌ని మరచిపోయినట్లుగా వుంది. నేనుకూడ అంగీకరిస్తున్నాను. ఇంత పెద్ద ఆర్గనైజేషన్‌లో అక్కడ డిఫెక్టుని రెక్టిఫై చేస్తే ఇంకొకటి వస్తుంది. వాటిని రెక్టిఫై చేయడానికి సాధ్యమగు చర్యలన్నిటిని తీసుకొంటున్నాము. చాలమంది సభ్యులు చాల సలహాలు యిచ్చారు కన్‌స్ట్రక్టివ్ సజెషన్స్‌కి డ్యూ వెయిట్ యివ్వబడుతుంది. అమలు చేయబడుతాయి సత్యనారాయణగారు మా జిల్లావాసి. వారు మాట్లాడుతూ, విలేజస్‌ని ఇగ్నోర్ చేసి సిటీస్‌కి వెయిటేజి యిస్తున్నారన్నారు. ఆ విధంగా మిగతా సభ్యులు కూడ చెప్పారు. సిటీస్‌లో స్టూడెంట్స్‌కి కన్సెషన్ యివ్వడం, యన్.జి.ఓ.లకు, జర్నలిస్టుసుకి, ఫిజికల్లీ హాండీకేప్డ్‌కి కన్సెషన్స్‌మీద పాస్‌లు యివ్వడం జరుగుతున్నది, జనరల్ పాస్‌లు పెట్టాము. అదే కన్సెషన్ కొన్ని కిలోమీటర్ల దూరము పెట్టి హైస్కూలు స్టూడెంట్సు యింటివరకు పోవడానికి పాస్‌లు యివ్వడం జరుగుతున్నది. అమ్నిబస్ ఎక్కువ చేయాలన్నారు. దానికి రైల్వేవారు అడ్డము వస్తున్నారు. ఇబ్రహీంఖాన్‌గారు చెబుతూ కొత్త బస్‌స్టాండ్ కడుతున్నారు. పాత బస్ స్టాండ్‌ను షిఫ్టు చేయకూడదని అన్నారు. నేను చెప్పాను ముఖ్యమంత్రిగారు చెప్పారు. త్రూ బస్‌లు అక్కడకు పోయి, చిన్న రూట్స్‌లో తిరిగే బసులు ఆ బస్‌స్టాండ్‌ని టచ్ చేస్తాయని చెప్పడం జరిగింది. నారాయణగారు తెలంగాణాలో బస్సు డిపోలు కట్టారు. ఆంధ్ర ఏరియాలో కట్టలేదన్నారు. అది నిజము కాదు. ఆర్. టి. సి. మొదట నుంచి యిక్కడ వుంది. కాబట్టి ప్రతిచోట డిపోలు వుండవచ్చు. కాని ప్రతి ముఖ్య కేంద్రములోను జిల్లా యిలాకా హెడ్‌క్వార్టర్సులోనే కాకుండా, సమితి హెడ్ క్వార్టర్సులోనే కాకుండా 2-10 p. m.

సుమారుగా జనాభా వుండేచోట బస్‌స్టాండు కట్టాలని, తాలూకా హెడ్ క్వార్టర్సులో డిపోలు కట్టాలని నిర్ణయం తీసుకున్నాం. దానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. మల్లికార్జున్‌గారు చెబుతూ ఆర్ అండ్ బి కి మా డిపార్టుమెంటుకు మధ్య సంబంధాలు పెరగాలి. రవాణా సౌకర్యాలు పెరగాలన్నారు. అది కరెక్టు ఇద్దరూ కలిసి పని చేస్తున్నాం రోడ్స్ అన్నీ సిమెంటింగ్ చేయాలంటే ఫైనాన్షియల్ లిమిటేషన్స్ వున్నవని మా కొలీగ్ చెప్పారు కదా. ఎంత సాధ్యమైతే అంత ఎక్కువ డబ్బు రోడ్స్‌కి, బసులకు యిస్తున్నాము. స్టే వుందని రిఫర్ చేశారు. అది చెక్ అప్‌చేసి ఏ స్టేజిలో వుందో చూస్తాను గవర్నమెంటు యిచ్చినదా కోర్టు యిచ్చినదా చెక్ చేస్తాను గవర్నమెంటు స్టే ఆర్డర్సు యివ్వడం లేదు. కోర్టు స్టే అయితే మేము ఏమీ చేయలేము వెకెట్ అయిన తరువాత ఆ రూటులో బస్‌లు నడపడానికి ప్రయత్నం జరుగుతుంది సిద్దయ్యగారు మాట్లాడుతూ మద్రాసు నుంచి యిక్కడకు ఎందుకు వచ్చామా అని బాధపడుతున్నామన్నారు. చిత్తూరు జిల్లాలో యిన్‌కం వచ్చే అన్ని రూట్స్ నేషనలైజ్ చేయలేదని, ఇన్‌కమ్ రాని రూట్స్ నేషనలైజ్ చేశారని అన్నారు. అది కొంత వరకు నిజము కొంత నిజము కాదు. నేషనలైజ్ చేయడం జరిగింది. ఆపరేటర్స్ హైకోర్టుకు పోయారు. నేషనలైజేషన్ ఈచ్ వెరీ బ్యాడ్ అని డెసిషన్ హైకోర్టునుంచి రావడములో ఆర్. టి. సి సుప్రీమ్ కోర్టుకు అప్పీలుకు పోయింది. అక్కడ పెండింగ్‌లో వుంది. వెంకటేశ్వర్లుగారు మాట్లాడుతూ బాడీ బిల్డింగ్ రేట్స్ ఆర్. టి. సి. కి, ఆల్విన్‌కి చాల తేడా వుందని చెప్పారు. బసు బాడీ బిల్డింగ్ గురించి ఇంతకుముందు యిక్కడ వచ్చింది. ఆర్. టి. సి కి బాడీ బిల్డింగు వర్క్‌షాపు వుంది. దానికి స్మాల్ కెపాసిటీ వుంటే ఆల్విన్‌కు పెద్ద కెపాసిటీ వుంది. ఆల్విన్ నుంచి ఎక్కువ బాడీస్ బయటకు వచ్చే అవకాశం వుంది. ఆ రేట్స్‌లో డిసుపారిటీ ఎందుకు వుంది, అక్కడ వేజ్ స్ట్రక్చర్ తెల్పి చెప్పాలని ఒక ఆఫీసరును వేశాము. సమ్మయ్యగారు మాట్లాడుతూ విలేజి స్కీములు సరిగా అమలుపరచడములేదని చెప్పారు. 3 సంవత్సరాల స్కీము గత సంవత్సరం పబ్లిష్ చేయడం జరిగింది. ఎగ్జిస్టింగ్ ఫ్లీట్‌తో అడిషనల్ విలేజెసు కలపడం జరిగింది. కొత్త బస్‌లు పెట్టి ఎక్కువ గ్రామాలను కలపడం జరిగింది. ఈ స్కీముతో మిగతా గ్రామాలు వచ్చే సంవత్సరంలో పూర్తిగా కలుపుతాము. ప్రభావతమ్మగారు ఆథన్ సిస్టమ్ సజెస్ట్ చేశారు. ఆమె చెప్పినట్లు కాకుండా ప్రైవేటు బస్‌లను తీసుకోవడానికి రూట్స్ లీజ్ ఔట్ చేయడం జరుగుతుంది. ప్రైవేటు బసులు లీజ్‌మీద తీసుకోవడం జరుగుతుంది. దానికిగాను కమిటీని వేశారు. ఆ కమిటీ వర్క్ ఔట్ చేస్తున్నది. ఈ రెండు సిస్టమ్స్ క్రింద తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

-20 p. m. గోవిందరావుగారు మైజాన్‌లో బస్సులలో డైలీ వేజెస్‌పై, క్యాజువల్ లేబర్ మ్యాక్సిమం కాంట్రాక్ట్ చేశారని చెప్పారు మేము టెంపరరీ బేసిక్ మీద రిక్రూట్ చేశాము. దానికి కారణాలు వున్నాయి. విశాఖ పట్టణంలో నేషనలైజు చేసిన విషయం తమకు తెలుసు ముందు జిల్లా, మఫసిల్ అయిన తరువాత సిటీ సర్వీస్ నేషనలైజు చేయాలనే అభిప్రాయం వుంది. కాని స్పెషల్ రీజన్స్ వుండ

అనుకోకుండా సిటీ బస్సులను తీసుకోవడం జరిగింది. అవి తీసుకున్నప్పుడు టానర్సును, బస్సులలో పనిచేసే వారికి లిస్టు ఇవ్వండిఅని అడిగితే ఎవరూ కోఆపరేట్ చేయలేదు. లేబర్ డిపార్టుమెంటు వారు కూడా లిస్టు ఇవ్వలేదు. లోకల్ లెజిస్లేచర్స్ లీడర్స్‌తో కూర్చుని ఇవ్వండి అని చెప్పినా ఇవ్వలేదు అప్పుడు ఎవరు వస్తే వారిని టెంపరరీగా తీసుకోవడం జరిగింది. లేబర్ డిపార్టుమెంటు వారు సర్టిఫై చేయటానికి పూనుకున్నారు వారు వస్తే తీసుకోటానికి సిద్ధంగా వున్నారు. పర్మిట్స్ సరిగా ఇవ్వటం లేదని సభ్యులు అన్నారు. యాక్టులో, రూల్స్‌లో సర్టెన్ ప్రొవిజన్స్ వున్నాయి. వాటి ప్రకారం ఇవ్వడం జరుగుతున్నది. అన్యాయం ఎక్కడయినా జరిగితే ఎస్. టి. ఎ. జిల్లా లెవెల్‌లో ఆర్. టి. ఎస్ వుంది. ఇవి జ్యుడీషియల్ బాడీస్. వాటికి అప్పీలు చేసుకోవచ్చు. సభ్యులు జనరల్‌గా విలేజ్ లింకవ్ స్కీము సరిగా అమలుజరగడం లేదనిచెప్పారు

శ్రీ కె. బి. సిద్ధయ్య — టైమ్ టేబుల్ ఇవ్వాలని చెప్పాను.

శ్రీ ఎ వెంగళరెడ్డి (రవాణాశాఖామంత్రి) — డిపో వైజ్ టైమ్ టేబుల్స్ వున్నాయి లాస్టు టైమ్ టేబుల్ మీద పెట్టాము. బస్సులు తక్కువ కావడం, ఎఫెక్టివ్‌గా ట్రాన్స్‌పోర్టు సిస్టమ్ లేకపోవడానికి కారణం కొంత ఫాయిన్‌లోపం. ఇప్పుడు దానిని రెక్టిఫై చేయడం జరిగింది. ఈ సంవత్సరం కొత్త బస్సులు వేయటానికి వీలుంటుంది. మాది చిన్న డిమాండు మా ఇన్‌కమ్ 50 కోట్లు. క్యాపిటల్ ఇన్వెస్టుమెంటు క్రింద 6 కోట్ల 60 లక్షలు ఆర్. టి. సి. కి ఇస్తున్నాము. మిగిలిన 7 కోట్ల 91 లక్షలు
when compared to our expenditure, it is a pittanceto So I request the Members to withdraw all their cutmotions and pass the demands unanimously

శ్రీ ఎస్. భాస్కరరావు (న్యాయశాఖామంత్రి) — అధ్యక్షా, మన రాష్ట్రి తూర్పు తీరంలో వేయి కిలోమీటర్ల సముద్రి తీరం వుంది 7 రేవు పట్టణాలు రెండు మధ్య తరహా ఓడ రేవులు వున్నాయి. చిన్న తరహా రేవు పట్టణం కృష్ణపట్నాన్ని ప్రభుత్వం చేపట్టింది. కాకినాడ, మచిలీపట్నం బాగా డెవలప్ చేయాలనే ఉద్దేశంతో ఫండ్స్ ఎలాకొట్ చేయడం జరిగింది అందుకు కాకినాడకు 51 లక్షల 50 వేలు, మచిలీపట్నంకు 22 లక్షల 50 వేలు కేటాయించడం జరిగింది. గౌరవసభ్యులు చెప్పిన విషయాలను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని కార్యక్రమాలు తీసుకుంటుందని మనవి చేస్తున్నాను. కేటాయింపులు తక్కువగా వున్నాయని సభ్యులు చెప్పారు. నిజమే. ప్లానుకు, సంబంధించి ఇది స్వల్ప బడ్జెటు అని నాకూ అనిపిస్తున్నది. అయితే మనకు వున్న నిధులను కూడా చూసుకోవాలి ప్లాన్‌లో ఎంత, ఔట్ సైడ్ ది ప్లాన్‌లో ఎంత ఎలకేట్ చేయాలనే విషయం బడ్జెటులో చెప్పాను. బందరులో రోడ్లు వేయాలని, గోదాములు కట్టాలని, షిప్స్ నుంచి అన్‌లోడింగ్ సౌకర్యాలు కలుగచేయాలని రంగారావు గారు చెప్పారు వారు చక్కని సలహాలు ఇచ్చారు. వచ్చిన షిప్‌కు వాటర్ సప్లయి చేసే విషయం గురించి చెప్పారు. అది ఎంత వరకూ సాధ్యమవుతుందో విచారించి అవకాశాన్ని బట్టి చేయించడం జరుగుతుందని

మనవి చేస్తున్నాను. 1971 నుండి ఇప్పటి వరకూ 86 లక్షలు మాత్రమే ఖర్చు పెట్టారని చెప్పారు. బందరు రేవు పట్టణాన్ని డెవలప్ చేయటానికి కోటి రూపాయలైనా కావాలని కేంద్రాన్ని కోరాము. కాని పరిధిని బట్టి 86 లక్షలు మాత్రమే ఖర్చు పెట్టటం జరిగింది. కాకినాడలో ఫర్టిలైజర్ ఫ్యాక్టరి వస్తున్నది కాబట్టి 7, 8 కోట్లు అదనంగా కావాలని కేంద్రప్రభుత్వాన్ని అడిగాము. అది పరిశీలిస్తున్నామని చెప్పారు. ఇంకా ఫైనలైజ్ కాలేదు. ఈ సంవత్సరంలో రెండు ఓడ రేవులను అభివృద్ధి చేయడం జరిగింది. అన్ని సౌకర్యాలు కలుగచేశాము. కృష్ణపట్నంకు అజా పథయివేలు మాత్రమే ఎలా కేట్ చేయడం జరిగింది. పూనాలోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ వారు ఎలా డెవలప్ చేయాలని పరిశీలిస్తున్నారు. ఆ రిపోర్టు వచ్చిన తరువాత ఎక్కువ డబ్బు కేటాయించి ఆ పోర్టును డెవలప్ చేయటానికి ప్రయత్నిస్తామని మనవి చేస్తూ యీడిమాండును పాస్ చేయవసిందిగా కోరుతున్నాను

శ్రీ కె బి సిద్దయ్య — మేము ఎన్నో కట్ మోషన్స్ ఇస్తే ఒక్కదానికి మాత్రమే సమాధానం ఇచ్చారు. ఇక కట్ మోషన్స్ ఇచ్చి ప్రయోజనం ఏమిటి ?

శ్రీ ఘాట్టం శ్రీరామమూర్తి :— మేము ఏ కట్ మోషన్స్ ప్రెస్ చేస్తున్నామో వ్రాసి ఇచ్చాము. వాటిని విడిచి మిగిలినవన్నీ కలిపి ఒకేసారి ఓటింగ్‌కు పెట్టండి.

శ్రీ పి సుందరయ్య —అధ్యక్షా, మేమిచ్చిన కట్ మోషన్స్‌కు ఇక్కడ సమాధానం చెప్పక పోయినా కట్ మోషన్ ఇచ్చిన సభ్యునికి సమాధానం పంపే సాంప్రదాయం ఇదివరకు వుంది. అలా కట్ మోషన్స్‌కు వారం రోజులలోగా ఇచ్చిన సభ్యునికి లిఖితపూర్వకంగా సమాధానం పంపిస్తారా ?

శ్రీ జి రాజారాం :—రెండు నెలలు పడుతుంది.

శ్రీ ఎం. మాణిక్ రావు :— మూడు నాలుగు స్కీముల గురించి అడిగితే We have to get complete report from the field. We will fix two months time If the report comes before that time, it is well and good.

శ్రీ ఘాట్టం శ్రీరామమూర్తి .— మేము కట్ మోషన్స్ పంపినప్పుడు వాటికి సంబంధించిన సమాచారం మంత్రిగారి వద్ద లేకపోతే ఇక్కడ ఎలా సమాధానం ఇవ్వగలుగుతారు అలా ఇన్ఫర్మేషన్ వున్నప్పుడు రెండు నెలల సమయం ఎందుకు పడుతుంది ? రెండు నెలల సమయం పడుతుందంటే మేము ఇచ్చిన కట్ మోషన్స్ చూడకుండా సమాధానాలు ఇస్తున్నారనుకోవలసివస్తుంది.

12-30 p. m. శ్రీ యం మాణిక్ రావు :—మీరు యిచ్చిన కట్ మోషన్సుకు కంప్లీట రిప్లయి వుంది. వారం రోజుల్లో పంపిస్తారా అంటే రాజారాంగారు చెప్పినట్లూ బహుశ. రెండు నెలల్లో అన్నింటికి డీటేల్సు పంపిస్తాం.

శ్రీ యం. వెంకయ్యనాయుడు:—వారం రోజులలో ఎందుకు పంపించలేరు

శ్రీ జి. రాజారాం:- పోయినసారి నేను అందరికి పంపించాను. రిపోర్టుసు చూచి మళ్ళీ వ్రాసి పంపించాలంటే రెండు నెలలు పడుతుంది.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—ఒక రాజారాం గారు పంపించారు.

శ్రీ కె. వి. సిద్ధయ్య:— పోయినసారి పంద కట్ మోషన్సు యిస్తే సమాధానం లేదు. దాని విషయం ఏమి అయింది యివ్వడం మంచిది.

శ్రీ పి. సుందరయ్య :—సంవత్సరానికి ఒకసారి బడ్జెటు చేస్తున్నాం, కన్సల్టేటివ్ కమిటీ కాగితం మీద తప్ప సమావేశం కాలేదు. శాసనసభలోనే చెప్పుకునే అవకాశం వుంది. బడ్జెటులో కొన్నింటి మీద యివ్వడం జరుగుతుంది. ప్రతి డిపార్టుమెంటుకు సంబంధించి ప్రతి గ్రామములో వుండే విషయం గురించి మూడు వందల గౌరవ సభ్యులు ఒక్కొక్కరు 50,60 యిస్తే ఎన్నో వేలు అవుతాయి వచ్చిన కొద్దిపాటికి అయినా ఎప్పటికప్పుడు సమాధానం చెప్పడం కష్టమా? కట్ మోషన్సు గురించి మీ డిపార్టుమెంటు ధరోగా వుండాలి. ఈ రోజు వచ్చినవి కావు యివి అన్ని మీ డిపార్టుమెంటులో కరస్పాండెన్సులో వున్న సమస్యలు మీ ఆఫీసర్సు ఏమి చేస్తున్నారో మీకు తెలియకపోతే మాతప్పు కాదు. అన్ని వివరాలు వుంటే సైక్లోస్టయిల్ చేసి పంపించడానికి రెండు నెలలు ఎందుకు పట్టాలి?

శ్రీ యం. మాణిక్ రావు.—డిటేల్సు కావాలిగదా. ప్రభుత్వం ఏమి చేస్తుందంటే, కొన్ని రోడ్సు యిన్వెస్టిగేషన్‌లో వుంటాయి, కొన్ని సర్వేలో వుంటాయి, అవి అన్ని డిటేల్సు పంపాలి.

మిస్టరు స్పీకరు·—రెండు నెలలు కాకపోయినా సాధ్యమైనంత తొందరలో పంపండి.

శ్రీ పి. రంగారావు·—ఒక నెలలో పంపించండి.

శ్రీ జి. రాజారాం:—31 మార్చి వరకు యిక్కడ అసెంబ్లీలో వుంటాము. ఆఫీసు బిజీగా వుంటుంది మాకు జాప్యం చేయాలని లేదు. అనుభవముతో చెబుతున్నాను. రెండు మాసాలలో పంపించడానికి వీలుంటుందని చెబుతున్నాను. అందులో పెద్ద ఏమి వుంది?

శ్రీ పి. సుందరయ్య:—రెండు వారాల కంటె ఆలస్యం అక్కరలేదు, మేము యిక్కడ రెండు వారాలు వుంటాం రెండు నెలలు అంటే మా ధారి మాది మీ దారి మీది. 15 మార్చి వరకు పంపండి, లేకపోతే మా ఇష్టంవచ్చినట్లు చేస్తాం అని చెప్పండి. రెండు మాసాల్లో మేము ఎక్కడ వుంటామో,మీరు ఎక్కడ వుంటారో, శాసనసభ సమావేశం వుండదు.

మిస్టరు స్పీకరు:—ఈ సెషన్ అయ్యేలోపల యివ్వలేరా?

శ్రీ జి రాజారాం:- శాసనసభ సమావేశాలు వున్నప్పుడు సెక్రటేరియట్ బిజీగా ఉంటుంది, రోజూక్వశ్చన్సు, కాల్ ఎటెనషన్సు వస్తూవుంటాయి ఈ సమావేశాలు అయిన తరువాత నెల రోజులు మినిస్టరు స్వయంగా సార్ట్ చేసి చూడాలి. స్వయంగా సంతకం పెట్టి పంపించాలి. అనుభవముతో చెబుతున్నాను. రెండు నెలలు పడుతుంది.

శ్రీ యం. ఓంకార్ .— పాలు ఎందుకు పిండడం లేదు అంటే మూతికి పుండు ఉంది అన్నట్లుగా వుంది. తుర్ అనరాదు అన్నాడట

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—డిమాండ్సు సందర్భంగా అందరు బిజీగా వుండరు.

మిస్టరు స్పీకరు ·— అన్ని కలిపి 50 వరకు వున్నవి. ముగ్గురికి ఒక్కొక్కరికి 10, 15 వస్తాయి అందరికి ఎక్కువ రావు. ఆర్థిక మంత్రిగారికి ఎక్కువ వస్తాయి. He has to answer so many cut motions, నెలాఖరులోగా పంపించండి.

శ్రీ జి. రాజారాం — ఒక గడువు పెట్టి ఆ గడువులోపల పంపకపోతే బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ అంటే ఘోరం అయిపోయింది.

మిస్టర్ స్పీకరు :— సాధ్యమైనంత తొందరగా పంపించండి.

Mr. Speaker :—The question is.

To reduce the allotment of Rs 7,51,11,000 for Transport Department by Rs. 100/

అన్ని గ్రామములకు రోడ్డు సౌకర్యములు పునరుద్ధరించి బస్సుసౌకర్యములు కల్పించగలమని గంభీర వాగ్దానం చేసిన ప్రభుత్వము మాట తప్పినందుకు గాను.

Sri Bhattam Sreeramamurthy. pressed for a division The House divided thes Ayes 16, Noes 42 Neutrals nil the cut motion is lost.

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 7,51,11,000 for Transport Department by Rs 100/

ప్రైవేటు బస్సులు తిరుగుతున్న ప్రాంతాలలో ముఖ్యంగా విశాఖజిల్లాలో ప్రతి బస్సు మీద 100-125 మంది వరకు ఓవర్‌లోడ్ చేసి బస్సులు రద్దీగా ప్రయాణం చేస్తున్నప్పటికి తగినన్ని ప్రయివేటు బస్సులు వేయనందుకుగాను.

To reduce the allotment of Rs 7,51,11,000 for Transport Department by .Rs 100/

మెదక్ జిల్లాలో జిల్లాపరిషత్తు రహదారులపైన మరియు సమితుల యొక్క రహదారులపైన బస్సు సర్వీసులు ప్రారంభించినందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 7,51,11,000/- for Transport Department by Rs. 100/-

Since the Government have failed in solving the long standing problems of the A.P.S.R.T.C. Employees.

To reduce the allotment of Rs. 7,51,11,000/- for Transporst Department by Rs. 100/

ఎలమంచిలి పంచాయితీ సమితిలో రాజానపాలెం నుంచి ఒక కిలోమీటరు పొడవున రోడ్డు మరమ్మత్తు చేసి తంటిడి గ్రామం వరకు బస్సు నడపనందున నిరసనగా.

To reduce the allotment of Rs, 7,51,11,000/- for Transport Department by Rs. 100/-

ఎలమంచిలి పంచాయతీ సమితిలో కలవలాపల్లి, పదూళ్ళమ్మలో వరకు విశాఖపట్నం-రాంబిల్లి బస్సు పొడిగింపబడినప్పటికి, బస్సునడిపించనందున నిరసనగా.

To reduce the allotment of Rs. 7,51,11,000/- for Transport Department by Rs. 100/-

విశాఖపట్నం జిల్లాలో, ఎలమంచిలి తాలూకాలో తుని, నర్సీపట్నం, విశాఖపట్నం పోవుటకు సరిపడు బస్సులు నడపనందున.

To reduce the allotment of Rs, 7,51 11,000/- for Transport Department by Rs. 100/-

మహబూబ్‌నగర్ నుండి కొల్లాపురం, వనపర్తి నుండి కొల్లాపురం, హైదరాబాదు నుండి కొల్లాపురం సకాలములో బస్సులు నడిపించక ప్రయాణీకులను నిర్దాక్షిణ్యంగా హింసిస్తున్నందున.

To reduce the allotment of Rs. 7,51,11,000/- for Transport Department by Rs 100/-

For not opening the bus depot at Bolaram, Secunderabad which is a long pending issue

To reduce the allotment of Rs 7,51,11,000/- for Transport Department by Rs 100/-

Far not providing the New Buses to APSRTC as the present buses are not in good condition.

The cut motions were lost.

Mr. Speaker:—The question is :

To reduce the allotment of Rs.11,70,88,000/- for Public Works by Rs. 100/-

పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంటులో పనులు సమంగా జరగనందుననూ. దుబారాఖర్చులు, దుర్వినియోగం విపరీతంగా జరుగుతున్నందుననూ, బెండరు మొత్తంలో సగభాగం కూడా పనులు మీద ఖర్చు కాని దుస్థితి ఏర్పడినందుననూ

Sri Bhattam Sreeramamurthy Pressed for a division. The House divided thus: Ayes: 17, Noes: 42, neutrals Nil. The cut motion was lost.

Mr Speaker : —The question is :

To reduce the allotment of Rs. 11,70,18,000/- for Public Works Department by Rs. 100/-

At Edwarpet and Kottapalli village, (Naisampet Taluk of Guntur District) in 1973 There was a construction on Vagu, which sea pag water over flows from Guntur Branch of N S P Canal, but in recent cyclone it was completely damaged. Many representations by farmers to the Government and also to the istrict Collector and S E., the district Collector recommanded long back, but no action, it was constructed to provide water facility to small and Marginal formers (60 families) all are Harijan and Weaker sections An agitation may take place, if it is not treated as urgen

To reduce the allotment of Rs. 11,70,88,000/– for Public Works by Rs. 100/-

మెదక్ జిల్లా, నర్సాపురం తాలూకాలో అతి వెనుకబడిన ప్రాంతములో రహదారులు చేపట్టడానికి విఫలమైనందుకు నిరసనగా.

The cut motions were lost

To reduce the allotment of Rs. 11,70,88,000/- for Public Works by Rs. 100/-

మెదకుజిల్లా నర్సాపురం తాలూకాలో వున్న పోలీసు స్టేషను. నర్సాపుర్ మరియు తహశీలు ఆఫీసు రిపేరింగు మరియు వైట్ వాష్ చేయటంలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 11,70,88,000/- for Public Works by Rs. 100/-

మెదకుజిల్లా నర్సాపుర్ తాలూకాలో చిటుకుల నుండి పటాన్ చెరువు వరకువున్న రాహదారిని అతితొందరగా రిపేరు గాని, నిర్మాణము చేయటానికి పూనుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 11,70,88,000/- for Public Works by Rs. 100/-

ఇట్టి శాఖకు తక్కువ డబ్బులు కేటాయించ నందుకుగాను నిరసనగా.

To reduce the allotment of Rs. 11,70,88,000/-for Public Works by Rs. 100/-

To criticise the failure of the Government in maintaining the roads, which is hindering the growth of the transport facilities.

To reduce the allotment of Rs 11,70,88,000/-for Public Works by Rs. 100/-

For the inordinate delay and negligence of the P.W.D. to lay and maintain the road from Koratla to Vemulavada in Sircilla Taluk of Karimnagar district, which is causiug untold hardship to the people of that area.

The cut motions were lost

Mr. Speaker —The question is

To reduce the allotment of Rs. 11,70,88, 000/– for Poblic Works by Rs 100/—

For not regularising the services of work charged N M R. and Contingency workers

Sri M. Omkai pressed for a division. The House divided thus. Ayes 18, Noes · 42, neutrals Nil. The cutmotion was lost

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 11.70,85,000/—for Public Works by Rs. 100/—

For not Completing the repairs to P.W D roads in the state in general and Warangal district in particular

Sri M Omkar pressed for a division The House divided thus · Ayes 18, Noes 42, Neutrals · Nil The cut motion was lost.

Mr. Speaker —The question is

To reduce the allotment of Rs. 11,70,88,000/—for Public Works by. Rs 100/—

ఇందుర్తి నియోజకవర్గములోని వాగులు, వర్రెలపై వంతెనలను నిర్మించగల అవకాశము లేనందులకు విమర్శనగా.

The cut motion was lost

Mr. Speaker —The question is :

To reduce the allotment of Rs. 11,70,88,000/- for Public Works by Rs 100/-

For not Implementing High Court Judgement giving all benefits to work charged employees on par with other employees.

Sri P. Janardhana Reddy pressed for division. The House divided thus Ayes 18, Noes 42, Neutrals Nil.

The cut motion was lost

Mr Speaker —The question is ·

To reduce the allotment of Rs. 11,70,88,000/—for Public Works by Rs 100/—

కాజీపేట మరియు రామగుండము ఇండస్ట్రియల్ జోను కలిపే హుజూరాబాదు తాలూకాలో మానేరు నదిపై రోడ్డు వంతెన నిర్మాణము చేయనందుకు.

Sri P. Janardhan Reddy pressed for a division The House divided thus Ayes 18, Noes 42 Neutrals Nil The cut motion was lost

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 11,70,88,000/—for Public Works by Rs 100/—

గుంటూరు జిల్లాలో. నరసరావుపేట తాలూకాలో, మాచవరం గ్రామములో, కోటపుకొండ వద్దగల కొండకవూరు-పమిడిమద్దు గ్రామము మధ్యగల వాగుపై బ్రిడ్జి నిర్మాణము (ఇప్పటికి సుమారు రెండు ప్రాంతములలో పదిమంది మనుష్యులు, కొన్నివందల పశువులు మరణించిన) అలక్ష్యము చేసినందుకు గాను, నిర్లక్ష్య వైఖరికిగాను

To reduce the allotment of Rs. 11,70,88,000/- for Public Works by Rs 100/—

విశాఖ జిల్లా యలమంచిలి తాలూకాలో ఉప్పరగెడ్డ డ్రైనేజ్ స్కీమును శేషుగడ్డ రిజర్వాయరును, సానికాల్వ స్కీమును అమలు పరచనందున.

The cut motions were lost

Mr Speaker .—The question is

To reduce the allotment of Rs 60,60,24,000/—for Road Development by Rs 100/-

గుంటూరు జిల్లా, నర్సరావుపేట తాలూకా. చిలకలూరిపేట-నర్సరావుపేట మధ్యగల కుప్పగంజి వాగుమీద బ్రిడ్జి నిర్మాణము చేయనందున అనేక సంవత్సరముల నుంచి ప్రజానీకము అష్టకష్టములు పడుతున్నందునా, ప్రభుత్వ అలక్ష్య వైఖరికి నిరసనగా.

To reduce the allotment of Rs 60 60,24.000/—for Road Development by Rs 100/—

To criticise the department to take up the laying of and maintanance of Roads from Koratla to Vemulavada in Sircilla taluk of Karimnagar district

The cut motions were lost.

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 60,60,24,000/— for Road Development by Rs 100/—

For not sanctioning required amounts to repairs and maintenance of roads in the State in general and Warangal district in particular, and for not converting the Hyderabad Karimnagar Road via, Hanamkonda and Vijayawada-Karimnagar Road, via., Hanamkonda into National High ways.

Sri M. Omkar pressed for a division. The House divided thus

Ayes 18, Noes 42, Neutrals Nil. The cut motion was lost

Mr Speaker :—The question is .

To reduce the allotment of Rs 60 60,24000 for Road Development by Rs 100

విశాఖజిల్లా ఎలమంచలి పంచాయతీ సమితిలో, ఎలమంచలి-సైతారునే రాయవరం-ధర్మవరం రోడ్డు, జి. పి సైౖ, రోడ్డు నుంచి వెంకటాపురం రాంబిల్లి రోడ్డుకు రోడ్లు, రాహదారులశాఖ తీసుకొని సరిగా మరమ్మత్తు చేయనందున

To reduce the allotment of Rs. 60,60,24.000/—for Road Development by Rs 100/—

తెల్లరాళ్లపల్లె వాగు పై బ్రిడ్జి నిర్మాణం, శ్రీవారి సముద్రం, సింగపట్న అలుగు వెనక బ్రిడ్జి నిర్మాణం చేపట్టనందున.

To reduce the allotment of Rs 60,60,24,000/—for Road Development by Rs ,100-—

వనపర్తి నుండి కొల్లాపురం వయా పానల్లు రోడ్డు ముప్పది ఐదు కిలో మీటర్ల పొడవున ప్రత్యేక మరమత్తుకై ఎస్టిమేటు చేసి నేటికి శాంక్షను చేయక, పని ప్రారంభించక నిర్లక్ష్యం చేస్తున్నందుకు.

To reduce the allotment of Rs. 60,60,24,000/— for Road Development by Rs 100/—

రఘుపతి పేట వాగు (మహబూబ్‌నగర్ జిల్లా) పై బ్రిడ్జి నిర్మాణం చేపట్టనందుకు.

To reduce the allotment of Rs. 60,60,24,000/- for Road Development by Rs 100/-

Delay in taking over the Z P. Road Construction from Lalaguda Railway Quarters to Malakajagiri, Hyderabad district

The cut motions were lost

Mr Speaker — The question is

"That the Government be granted a sum not exceeding Rs. 11,70,88,000 under Demand No XVI—Public Works

"That the Government be granted a sum not exceeding Rs 60,60,24,000 under Demand No. XLVIII—Road Development

"That the Government be granted a sum not exceeding Rs 1,43,66,000 under Demand No. XLVII—Minor Port Development.

"That the Government be granted a sum not exceeding Rs.7,51,11,000 under Demand No. XI—Transport Department.

The motions were adopted and demands granted.

Mr. Speaker:—Now the House stands adjourned till 8-30 a.m. to-morrow.

(The House then adjourned to meet again at 8-30 A.M. on Thursday the 1st March, 1979). 2-47